సంపుటి-12, సంచిక-6
15వ శాసనసభ
సమావేశము-X

వెల : రూ.17-00
మార్చి 23, 2023
గురువారం
(శక సంవత్సరము-1945
చైత్ర-2)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయసూచిక


| క్రమ సంఖ్య | విషయం | పేజీ నం. |
|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు) | 1 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు | 1 - 11 |
| 3. | గౌరవ సభాపతిచే ప్రకటన | 12 |
| | (వెల్‌లో రెడ్ లైన్ దాటి వచ్చిన సభ్యుల సస్పెన్షన్) | |
| 4. | వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు కొనసాగింపు | 12 - 38 |
| 5. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు | 38 - 39 |
| 6. | డిమాండ్స్ ప్రవేశపెట్టుట | 39 - 40 |
| 7. | డిమాండ్స్‌పై చర్చ | 40 - 58 |
| 8. | 2022 - 2023 సంవత్సరపు వ్యయ అనుబంధ అంచనాల ఆమోదం | 58 - 59 |
| 9. | డిమాండ్స్‌పై చర్చ కొనసాగింపు | 59 - 73 |
| 10. | డిమాండ్స్ ఆమోదం | 73 - 74 |
| 11. | ప్రభుత్వ బిల్లుల ప్రవేశం, చర్చ, ఆమోదం | 74 - 90 |

1) The Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Bill, 2023(Amendment) Bill, 2023.

2) The Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources)(Amendment) Bill, 2023.

3) The Andhra Pradesh State Commission for Scheduled Castes(Amendment) Bill, 2023.

4) The Andhra Pradesh Public Services Delivery Guarantee(Amendment) Bill, 2023.




J.NO. 43/49

5) The Andhra Pradesh Municipal Laws(Amendment) Bill, 2023.

6) The Andhra Pradesh Municipal Laws(Second Amendment) Bill, 2023.

7) The Andhra Pradesh State Commission for Scheduled Tribes(Amendment) Bill, 2023.

12. పోలవరంపై స్వల్ప వ్యవధి చర్చ 90 – 129

13. సభ వాయిదా (సా.గం.4.19ని.లకు) 130

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ఃఃః

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## గురువారం, మార్చి 23, 2023

(సభ ఉ.9.00 గం.లకు ప్రారంభమైనది – గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

****

MR.SPEAKER: Now, Question Hour. Question No.1894

**ప్రశ్న నెం.1894(61)** **ఈబీసీ నేస్తం**

**సర్వశ్రీ పుష్పాల శ్రీనివాసరావు, పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్, జి.శ్రీనివాస నాయుడు–ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) ఇబిసి నేస్తం పథకం విధానం, అర్హత ప్రమాణం మరియు లబ్ధిదారుల వివరాలేమిటి మరియు

ఆ) సదరు పథకంపై ఖర్చు చేసిన మొత్తం వివరాలేమిటి?

**గౌరవనీయులైన ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ) తరపున గౌరవనీయులైన వ్యవసాయ, సహకార మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి (శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి) :**

అ) 45–60 సంవత్సరాల వయోవర్గంలోని ఇబిసి మహిళలకు 3 సంవత్సరాల కాలంలో రూ.45,000/– (సంవత్సరానికి రూ.15,000/–) ఆర్థిక సహాయంతో ఆర్థిక ఉద్ధరణను ఈ పథకం సమకూర్చుతోంది.

అర్హత ప్రమాణం

1. బిపిఎల్ వర్గానికి చెందిన వారై ఉండాలి.
2. కుటుంబం యొక్క భూమి కమతం మాగాణి 3 ఎకరాల కన్నా తక్కువగా ఉండాలి (లేదా) మెట్ట భూమి 10 ఎకరాల కన్నా తక్కువగా ఉండాలి. (లేదా) మాగాణి, మెట్ట భూమి రెండు కలిపి 10 ఎకరాల కన్నా తక్కువగా ఉండాలి.

3. ఫోర్ వీలర్ ఉండకూడదు.
4. ఆదాయ పన్ను మదింపుదారునిగా ఉండకూడదు.
5. పురపాలక ప్రాంతాలలో 1000 చదరపు అడుగుల కంటే ఎక్కువ ఆస్తిని కలిగి ఉండకూడదు.
6. కుటుంబ సభ్యులెవరూ ప్రభుత్వ ఉద్యోగి కాకూడదు (లేదా) ప్రభుత్వ పెన్షనర్ అయి ఉండకూడదు (పారిశుధ్య కార్మికులు మినహా)
7. లబ్ధిదారుల నమోదుః జివిడబ్ల్యూవి & విఎస్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా ఇబిసి నేస్తం యాప్‌లో గ్రామ/వార్డు వాలంటీర్ ద్వారా ఈ క్రింది పత్రాలతో పాటు నిర్దేశిత ఫార్మాట్‌లో దరఖాస్తు చేసుకోవలెను.

ఎ) లబ్ధిదారుడు మరియు కుటుంబ యజమాని ఆధార్ సంఖ్య (తప్పనిసరి)

బి) సమీకృత కుల ధృవీకరణ పత్రం(తప్పనిసరి)

సి) ప్రస్తుతం ఉన్న బ్యాంక్ పాస్‌బుక్ కాపీ(తప్పనిసరి)

డి) పుట్టిన తేదీ రుజువు

ఇ) కుటుంబ ఆదాయం మొత్తం

లబ్ధిదారుల ఎంపిక ः లబ్ధిదారులను గ్రామ సచివాలయాల ద్వారా 6 దశల ధృవీకరణ ప్రకారం ఎంపిక చేసి, ఎంపిడిఓలు, ఇడిలు మరియు జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రాసెస్ చేయడమవుతుంది. మేనేజింగ్ డైరెక్టరు మంజూరు ఇవ్వడమవుతుంది.

ఆ) 2021–22 సంవత్సరంలో రూ.598.44కోట్లు (రూ.ఐదు వందల తొంబై ఎనిమిది కోట్ల నలభై నాలుగు లక్షలు మాత్రమే) ఖర్చు చేయడమయింది మరియు 3,98,963 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందడమయింది.

**శ్రీ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) (SRI PUPPALA SRINIVASARAO)(VASU BABU)(ఉంగుటూరు)ः** ధన్యవాదాలు అధ్యక్షా, మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు సుదీర్ఘమైన పాదయాత్రలో ఇచ్చిన హామీలు కాకుండా అదనంగా ఇబిసి నేస్తాన్ని అత్యున్నత కులాల్లో ఉన్న పేద మహిళలకు సంవత్సరానికి రూ.15,000 చొప్పున మూడు సంవత్సరాలలో రూ.45,000 ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టారు. మొదట విడతగా 2021–22 సంవత్సరానికి సుమారు రూ.500కోట్లు చిల్లర ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరింది. 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు చేయూత ద్వారా రూ.18,500 చొప్పున ఐదు సంవత్సరాలకు కలిపి

రూ.75,000 ఇస్తున్నారు. ఆ పథకం మూడు సంవత్సరాలుగా కొనసాగుతోంది. అలాగే కాపు నేస్తం ద్వారా కాపు సామాజిక వర్గానికి చెందిన పేద మహిళలకు సంవత్సరానికి రూ.15,000 చొప్పున మూడు సంవత్సరాలుగా రూ.45,000 ఇస్తున్నారు. అటు కాపు సామాజిక వర్గానికి, వెనుకబడిన వర్గాలకు, ఇబిసికి చెందిన ఉన్నత వర్గ పేద మహిళలకు పథకాలు అందిస్తున్నారు. అన్ని వర్గాలలో పేద కుటుంబాలలోని మహిళలందరికీ సమానంగా మంచి జరగాలనే ఉద్దేశంతో దీనిపై చక్కటి ఆలోచన చేసి ముఖ్యమంత్రి ఈ పథకాన్ని తీసుకువచ్చారు. మంత్రిగారు చెప్పినట్టు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఎంపిడివోలు అందరూ కరెక్ట్‌గా ఈ పథకాన్ని అందజేస్తున్నారు. ఈ పథకాన్ని ఇంకా మెరుగ్గా, సరళంగా చేసి రాష్ట్రంలో ఉన్న పేద మహిళలందరికీ ఈ ఇబిసి నేస్తం అందజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటివరకు ఉన్న నార్మ్స్‌ను సరళతరం చేసి ఎక్కువ మంది లబ్ధిదారులకు అందజేస్తారని, దానివల్ల కుటుంబాలకు వెలుగు వస్తుందని, ఆర్థికంగా వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి సొంతంగా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడం, పశువులు కొనుగోలు చేసుకోవడం, రకరకాల పద్ధతుల్లో వాళ్లు డబ్బును వినియోగించుకుని కుటుంబాన్ని ఆర్థికంగా మెరుగుపరుచుకోవడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి ఈ డబ్బులు ఇవ్వడానికి మార్పులు చెయ్యడానికి ఆలోచన చేసి పేద మహిళలందరికీ న్యాయం చెయ్యాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(గౌరవ సభ్యులు శ్రీ పర్వతపూర్ణచంద్ర ప్రసాద్, జి.శ్రీనివాస్‌నాయుడు అందుబాటులో లేరు)

(గౌరవ సభ్యులు శ్రీ చింతల రామచంద్రారెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

**MR.SPEAKER**: You are not a signatory

**శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY) (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING, FOOD PROCESSING)ः** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టుగా ఈ కార్యక్రమం మేనిఫెస్టోలో లేకపోయినా గౌరవ ముఖ్యమంత్రి ఆర్థికంగా వెనుకబడిన ఉన్నత తరగతులకు ఇబిసి నేస్తాన్ని ఇవ్వాలనే లక్ష్యంతో ఈ పథకం తీసుకొచ్చారు. గౌరవ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సులభతరం చెయ్యమన్నారు. అత్యంత సులభతరంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. వెబ్‌పోర్టల్‌లో సూచించిన ప్రకారం సంబంధిత గ్రామ, వార్డు వాలంటీర్లు లబ్ధిదారులకు సంబంధించిన వివరాలు సేకరించి ఒకసారి తనిఖీ చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో సోషల్ ఆడిట్ కోసం ప్రచురిస్తారు. వాటిపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిష్కరించి, వాటికి సంబంధించి సామాజిక తనిఖీ చేపట్టి, తరవాత లిస్ట్‌లో మార్పులు చేయడం

జరుగుతుంది. లబ్ధిదారులందరినీ ఖరారు చెయ్యడం కోసం గ్రామ, వార్డు స్థాయిలో సభ నిర్వహించి, ఆ సభల ఆమోదం పొందిన తరవాత సంబంధిత ఎంపిడివో కానీ, మున్సిపల్ కమీషనర్ కానీ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, వెనుకబడిన తరగతుల ఫైనాన్స్ కో-ఆపరేటివ్‌కు ఆన్‌లైన్ ద్వారా పంపిస్తారు. సంబంధిత జిల్లా కలెక్టర్లు చివరగా ఒకసారి చూసి వాటన్నింటినీ కో-ఆపరేటివ్ చైర్మన్‌కు పంపించిన తరవాత నేరుగా నగదును లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది. ఇది అత్యంత సులభతరంగా నిర్వహిస్తున్నాం. దీనికి సంబంధించి ఎక్కడా ఫిర్యాదులు లేవు. ఎక్కడైనా మిగిలిపోయినా వాటిని కూడా biannual కింద 2021-22 సంవత్సరానికి సంబంధించి రూ.589కోట్లు, 2022-23లో సాంకేతిక కారణాల వల్ల ఎవరికైతే లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాలేదో, వారికి దాదాపుగా రూ.2,35,85,000 జమ చేశాము. అదేవిధంగా అర్హత గల కొత్త లబ్ధిదారులు 5,426మంది ఉన్నారని జాబితా తీసుకువస్తే వాళ్ల ఖాతాలో రూ.8,13,90,000 జమ చేశాం. మరలా డిసెంబర్ నెలలో 863మంది కొత్త లబ్ధిదారులు ఉన్నారంటే వారి ఖాతాలో రూ.1,29,45,000 వెరసి మొత్తం రూ.598.44కోట్లు ఆ రోజు ఇవ్వడంతోపాటు, వైఫల్యం చెందినవి, కొత్తగా అర్హత కలిగిన వాళ్లని ఎంపిక చేసి biannual పద్ధతిలో ఇవ్వడం జరిగింది. అదే విధంగా 2023-24 సంవత్సరానికి రూ.610కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టారు. ఏప్రిల్ మాసంలో ఇబిసి నేస్తం పథకానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వర్తింపచేస్తాం. ఇది సులభతరంగా, సాఫీగా, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందించగలుగుతున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః** చింతల రామచంద్రారెడ్డి గారు మాట్లాడండి. మీరు క్వశ్చన్ మాత్రమే వెయ్యండి.

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు)ః** అధ్యక్షా, నేను సమయం తీసుకోకముందే మీ చెయ్యి బెల్ మీదకు వెళుతుంది. ఆ బెల్ మీద చెయ్యి వేసినప్పుడే మాట్లాడాలనే ఆలోచన కూడా మాకు వెళ్లిపోతోంది.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః** మీరు క్వశ్చన్ గురించి మాట్లాడండి. You are wasting your time.

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY)ః** అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం సమాజంలో సామాజిక వర్గాలకు ఆర్థిక స్వావలంబన చేకూరుస్తుంది. ముఖ్యంగా ఉన్నత వర్గాలలో ఉన్న మహిళలందరికీ ఇబిసి చాలా అద్భుతమైన

కార్యక్రమం. ఎందుకంటే ఈ రోజు ఆవులు కొనుక్కోవడానికి, చిన్న చిన్న పెట్టీ షాపులు పెట్టుకోవడానికి లేదా ఇతర వృత్తులలో జీవించడానికి ఇబిసి పథకం చాలా ఉపయోగపడుతోంది.

**ఉ.9.10**

అధ్యక్షా, తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే ఈబీసీ ద్వారా మనం ఇస్తున్న రూ.15,000/-ను మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక శాసనసభ్యుల ద్వారా ఇస్తే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈబీసీ పథకం గురించి శాసనసభ్యులే చెబుతారు. వారి ద్వారా ధృవీకరణ పత్రాలు అందుకోవడం ద్వారా లబ్ధిదారుల్లో చైతన్యం వస్తుందని మనవి చేస్తున్నాను. సచివాలయాల్లో ఈబీసీ పథకానికి చేసుకున్న దరఖాస్తులు చిన్న చిన్న కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయి. మంత్రి గారిని కోరేది ఏమంటే సచివాలయాల్లో ఈబీసీ నేస్తంకు ఎవరైతే అప్లై చేసుకున్నారో చిన్న చిన్న కారణాలతో తిరస్కరిస్తే ఇబ్బంది అవుతుంది. ఎందుకంటే మేము "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి వెళ్లినప్పుడు ఈబీసీ కార్యక్రమం కింద అప్లై చేసుకున్నాం. చిన్న కారణంతో పెండింగ్ పెట్టారని ప్రజలు చెబుతున్నారు. మంత్రి గారు దీనిని కూలంకషంగా మరొకసారి అధ్యయనం చేసి రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఈబీసీ నేస్తం కింద దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయో అవన్నీ క్లియర్ చేసే విధంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని తమరి ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY) (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING, FOOD PROCESSING):** అధ్యక్షా, అన్ని సంక్షేమ కార్యక్రమాలు స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారానే నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగానే ఈబీసీ నేస్తం కార్యక్రమం కూడా స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు, గౌరవ శాసనసభ్యుల ద్వారానే నిర్వహించడం జరుగుతుందని గౌరవ సభ్యులు చింతల రామచంద్రారెడ్డి గారికి తెలియచేస్తున్నాను. ఈబీసీ నేస్తానికి సంబంధించి పెండింగ్ అనే మాట ఈ ప్రభుత్వంలో వినపడదు. శాచ్యురేషన్ బేసిస్‌లో ఇస్తున్నాం కాబట్టి పెండింగ్ అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. కాకపోతే తిరస్కరణకు గురికాకుండా ఉండాలంటే, నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వాళ్లందరికీ ఇస్తున్నాం. సాంకేతిక కారణాల వలన అర్హత ఉండి తొలగిపోతే జనవరి, 2022లో ఈబీసీ నేస్తం ఇచ్చిన తరవాత దాదాపు 3,92,674 మందికి రూ.589 కోట్లు ఇచ్చాము. తరవాత అర్హత కలిగిన వాళ్లు కొంత మంది ఉన్నారంటే జులైలో 5,426 మందికి రూ.8 కోట్ల 14 లక్షలు ఇచ్చాం. డిసెంబర్‌లో 863 మందికి రూ.1 కోటి 29 లక్షలు అందించాము. 3,92,674 మంది లబ్ధిదారుల్లో సాంకేతిక కారణాల వలన విఫలమైందని 1539 మంది లబ్ధిదారులకు కూడా జూలై, 2022లో ఇచ్చాం. పెండింగ్ అనేది ఎక్కడా లేదు. కొత్తగా అర్హత

కలిగిన వాళ్లకు కూడా ఇచ్చాం కాబట్టి తప్పనిసరిగా అర్హత కలిగిన వాళ్లందరికీ ఇవ్వడమే లక్ష్యం కాబట్టి ఎక్కడన్నా చిన్న చిన్న సాంకేతిక కారణాలున్నా వాటిని కూడా సవరించి ఇస్తాం.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: ప్రశ్న నం.1786 టిడ్కో ఇళ్లు...

**ప్రశ్న నెం.1786(62)** **టిడ్కో ఇళ్లు**

**సర్వశ్రీ డా. నిమ్మల రామానాయుడు, డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, నిమ్మకాయల చినరాజప్ప, అశోక్ బెందాళం, రామకృష్ణబాబు వెలగపూడి-ఎం.ఎల్.ఏ.లు.,**

**గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పూర్తయినట్టి టిడ్కో ఇళ్లు నిర్వహణ లోపం వలన దెబ్బతింటున్నాయనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చినదా?

ఆ) లబ్ధిదారులకు సదరు ఇళ్లను అప్పగించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ;

ఇ) టిడ్కో కాలనీలలో కనీస సౌకర్యాలు లేవనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా ;

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి ?

**గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (డా.ఆదిమూలపు సురేశ్)**:

అ) లేదండీ.

ఆ) ఇప్పటివరకు మార్చి, 2023 నాటికి ప్రభుత్వం నిర్ణయించిన 1.50 లక్షల మంది లబ్ధిదారులలో 48,416 అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పగించింది. మిగిలిన 1.12 లక్షల ఇళ్లను 2023 జూన్/డిసెంబర్ నాటికి అందించాలని ప్రతిపాదించడం జరిగింది.

ఇ) లేదండీ.

ఈ) 24.06.2021 తేదీ గల ఎంఏ & యుడి శాఖ జీ.ఓ.ఎం.ఎస్.నెం.64 ద్వారా టిడ్కో హౌసింగ్ కాలనీలో బాహ్య మౌలిక సదుపాయాల కల్పన కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.3,237.50 కోట్ల మొత్తానికి సవరించిన పరిపాలన మంజూరునిచ్చింది మరియు రెండు దశలలో టెండర్లను కూడా పిలవడం జరిగింది మరియు 1వ దశ పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయి మరియు 2వ దశ పనులు పురోగతిలో ఉన్నాయి.

(పై ప్రశ్న వేసిన తెలుగుదేశం పార్టీ సభ్యులెవరూ సభలో లేరు)

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**ః ప్రశ్న నం.1892, వైఎస్ఆర్ కళ్యాణమస్తు

## వైఎస్ఆర్ కళ్యాణమస్తు

**ప్రశ్న నెం.1892(63)**

**సర్వశ్రీ/శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి, కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి, అబ్దుల్‌హఫీజ్‌ఖాన్, కడుబండి శ్రీనివాసరావు -ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) కళ్యాణమస్తు పథకము యొక్క భావన మరియు అర్హతా ప్రమాణాలేమిటి

ఆ) సదరు పథకము యొక్కలబ్ధిదారులు మరియు వెచ్చించిన మొత్తం యొక్క వివరాలేమిటి

**గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి(డా.మేరుగు నాగార్జున)ః**

అ) ఎస్‌సి/ఎస్‌టి/బిసి/మైనారిటీలు/విభిన్న ప్రతిభావంతులు/బిఓసిడబ్ల్యుడబ్ల్యుబి(సంక్షేమ బోర్డులో నమోదైన భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు)కు చెందిన పేద కుటుంబాల వారు తమ కుమార్తె వివాహాన్ని గౌరవప్రదంగా నిర్వహించడానికి ఆర్థిక సహాయం అందించడమే ఈ పథకం లక్ష్యం.

అర్హతా ప్రమాణాలుః

- వివాహము నాటికి వధువు వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలి వివాహము నాటికి వరుడు 21 సంవత్సరాలు వయస్సు నిండి ఉండాలి.
- వధువు మరియు వరుడు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి మరియు వివాహము తరవాత 30 రోజులలోపు దరఖాస్తు చేసికొని ఉండాలి.
- వితంతువుల విషయంలో తప్ప, మొదటి వివాహానికి మాత్రమే (భార్య చనిపోయిన పురుషులు అర్హులు కారు)
- గ్రామీణ ప్రాంతాలలో ఆదాయము నెలకు రూ.10,000/-ల కంటే మరియు పట్టణ ప్రాంతాలలో నెలకురూ.12,000/-కంటే తక్కువ ఉండాలి.

ఆ) 10-02-2023 తేదీన మొదటి దశలో రూ.38,17,65,000/-ల మొత్తములో 4536 మంది లబ్ధిదారులకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు మరియు వైఎస్ఆర్ షాదీతోఫా పథకం క్రింద ఆర్థిక సహాయం ఇవ్వడమయింది. వివరాలు అనుబంధంలో చూపడమయింది.

**అనుబంధం**

**వైఎస్ఆర్ కళ్యాణమస్తు మరియు వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం పై ఖర్చు చేసిన మొత్తము మరియు లబ్ధిదారుల వివరాలు. (10-02-2023 నాటికి)**

| వరుస సంఖ్య | కేటగిరి | లబ్ధిదారుల సంఖ్య | మొత్తం (రూ.లక్షలలో) |
|---|---|---|---|
| 1. | షెడ్యూల్డు కులాలు | 1546 | 154600000 |
| 2. | షెడ్యూల్డు కులాలు (కులాంతర) | 138 | 16560000 |
| 3. | షెడ్యూల్డు తెగలు | 206 | 20600000 |
| 4. | షెడ్యూల్డు తెగలు (కులాంతర) | 32 | 3840000 |
| 5. | వెనుకబడిన తరగతులు | 1414 | 70700000 |
| 6. | వెనుకబడిన తరగతులు (కులాంతర) | 233 | 17475000 |
| 7. | అల్పసంఖ్యాక వర్గాలు (వైఎస్ఆర్ షాదీ తోఫా) | 928 | 92800000 |
| 8. | విభిన్న ప్రతిభావంతులు | 33 | 4950000 |
| 9. | బిసీసి డబ్ల్యుడబ్ల్యుబి | 6 | 240000 |
| | మొత్తం | 4536 | 381765000 |

**శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (SMT. KOTTAGULLI BHAGYA LAKSHMI)(పాడేరు):** ధన్యవాదాలు అధ్యక్ష. ఈ రోజు మేము అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చిన గౌరవ మంత్రి గారికి మీద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలన్నీ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చిన తరవాత సాధికారం చేసిన సంగతి మనందరికీ తెలుసు. హామీల్లో భాగంగా వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం ద్వారా నిరుపేద కుటుంబాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించి వధూవరులు నూతనంగా పెళ్లి చేసుకున్న తరవాత వారికి ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి కచ్చితంగా కల్పించాలనే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన జరిగిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. Everyone feels that marriages are most memorable occasion. అలాంటి సందర్భంలో పేద కుటుంబం నుంచి వచ్చిన వాళ్లకు సరైన ఆర్థిక సహాయం లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి గారు తీసుకు వచ్చారు. గతంతో పోల్చుకుంటే ఎస్టీలు మ్యారేజ్ చేసుకుంటే టీడీపీ హయాంలో కేవలం రూ.50 వేలు, ఇంటర్‌క్యాస్ట్ మ్యారేజీ చేసుకుంటే రూ.75 వేలు మాత్రమే ఇచ్చేవారు. మన ప్రభుత్వంలో ఎస్టీలకు లక్ష రూపాయలు, ఇంటర్ క్యాస్ట్ మ్యారేజీ చేసుకుంటే రూ.1,20,000 ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు

తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల తరఫున ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, డ్రాపౌట్స్‌ని తగ్గించాలి. గతంలో పదవ తరగతి పాసై ఉండాలన్న అర్హత ఎక్కడా లేదు. కానీ మన ప్రభుత్వం వచ్చిన తరవాత కచ్చితంగా చదువు అనేది చాలా ముఖ్యమైన అర్హతగా తీసుకుని కళ్యాణమస్తు పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే కచ్చితంగా వధూ, వరులు టెన్త్ పాసై ఉండాలనే నిబంధన పెట్టడం మెచ్చుకోదగ్గ విషయం. Physically challenged people, ఎస్సీలు, బీసీలు, మిగతా వర్గాలందరికీ సమన్యాయం చేస్తూ కళ్యాణమస్తు పథకం ద్వారా ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వడమనేది చాలా గొప్ప విషయం. అధ్యక్షా, ఈ పథకాన్ని ముఖ్యమంత్రి గారు అక్టోబర్, 1వ తేది, 2022న ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మేము గ్రామాలకు వెళ్లినప్పుడు మారుమూల ప్రాంతంలోని చాలా మంది టెన్త్ ఫెయిల్ అయిన వాళ్లు, ఆర్థిక పరిస్థితి సరిగాలేక చదువుకోలేని వారున్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాల్లోని వారికి, పేద కుటుంబాల వారికి రిలాక్సేషన్ అవకాశం ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

**డా.మేరుగు నాగార్జున (DR.MERUGU Dr.NAGARJUNA) (MINISTER FOR SOCIAL WELFARE)**ః అధ్యక్షా, ఇది చాలా గొప్ప కార్యక్రమం. పేద ప్రజలు తమ పిల్లలకు పెళ్లి చేయాలంటే చాలా కష్టంగా ఉంటుంది. కొంత కాలం జీతానికి పనిచేస్తామని డబ్బులు అప్పుతెచ్చుకుని పెళ్లిళ్లు చేసే పరిస్థితి. ముఖ్యమంత్రి గారు అది గమనించారు. గత ప్రభుత్వం దాదాపు రూ.68 కోట్లకు పైగా బకాయిలు పెట్టి వెళ్లిపోయింది. పైగా తక్కువ డబ్బులు ఇచ్చేవారు. ఇది వరకు ఎస్సీ కులాలు పెళ్లి చేసుకుంటే రూ.40 వేలు ఇచ్చేవారు. ఈ రోజున మనం లక్ష రూపాయలు ఇస్తున్నాం. ఎస్సీల్లో ఇంటర్‌క్యాస్ట్ మ్యారేజీ చేసుకుంటే రూ.75 వేలు ఇదివరకు ఇస్తే, ఈరోజు రూ.1,20,000 ఇస్తున్నాం. ఇప్పుడే సోదరీమణి చెప్పినట్లుగా ఇది వరకు గిరిజనులకు రూ.50 వేలు ఇస్తే, ఈ రోజు లక్ష రూపాయలు ఇస్తున్నాం. కులాంతర వివాహం చేసుకుంటే గతంలో రూ.75 వేలు ఇచ్చేవారు. ఇప్పుడు రూ.1,20,000 ఇస్తున్నాం. అలాగే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వాళ్లకు రూ.35 వేలు గతంలో ఇస్తే ఈ రోజు రూ.50 వేలు ఇస్తున్నాం. బీసీల్లో ఇంటర్ క్యాస్ట్ మ్యారేజీ చేసుకుంటే ఇదివరకు రూ.50 వేలు ఇచ్చేవారు. ఇప్పుడు రూ.75 వేలు ఇస్తున్నాం. అంటే ముఖ్యమంత్రి గారి గొప్ప ఆలోచన ఏమిటంటే పెళ్లి చేసుకుంటే డబ్బులివ్వడమే ముఖ్యం కాదు.

**ఉ.9.20**

ప్రతి ఒక్కరూ చదువుకోవాలి. చదువుకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి గొప్ప కార్యక్రమాలను చేస్తోంది. దానిలో భాగంగానే పెళ్లి కూతురు, పెళ్లి కుమారుడు ఇద్దరూ తప్పనిసరిగా పదవ తరగతి వరకు చదివి ఉండాలని ఒక నిబంధన పెట్టాం. ప్రతి ఒక్కరూ చదువుకున్నట్లైతే రాష్ట్రంలో ఎక్కడా నిరక్షరాస్యత ఉండదనే ఏకైక ఆలోచనతో ప్రభుత్వం వైఎస్సార్ కళ్యాణమస్తు కార్యక్రమంలో మిళతం చేసింది. తద్వారా ముమ్ముందు గొప్ప ఫలితాలుంటాయి. పేదవాళ్లు తప్పనిసరిగా పదవ తరగతి వరకు చదివి పాస్ అవ్వాలి. తద్వారా జ్ఞానం సముపార్జించుకోవడానికి అవకాశం ఉంటుంది. దానితోపాటు వివాహం చేసుకునేటప్పుడు పెళ్లికయ్యే ఖర్చుల నిమిత్తం ఎవరిపైనా ఆధారపడకుండా ఉండేందుకు అవసరమైన సొమ్మును ముఖ్యమంత్రి గారు సహాయ చేస్తున్నారు.

అధ్యక్షా, పల్లెల్లో బేసిక్‌గా జరిగే కులాంతర వివాహాల వలన సమాజంలో ఉన్న అంటరానితనం వంటి దురాలోచనలను పటాపంచలు చేసి అనేకమంది ఎస్సీలను పెళ్లిచేసుకునేందుకు అవకాశాలు మెరుగుపడతాయి. అదే విధంగా ఎస్టీ మరియు ఇతర కులాల వాళ్లను పెళ్లిళు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. అన్నింటినీ బేరీజు వేసుకుంటే ఒకవైపు నిరక్షరాస్యత తగ్గడం, మరో వైపు ఫైనాన్షియల్ బర్డన్ లేకుండా, ఇంకోవైపు సామాజిక హక్కుల పరిరక్షణకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. వైఎస్సార్ కళ్యాణమస్తు కార్యక్రమం అనేది గొప్ప కార్యక్రమం. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బకాయిలే కాదు, అప్లికేషన్ పెట్టుకునేందుకు కూడా అవకాశం ఉండే పరిస్థితి లేదు. గౌరవ సభ్యురాలు సదరు పథకం గురించి గిరిజనులకు తెలియదు, అవగాహన కల్పించాలని కోరారు. కానీ ప్రతి మూడు మాసాలకొకసారి సదరు పథకాన్ని ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తోంది. ఎవరైనాసరే ప్రతి మూడు నెలలకొకసారి అప్లికేషన్ పెట్టుకోవచ్చు, అప్లికేషన్ పెట్టుకున్న సత్వరమే వైఎస్సార్ కళ్యాణమస్తు పథకం క్రింద అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుండి సహాయం అందుతుందనే విషయాన్ని మరొకసారి తెలియజేస్తున్నాను. ముమ్ముందు తప్పకుండా రాష్ట్రంలోని పేద ప్రజల కుటుంబాలకు వైఎస్సార్ కళ్యాణమస్తు పథకం రక్షణ కవచంలా ఉంటుంది. ధన్యవాదాలు.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: క్వశ్చన్ నం.1910 (64) సర్వశ్రీ నిమ్మకాయల చినరాజప్ప, వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్యేలు.

Minister for Irrigation. Members are not there.

**శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU) (MINISTER FOR IRRIGATION (WATER RESOURCES)**: అధ్యక్షా, గౌరవ సభ్యులు సభకు రాలేదనే విషయం కూడా, ఎవరైతే బయట అబ్జర్వ్ చేస్తున్నారో వారికి అర్థంకావాలనే ఉద్దేశంతో రెండు మాటలు చెప్పాలని భావిస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: చెప్పండి.

**శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU) (MINISTER FOR IRRIGATION (WATER RESOURCES)**: అధ్యక్షా, ఇవాళ నాకు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష సభ్యులు బాగా నచ్చారు. ఎందుకంటే **''అంత్య నిష్టూరం కన్నా, ఆది నిష్టూరం మేలు''** అని, సభకు వచ్చి గొడవ చేసి, సభను సజావుగా జరగకుండా చేసి, మీ మీద కాగితాలు విసిరి, పోడియం ఎక్కి గందరగోళం చేయడంకన్నా అసలు సభకు రాకపోవడమే మంచిదనే ఒక నిర్ణయానికి వారు వచ్చి ఉంటారు. అందువల్ల వచ్చి సభలో గొడవ చేయడం కంటే, సభకు అసలు రాకుండా ఉండటమే మంచిది. అందులో ఎటువంటి సందేహం లేదు. అయితే ఇంకొక రోజు మాత్రమే మిగిలి ఉంది. ఇవాళ వారు సభకు వస్తారో, రారో నాకు తెలియదు. వస్తే రావొచ్చు, that is their discretion. ఇవాళ నాకు పోడియం ముందు కొత్తగా ఒక రెడ్ లైన్ కనిపిస్తుంది. నిన్న, మొన్న లేదనుకుంటా. ఇక్కడ ఉన్న రెడ్ లైన్‌ను కొంచెం ముందుకు, పోడియం దగ్గరకు మార్చారు. కనీసం రేపైనాసరే వారు సభకు రాకపోతే సరే, that is their discretion. ఒకవేళ వస్తే మాత్రం రేపొక్కరోజైనా చాలా స్ట్రిక్ట్‌గా శాసనసభను నడుపవలసిన అవసరం ఉన్నది. ప్రతిపక్ష సభ్యులు ఆ గీత దగ్గరకు వచ్చి రెడ్ మార్క్‌ను టచ్ చేయగానే, గీతను టచ్ చేసినవాళ్లను దయచేసి సస్పెండ్ చేసే ఒక మంచి సంప్రదాయాన్ని సృష్టించి, అమలుచేస్తే భవిష్యత్తు కాలంలో శాసనసభ సజావుగా జరుగుతుందని భావిస్తున్నాను. కాబట్టి రేపు ఒక్క రోజు మాత్రమే శాసనసభ జరుగుతుంది. ప్రతిపక్ష సభ్యులు శాసనసభకు హాజరైతే మాత్రం చాలా స్ట్రిక్ట్‌గా శాసనసభ జరగాలని కోరుతున్నాను. ఎందుకంటే, వారు సభకు వచ్చి శాసనసభ నిర్వహణ ఆఖరు రోజు కాబట్టి ఏదో న్యూసెన్స్ క్రియేట్ చేసి సస్పెండ్ అయి బయటకు వెళ్లాలనే ఆలోచన చంద్రబాబు నాయుడు గారి బుర్రలో ఉంటుంది, వారు దాన్ని ప్రయోగిస్తారు కాబట్టి రేపు చాలా స్ట్రిక్ట్‌గా ఉండి సభను జరపవలసిందిగా మిమ్మల్ని సభ తరఫున వేడుకుంటున్నాం. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కూడా మేమంతా కోరుకుంటున్నాం.

అధ్యక్షా, సభ్యులు వేసిన ప్రశ్నకు సంబంధించి సమాధానం చెప్పమంటే చెబుతాను, లేకుంటే లేదు.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: మీరు చెప్పిన అంశంలో once స్పీకర్ రూలింగ్ ఇచ్చిన తరవాత దాన్ని కచ్చితంగా ఇంప్లిమెంట్ చేయాలని మొన్నటి సంఘటన తరవాత నిర్ణయించాం. కాబట్టి తీసుకున్న నిర్ణయంలో lenient considerations ఏమీ ఉండవు. ప్రతిపక్ష సభ్యులు కూడా మన శాసనసభ్యులే కదా అన్న ధృక్పథంతో మొత్తం సెషన్‌కు వాళ్లను సస్పెండ్ చేయమని మీరంతా కోరినాసరే మళ్లీ వాళ్లు వస్తారు, డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేస్తారనే ఉద్దేశంతో ఒక రోజుకు మాత్రమే గౌరవ సభ్యులను సస్పెండ్ చేయడం జరిగింది. కానీ ఇవాళ ఆ పరిస్థితి కనిపించలేదు కాబట్టి కచ్చితంగా ఇచ్చిన రూలింగ్ స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయబడుతుంది. దాని గురించి ఇప్పుడు అనౌన్స్‌మెంట్ చేస్తున్నాను.

## అనౌన్స్‌మెంట్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియమావళిలోని Sub Rule 4 of 340 నియమాన్ని అనుసరించి ఎవరైనా సభ్యులు సభ వెల్‌లో ఉన్న రెడ్ మార్క్‌ను దాటి పోడియం దగ్గరకు వచ్చినట్లైతే ఎటువంటి తీర్మానం లేకుండా నేను ప్రస్తావించిన సభ్యులు సభ నుంచి మూడు రోజుల సస్పెండ్ లేదా సమావేశ కాలం మిగిలిన సమయానికి సస్పెండ్ చేయబడతారని సభ్యులకు తెలియజేస్తున్నాను. సభ్యులు నియమాన్ని గుర్తించాలని తెలియజేస్తున్నాను. అది సభ హుందాతనం కోసం, సభ ఔన్నత్యం కోసం, మిగిలిన సభ్యుల ప్రివిలేజెస్‌ను రక్షించడం కోసం, సభ సమయం వృథాకాకుండా ఉండటం కోసం, ప్రభుత్వం చేస్తున్న అనేక కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం శాసనసభకు ఉంది కనుక కచ్చితమైన ఈ నిర్ణయం ప్రకటించడం జరిగింది. As record this announcement, hereafter strictly it is going to be implemented".

(సభ్యులు బల్లలు చరిచారు)

Question No.1910 (64) , Minister for Irrigation.

**ప్రశ్న నం.1910(64)** **ఏలేరు జలాశయం ఆధునికీకరణ**

**సర్వశ్రీ నిమ్మకాయల చినరాజప్ప, వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన నీటిపారుదల (జలవనరుల) శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:**

అ) తూర్పు గోదావరి జిల్లాలో ఏలేరు రిజర్వాయర్ ఆధునీకరణ పనులు పూర్తిగా నిలిచిపోయాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే అందుకు గల కారణాలేమిటి; మరియు

ఇ) ఆధునీకరణ పనులను పునరుద్ధరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**గౌరవ నీటిపారుదల (జలవనరుల) శాఖ మంత్రి (శ్రీ అంబటి రాంబాబు):**

అ) లేదండీ. పని పురోగతిలో ఉంది. మొదటి దశ పని 59.81 శాతం పూర్తయింది. మరియు మిగిలిన 40.19 శాతం భూసేకరణకు సంబంధించిన సమస్యల కారణంగా పెండింగులో ఉంది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) మొదటి దశ పనులు పురోగతిలో ఉన్నాయి. ఏజెన్సీ పనులు ప్రారంభించనందున రెండవ దశ పనులను రద్దు చేయడమయింది. ప్రస్తుత ఎస్.ఎస్.ఆర్. ప్రకారం సవరించిన అంచనాలను రూపొందించడమవుతున్నది.

***

**MR.SPEAKER**: Members are not there.

Question No.1861(65), Minister for Social Welfare.

## డా.బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం

**ప్రశ్న నం.1861 (65)**

**సర్వశ్రీ/ శ్రీమతి కైలే అనిల్ కుమార్, టి.జె.ఆర్. సుధాకర్ బాబు, గొల్ల బాబు రావు, కంబాల జోగులు, ఉండవల్లి శ్రీదేవి, అలజంగి జోగారావు– ఎమ్మెల్యేలు .**

**గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారాన్ని తెలియజేస్తారా:**

అ) అమరావతిలో 125 అడుగుల ఎత్తైన డా. బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని నెలకొల్పడానికి 2014–2019లో ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు వివరాలేమిటి?

ఆ) ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సదరు ప్రాజెక్టు వివరాలేమిటి; మరియు

ఇ) ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తాల వివరాలతో పాటుగా ప్రస్తుతం సదరు ప్రాజెక్టు ఏ దశలో ఉంది?

**గౌరవ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (డా. మేరుగు నాగార్జున):**

అ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 25.01.2017 తేదీ గల ఎస్.డబ్ల్యూ (సివి.పి.ఓ.ఎ) శాఖ, జి.ఓ.ఆర్.టి. నం.28 ద్వారా గుంటూరు జిల్లా, అమరావతిలో 125 అడుగుల డా.బి.ఆర్.

అంబేడ్కర్ విగ్రహంతో పాటు అంబేడ్కర్ స్మృతివనం కోసం ఆమోదం తెలిపింది. నిధులు సరిపోకపోవడంతో ప్రాజెక్టులో పెద్దగా పని జరగలేదు.

ఆ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలోని స్వరాజ్ మైదాన్‌లో రూ.268.46కోట్ల వ్యయంతో పార్క్, గార్డెన్ మరియు ల్యాండ్ స్కేపింగ్ అభివృద్ధితో పాటుగా 125 అడుగుల డా.బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయడానికి సాంఘిక సంక్షేమ (సివి.పి.ఓ.ఎ) శాఖ, 07.07.2020 తేదీగల జి.ఓ.ఆర్.టి.నం.244 మరియు 08.03.2021 తేదీగల జి.ఓ.ఆర్.టి.నం.43 ద్వారా సాంఘిక సంక్షేమ (సివి.పి.ఓ.ఎ) శాఖ ఉత్తరువులు జారీ చేసింది.

ఇ) పని పురోగతి:

1) పీఠం పని పూర్తయింది.
2) విగ్రహం ఏర్పాటు పని పురోగతిలో ఉంది.
3) కాంపౌండ్ వాల్ పని పురోగతిలో ఉంది.
4) కన్వెన్షన్ సెంటర్ పని పురోగతిలో ఉంది.
5) విగ్రహం కోసం కంచు సేకరణ పూర్తయింది.
6) విగ్రహం ఫ్యాబ్రికేషన్ పని పురోగతిలో ఉంది.

ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తం రూ.70.00కోట్లు.

**శ్రీ కైలే అనిల్‌కుమార్(SRI KAILE ANIL KUMAR)(పామర్రు)**: ధన్యవాదాలు అధ్యక్షా, డా.బి.ఆర్. అంబేడ్కర్ గారి విగ్రహం ఏర్పాటు విషయంలో ఎవరికి చిత్తశుద్ధి ఉందనే విషయంలో మంత్రి గారు స్పష్టంగా చెప్పారు. అంబేడ్కర్ గారు చూపిన దారిలోనే నిజంగా నడుస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అని మనమంతా భావించాలి. ఎందుకంటే గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో అంబేడ్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టి, ఎన్నో మాటలు చెప్పిన వాళ్లను మనం చూశాం. ఎందుకు అంబేడ్కర్ గారి విగ్రహాన్ని స్థాపించలేదని గత ప్రభుత్వాన్ని ఆ రోజున మేమంతా అడిగితే ఇప్పుడు సమాధానం చెప్పిన మంత్రి గారిని కూడా అరెస్ట్ చేసిన పరిస్థితులను మనం చూశాం. కానీ జగన్మోహన్ రెడ్డి గారు బాధ్యతలు చేపట్టిన అనతికాలంలో ఈ రోజు విజయవాడ నడిబొడ్డున ఉన్న పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్‌లో డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి విగ్రహాన్ని స్థాపించడం వారి నిబద్ధతకు నిదర్శనమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను సమాజంలో ముందుకు తీసుకురావాలి, సమాజంలో వాళ్లందరూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నందున వాళ్లను ముందుకు తీసుకురావాలని ఆనాడు

డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భావించారు. అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అడుగులు వేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఎందుకంటే ఈ వ్యవస్థలో మార్పు రావాలంటే ముందుగా విద్యా వ్యవస్థలో మార్పు తీసుకురావాలని ముఖ్యమంత్రి గారు భావించి అందుకు అనుగుణంగా ఈ రోజు విద్యారంగంలో ఎన్నో మార్పులకు శ్రీకారంచుట్టారు. తద్వారా మంచి ఫలితాలను మనం చూస్తున్నాం. అంతటి మంచి కార్యక్రమం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మంత్రి గారిని ఒక విషయం అడుగుతున్నాను. అంబేడ్కర్ గారి విగ్రహాన్ని ఎప్పటిలోగా ప్రజల దర్శనార్థం ప్రారంభిస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

**ఉ.9.30**

**శ్రీ కంబాల జోగులు(SRI KAMBALA JOGULU)(రాజాం)**: అధ్యక్షా, ముందుగా మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రపంచ మేధావి డా.బి.ఆర్.అంబేడ్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మన దేశ రాజ్యాంగాన్ని అద్భుతంగా రచించిన విషయం మనందరికీ తెలుసు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మొదలైన అన్ని వర్గాలకు చెందిన పేద వారు నేడు అభివృద్ధి చెందుతున్నారంటే ఆయన రాసిన రాజ్యాంగమే అని చెప్పవచ్చు. ఆ కాలంలోనే ఎం.ఏ. పి.హెచ్.డి.డి.ఎస్సీ, డి.లిట్ వంటి ఉన్నత చదువులను అభ్యసించిన గొప్ప వ్యక్తి డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు. అటువంటి మహానుభావుడికి గత ప్రభుత్వం ఏమీ చేయలేదు. వారికి ఎటువంటి చిత్తశుద్ధి లేదు. మన రాష్ట్రంలో నేడు గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఒక రాజ్యాంగ బద్ధమైన, అవినీతి రహిత పరిపాలన జరుగుతోంది. మన రాజ్యాంగం ప్రకారం ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్యను, పేదలందరికీ మంచి వైద్యాన్ని అందించడం కోసం నేడు మన ముఖ్యమంత్రి గారు జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన, జగనన్న అమ్మఒడి వంటి పథకాలను అమలు చేస్తున్నారు.

అధ్యక్షా, ఆనాడు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు వీధి దీపాల్లో చదువును ప్రారంభించి, బొంబాయి విశ్వవిద్యాలయం, కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ వంటి విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించి, భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన మంచి పనులను గుర్తిస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల కంచు విగ్రహాన్ని నిర్మించడం జరుగుతోంది. ఇప్పటికే ఆ విగ్రహ కోసం సుమారు రూ.70కోట్లు ఖర్చు చేశారు. ఆ విగ్రహం పనులు పురోగతిలో ఉన్నాయి. డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి కంచు విగ్రహాన్ని ప్రతిష్టించడం భారతదేశ చరిత్రలో గొప్ప విషయం. మేమంతా ఈ రోజు శాసనసభ్యులుగా ఉన్నామంటే డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు రచించిన రాజ్యాంగం వల్లనే అని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం మాటలతో కాలక్షేపం చేసింది గానీ

డా.అంబేడ్కర్ గారి విగ్రహ ప్రతిష్టాపన విషయంలో ఏమీ చేయలేదు. మన ప్రభుత్వం విజయవాడలో సుమారు రూ.268.46కోట్లతో డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి 125 అడుగుల కంచు విగ్రహాన్ని నిర్మించడం చాలా గొప్ప విషయం. ఈ ప్రభుత్వంలోనే ఆ విగ్రహం పనులు పూర్తి చేసినట్లయితే మన ముఖ్యమంత్రి గారికి మంచిపేరు వస్తుంది. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి తమరి ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ అలజంగి జోగారావు(SRI ALAJANGI JOGARAO)(పార్వతీపురం)**: అధ్యక్షా, ధన్యవాదాలు. నేడు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి గొప్పతనం గురించి ఈ సభలో మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు తమరికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి శిరస్సు వంచి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను. డా. అంబేడ్కర్ గారి విగ్రహ ప్రతిష్టాపన అంటే ఈ రాష్ట్రంలో ఉన్న దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా చెప్పవచ్చు. మన రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో ఏ ప్రభుత్వమూ చేపట్టని విధంగా దళితులను స్వంత మనుషులుగా పూర్తి స్థాయిలో గుర్తించి ముందుకు తీసుకుని వెళుతున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వమని చెప్పవచ్చు. డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు భారతదేశం పేరు ప్రఖ్యాతులను ప్రపంచానికి ఏ విధంగా చాటి చెప్పారో మనందరికీ తెలుసు. అత్యంత ప్రముఖమైన మొదటి ఏడు మంది వ్యక్తుల్లో డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు మొదటి వ్యక్తి. ఈ ప్రపంచంలోనే నేడు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి పుట్టినరోజును World Knowledge Dayగా ప్రకటించారంటే ఆయన ఖ్యాతి ఏ స్థాయిలో ఉందో ఒకసారి ఆలోచించవలసిన బాధ్యత మనందరిపై ఉంది. గత ప్రభుత్వం దళిత జాతిని నమ్మించి, మోసం చేసి, అవమానానికి గురిచేయడం జరిగింది. డా.అంబేడ్కర్ గారి స్మృతివనాన్ని ఏర్పాటు చేస్తామని హామీనిచ్చి, మాట తప్పిన చంద్రబాబునాయుడు గారిని దళిత జాతి ఎన్నడూ క్షమించదని భావిస్తున్నాను.

అధ్యక్షా, నేడు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి విగ్రహాలు అమెరికాలో 68 విగ్రహాలు, జపాన్ దేశంలో 49, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 78వేలు మహారాష్ట్రలో 30,700విగ్రహాలు ఉన్నాయి. అణచివేయబడిన కులాలు ఏవైతే ఉన్నాయో, ఎవరైతే బాధితులున్నారో, ఎవరైతే నిర్లక్ష్యం కాబడ్డారో వారందరినీ గుర్తించే విధంగా డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి స్ఫూర్తితో "నీకోసం జీవిస్తే నీలోనే ఉంటావు, జనం కోసం జీవిస్తే జనంలో ఉంటావనే" ఆలోచనతో మన ప్రభుత్వం ముందుకు వెళుతోంది. డా.అంబేడ్కర్ గారి స్ఫూర్తిని ఈ జాతికి, ఈ సమాజానికి తెలియజేయడం కోసం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు చేస్తోన్న కృషికి ఒక దళిత శాసనసభ్యుడిగా ఆయనకు పాదాభివందనాలు తెలుపుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చిన తమరికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ కొండేటి చిట్టిబాబు(SRI KONDETI CHITTIBABU)(పి.గన్నవరం)**: అధ్యక్షా, డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి గురించి మాట్లాడడం కోసం నాకు ఈ అవకాశం ఇచ్చిన తమరికి నా ధన్యవాదాలు. భారతదేశ ప్రజలంతా దైవంగా పూజించే డా.బి.ఆర్. అంబేడ్కర్ గారి 125 అడుగుల కంచు విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారికి మా దళితులందరి తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందడం, కొలంబియా విశ్వవిద్యాలయంలో డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించడం సామాన్య విషయం కాదు. ఇది భారతీయులందరికీ ఎంతో గర్వకారణమని భావిస్తున్నాను. డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు రచించిన రాజ్యాంగంలో ఆయన ప్రతిపాదించిన రిజర్వేషన్ల వల్లనే మా అందరికీ శాసనసభ్యులుగా అవకాశం వచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారు ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో ప్రజలంతా గుర్తిస్తున్నారు. డా.బి.ఆర్. అంబేడ్కర్ గారి ఆలోచనా విధానం ఆచరణలో చూపిస్తూ, అందరికీ సమన్యాయం చేస్తూ, మాకు ఉప ముఖ్యమంత్రి పదవులను కూడా ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలందరి తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏప్రిల్ 14వ తేది డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పుట్టినరోజు నాటికి ఆయన విగ్రహం పనులు పూర్తిచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**డా.మేరుగు నాగార్జున (DR.MERUGU Dr.NAGARJUNA) (MINISTER FOR SOCIAL WELFARE)**: అధ్యక్షా, ధన్యవాదాలు. డా.బి.ఆర్. అంబేడ్కర్ గారి విగ్రహాన్ని ఎందుకు పెట్టవలసి వచ్చిందో, ఏ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిందో సోదరులు చాలా విపులంగా చెప్పారు. గతంలో జరిగిన ఒక విషయాన్ని ఈ సందర్భంగా చెప్పవలసి ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని రూ.100కోట్లతో పెడతామని చెప్పారు. పాపం వారి తప్పేమీ లేదు. వారికి డా. అంబేడ్కర్ గారిపై ఎంతో త్రికరణ శుద్ధి, గౌరవం, ప్రేమ ఉన్నాయని మేము నిజంగా అనుకున్నాము. అయితే, వాస్తవం ఏమిటంటే డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి విగ్రహాన్ని పెట్టకూడదనేది వారి నిగూఢమైన ఆలోచన. మన అసెంబ్లీకి సమీపంలో ఉన్న ముళ్లపాదల్లో ఆయన విగ్రహం పెట్టాలని గతంలో వారు ప్రయత్నించారు. మేము అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాము. గత ప్రభుత్వం డా.అంబేడ్కర్ గారి విగ్రహం ఎలా పెడుతుందో అప్పటి ప్రతిపక్షనాయకుడు జగన్మోహన్ రెడ్డిగారు నన్ను ఒకసారి చూసి రమ్మన్నారు. వారు పెడుతున్న విగ్రహం చూడడానికి నేను అక్కడకు వెళితే ఆ రాత్రంతా నన్ను ఈ ప్రాంతంలోనే తిప్పి మరునాడు ఉదయం 9 గంటలకు ఆనాడు నన్ను అరెస్ట్ చేశారు. డా.అంబేడ్కర్ గారి విగ్రహం చూడడానికి వచ్చిన నన్ను ఎందుకు అరెస్ట్ చేశారని

నేను అడిగితే పోలీసులు సమాధానం చెప్పలేకపోయారు. వాస్తవానికి వారి ఆలోచన ఏమిటంటే ఆనాడు అంబేడ్కర్ గారి విగ్రహం పెట్టడం లేదు. అక్కడ ఎటువంటి విగ్రహం లేదు. నాలాంటి వాడు అక్కడకు వెళ్లి విగ్రహం పెట్టలేదని బయటకు చెబుతానని ఆనాడు నన్ను అరెస్ట్ చేశారు.

అధ్యక్షా, అదృష్టవశాత్తూ, గౌరవ జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడో ఒకచోట డా.అంబేడ్కర్ గారి విగ్రహం పెడతారని మేము అనుకున్నాము. ఫలానా చోట ఆయన విగ్రహం పెట్టాలని ఈ సభలో ఉన్న మేమెవరూ ముఖ్యమంత్రి గారిని కోరలేదు. కానీ, ఖరీదైన, బ్రహ్మాండమైన స్థలంలో, యోధానుయోధులు నివాసమున్న ప్రాంతం, ప్రతిష్టాత్మకమైన ప్రాంతం విజయవాడ నడిబొడ్డున 18.5 ఎకరాల స్థలంలో 125 అడుగుల అంబేడ్కర్ గారి కంచు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడమనేది నిజమైన చిత్తశుద్ధి అని చెప్పవచ్చు. మేము ఆనాడు చాలా ఆశ్చర్యపోయాము.

**ఉ.9.40**

ఏదో వంద, రెండు వందల కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అనుకున్నాం. అందుకు భిన్నంగా ఇప్పటికే రూ.268కోట్ల మంజూరు చేశారు. ఇంకొక రూ.106కోట్లు కావాల్సివస్తే ఆ మొత్తానికి కూడా అనుమతి ఇచ్చారు. దీనితోపాటు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి మరో రూ.6.00కోట్లు కావాలంటే ఇచ్చేందుకు అంగీకరించారు. దాదాపు రూ.400కోట్లపై చిలుకు ఖర్చవుతుంది. గౌరవ సభ్యులు జోగారావు గారు చెప్పినట్లు అంబేడ్కర్ గారు పుట్టిన రోజును ప్రపంచ నాలెడ్జ్ డే గా ప్రకటించవచ్చు. డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు "సింబల్ ఆఫ్ సోషల్ జస్టిస్". రాబోయే రోజుల్లో భావి తరాలు మరలా ఇటువంటి మేధావిని చూసుకోవాలని, భావితరాల స్మారక చిహ్నంగా ఉండాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు గొప్ప నిర్ణయం తీసుకున్నారు.

గౌరవ సభ్యులు అంబే అంబేడ్కర్ గారి విగ్రహాన్ని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారని అడిగారు. ఏప్రిల్ నెల 14వ తేదీకి పూర్తి చేద్దామని ముఖ్యమంత్రి గారు ఉవ్విళ్లూరారు. అందుకు పనులు సహకరించడం లేదు. నైపుణ్యం కలిగిన పనులు చేసే వారిని వేరే ప్రాంతాల నుండి తీసుకు రావాల్సి వస్తోంది. ఎక్కడా డీవియేట్ కాకుండా, ఒక్క నిమిషం కూడా ఆపకుండా నిర్విరామంగా పనులు చేస్తున్నారు. ఈ సంవత్సరం జూలై నెలాఖరు నాటికి అంబేడ్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న బలమైన సంకల్పంతో ఉన్నాం. బలమైన నాయకుని ఆలోచన ఫలప్రదమౌతుందని, ఒక చరిత్రగా నిలుస్తుందని సంకల్పించాం. దేశం నలుమూలల నుండి విజయవాడకు వచ్చి అంబేడ్కర్ గారి విగ్రహాన్ని చూడాలని, అంబేడ్కర్ ఆలోచనా విధానాలతో ఈ దేశంలో పరిపాలన చేయాలి, భావితరాల భవిష్యత్‌కు మార్గదర్శకంగా ఉండాలని, ఆ మార్గదర్శకత్వానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతీకగా నిలుస్తారనే

ఆలోచనతో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఎవరు ఈ అంబేడ్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారంటే ఒక మనసున్న ప్రభుత్వం, ఒక మనసున్న రాజకీయ కుటుంబం ఏర్పాటు చేసిందని, రాజశేఖరరెడ్డి గారి కుమారుడు ఏర్పాటు చేశారని చెబుతారు. మహోన్నతమైన వ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటు చేశామంటే నభూతో నభవిష్యత్ అధ్యక్షా. సాంఘిక సంక్షేమ మంత్రిగా నేను పనిచేయడం, గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా అంబేడ్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ పరిపాలనా కార్యక్రమాల్లో భాగంగా తన సమయాన్ని కొంత కేటాయించుకుంటూ అనుక్షణం స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అది అంబేడ్కర్ గారి మీద గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉన్న ప్రేమ, గౌరవం, విశ్వాసంగా పేర్కొనవచ్చు. అటువంటి ముఖ్యమంత్రి మనకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను.

**డా. ఆదిమూలపు సురేశ్ (DR. AADIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT)**: అధ్యక్షా, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల వారికి అందని ద్రాక్షగా ఉన్న విద్యను అందరికీ అందించే విధంగా ఉండాలని ఆలోచన చేశారు. మేము అప్పట్లో ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నాము. ప్రైవేట్ విద్యాలయాలైన కాన్వెంట్స్, కార్పొరేట్ పాఠశాలలో చదువుకోవాలంటే మా ఆర్థిక స్థోమత చాలలేదు. మేమంతా మొదటి తరం నుండి వచ్చిన వాళ్లము. మా కుటుంబంలో, మా పూర్వీకులెవరూ ఇప్పటి వరకు సివిల్ సర్వీసెస్‌లో పనిచేయలేదు. నేను మొదటి సారిగా సివిల్ సర్వీసెస్ రాస్తున్నప్పుడు ప్రిలిమ్స్ పాసై మెయిన్స్‌కు ఎంపికయినప్పటికీ సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక అయిన వారు ఎలా ఉంటారో నేను చూడలేదు. నేను మొదటిసారిగా ఇంటర్యూకు వెళ్లిన సమయంలోనే సివిల్ సర్వీసెస్ ఉద్యోగులు ఇలా ఉంటారని చూడగలిగాను. మేము ఇంగ్లీషు మీడియంలో చదువుకోలేదు. ఏడవ తరగతి వరకు నేను తెలుగు మీడియంలోనే చదువుకున్నాను. ఈ విధంగా కొన్ని లక్షల కుటుంబాలు ఉన్నత విద్యను, ముఖ్యంగా ఇంగ్లీషు మీడియంలో చదువుకునేందుకు అవకాశం లేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి, అన్ని వసతులు కల్పించి ఫౌండేషన్ స్కూల్స్ అనే కాన్సెప్ట్‌ను తీసుకువచ్చి సబ్జెక్ట్ వైజ్ టీచర్స్‌ను నియమించి భావితరాలకు ముఖ్యంగా దళిత జాతులకు ఒక బంగారు భవిష్యత్ కల్పించే కార్యక్రమాలను చరిత్రలో ఎవరూ చేయలేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి విద్యమీద ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వాలను మనం చూడలేదు. అంతే కాకుండా సామజిక న్యాయం అన్నది

బహుశా కేవలం మాటలకే పరిమితం అయిన పరిస్థితిని మనం చూశాం. సామాజిక న్యాయం చేస్తామని చెప్పిన గత ప్రభుత్వాలను మనం చూశాం. బీసీలకు, ఎస్సీలకు ఏవేవో మేలు చేస్తామని చెప్పారు. కానీ మనసులో మాత్రం విషం కక్కేవారు. ఎస్సీలకు పరిశుభ్రత ఉండదు, వారికి చదువు రాదు, ఎస్సీలుగా పుట్టాలని ఎవరన్నా కోరుకుంటారా అనే ఆలోచనను వారి మనసులో ఉంచుకుని పెదవులతో మాత్రం సామాజిక న్యాయం కల్పిస్తామంటూ మాటలు చెప్పేవారు.

డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి విగ్రహాన్ని విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు చేయడం అనేది మామూలు విషయం కాదు. ఎందుకంటే గత ప్రభుత్వం స్వరాజ్ మైదానంలో కమర్షియల్ షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయాలని సంకల్పించారు. కేవలం రియల్ ఎస్టేట్, ఆర్థికంగా లాభం పొందాలన్న ఆలోచనే చేస్తుండే వారు. ఆ స్థలం కూడా అత్యంత ఖరీదు కలిగినది. ఇప్పుడున్న ధరల ప్రకారం ఎకరం రూ.100కోట్లు వరకు ఉంటుంది. 20ఎకరాలున్న ఆ స్థలం రూ.2000కోట్ల ధర పలుకుతుంది. ప్రస్తుతం గౌరవ ముఖ్యమంత్రి గారు అటువంటి ఆలోచన చేయలేదు. That is the symbol of representation and the symbol of Social Justice.

సామాజిక న్యాయానికి ఒక నిలువెత్తు స్వరూపంగా అక్కడ ఉండాలని సంకల్పించారు. రూ.400కోట్లు కేటాయించారు. ఆ మొత్తం ఇంకా ఎంతకు పెరుగుతుందో తెలియదు. అంబేడ్కర్ గారి విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడం వలన అంబేడ్కర్ గారి భావజాలం, ఆలోచనా విధానాలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నారు. ఈ ప్రభుత్వంలో పనిచేస్తున్న మంత్రి మండలిని గమనించినట్లైతే నూటికి డెబ్బది శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అవకాశం కల్పించారంటే అది మామూలు విషయం కాదు. అందుకు ఒక కమిట్‌మెంట్, నిబద్ధత, విశ్వసనీయత, దయార్ద్ర హృదయం ఉండాల్సి ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్ని కార్యక్రమాలు చేసినా అంబేడ్కర్ గారిని ఏ విధంగా గుండెల్లో ఉంచుకుని ఉన్నారో అదే విధంగా జగన్మోహన్‌రెడ్డి గారిని మేము గుండెల్లో ఎప్పుడూ పెట్టుకుని ఉంటామని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు భావి తరాలు గుర్తించుకునే విధంగా పనిచేస్తున్నందుకు ఈ సభ ద్వారా తీర్మానం చేసేందుకు కచ్చితంగా మాకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఒక తీర్మానం మూవ్ చేద్దాం. సామాజిక న్యాయానికి నిలువెత్తు సాక్ష్యం జగన్మోహన్‌రెడ్డి గారని రాష్ట్ర ప్రజలు గుర్తించారు. సభ ద్వారా మనము కూడా ఒక తీర్మానం మూవ్ చేద్దామని కోరుతున్నాను.

**డా.మేరుగు నాగార్జున (DR.MERUGU Dr.NAGARJUNA) (MINISTER FOR SOCIAL WELFARE)**ః అధ్యక్షా, చాలా గొప్ప ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారు బాధ్యతలు

చేపట్టినప్పటి నుండి దళిత సంక్షేమంకోసం పాటుపడుతూ, దూర దృష్టితో దళితుల అభ్యుదయానికి కృషి చేస్తున్నారు. మేము ఊరికి దూరంగా ఉండే పల్లెల నుండి వచ్చిన వారము. చదువు విలువ తెలిసినవారము. నేను చర్చిలో చదువుకున్నాను. పాఠశాల లేదు, టాయ్‌లెట్స్‌కు పోవాలంటే ఎక్కడో దూరంగా పారే ఒక కాలువ దగ్గరకు వెళ్లాల్సి వచ్చేది. మా తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేసుకుంటుండే వారు.

**ఉ.9.50**

మా తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేసుకుంటున్నా, 5వ తరగతిలో ఏబీసీడీలు నేర్చుకున్నాము. 10వ తరగతిలో ఇంగ్లీషు రైటింగ్ కలిపి రాయడం, చదువుకోవడం నేర్చుకున్నాము. మేము పై చదువులు చదువుకున్నా గానీ ఇంగ్లీషు చదవడం, మాట్లాడడంలో వెనుకబడే ఉన్నాము. ఈ పోటీ ప్రపంచంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు పేదవారిగా ఉన్న మా స్థితి, మా కులాల అభ్యున్నతి గమనించిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు చదువుకు ప్రాముఖ్యత ఇచ్చి, చదువుకు ఎన్ని కోట్లు కావాలన్నా గ్రౌండ్ లెవల్ నుంచి పికప్ చేసి, ఈ రోజు మూడవ తరగతి నుంచి ఇంగ్లీషులో సబ్జెక్టు వైజ్‌గా టీచర్లను  నియమించడం, ఆంగ్ల మాధ్యమాన్ని, సీబీఎస్ఈ సిలబస్‌ను తీసుకురావడం, కాంపిటీటివ్ స్పిరిట్‌ను తట్టుకోవడానికి తయారుచేసే విధానం మా కులాలకు చాలా ఉపయోగకరమైంది. రాబోయే రోజుల్లో మా భావితరాల భవిష్యత్తును భుజాన వేసుకుని పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారేనని ఎవరైనా కొనియాడాలి. ఏదో మేము ఆ పార్టీలో ఉన్నాము, ఆ నాయకుని కింద ఉన్నాం, ఆయనతో పనిచేస్తున్నామని మేము చెప్పుకున్నా, బయట ప్రతి ఒక్కరూ ఆలోచిస్తున్నారు. చదువు, ఇళ్లు, ఆరోగ్యం ఎవరికి కావాలి, ఈ పేద పిల్లలకు, మాకు కావాలి.  ఇదివరకు మావాళ్లు ఆరోగ్యం బాగోక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ఇంటికి తీసుకొచ్చి అనువులు బాసే పరిస్థితి నుంచి, నేడు ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి ధైర్యంగా వైద్యం చేయించుకుని, ఆరోగ్యంగా ఇంటికొచ్చి, ఖర్చులకు కూడా డబ్బులిచ్చే ప్రభుత్వాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి, చదువు విషయంలో, ఆంగ్ల మాధ్యమంతోపాటు ఈ పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా తయారుచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు.

అట్లాగే ఇల్లు లేని వాళ్లకు ఇల్లు ఇచ్చే పరిస్థితి.  మాలాంటి గ్రౌండ్ లెవల్‌లో ఉన్నవారికి కావాలి. 31లక్షల ఇళ్లు ఇచ్చారంటే, చాలా నిశితంగా ఆలోచించమని వేడుకుంటున్నాము. ఎస్సీలకు స్కీములు రావడం లేదని, ఏదో ఒక రకంగా గుడ్డ కాల్చి నెత్తిన వేయాలని కొంతమంది మాట్లాడుతుంటారు. గ్రౌండ్ లెవల్‌లో ఈ స్కీమ్‌లు ఎవరికి ఉపయోగపడుతున్నాయో గమనించమని అడుగుతున్నాము. ఇంత గొప్ప కార్యక్రమాలు మా యందు దయతో చేసే ముఖ్యమంత్రిగారికి మంత్రిగారు డా.ఆదిమూలపు

సురేశ్‌గారు చెప్పినట్లుగా ఈ గొప్ప సభలో ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు అవకాశం ఇవ్వాలని, తప్పకుండా అవకాశం ఇస్తారని మీద్వారా వేడుకుంటున్నాను. ధన్యవాదాలు.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**ः మీరు తీర్మానాన్ని ప్రవేశపెట్టండి. రేపు దానిమీద స్పెషల్ డిస్కషన్ అలా చేస్తాను. ప్రశ్న నం. 1905, కల్తీ విత్తనాల వల్ల పంటనష్టం

## కల్తీ విత్తనాల వల్ల పంటనష్టం

**ప్రశ్న నం. 1905(66)**

**సర్వశ్రీ ఏలూరి సాంబశివరావు, మంతెన రామరాజు, డా.నిమ్మల రామానాయుడు, నిమ్మకాయల చినరాజప్ప – ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచం తెలియజేస్తారా?**

అ)రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో నకిలీ విత్తనాల వల్ల రైతులు పంట నష్టపోయారన్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా?

ఆ)అయితే, అందుకు సంబంధించిన జిల్లా వారీ వివరాలు ఏమిటి? మరియు

ఇ) పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి)ः**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సిగ్నటరీస్ ఎవరూ అందుబాటులో లేరు)

## అన్ని పంటలకు కనీస మద్ధతు ధర

**ప్రశ్న నం.1873 (67)**

**సర్వశ్రీ డా. మొండితోక జగన్మోహన్ రావు, వసంత వెంకట కృష్ణ ప్రసాద్, మద్దిశెట్టి వేణుగోపాల్, టిజెఆర్ సుధాకర్ బాబు, కుందూరు నాగార్జున రెడ్డి – ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడిన అన్ని పంటలకు కనీస మద్ధతు ధర (ఎంఎస్‌పి) అందించడంలో ప్రభుత్వం యొక్క చొరవ వివరాలు ఏమిటి?

ఆ) సుబాబుల్ రైతులకు మెరుగైన ధర అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఏమిటి మరియు ఆ వివరాలు ఏమిటి?

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి) సమాధానం:**

అ) ప్రభుత్వం రూ.3,000ల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి (పిఎస్ఎఫ్) ఏర్పాటు చేసింది. కనీస మద్ధతు ధర కంటే తక్కువకు విక్రయించే పంటలకు అలాగే భారత ప్రభుత్వ కనీస మద్ధతు ధర పథకం పరిధిలోకి రాని మరియు సాధారణ ధర కంటే చాలా తక్కువకు విక్రయించే పంటలకు మార్కెట్ జోక్యాన్ని అందించడానికి ఈ నిధి లక్ష్యంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో గణనీయంగా పండించే మరియు భారత ప్రభుత్వం యొక్క కనీస మద్ధతు ధర పథకం పరిధిలోకి రాని మరో 6పంటలకు కూడా కనీస మద్ధతు ధరను ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది.

ఆ) పారదర్శకతను తీసుకురావడానికి మరియు రైతులకు కష్టాలను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న కొన్ని కార్యక్రమాలలో ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ఆర్‌బికెలను సేకరణ మరియు సేకరణ కేంద్రాల యూనిట్‌గా ఆర్‌బికె/గ్రామ స్థాయిలో ప్రారంభించడమయింది.

ఆర్‌బికె స్థాయిలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (విఎఎ) ద్వారా రైతు నమోదు మరియు చిన్న మరియు సన్నకారు రైతులకు ప్రాధాన్యతనిస్తూ షెడ్యూలు చేయడమయింది.

దుర్వినియోగాన్ని నివారించడానికి ఇ-పంట నమోదు మరియు బయోమెట్రిక్ ప్రమాణీకరణ చేపడుతున్నాం.

రైతులకు ఆన్‌లైన్ ఆధార్ ఆధారిత చెల్లింపులు చేపడుతున్నాం.

కనీస మద్ధతు ధర కంటే తక్కువకు ఏదైనా లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే వస్తువు వర్తకానికి సంబంధించి సిఎం యాప్‌లోని రోజువారీ మార్కెట్ ధర నివేదికల ఆధారంగా సేకరణ ప్రారంభించడం కోసం ఉత్తర్వులు వెంటనే ఇవ్వడమవుతుంది.

ఇ) సుబాబుల్, యూకలిప్టస్ మరియు సరుగుడు వర్తకం కోసం ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది మరియు సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీ గుర్తింపు పొందిన తూకపు కేంద్రాల వద్ద సుబాబుల్‌కు మెట్రిక్ టన్నుకు రూ.4,200లు మరియు యూకలిప్టస్, సరుగుడు (బెరడు తీసిన)కు మెట్రిక్ టన్నుకు రూ.4,400గా ధరను నిర్ణయించడం జరిగింది.

(సభ్యులు మొండితోక జగన్మోహన్‌రావుగారు అందుబాటులో లేరు)

**శ్రీ కుందూరు నాగార్జునరెడ్డి (SRI KUNDURU NAGARJUNA REDDY)(మార్కాపురం)**ః అధ్యక్షా, కనీస మద్ధతు ధర గురించి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. దివంగత నేత రాజశేఖరరెడ్డిగారు ఉన్న కాలంలో, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వంలో వర్షాలు పడుతూ రైతులందరూ ఆనందంగా ఉన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రైతులకు సింహభాగం కేటాయించడం, దీనితోపాటు రైతును రాజుగా చూడాలనే ఆశ, కల ఏదైతే ఉందో, జగన్మోహన్‌రెడ్డిగారు ఈ నాలుగు సంవత్సరాల నుంచి రైతులను అన్ని విధాలుగా కాపాడుతూ, వారికి ఒక భరోసాను ఇస్తూ ముందుకు తీసుకెళుతున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ సరైన సమయంలో అందించడం, వాటితోపాటు నష్టపోయిన పంటలకు బీమా, ఏ ఒక్క రైతు నష్టపోకుండా లక్షల రూపాయలు వారికి అందిస్తున్నారు. రైతులు రెండే రెండు విషయాల్లో పూర్తిగా బాధపడతారు. ఆ రెండు విషయాలు మనం ఒక్కసారి గమనిస్తే, విత్తనాలు, ఫెర్టిలైజర్స్, యూరియా కొనుగోలులో అన్ని విధాలుగా మోసపోతారు. ఇప్పుడు పంచాయితీ పరిధిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను నియమించి, ఎక్కడా వారు మోసపోకుండా ISI mark ఉన్న యూరియా, ఎరువులు, విత్తనాలను అక్కడి నుంచి సరఫరా చేయడం, తద్వారా అన్ని రకాల ప్రైవేటు ట్రేడర్స్, పంపిణీదారులు మంచి genuine products అందివ్వడం మొదలుపెట్టారు.

రెండవది, కొనుగోలు కార్యక్రమం. ధరల స్థిరీకరణకు బడ్జెట్‌లో ఇప్పటికే రూ.3,000కోట్లు కేటాయించడం చాలా సంతోషం. ఆ రూ.3,000కోట్ల స్థిరీకరణ నిధిని ప్రతి సంవత్సరం కేటాయించి, తద్వారా అన్ని విధాలుగా పేద రైతులను ఆదుకుంటున్నారు. కనీస మద్ధతు ధర ప్రకటించిన తరవాత దాదాపు అన్ని private buyers, traders రైతులకు మంచి ధర ఇవ్వడంవలన రైతులందరూ చాలా

ఆనందంగా ఉన్నారు. మంత్రిగారిని మీద్వారా కోరేదేమంటే, ఇంకా రైతులు అక్కడక్కడా మోసపోతున్నారు. కొనుగోలు సమయంలో మంచి ధర వారికి దొరికినా కూడా ఆరు నెలలు, సంవత్సరం, ఒకటిన్నర సంవత్సరం తరవాత వారికి చెల్లింపులు జరుగుతున్నాయి. ఇంకా ట్రేడర్స్, బయర్స్ వారిని అక్కడక్కడా మోసం చేస్తున్నారు. ఏదైనా కొత్త మెథడాలజీ, ప్రొసీజర్ తీసుకొచ్చి ప్రతి ఒక్క రైతును ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

**ఉ.10.00**

**శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ (SRI VASANTHA VENKATA KRISHNA PRASAD)(మైలవరం):** ధన్యవాదాలు అధ్యక్షా, కనీస మద్దతు ధరకు సంబంధించి మంత్రిగారు ఇచ్చిన సమాధానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా కృష్ణా జిల్లాలో మెట్ట ప్రాంతాలైన మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో సుబాబుల్ పంట చాలా ఎక్కువగా వేస్తున్నారు. గతంలో కూడా దీనికి సంబంధించి రెండు, మూడు సందర్భాలలో ఈ సభలో మాట్లాడాను. మన ప్రభుత్వం వచ్చిన కొత్తలో ఈ సుబాబుల్‌కు రూ.1500, రూ.1550 మాత్రమే ధర వచ్చేది. రైతులు చాలా ఆందోళన చెందుతున్న పరిస్థితులలో ముఖ్యమంత్రి గారు కల్పించుకుని కొన్ని చర్యలు చేపట్టినందువల్ల ఇప్పుడు రైతుకు రూ.2650 వస్తోంది. కానీ మంత్రి గారు కనీస మద్దతు ధర రూ.4000లు పైచిలుకు వస్తున్నట్లు చెప్పారు. అది వారికి అందడం లేదు. వ్యవసాయ కూలీల కొరత, సాగునీరు సరిగా లేనందువల్ల, ఇతరత్రా కారణాలతో చాలామంది రైతులు సుబాబుల్ వైపు మొగ్గు చూపుతున్నారు. రాజశేఖరరెడ్డి గారి హయాంలో ఈ సుబాబుల్ పంట వేసిన రైతులకు స్వర్ణయుగంగా ఉండేది. ఆ రోజున రూ.5000 వరకు కనీస మద్దతు ధర వచ్చేది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని పొరపాట్ల కారణంగా కంపెనీలన్నీ కుమ్మక్కై ధరను తగ్గించారు. అంతకుముందు Agricultural Market Committee (AMC) ద్వారా ఈ సుబాబుల్ కొనుగోలు జరిగేది. కానీ మధ్యవర్తుల ద్వారా పంటను కొనవచ్చు అని జీవో నం.143 తీసుకువచ్చారు. ఆ తరవాత క్రమంగా ఈ పంట ధర తగ్గిపోయింది. తరవాత రకరకాల జీవోలు తీసుకువస్తే, చివరకు రైతుల ఆందోళనతో 2018లో జీవో నం.31 తీసుకువచ్చారు. మార్కెట్ యార్డ్‌ల ద్వారా పంటను కొనుగోలు చెయ్యాలని ఆ జీవో సారాంశం. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2004-09 వరకు మార్కెట్ యార్డ్‌ల పర్యవేక్షణ, స్థానిక మంత్రుల పర్యవేక్షణ ఉండేది. 2004-09 వరకు ఈనాటి శాసనసభ్యులు ఆనాటి మంత్రి పెనమలూరు శాసనసభ్యులు పార్థసారథి గారి నాయకత్వంలో కృష్ణా జిల్లాలో సుబాబుల్‌కు మంచి ధర

లభించేది. కానీ 2016-17లో జరిగిన అవకతవకలు, గందరగోళం వల్ల ఈ పంటకు రేటు దిగజారిపోయింది. ఈ పంటను అంటిపెట్టుకుని ఉన్న రైతాంగానికి నష్టం జరగకుండా మళ్లీ మంత్రిగారు తగు చర్యలు చేపట్టి మధ్యవర్తుల వ్యవస్థను తొలగించి, మార్కెట్ యార్డ్‌ల ద్వారా కొనుగోలు జరిగేటట్లు చూడాలి. ఆర్‌బికేల పర్యవేక్షణకు, దీనికి సరిగా పొసగదు. మంత్రిగారు దీనిని గమనించి తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

అలాగే పత్తి రైతాంగానికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరం చివరన ప్రపంచ మార్కెట్ స్థితిగతుల వల్ల పత్తి క్వింటా ధర రూ.12,000లకు పెరిగింది. ఈ సంవత్సరం కూడా మంచి రేటు వస్తుందని రైతాంగం అమ్మకుండా కూర్చున్నారు. అంతర్జాతీయ ఒడిదుడుకుల వల్ల ఇప్పుడు పత్తిని కొనే నాథుడే లేకుండా పోయాడు. ఇది కేంద్రప్రభుత్వ పరిధిలోని అంశం అయినప్పటికీ, పత్తిని CCI (Cotton Corporation of India) కొనుగోలు చెయ్యాల్సి ఉన్నప్పటికీ రూ.6500 పైచిలుకు వరకు మద్దతు ధర ఉన్నా ఈ రోజు రైతాంగానికి అందుతున్నది మాత్రం రూ.6000, రూ.6000 లోపే. మార్కి వచ్చేటప్పటికి ప్రతి సంవత్సరం రైతులు 90 శాతం పైగా తమ పత్తి దిగుబడులను అమ్ముకునే పరిస్థితి ఉండేది. కానీ గత సంవత్సరం చివర్లో రూ.12,000 రేటు వచ్చేటప్పటికీ ఈ సంవత్సరం చివర్లో రేటు వస్తుందేమోనని ఆశతో రైతాంగం అమ్మకుండా కూర్చున్నారు. ఈ రోజు సగం పైగా పత్తి దిగుబడి రైతుల దగ్గర ఉండిపోయింది. రేటు తగ్గిపోయింది. కేంద్రప్రభుత్వం ఈ సంవత్సరం CCI కి నిధులు కూడా కేటాయించలేదు. కేవలం వాళ్ల ఆఫీసు కార్యక్రమాలకు, ఇతరత్రా ఖర్చులకు ఒక కోటి రూపాయలు నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుని ఊరుకున్నారు. చివర్లో రైతాంగం ఇబ్బంది పడే పరిస్థితి ఉంది కాబట్టి CCI అధికారులతో సమన్వయ పరుచుకుని మంత్రి గారు ముందుగా తగు జాగ్రత్తలు తీసుకోకపోతే పత్తి పంట విరివిగా పండించే మన రాష్ట్ర రైతాంగానికి నష్టం జరుగుతుంది కాబట్టి మంత్రిగారు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అటు రాజశేఖర రెడ్డి గారు కావచ్చు, ఇటు జగన్మోహన్‌రెడ్డి గారు కావచ్చు రైతాంగానికి మంచి జరగాలని, మద్దతు ధర ఉండాలని, ధరల స్థిరీకరణ నిధి గానీ, ఇతరత్రా ఏమి పెట్టినా వాటిపై మన పర్యవేక్షణ లోపిస్తే రైతాంగం నష్టపోతుంది. అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు, సంబంధిత మంత్రి గారు, స్థానిక మంత్రులను సమన్వయ పరుస్తూ, గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మంత్రి గారు చర్యలు తీసుకుంటే సుబాబుల్‌కు మంచి మద్దతు ధర వస్తుందని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY) (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING, FOOD PROCESSING)**: అధ్యక్షా, గౌరవసభ్యులు నాగార్జున రెడ్డి గారు చెప్పినట్టుగా ఆర్బికేల పరిధిలో నాణ్యమైన tested and certified విత్తనాలు, ఎరువులు ఇస్తున్నాం. మార్క్‌ఫెడ్‌కు సంబంధించి పేమెంట్లు ఎప్పుడూ పెండింగ్‌లో ఉండవు. మార్క్‌ఫెడ్ ద్వారా జరిపే అమ్మకాలు లావాదేవీలకు అన్నింటికీ వెంటనే చెల్లింపులు చేస్తున్నాం. ఎక్కడైనా అటువంటి సమస్య ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తాం.

అదేవిధంగా వసంత కృష్ణ ప్రసాద్ గారు మైలవరం, నందిగామ, జగ్గయ్యపేటకు సంబంధించి సుబాబుల్ విషయం చెప్పారు. సుబాబుల్‌కు రేటు రూ.4200, యూకలిప్టస్ (సరుగుడు)కు రూ.4,400 ఉందని చెప్పాను. సాధారణంగా ఈ విషయంపై 2022 అక్టోబర్ 31వ తేదీ మీటింగ్ ఏర్పాటు చేస్తే, అప్పటికీ రవాణా ఛార్జీలు, ఖర్చులు అన్నీ పోగా రైతులకు రూ.2200 నికరంగా చెల్లిస్తున్నారని మా దృష్టికి వచ్చింది. వెంటనే సంబంధిత అధికారులను, రైతుల సమస్యలు తెలిసిన వారిని, వ్యాపారస్తులు, అంటే దానికి సంబంధించిన కంపెనీ యాజమాన్యాలను పిలిపించాం. సుబాబుల్ రేట్లు పెంచమని వారికి గట్టిగా చెప్పడం జరిగింది. అదే విధంగా యూకలిప్టస్‌కు రూ.2800 నుంచి రూ.2900 వస్తుంటే తప్పనిసరిగా వాటికి రేట్లు పెంచమన్నాం. క్రమేపి వాళ్లు రేట్లు పెంచడం ద్వారా ఆ మీటింగ్ తర్వాత రూ.2600లు సుబాబుల్‌కు, రూ.3100 నుంచి రూ.3200 వరకు యూకలిప్టస్‌కు మార్కెట్ ఉంది. ఆ విధంగా తీసుకుంటున్నారు. ఎక్కడైనా వీటికి సంబంధించి మధ్యదళారులు తక్కువ రేటుకు అమ్ముతున్నారంటే వెంటనే మా జాయింట్ డైరెక్టర్, మార్కెటింగ్‌ను జోక్యం చేసుకుని యాజమాన్యాలతో మాట్లాడమని ఆదేశాలు ఇచ్చాం. అవసరమైతే మేం కూడా మాట్లాడతాం అని అన్నాం. నేనే స్వయంగా అధికారులతో కలిసి కంపెనీ యాజమాన్యాలతో ఒక సమావేశం నిర్వహించడం జరిగింది. భవిష్యత్తులో కూడా దీనికి సంబంధించి ఎక్కడా రేట్లకు ఇబ్బంది లేకుండా, మెట్ట ప్రాంత రైతులకు కనీసం గిట్టుబాటు ధర రావడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాం.

అధ్యక్షా, పత్తి పంటకు సంబంధించి నిల్వలు ఉండిపోయాయి. కొనుగోలు చేసేందుకు ఇబ్బంది ఉందన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో మాట్లాడి, కేంద్రప్రభుత్వాన్ని కోరి ఆ పత్తి రైతులకు సంబంధించి అధికారులతో సమీక్షించి, అన్ని రకాల చర్యలు తీసుకుని రైతాంగాన్ని ఆదుకోవడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ కుందూరు నాగార్జునరెడ్డి (SRI KUNDURU NAGARJUNA REDDY)**ः అధ్యక్షా, మార్క్‌ఫెడ్ పేమెంట్స్ ఏ మాత్రం డిలే లేదు. మార్క్‌ఫెడ్ పేమెంట్స్ గురించి అడగలేదు. బయట ట్రేడర్స్, బయ్యర్స్ కొనుగోలు కార్యక్రమం ద్వారా రైతులు పూర్తిగా ఇబ్బంది పడుతున్నారు. రైతులను పూర్తిగా మోసం చేస్తూ ఆరు నెలలు, సంవత్సరం, ఒకటిన్నర సంవత్సరం తరవాత పేమెంట్ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎవరైతే రైతుల దగ్గర నుంచి కొనుగోలు చెయ్యడానికి ముందుకు వస్తున్నారో వారి ద్వారా రైతులకు ఏదైనా ప్రొటెక్షన్ ఎన్విరాన్‌మెంట్ క్రియేట్ చేసి వారికి నిర్ణీత కాలంలో పేమెంట్ వచ్చే విధంగా చూడాల్సిందిగా కోరుతున్నాను. మార్క్‌ఫెడ్ గురించి ఏ విధమైనా డిలే లేదు. అది on time payment జరుగుతోంది.

**శ్రీ కాటసాని రామిరెడ్డి (SRI KATASANI RAMI REDDY)(బనగానపల్లె)**: ధన్యవాదాలు అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఉన్న బకాయిలు మన ప్రభుత్వం వచ్చిన తరవాత రైతులకు చెల్లించడం జరిగింది. ఈ సంవత్సరం అన్ని పంటలకు సంబంధించి గిట్టుబాటు ధర లభిస్తోంది. ఈ మధ్య కాలంలో మొన్న 16వ తేదీన వడగండ్ల వాన వల్ల మా కర్నూలు జిల్లాలో దాదాపు వేల ఎకరాలలో పంట నష్టం జరిగింది. మిర్చి పంట చేతికి రాకుండా పోయింది. మిర్చి పంటకు క్వింటాకు రూ.2050లకు పైనే ధర లభిస్తోంది. పెట్టుబడి పెట్టి చాలామంది రైతులు నష్టపోవడం జరిగింది. అదేవిధంగా మొక్కజొన్న, ప్యాడీ పంటలకు చాలావరకు నష్టం జరిగింది. వడగండ్ల వాన వల్ల నష్టం జరిగింది కాబట్టి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

**శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY) (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING, FOOD PROCESSING)ः** అధ్యక్షా, గౌరవసభ్యులు నాగార్జున రెడ్డి గారు చెప్పినట్టు మార్కెట్‌కు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. రైతులకు గిట్టుబాటు ధరకు సంబంధించి ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునేటప్పుడు వాళ్లకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఉంటుంది, వాళ్లు అమ్ముకోవచ్చు. కాకపోతే అమ్మేటప్పుడు సాధారణంగా జరిగేదేమిటంటే దళారులు రావడం మార్కెట్‌లో ఉన్న ధర కన్నా రెండు వందలు, మూడు వందల రూపాయలు పెంచడం, దాని ద్వారా రైతులను ఆకర్షించడం, వీళ్లు వాళ్లకు అమ్మిన తరవాత వాళ్లు డబ్బులు ఎగ్గొట్టడం అనేది జరుగుతోంది. వాటికి సంబధించిన విషయాలలో చీటింగ్, 420 కేసులు నమోదు చెయ్యమన్నాం. అటువంటి రైతులను మోసం చేసిన వ్యక్తుల మీద పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేసి, అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సాధారణంగా రైతులు కూడా అర్థం చేసుకోవలసింది ఏమిటంటే ప్రతిరోజు కంటిన్యూస్‌గా సీఎం యాప్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నాం,

గిట్టుబాటు ధర తగ్గిన వెంటనే ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకుంటుంది కాబట్టి రైతులు ఎవరైనా సరే దళారుల దగ్గర మోసపోకుండా ఉండాలి. ఏ పంట అయితే తక్కువ రేటుకు దొరుకుతుందో, దళారులు వాటిని సేకరించే అవకాశం ఉంది కాబట్టి దయచేసి వారి చేతుల్లో మోసపోకూడదు అని కోరుకుంటున్నాం.

**ఉ.10.10**

రైతులకు సంబంధించి ఎక్కడన్నా చిన్న చిన్న పొరపాట్లు జరిగినా కఠినంగా శిక్షించే విధంగా ఇప్పటికే ఆదేశాలిచ్చాం. అవసరమైతే మరలా ఒకసారి సమీక్షించి ఎటువంటి చర్యలు తీసుకోవాలనేది కూడా అధికారుల ద్వారా ఆదేశాలిస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మరొక శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డిగారు చెప్పినట్లుగా మొన్న కురిసిన అకాలవర్షాల వలన, వడగండ్ల వాన వలన పంట నష్టం జరిగింది. ఆ పంట నష్టానికి సంబంధించి వెంటనే అంచనాలు తయారు చేయమన్నాం, ఆ అంచనాలు తయారు చేసిన వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం. వాళ్లు కోల్పోయిన పంటకు బీమా ద్వారా వారికి రక్షణ కల్పించే అవకాశం ఉంది కాబట్టి ఆ బీమా మొత్తాన్ని రైతాంగానికి చెల్లిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

**శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి (SRI KATASANI RAMBHUPAL REDDY)(పాణ్యం):** అధ్యక్షా, మీద్వారా మంత్రి గారిని కోరేది ఒక్కటే. పండించిన పంటను విక్రయించేటప్పుడు రైతులు మధ్య దళారుల నుంచి మోసపోకుండా వాళ్లందర్నీ కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి దళారుల మీద చర్యలు తీసుకుని ఎవరైతే రైతులు అమ్ముకుంటున్నారో వాళ్లకు డబ్బులు ఇప్పించాలని కోరుతున్నాను. దళారులకు ఆస్తులు ఉండి కూడా వాళ్లు ఐ.పి.పెట్టి రైతులను మోసం చేస్తున్నారు. వాళ్ల మీద చర్యలు తీసుకోమని కోరుతున్నాను. కర్నూలు జిల్లాలో కొన్ని పంటలకు మాత్రమే నష్ట పరిహారం ఇస్తున్నారు. మాకు అరటి పంట ఎక్కువగా పండుతుంది. అరటికి క్రాప్ ఇన్సూరెన్స్ కింద నష్ట పరిహారం ఇవ్వలేదు. మా పాణ్యం నియోజకవర్గంలో అరటి, మొక్కజొన్న, మిరప పంటలకు చెందిన రైతులు వడగండ్ల వాన వలన నష్టపోయారు. ఆ రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా నష్ట పరిహారం ఇవ్వాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY) (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING, FOOD PROCESSING):** అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా రైతులు ఎప్పుడన్నా ఆశపడి దళారుల వలన మోసపోయిన సందర్భాలు లేకపోలేదు. అనేక సందర్భాల్లో దళారుల నుంచి మోసపోవద్దని అవగాహన కల్పించడంతోబాటు ఎవరైనా

వ్యక్తులు మోసం చేస్తే ఆ రైతుల సొమ్ము రాబట్టడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. పోలీసు కేసులు నమోదు చేయడంతోబాటు ఇంకా అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. మొన్న బడ్జెట్ స్పీచ్‌లో కూడా చెప్పాను. రాంభూపాల్ రెడ్డిగారు చెప్పినట్లుగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద నోటిఫైడ్ క్రాప్స్‌కు సంబంధించి మనం తీసుకున్న నిర్ణయం కాకుండా NDRF, SDRF norms ఉంటాయి. ఆ norms ప్రకారం వేటి వేటికి మనం బీమా సౌకర్యం కల్పించగలమనే దాని ప్రకారం బీమా సౌకర్యం ద్వారా డబ్బులన్నీ వస్తాయి. నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మాత్రం ఇసుకమేటలు వేసినా, నేల కోతకు గురైనా, పంట నష్టం జరిగినా వాటికి మాత్రం పెట్టుబడి రాయితీ ఇచ్చేందుకు అంచనాలు తయారు చేయమన్నాం. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, వడగండ్లకు సంబంధించి అన్ని రకాల చర్యలు ప్రభుత్వపరంగా తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి గారు అంచనాలు తయారు చేసి రైతుల పట్ల ఉదారంగా వ్యవహరించండి అని ఆదేశించారు. తప్పనిసరిగా రైతాంగాన్ని ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः** ప్రశ్న నం. 1775, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు. It is postponed. At the request of the Member.

ప్రశ్న నెం.1881 అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం.

## అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం

**ప్రశ్న నం.1881** (69)

**సర్వశ్రీ అబ్దుల్ హఫీజ్‌ఖాన్, షేక్ మహమ్మద్ ముస్తఫాషేక్, ఎం.నవాజ్ బాషా, పి.వి.సిద్ధారెడ్డి-ఎమ్మెల్యేలు**

**గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (మైనారిటీల సంక్షేమ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) ప్రభుత్వం మైనారిటీలకు అమలుచేస్తున్న సంక్షేమ పథకాల వివరాలేమిటి

ఆ) ఇప్పటివరకు 2019 నుండి రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల వివరాలేమిటి

**గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (మైనారిటీల సంక్షేమ)శాఖ మంత్రి (శ్రీ ఎస్.బి.అంజాద్ బాషా)ः**

అ) అవునండీ.

ఆ) 2019–20 నుండి 2022–23 వరకు గల కాలంలో 09–03–2023 నాటికి మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేసిన పూర్తి మొత్తం రూ.21,756.69కోట్లు

**అనుబంధం**

| వివిధ పథకాల క్రింద "మైనారిటీ" లబ్ధిదారులు (జూన్ – 2019 నుండి ఫిబ్రవరి – 2023 వరకు) | | | |
|---|---|---|---|
| వరుస సంఖ్య | 'పథకం పేరు' | లబ్ధిదారుల సంఖ్య | మొత్తం కోట్లలో |
| ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) | | | |
| 1 | జగనన్న అమ్మఒడి | 3,06,078 | 1,757.45 |
| 2 | జగనన్న విద్యా దీవెన | 1,98,585 | 603.45 |
| 3 | జగనన్న వసతి దీవెన | 1,56,700 | 240.45 |
| 4 | జగనన్న విదేశీ విద్యా దీవెన | 122 | 19.38 |
| 5 | వైఎస్ఆర్ రైతు భరోసా | 65,481 | 976.74 |
| 6 | వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు (రైతులకు) | 1,03,536 | 26.89 |
| 7 | డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంట బీమా | 54,903 | 141.11 |
| 8 | రైతులకి ఇన్‌పుట్ సబ్సిడీ | 19,239 | 41.50 |
| 9 | మత్స్యకార భరోసా | 850 | 1.79 |
| 10 | వైఎస్ఆర్ "సున్నా" వడ్డీ (ఎస్‌హెచ్‌జిలు) | 4,44,891 | 255.59 |
| 11 | వైఎస్ఆర్ పింఛను కానుక | 3,35,269 | 3,751.94 |
| 12 | వైఎస్ఆర్ చేయూత | 2,20,978 | 1,192.66 |
| 13 | వైఎస్ఆర్ ఆసరా | 1,68,949 | 873.61 |
| 14 | వైఎస్ఆర్ బీమా | 8,836 | 131.46 |
| 15 | వైఎస్ఆర్ నేతన్న నేస్తం | 3,458 | 21.77 |
| 16 | జగనన్న చేదోడు (రజకులు, దర్జీలు & నాయీబ్రాహ్మణులు) | 17,434 | 53.04 |
| 17 | వైఎస్ఆర్ లా నేస్తం | 112 | 0.56 |
| 18 | వైఎస్ఆర్ వాహన మిత్ర | 30,165 | 108.84 |
| 19 | డాక్టర్. వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా | 85,427 | 65.99 |
| 20 | అగ్రీ గోల్డ్ | 43,660 | 38.03 |
| 21 | ఇమామ్‌లు, మౌజన్‌లకు & పాస్టర్లకు గౌరవ వేతనం | 18,357 | 293.14 |
| 22 | అర్చకులకు/ఇమాములకు/మౌజన్‌లకు/పాస్టర్లకు పునరావాస ఆర్థిక సహాయం | 43,487 | 20.74 |

| | | | |
|---|---|---|---|
| 23 | తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రత్యేక కోవిడ్ సహాయం | 8,10,320 | 81.03 |
| 24 | డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ | 1,51,232 | 486.22 |
| 25 | వైఎస్ఆర్ కళ్యాణమస్తు/షాదీకాతోఫా | 952 | 9.52 |
| 26 | హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం | 1164 | 5.52 |
| | **డిబిటి మొత్తం** | **32,90,205** | **11,188.42** |
| **నాన్ - డిబిటి** | | | |
| 27 | గృహాలు | 1,29,787 | 3519.20 |
| 28 | ఇంటి స్థలాలు (భూసేకరణ & భూమి అభివృద్ధికి చెల్లించిన పరిహారం) | 2,52,232 | 6305.80 |
| 29 | జగనన్న తోడు | 5,727 | 11.18 |
| 30 | జగనన్న గోరుముద్ద | 2,16,339 | 101.47 |
| 31 | వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ | 2,63,785 | 393.17 |
| 32 | జగనన్న విద్యా కానుక | 3,25,562 | 162.83 |
| 33 | వైఎస్ఆర్ కంటి వెలుగు | 4,56,466 | 6.48 |
| 34 | సంచార పంపిణీ యూనిట్లు | 556 | 31.45 |
| 35 | ఏడవ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ ట్యాబ్-ల పంపిణీ | 23,965 | 31.69 |
| 36 | సిఇడిఎం ద్వారా మైనారిటీల నిరుద్యోగ యువతకు శిక్షణను ఇవ్వడం | 5737 | 5.00 |
| | **డిబిటి యేతర మొత్తం** | **16,80,156** | **10,568.27** |
| **వెరశి మొత్తం డిబిటి – నాన్ డిబిటి** | | **49,70,361** | **21,756.69** |

جناب عبد الحفیظ خاں (JANAB ABDUL HAFEEZ KHAN): بہت بہت شکریہ اسپیکر صاحب! یہاں بتایا گیا Funds spent on Minorities Welfare from 2019 till date: Rs.21,756.69 crores ہے۔صاحب! جیسا کہ آپ جانتے ہیں، ہماری وائی ایس آر پارٹی کی حکومت جگن موہن ریڈی صاحب کی قیادت میں ہر غریب آدمی کی بھلائی، ان کے ساتھ انصاف اور ان کی تعلیم اور صحت کو سب سے زیادہ اہمیت دیتی ہوئی چل رہی ہے۔ خاص طور پر اس حکومت کے آنے کے بعد غریب لوگوں کے ساتھ انصاف کیا جارہا ہے۔ان کو ایک امید ہے کہ ان کی زندگی میں بھی ایک بدلاؤ آسکتا ہے۔ آج ان اسکیموں پر جو عمل آوری کی جارہی ہے، کہیں پر بھی کوئی بدعنوانی کے بغیر اور کسی کی شفارش کے بغیر گھر گھر جا کر لوگوں کے حالات کو جانتے ہوئے ان کو غربت کی زندگی سے نکال کر ایک بہتر زندگی دینے کی کوشش ہماری حکومت کررہی ہے۔اس کے لئے میں ہمارے ڈپٹی سی ایم صاحب کا شکر گزار ہوں اور بالخصوص سی ایم جگن موہن ریڈی صاحب کا بھی شکر گزار ہوں۔

صاحب! جس طریقہ سے ابھی ڈپٹی سی ایم صاحب بتارہے تھے کہ اقلیتیں تعلیم میں سب سے زیادہ کمزور ہیں اور ان کی زندگیاں اگر بدل سکتی ہیں تو تعلیم کی وجہ سے بدل سکتی ہیں۔جگن موہن ریڈی صاحب نے بھی خود بتایا کہ اگر میں کوئی تحفہ ایس سیز، ایس ٹیز، بی سیز، اقلیتوں یا غریب اوسیز کو دے سکتا ہوں اور ایک جائیداد اگر میں ان لوگوں کو دے سکتا ہوں تو وہ تعلیم ہے۔تعلیم کا اتنا important aspiration ہوتا مگر پچھلے 70 سالوں میں حکومتوں نے اس پر اتنی توجہ نہیں دی۔اگر کسی نے اس پر توجہ دی تو وہ ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب نے دی جنہوں نے مسلمانوں کو 4% تحفظات اور fees reimubursement دئے جس کی وجہ سے آج کئی مسلمانوں کی زندگی بہتر حالات کے ساتھ گزر رہی ہے۔اس حکومت کے بارے میں اگر ہم صرف چار سالوں کی بات کریں تو اماوڈی ودیا دیونا، وستی دیونا، ودیشی ودیا دیونا ڈجگن انا گورو مدا سمپورنا پوشنا اور جوٹپس دئے گئے ہیں، اگر ہم صرف education کے perspective میں دیکھیں تو 3,150 کروڑ روپے خرچ کئے گئے ہیں۔اس کے لئے میں شکر گزار ہوں۔اقلیتوں اور مسلمانوں میں جو غریب رعیت ہیں، اگر ہم رعیتو بھروسا، سناوڈی، insurance, input subsidy وغیرہ کو دیکھیں تو 1,185 کروڑ روپے انہیں حاصل ہوئے ہیں۔اگر ہم women empowerment کی بات کریں یا women entrepreneurs کو develop کرنے کی بات کریں یا خواتین کا حوصلہ بڑھانے کی بات کریں تو تقریباً 2,320 کروڑ روپے صرف چیوتا اور سناوڈی کی وجہ سے انہیں حاصل ہوئے ہیں۔

اسی طرح سے جو لوگ لاچار، بے بس، بوڑھے وضعیف اور بیمار ہیں، ان سب کے لئے اس حکومت نے 3,751 کروڑ روپے دئے ہیں۔اگر میں اسی طریقہ سے بولتا جاؤں تو بولنے کے لئے بہت کچھ ہے۔سب ملا کر 21,756 کروڑ روپے اب تک اس حکومت نے خرچ کئے ہیں۔میں خاص طور پر ایک بات کہتے ہوئے اپنی بات ختم کروں گا کہ ہاؤزنگ کے لئے 9,000 کروڑ روپے دئے گئے ہیں۔میں آپ کے ذریعہ ڈپٹی سی ایم صاحب سے صرف ایک گزارش کرنا چاہتا ہوں کہ مسجدوں اور قبرستانوں کے maintenance اور construction کے لئے کچھ پیسہ دیا جائے تو بہتر ہوگا۔خود روزگار کے سلسلہ میں اقلیتوں کو اگر without

collateral security کے لونس دے جائیں تو بہتر ہوگا۔ میں پھر سے جناب جگن موہن ریڈی صاحب کا شکریہ ادا کرتا ہوں۔ شکریہ بہت بہت۔

**ఉ. 10.20**

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: మొహ్మద్ ముస్తఫా షేక్, పి.వి.సిద్ధా రెడ్డి మరియు ఎమ్. నవాజ్ భాషా గార్లు సభలో అందుబాటులోలేరు. కాబట్టి డెప్యూటీ చీఫ్ మినిస్టర్ గారూ..

**శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI) (DEPUTY CHIEF MINISTER & MINISTER FOR MINORITY WELFARE)**: అధ్యక్షా, మైనారిటీ వర్గాల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి ఉన్న చిత్తశుద్ధి వలన 2019నుండి సువర్ణాధ్యాయం మొదలైందని చెప్పవచ్చు. ఎందుకంటే పాలించిన ఏ ప్రభుత్వాలు కూడా మైనారిటీ సంక్షేమం కొరకు పాటుపడలేదు. ఆయా వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే గత ప్రభుత్వాలు ఉపయోగించుకున్నాయి. అయితే గతంలో దివంగతనేత డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి హయాంలో మాత్రమే మైనారిటీ సంక్షేమం పట్ల, ఆయా వర్గాల స్థితిగతులను అధ్యయనం చేసిన తరవాత కచ్చితంగా ప్రభుత్వం ఆయా వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉండాలనే ఉద్దేశంతో రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెట్టి అమలుచేయడం, మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేయడం వంటివి ప్రధానంగా చెప్పుకోవలసిన అవసరం ఉంది. ఆయా పథకాల ద్వారా మైనారిటీ వర్గాలు అభివృద్ధి చెందాయి. ఈ రోజున మైనారిటీ వర్గాలకు చెందినవారు ఇంజనీర్లు, డాక్టర్లుగా ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడుతున్నారంటే అందుకు కారణం ఆనాడు రాజశేఖరరెడ్డిగారి హయాంలో ముస్లిమ్ వర్గాలకు 4శాతం రిజర్వేషన్ విధానం, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాల వల్లనే సాధ్యపడింది. ఇవాళ వారి అడుగుజాడల్లో నడుస్తున్న ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కూడా ప్రత్యేకించి మైనారిటీల కొరకు అనేక పథకాలను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యానికి ముఖ్యమంత్రి గారు పెద్దపీట వేశారు. గౌరవ సభ్యులు అభిప్రాయపడినట్టుగా మైనారిటీ వర్గాలు వెనుకబడి ఉన్నారంటే అది కేవలం విద్యలోనే అని తప్పక చెప్పాలి. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనివ్వాలని కంకణం కట్టుకుంది. అందులో భాగంగానే ప్రభుత్వం మైనారిటీ సంక్షేమం విషయంలో విద్యకు సంబంధించి అనేక కార్యక్రమాలను చేపడుతోంది.

అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో 2014–2019వరకు మైనారిటీల సంక్షేమం కొరకు ఖర్చు చేసిన మొత్తం రూ.2,665కోట్లు మాత్రమే. కానీ ఇవాళ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన 45 మాసాల్లో అంటే 2019 జూన్ మాసం నుండి 2023 ఫిబ్రవరి మాసం వరకు రూ.21,756.69కోట్లు మైనారిటీ సంక్షేమం కొరకు ఖర్చు చేసింది. దాంట్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ క్రింద రూ.11,188.42కోట్లు కాగా నాన్ డీబీటీ ద్వారా రూ.10,568.27కోట్లు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 49,70,361మంది మైనారిటీ వర్గాలకు చెందిన లబ్ధిదారులు ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. మొత్తం saturation mode లో అర్హులైన వారందరికీ ఈ రోజున సంక్షేమ పథకాల ఫలాలను ప్రభుత్వం అందిస్తోంది.

అమలు అవుతోన్న పథకాల వివరాలను సభకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఇంత వరకు మైనారిటీ సంక్షేమం కొరకు ఖర్చు చేసిన వివరాలను కూడా సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా రూ.1,757.45కోట్లు, జగనన్న విద్యా దీవెన పథకం క్రింద రూ.603.45కోట్లు, జగనన్న వసతి దీవెన క్రింద రూ.240.45కోట్లు, జగనన్న విదేశీ విద్యా దీవెన క్రింద రూ.19.38కోట్లు, వైఎస్సార్ రైతు భరోసా క్రింద రూ.976.74కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల కొరకు (రైతులకు) రూ.26.89కోట్లు, డా.వైఎస్సార్ ఉచిత పంట బీమా (క్రాప్ ఇన్సూరెన్స్) క్రింద రూ.141.11కోట్లు, (YSR Input subsidy to farmers) రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద రూ.41.50కోట్లు, మత్స్యకార భరోసా క్రింద రూ. 1.79కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జిలు) కి రూ.255.59కోట్లు, వైఎస్సార్ పింఛను కానుక క్రింద రూ.3,751.94కోట్లు, వైఎస్సార్ చేయూత క్రింద రూ.1,192.66కోట్లు, వైఎస్సార్ ఆసరా క్రింద రూ.873.61కోట్లు, వైఎస్సార్ బీమా క్రింద రూ.131.46కోట్లు, వైఎస్సార్ నేతన్న నేస్తం క్రింద రూ. 21.77కోట్లు, జగనన్న చేదోడు (రజకులు, దర్జీలు, నాయిబ్రాహ్మణులు) క్రింద రూ.53.04కోట్లు, వైఎస్సార్ లా నేస్తం క్రింద రూ.0.56కోట్లు, వైఎస్సార్ వాహన మిత్ర పథకం క్రింద రూ.108.84కోట్లు, డా.వైఎస్సార్ ఆరోగ్య ఆసరా క్రింద రూ. 65.99కోట్లు, అగ్రిగోల్డ్ బాధితుల కోసం ఆర్థిక సహాయం క్రింద రూ.38.03కోట్లు, ఇమామ్‌లు, మౌజన్‌లకు మరియు పాస్టర్లకు గౌరవ వేతనం క్రింద రూ.283.14కోట్లు, కొవిడ్–19 కష్టకాలంలో అర్చకులకు/ ఇమామ్‌లకు/ మౌజన్‌లకు/ పాస్టర్లకు ఏకపర్యాయ ఆర్థిక సహాయం క్రింద రూ. 20.74కోట్లు, కొవిడ్ –19 కష్టకాలంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన మైనారిటీలకు ప్రత్యేక కొవిడ్ సహాయం క్రింద రూ.81.03కోట్లు, డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ క్రింద రూ.486.22కోట్లు, వైఎస్సార్ కళ్యాణమస్తు/ షాదీకాతోఫా క్రింద రూ. 9.52కోట్లు, హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం క్రింద రూ.5.52కోట్లు డీబీటీ ద్వారా చెల్లించడం జరిగింది.

అంతేకాకుండా నాన్ డీబీటీ క్రింద జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం కోసం రూ. 3,519.20కోట్లు, ఇంటి స్థలాల సేకరణ (భూసేకరణ మరియు భూమి అభివృద్ధికి చెల్లించిన పరిహారం) క్రింద రూ. 6,305.80కోట్లు, జగనన్న తోడు క్రింద రూ.11.18కోట్లు, జగనన్న గోరుముద్ద క్రింద రూ.101.47కోట్లు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ క్రింద రూ. 393.17కోట్లు, జగనన్న విద్యా కానుక క్రింద రూ.162.83కోట్లు, వైఎస్సార్ కంటి వెలుగు క్రింద రూ.6.48కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. అదే విధంగా (Mobile Dispensing Units) సంచార పంపిణీ యూనిట్ల ఏర్పాటు కొరకు రూ.31.45కోట్లు సబ్సిడీ క్రింద ప్రభుత్వం ఇచ్చింది. అంతేకాకుండా ఎనిమిదవ తరగతి చదివే 23,965 మంది మైనారిటీ విద్యార్థులకు బైజూస్ కంటెంట్ ట్యాబ్‌ల పంపిణీ నిమిత్తం రూ.31.69కోట్లు ఇప్పటి వరకు ప్రభుత్వం వెచ్చించింది. Centre for Educational Development of Minorities (CEDM) ద్వారా మైనారిటీల నిరుద్యోగ యువతకు శిక్షణను ఇవ్వడం కోసం రూ.5.00కోట్లు వెచ్చించాం అన్నీ కలిపి రూ.21,756.69కోట్లు మైనారిటీ సంక్షేమం కొరకు ప్రభుత్వం ఖర్చు చేసింది. గతంలో ఎన్నడూ, ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మైనారిటీ సంక్షేమం కొరకు పాటుపడ్డారు.

అధ్యక్షా, మైనారిటీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పథకాల గురించి మాట్లాడాలంటే చాలా సమయం పడుతుంది. గౌరవ సభ్యులు ప్రస్తావించినట్లుగా అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయి. ముఖ్యంగా పేదలు ఎక్కువగా ఉండేది ముస్లిమ్ మైనారిటీల్లోనే కాబట్టి విద్య, వైద్య పరంగా ప్రభుత్వం నుంచి ఆయా వర్గాలకు లబ్ధి చేకూరుతుంది. నవరత్నాల అమలులో భాగంగా సంక్షేమ పథకాల ద్వారా ఎక్కువ శాతం మైనారిటీలకు ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుంది. గౌరవ సభ్యులు అబ్దుల్ హఫీజ్ ఖాన్ గారు చెప్పినట్లుగా మసీదులకు శ్మశానవాటికల ఏర్పాటు కోసం నిధులు కేటాయించమని కోరారు. ముఖ్యమంత్రి గారు కూడా ఈ సంవత్సరం నూతనంగా మసీదుల నిర్మాణం కోసం, పాత మసీదుల మరమ్మతుల కోసం, శ్మశానవాటికలకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. వారు చెప్పినట్లుగానే కచ్చితంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అన్నింటిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: ప్రత్యేక తరగతి హోదా అంశంపై శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డా. నిమ్మల రామానాయుడు మరియు డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి గార్లు ప్రశ్న వేశారు. వాళ్లంతా ఈ రోజు సభకు హాజరుకాలేదు. కాబట్టి deemed to have been answered.

## PROBLEMS IN GOVERNMENT WELFARE HOSTELS

**L.A.Q No.1775(68)**

Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, Dr. Nimmala Rama Naidu, Sri Anagani Satya Prasad, Sri Ashok Bendalam, Smt. Adireddy Bhavani, M.L.A's.

Will the Minister for Social Welfare be pleased to state:

a. Whether it has been brought to the notice of the Government that students are facing problems in Government Welfare Hostels in the State;
b. Whether it has also been brought to the notice of the Government that students are in trouble some situation due to collapse of some portion of ceiling of hostel buildings, poor illumination, improper maintenance of toilets and lack of basic amenities such as fans, mosquito nets and plates; and
c. The measures being taken by the Government to solve the problems in Government Welfare Hostels?

**MINISTER FOR SOCIAL WELFARE (DR.MERUGU NAGARJUNA)** :

a. No sir,
b. No sir,
c. Does not arise;

However, Government have allotted sufficient budget for providing basic facilities / Amenities to the Social Welfare students.

Further, the proposal for renovation of all (882) SW Hostels located in Government buildings under Nadu-Nedu duly covering (12) components related to infrastructure facilities i.e., (i) Toilets with Running water, (ii) Electrification – Fans, Tuble lights / LED (iii) Drinking water supply, (iv) Furniture for Students and Staff, (v) Painting (vi) Major and Minor Repairs, (vii) Kitchen Modernization, (viii) Compound walls, (ix) Mosquito proofing, (x) Smart TV (recreational purpose), (xi) Sports Equipment and Library Books and (xii) Beautification of the surroundings with safe disposal of drainage / waste water is under active consideration.

## SPECIAL CATEGORY STATUS

**L.A.Q No.1803(70)**

Sri Gorantla Butchaiah Chowdary, Dr. Nimmala Rama Naidu, Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, M.L.A's.

Will the Minsiter Chief Minister be pleased to state:

a. Whether it is a fact that the State Government is showing indifferent attitude towards Special Category Status and other promises made in Andhra Pradesh Reorganization Act;
b. If so, the reasons thereof; and
c. The steps taken by the Government to fulfil those promises since, 2019?

**MINISTER FOR AGRICULTURE, COOPERATION, MARKETING AND FOOD PROCESSING (SRI KAKANI GOVARDHAN REDDY) (ON BEHALF OF CHIEF MINISTER):**

a. No, Sir.
b. Does not arise.
c. Action is being pursued with Government of India for implementation of provisions of the A.P. Reorganisation Act, 2014.

Now, the House is adjourned for a small break for Tea.

(The House then adjourned at 10.28 a.m.)

**ఉ.11.40**

(స్వల్ప విరామానంతరం సభ ఉదయం గం.11.47ని.లకు పునఃప్రారంభమైనది.)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

**MR.SPEAKER:** All the papers included in the agenda are deemed to have been laid on the table of the House.

**PAPERS LAID ON THE TABLE**

1. "A copy of 47th Annual Report of Andhra Pradesh State Police Housing Corporation Limited for the year 2017-2018 (along with reasons for delay), as required under section 619 A(3) of the Companies Act, 1956."

2. "The copies of 5th & 6th Annual Reports of Andhra Pradesh State Beverages Corporation Limited for the years 2019-2020 & 2020-2021, as required under section 394(2) of the Companies Act, 2013."

3. "The copies of Audit Reports of Vijayawada-Guntur-Tenali-Mangalagiri Urban Development Authority for the years 2011-2012, 2012-2013, 2013-2014, 2014-2015 (01.04.2014 – 29.12.2014), as required under section (24)(4) of Andhra Pradesh Urban Areas (Development) Act, 1975 and the copies of Audit Reports of Andhra Pradesh Capital Region Development Authority for the years 2014-2015(30.12.2014 – 31.03.2015), 2015-2016 & 2016-2017

(along with reasons for delay), as required under sections 31 and 35 of the APCRDA Act, 2014."

**MR.SPEAKER:** Now, moving of demands. I shall now request the Minister for Agriculture & Cooperation, Marketing and Food Processing to move the Demand No. XXVII (27) – Agriculture and Demand No. XXX (30) – Co-operation.

**SRI KAKANI GOVARDHANA REDDY (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING AND FOOD PROCESSING):** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.11,355,76,90,000/- under Demand No. XXVII (27) – Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs. 233,71,47,000/- under Demand No. XXX (30) – Co-operation."

**MR.SPEAKER:** I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries to move the Demand No. XXVIII (28) – Animal Husbandry and Fisheries."

**DR.SEEDIRI APPALARAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES):** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1,787,63,26,000/- under Demand No. XXVIII (28) – Animal Husbandry and Fisheries."

**MR.SPEAKER:** I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries on behalf of Minister for Civil Supplies & Consumer Affairs to move the Demand No.XXXVIII(38) - – Civil Supplies Administration.

**DR.SEEDIRI APPALARAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES):** Sir, on behalf of Minister for Civil Supplies & Consumer Affairs, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3,725,32,24,000/- under Demand No. XXXVIII (38) – Civil Supplies Administration."

**MR.SPEAKER:** I shall now request the Minister for Agriculture & Cooperation, Marketing and Food Processing on behalf of Minister for Finance and Planning, Legislative Affairs to move the Demand No. I (1) – State Legislature and Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics.

**SRI KAKANI GOVARDHANA REDDY (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING AND FOOD PROCESSING):** Sir, on behalf of Minister for Finance and Planning, Legislative Affairs, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.108,38,76,000/- under Demand No. I (1) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.35,583,37,47,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

**MR.SPEAKER:** I shall now request the Minister for Agriculture & Cooperation, Marketing and Food Processing on behalf of Chief Minister to move the Demand No. II (2) – Governor and Council of Ministers, Demand No. III (3) – Administration of Justice and Demand No. IV (4) – General Administration and Elections.

**SRI KAKANI GOVARDHANA REDDY (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING AND FOOD PROCESSING):** Sir, on behalf of Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.29,61,32,000/- under Demand No. II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs. 949,95,02,000/- under Demand No. III (3) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs. 825,68,45,000/- under Demand No. IV (4) – General Administration and Elections."

**MR.SPEAKER:** I shall now request the Minister for Agriculture & Cooperation, Marketing and Food Processing on behalf of Minister for Backward Classes Welfare, Information & Public Relations to move the Demand No. XIX (19) – Information and Public Relations.

**SRI KAKANI GOVARDHANA REDDY (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING AND FOOD PROCESSING):** Sir, on behalf of Minister for Backward Classes Welfare, Information & Public Relations, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.284,12,43,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

**MR.SPEAKER:** Demands are moved. Now, discussion on demands.

**ఉ.11.50**

**శ్రీ కిలారి వెంకట రోశయ్య (SRI KILARI VENKATA ROSAIAH)(పొన్నూరు):** అధ్యక్షా, రాష్ట్రంలో అరవై నుండి అరవై ఐదు శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలున్నాయి. గత ప్రభుత్వాలు రైతులను సరిగా పట్టించుకోలేదు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి చివరకు రైతులను మోసం చేశాయి. రైతును కేవలం ఓటరుగా చూశారు తప్ప రైతుకు మేలు చేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు లేదు. 2019లో జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత రైతు లాభసాటిగా ఉండాలని సంకల్పించారు. రైతు పంటలు పండిస్తేనే మనకు తిండి దొరుకుతుందని గుర్తించి రైతులకు మేలు చేసే

కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. విడిపోయిన ఈ రాష్ట్రానికి గట్టి పునాది వేయాలని సంకల్పించిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ఆలోచనా విధానాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం మీద ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్రాభివృద్ధికి గట్టి పునాది వేసుకుంటూ ముందుకు సాగుతోంది కాబట్టి బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి చేసిన కేటాయింపులకు నా మద్దతు తెలుపుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు రైతులకు చెప్పిన దాని కన్నా మరో వెయ్యి రూపాయలు కలిపి ఏడాదికి రూ.13,500ల చొప్పున రైతు భరోసా సహాయాన్ని అందిస్తున్నారు. గ్రామ స్థాయిలో రైతుకు కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ఈ దేశంలో ఎక్కడా చూడలేదు. రైతుకు కావల్సిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు అందించడం జరుగుతోంది. ఈ-క్రాప్ బుకింగ్ రైతు భరోసా కేంద్రాల్లోనే జరుగుతోంది. రైతుకు పూర్తి స్థాయి రక్షణ కల్పించడం జరుగుతోంది. రైతు పొలంలో పంట వేసినప్పటి నుండి పంట విక్రయం వరకు అయిన ఖర్చులను అంచనా వేసి ప్రభుత్వం ముందుగా ఆయా పంటలకు తగిన గిట్టుబాటు ధరలను (ప్రభుత్వ మద్దతు ధర) ప్రకటించడం జరుగుతోంది.

అధ్యక్షా, వరి, గోధుమ, చెరకు పంటలకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు (ప్రభుత్వ మద్దతు ధర) ధరను ప్రకటిస్తోంది. కాని, మన రాష్ట్రంలో పండించే పంటలన్నింటికీ ప్రభుత్వం గిట్టుబాటు(ప్రభుత్వ మద్దతు ధర) ధరను ప్రకటించడం జరుగుతోంది. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు (మద్దతు ధర) ధర కన్నా మార్కెట్ ధర తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వం వెంటనే ఆ పంటను తన మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులకు డబ్బు చెల్లించడం జరుగుతోంది. 2019 నుండి తెల్లజొన్నలు, మొక్కజొన్న ధాన్యం విషయంలో మార్కెట్ ధర ప్రభుత్వ మద్దతు ధరకు దిగువున ఉన్న సందర్భంలో ప్రభుత్వమే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు చెల్లించడం జరిగింది. ఇందులో మధ్యవర్తులెవరూ ఉండరు. ఈ-క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతుల పంటలను గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయడం జరుగుతోంది. ఇందులో ఎక్కడా పార్టీ, కులంతో సంబంధం లేకుండా, వివక్షతకు తావు లేకుండా కొనుగోలు చేయడం జరుగుతోంది. ఈ వ్యవస్థను ఏర్పాటు చేసినందుకు రాష్ట్రంలోని రైతాంగమంతా సంతోషంగా ఉన్నారు. తుపాను, అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారాన్ని మూడు నెలల గడువులోగా చెల్లించడం జరుగుతోంది. కానీ గత ప్రభుత్వ కాలంలో రెండు సంవత్సరాలు గడచినా నష్టపరిహారం అందేది కాదు, అందించే సమయంలోనూ వివక్షత చూపించేవారు. ప్రత్యేకించి చెప్పాలంటే, గత ప్రభుత్వంలో పనిచేసిన

పాన్నారు శాసనసభ్యులు నేరుగా వెళ్లి మండల రెవెన్యూ కార్యాలయంలోనే కూర్చుని రైతుల జాబితాను తీసుకుని తమపార్టీకి చెందిన, తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న రైతులను గుర్తించి వారికి మాత్రమే నష్టపరిహారం ఇచ్చేవారు.

కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తరవాత రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి ఈ-క్రాప్ బుకింగ్ ద్వారా వాస్తవంగా పంట నష్టపోయిన రైతులందరికి కుల, మత, ప్రాంత వర్గాలకు అతీతంగా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతోంది. ఇదీ మన ప్రభుత్వ ఘనత. ముఖ్యమంత్రి గారు అధికార పీఠం చేపట్టిన తరవాత అర్హతలున్న అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పి రైతుకు అవసరమైన సహాయ, సహకారాలను అందించడంతోపాటు ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ అగ్రీ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశాము. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్న రీతిలో పంటల బీమాను అమలు లోనికి తీసుకొచ్చాము. అందుకు మన ప్రభుత్వాన్ని నీతి ఆయోగ్ ప్రశంసించింది. ప్రమాదవశాత్తు చనిపోయిన రైతుకు రూ.7.00లక్షల నష్టపరిహారం చెల్లిస్తున్నాము. ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ ఏర్పాటు చేయబడిన మార్కెట్ కమిటీల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి 21రోజుల లోగా చెల్లింపులు చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంక్షేమ విధానాలను కేంద్రప్రభుత్వం ప్రశంసించడంతోపాటు ఆదర్శంగా తీసుకోవాల్సిందిగా ఇతర రాష్ట్రాలకు సూచిస్తోంది. ఇతర రాష్ట్రాలు కూడా మన ప్రభుత్వ సంక్షేమ విధానాలను అవలంభిస్తున్నాయి. కాబట్టి సభలో ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

**మ.12.00**

**శ్రీ అలజంగి జోగారావు (SRI ALAJANGI JOGARAO)(పార్వతీపురం):** ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు వ్యవసాయరంగానికి సంబంధించిన డిమాండ్ మీద మాట్లాడుతున్నాను. రైతే రాజు అనే నినాదంతో రాజశేఖరరెడ్డిగారి ఆశయాల సాధన కోసం ఏర్పడిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఈ రోజు ఈ రాష్ట్రంలో ఉన్న రైతాంగం కోసం, రైతును రాజు చేసే దిశగా, రైతు సంక్షేమ దిశగా, రైతు కోసం అన్ని విధాలా సహాయం చేసే దిశగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఈ సంవత్సరం రూ.2,79,279కోట్ల బడ్జెట్‌లో రూ.41,436కోట్లు వ్యవసాయరంగానికి కేటాయించిన ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం. ఈ రాష్ట్రంలో కనీ వినీ ఎరుగని రీతిలో 10,778రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేశారు. రైతు విత్తనం కొనుగోలు నుంచి, పండించిన పంటను అమ్మడానికి ఇబ్బంది పడిన సందర్భాలు గతంలో మనం చూశాము. కొన్న ధాన్యానికి డబ్బులు ఇవ్వకుండా

రూ.1000కోట్లు ఎగ్గొట్టిన సందర్భాలు గత ప్రభుత్వంలో మనం చూశాము. అటువంటి పరిస్థితి నుంచి ఈ రోజు రైతు భరోసా కేంద్రాల ఆలోచనా విధానాన్ని నీతి ఆయోగ్ చైర్మన్‌తోపాటు జర్మనీ, ఇథియోపియా దేశాలు కూడా అబ్జర్వ్ చేశాయి. కేరళ, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు ఈ రోజు మనల్ని అనుకరిస్తున్నాయి. భారతదేశంలో 70శాతం ఉన్న రైతాంగానికి, వ్యవసాయాధారిత రాష్ట్రాలకు జగన్మోహన్‌రెడ్డిగారు ఆదర్శంగా నిలిచారని చెప్పడానికి గర్వపడుతున్నాము.

ఇంకో గర్వించదగ్గ అంశం ఏమంటే, భారతదేశం తరఫున మన రాష్ట్రం Food and Agriculture Organization (FAO) లో 2022-23కు నామినేట్ చేయబడిందంటే ఈ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఏ విధంగా కట్టుబడి ఉందో, రాజశేఖరరెడ్డిగారి ఆలోచనను ఎలా అమలుచేస్తున్నారో ఒకసారి పరిశీలన చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది.

మట్టిని నమ్ముకున్న రైతన్న, కష్టంలో ఉన్న రైతన్న, ఇబ్బందుల్లో ఉన్న రైతన్నను ఆదుకోవడానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా, రైతు భరోసా పథకం ద్వారా ప్రతి సంవత్సరం రూ.6,900కోట్ల చొప్పున గత మూడు సంవత్సరాలుగా రూ.27,000కోట్లు కేటాయించి రైతన్నలను పూర్తి స్థాయిలో ఆదుకున్న ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం. అంతేకాకుండా, గిరిజన ప్రాంతాల్లో ఉండే 1,50,000 కుటుంబాలకు ఆసరాగా ఈ రోజు RoFR పట్టాలిచ్చి, వారికి కూడా రైతు భరోసాను అందించి హరిజన, గిరిజనులకు, అలాగే వ్యవసాయాధారిత కుటుంబాల ఆసరాగా ఉండే ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని చెప్పడానికి గర్వపడుతున్నాను.

జగన్మోహన్‌రెడ్డిగారి నేతృత్వంలో ఈ రోజు వ్యవసాయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చారు. గౌరవ మంత్రివర్యులకు చిన్న రెక్వెస్ట్ పెట్టదలుచుకున్నాను. గత వారం రోజులుగా వర్షాల కారణంగా మా నియోజకవర్గంలో మొక్కజొన్న పంటకు కొంత నష్టం జరిగింది. అది కూడా పరిశీలించి నష్ట పరిహారం ఇవ్వాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులకు విన్నవించుకుంటున్నాను. ఈ ప్రభుత్వం రైతు సంక్షేమ, రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఈ బడ్జెట్‌కు పూర్తిగా మద్దతిస్తూ, నష్ట పరిహారం కూడా ఇవ్వాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను. థాంక్యూ అధ్యక్షా.

**శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHANA REDDY (MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING AND FOOD PROCESSING):** అధ్యక్షా, గౌరవ సభ్యులు అనేక విషయాలు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటును అందించే విధంగా, రైతన్నలకు అండగా నిలిచే విధంగా అనేక రకాల చర్యలు తీసుకుంటున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ముందుగానే సాగునీరు ఇవ్వడం, వ్యవసాయ పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరకి వెళ్లి చేయి చాచాల్సిన అవసరం లేకుండా, ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే రైతు భరోసాను వాళ్ల ఖాతాల్లో జమ చేస్తున్నాము. అవసరమైన ఎరువులు, ల్యాబ్‌ల ద్వారా విత్తనాల నాణ్యతను టెస్ట్ చేసి నిర్ధారించి, సర్టిఫైడ్ సీడ్‌ను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నాము. రైతులకు వ్యవసాయంలో మరింత మెలకువలను నేర్పడానికి "పాలం బడి" వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. అదే విధంగా వ్యవసాయ సలహా మండలిని ఏర్పాటుచేశాము. సచివాలయ పరిధిలో, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రైతాంగానికి సంబంధించిన సమస్యల మీద ఎప్పటికప్పుడు దృష్టి పెట్టి వాటిని పరిష్కరించాలనే ఆలోచన చేయడం, ఇవన్నీ ఈ రోజు ముఖ్యమంత్రిగారు తీసుకున్న ప్రధాన నిర్ణయాలు.

రైతులకు సంబంధించి ఎక్కడ పంట నష్టం జరిగినా, ఏదైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం సంభవించినా, రైతులకు అండగా ఉండేందుకు ఇన్‌పుట్ సబ్సిడీని ఆ సీజన్ ముగిసేలోపే రైతాంగానికి అందించాలనే ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు కొనసాగిస్తున్నారు.

అదే విధంగా గత ప్రభుత్వంలో ఉన్న ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలను కూడా మన ప్రభుత్వమే చెల్లించి రైతులకు అండగా నిలిచింది.

దేశంలో ఎక్కడా లేని విధంగా వైఎస్సార్ ఉచిత పంటల బీమా ద్వారా రైతులకు సంబంధించిన ప్రీమియంలో ఒక్క రూపాయి కూడా రైతు భాగస్వామ్యం అందించాల్సిన అవసరమే లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఈ రోజు వాళ్లకు అండగా నిలుస్తోంది. మొన్న జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు రైతులకు అండగా నిలబడేందుకు వీలైనంత ఎక్కువ సున్నా వడ్డీ పంట రుణాలు ఇవ్వండీ, దానికి సంబంధించి మేము ఆదుకుంటామని చెప్పారు.

నూతనమైన విధానాలు. డిజిటల్ అగ్రికల్చర్. గతంలో మాదిరిగా గందరగోళ పరిస్థితులు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే లక్ష్యంతో ఈ రోజు ఇ-క్రాప్ ద్వారా పంటను

నమోదుచేయడం, పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు, రైతులకు సంబంధించిన అనేక రకాల పథకాలు అందించడంలో ఈ రోజు చొరవ తీసుకుంటున్నాము.

అదే విధంగా, కొన్ని పంటలకు గిట్టుబాటు ధర ఉంది, కొన్నింటికి లేదు. గిట్టుబాటు ధర లేని ఆరు పంటలను కూడా ఈ రోజు మార్క్‌ఫెడ్ ద్వారా విక్రయించమని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎక్కడైనా సరే వ్యవసాయ పంటలను మార్కెట్‌లో తక్కువ ధరకు రైతులకు విక్రయించే పరిస్థితి ఏర్పడితే వాటికి కూడా గిట్టుబాటు ధర ఇవ్వండని మొదటిసారిగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఆదేశాలు ఇచ్చారు. వాటికి కూడా గిట్టుబాటు ధర కల్పించి ఆ పంటలను కూడా ఈ రోజు సేకరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద  యంత్ర సామగ్రికి సంబంధించిన ట్రాక్టర్లు, హార్వెస్టింగ్ మెషీన్లు, 10,778రైతు భరోసా కేంద్రాలద్వారా ఇవ్వాలని, ఇప్పటికే దాదాపుగా 40శాతం రైతు భరోసా కేంద్రాలకు ఇచ్చాం. అదే విధంగా వ్యవసాయ పరికరాలు, పనిముట్లు, చిన్నచిన్న ఇంప్లిమెంట్స్, పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు వంటివి కూడా ఈ సంవత్సరం ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. ఈ రోజు దాదాపు అన్ని నియోజకవర్గాలలో అగ్రీ ల్యాబ్స్ ఏర్పాటు చేసి, నాణ్యతా ప్రమాణాల విషయంలో రైతాంగానికి అండగా నిలుస్తోంది.

ఈ రోజు వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటుచేసి, దానికి గౌరవ శాసనసభ్యులను గౌరవ అధ్యక్షులుగా నియమించాము. గౌరవ అధ్యక్ష హోదాలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలకు సంబంధించిన పనులను సమీక్షించే అవకాశం, వెసులుబాటు గౌరవ ముఖ్యమంత్రిగారు కల్పించారు.

ఈ రోజు మనం తీసుకుంటున్న అనేక కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఏదైనా జాతీయ స్థాయి వ్యవసాయ సదస్సుకు వెళితే అక్కడున్న కేంద్ర మంత్రుల దగ్గరనుంచి అధికారుల వరకు మాట్లాడిన మాట ఏమంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వినూత్నమైన విధానాలు మొదలుపెట్టారు, దానిని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, మంత్రులు ఆచరించండని చెప్పే పరిస్థితి ఏర్పడిందంటే, భారతదేశంలో వ్యవసాయరంగానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్ట పరిహారం గురించి గౌరవ సభ్యులు జోగారావుగారు ప్రస్తావించారు. ఇ-క్రాప్ చేయనివి ఉన్నా సరే, వాటికి సంబంధించి కూడ పంట నష్టాలను తయారుచేయమని వ్యవసాయశాఖాధికారులకు, ఉద్యాన శాఖకు ఇప్పటికే ఆదేశాలిచ్చాం. వ్యవసాయానికి, వాణిజ్యానికి, ఉద్యాన శాఖలకు సంబంధించిన పంటలు నష్టానికి గురయ్యాయో వాటికి సంబంధించిన అంచనాలను తయారుచేయించి, వాటికి కూడా త్వరలో పరిహారాన్ని ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

రైతులకు ఏ కష్టమొచ్చినా, ఏ నష్టం వాటిల్లినా సరే దానిని తనకు వాటిల్లినట్లుగా భావించి, ఈ రోజు రైతులకు ప్రతి విషయంలో అండగా నిలవాలనే ఆలోచన కలిగిన ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రానికి ఉండడం రైతుల పాలిట వరం అని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నాను. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విశ్వసిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు అడుగులు వేస్తున్నారు. ప్రతి విషయంలో రైతాంగానికి అండగా నిలిచిన ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రైతాంగానికి ఇతోధికంగా బడ్జెట్ కేటాయింపులు చేశాం. తద్వారా రైతాంగానికి అన్ని విధాలా అండగా నిలవడానికి శాయసక్తులా కృషి చేస్తాం. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ డిమాండ్‌ను ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

**మ.12.10**

**శ్రీ ముదునూరి ప్రసాదరాజు (SRI MUDUNURI PRASADA RAJU) (GOVERNMENT CHIEF WHIP)** : అధ్యక్షా, ఫిషరీస్‌కు సంబంధించి మంత్రిగారు రూ.1787కోట్లు డిమాండ్‌ను ప్రతిపాదించారు. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో వ్యవసాయం తరవాత ఆక్వా రంగం ప్రధానంగా గుర్తింపు పొందింది. ఇక్కడ రైతులు పండించిన చేపలు, రొయ్యలు వంటి మత్స్య సంపద అంతా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యి, ఈ రాష్ట్రానికి అధిక ఆదాయ వనరుగా మత్స్య శాఖ మారింది. ఈ రోజు ఆక్వా రైతాంగానికి, మత్స్యకారులకు ఈ ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్న విషయాన్ని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. ఒక చిన్న సూచనను మీ ద్వారా మంత్రి గారికి తెలియపరుస్తున్నాను. పశుసంవర్ధక శాఖకు సంబంధించి ప్రతి గ్రామంలో ఆసుపత్రులు ఉన్నాయి. గత ప్రభుత్వాలు వాటిని బాగుచెయ్యడానికి ఎప్పుడూ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టలేదు.

మన ప్రభుత్వం సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్స్ గ్రామాలలో ఏర్పాటు చేసింది. మంత్రి గారిని ఈ సంవత్సరం నాడు-నేడు కార్యక్రమంలో పశువుల హాస్పిటల్స్‌ను చేర్చి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోమని మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే నా నియోజకవర్గంలో మత్స్యకారులకు, ఆక్వా రైతాంగానికి సంబంధించి సుమారు రూ.330 కోట్లతో ఆక్వా విశ్వ విద్యాలయాన్ని మంజూరు చేసి, దానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అందుకు ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నా నియోజకవర్గంలో ఎప్పటినుంచో తీర ప్రాంతం ఉంది. అక్కడ సుమారు రూ.423కోట్లతో ఒక ఫిషింగ్ హార్బర్‌ను మంజూరు చేశారు. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. ఈ ఫిషింగ్ హార్బర్ మా తీర ప్రాంత రైతాంగానికి, ఆక్వా రైతులకు, మత్స్యకారులకు అన్ని విధాలా దోహదపడుతుంది. ఇది నా నియోజకవర్గానికే కాకుండా రాష్ట్రమంతా ఉన్న ఆక్వా రైతాంగానికి ఉపయోగపడుతుందని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. ఆక్వా రైతులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం అన్ని వేళలా ముందు ఉంది. ఈ రోజు ఆక్వా రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర విషయంలో, వారికి సీడ్, ఫీడ్, ఎక్స్‌పోర్ట్ విషయంలో ఒడుదుడుకులు వచ్చినప్పుడు రైతులను ఆదుకునే విషయంలో ఈ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్న విషయం అందరికీ తెలుసు. రైతులకు అధికంగా భారం అయ్యే కరెంట్ ఒక యూనిట్‌కు రూ.3.80పైసల నుంచి రూ.1.50పైసలకు తగ్గించారు. ఆక్వా జోన్లో 10 ఎకరాల లోపు ఉన్న రైతులందరికీ కూడా ఈ జీవో వర్తిస్తుంది అని చెప్పడం జరిగింది. దీనిపై రైతులలో కొంచెం కన్ఫ్యూజన్ ఉంది. ఇటు రెవెన్యూ శాఖ, మత్స్య శాఖ, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ మూడు సమన్వయంతో ఆక్వా జోన్లో ఉన్న రైతులందరికీ ఈ సబ్సిడీ వెంటనే వర్తించేటట్టు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఈ రోజు రైతు భరోసా కేంద్రాలలో ఫిషరీస్ అసిస్టెంట్‌లను నియమించడం ద్వారా ఏ ఆక్వా రైతుకు, చేప రైతుకు ఇబ్బంది వచ్చినా ప్రభుత్వం వెంటనే స్పందించేటట్టు, వారికి ల్యాబ్ టెస్ట్‌లు, ఫీడ్, సీడ్, పురుగుమందులు, ఎరువులు అన్నీ రైతు భరోసా కేంద్రంలో దొరికేటట్టు, ఆక్వా రైతులు కూడా అధునాతన టెక్నాలజీతో పంటలు పండించడానికి, ఎక్కువ దిగుబడులు రావడానికి దోహదపడుతుంది. అలాగే మత్స్యకారులకు సంబంధించి ప్రధానంగా మత్స్యకార భరోసా ఇస్తున్నాం. గతంలో బ్యాన్ పిరియడ్‌లో రూ.4000లు ఉన్న మత్స్యకార భరోసా ఈ రోజు రూ.10,000లు అందిస్తున్నాం. ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే వారికి బీమా కూడా ఇస్తున్నాం. అలాగే ఈ రోజున మత్స్యకారులకు డీజీల్ సబ్సిడీ కూడా ఇస్తున్నాం. ఈ రోజున ఇలాంటి మౌలికమైన చర్యలు తీసుకోవడం ద్వారా మత్స్యకారులకు, ఆక్వా రైతులందరికీ ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం

అందిస్తోంది. నేను సూచించిన సూచనలు మంత్రి గారు దృష్టిలో పెట్టుకుని పరిష్కరించాలని, ఈ బడ్జెట్లో అన్ని సదుపాయాలు తీసుకొస్తున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియపరుస్తూ ఈ డిమాండ్‌ను బలపరుస్తున్నాను.

**శ్రీ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) (SRI PUPPALA SRINIVASARAO)(VASU BABU)(ఉంగుటూరు):** ధన్యవాదాలు అధ్యక్షా, పశుసంవర్ధక శాఖలో మత్స్యశాఖకు సంబంధించి 2023-24 సంవత్సరానికి రూ.1787.63కోట్లు పద్దును సభకు సమర్పించిన మంత్రివర్యులకు ధన్యవాదాలు చెబుతున్నాను. మన ప్రభుత్వం వచ్చిన తరవాత మన రాష్ట్రంలో సుమారు 45లక్షల కుటుంబాలు పశుసంవర్ధక రంగంలో స్థిరపడి ఉన్నాయి. మన దేశంలోనే మన రాష్ట్రం పశువులు అంటే గేదెలు, ఆవులు, గొర్రెలు, కోళ్ల పెంపకం లో రెండవ స్థానంలో ఉండడం గర్వించదగిన విషయం. మన రాష్ట్రం 2,645కోట్ల కోడిగుడ్ల ఉత్పత్తిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. అలాగే మాంసం ఉత్పత్తిలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండవ స్థానంలో, పాల ఉత్పత్తిలో ఐదవ స్థానంలో ఉంది. పశుసంవర్ధక శాఖ రైతులకు మేలు చెయ్యాలనే ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాలలో పశువులకు గ్రాసంను సుమారు 75శాతం సబ్సిడీతో, 60శాతం సబ్సిడీతో మిశ్రమ దాణా, 40శాతం సబ్సిడీతో గడ్డి కత్తిరించే యంత్రం అందజేస్తున్నాము. ఒక కొత్త ఒరవడితో రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు సబ్సిడీతో ఇన్ని రకాలుగా మంచి జరగడానికి ముఖ్యమంత్రి గారి ఆలోచనలో భాగంగా మన ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతోంది. అలాగే custom hiring centresలో రైతులకు అవసరమైన యంత్రాలను ఏర్పాటు చెయ్యడం, 40శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుంది. పశువులకు బీమా ఏర్పాటు చేశారు. ఎందుకంటే పశుపోషకులందరూ చాలా చిన్న చిన్న కుటుంబాల నుంచి వచ్చినవాళ్లు, పేదవారు ఉంటారు కాబట్టి ప్రమాదవశాత్తు ఏదైనా కరెంట్, అగ్ని ప్రమాదం వల్ల పశువులు చనిపోతే ప్రభుత్వం రాయితీ ఇస్తూ, బీమా ప్రీమియంను ఎక్కువ మొత్తంలో ప్రభుత్వమే కట్టి మేలు జాతి పశువులు చనిపోతే సుమారు రూ.30,000లు రైతుకు అందజేస్తారు. సంకర జాతి పశువులు చనిపోతే రూ.15,000లు, అలాగే గొర్రెలు, మేకలు చనిపోతే రూ.6000 అందజేయడం జరుగుతుంది. మన ప్రభుత్వం వచ్చిన తరవాత, ప్రతి కుటుంబం బాగుండాలి, ఆర్థికంగా నష్టపోకూడదు అని రాష్ట్రంలో ఒక చక్కటి పాలసీని తీసుకువచ్చారు. మా నియోజకవర్గాలలో చూస్తుంటే అర్థం అవుతుంది. మన ప్రభుత్వం వచ్చిన తరవాత ఎక్కడైనా కరెంట్, అగ్ని ప్రమాదాలు జరిగి మూగజీవాలు చనిపోయినప్పుడు వెంటనే enumerate చేసి బీమా సొమ్మును వెంటనే చెక్ రూపంలో అందజేయాలనే ఆలోచన చేస్తున్నారు. పశువులకు సంబంధించి అన్ని రంగాలలో నైపుణ్యం పెంపొందించడం, పశుగ్రాసం పెంచడం, దాణా అభివృద్ధి చేయడం, కొత్త కొత్త దాణాలు తీసుకురావడం జరుగుతోంది. కొత్త కొత్త గడ్డి విత్తనాలు

సరఫరా చేసే విషయంలో ప్రభుత్వం ఈ రోజున గొప్ప ఒరవడిని తీసుకువచ్చింది. దానివల్ల మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మన ముఖ్యమంత్రి గారి ఆలోచనల ద్వారా పశువుల సంపద, కోళ్ల పెంపకం, మాంసం ఉత్పత్తిలో మొదటి స్థానంలోకి రాబోతోందని తెలియజేసుకుంటున్నా ను.

మత్స్యశాఖకు సంబంధించి చేపల ఉత్పత్తిలో భారతదేశంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. సముద్ర మత్స్య ఉత్పత్తిలో, ఆక్వా కల్చర్‌లో మొదటి స్థానంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంది.

**మ.12.20**

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు కూడా చక్కటి ఆలోచన చేసి గతంలో కేవలం రూ.6/- సబ్సిడీతో డీజిల్ సప్లై చేస్తే, దానిని రూ.9/- కు పెంచి సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులకు సబ్సిడీ అందజేయడం జరుగుతోంది. వేసవి కాలంలో రెండు నెలలు చేపల వేట నిషేధ సమయంలో రూ.4000/- గత ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి సహాయం చేస్తే మన ప్రభుత్వం వచ్చిన తరవాత రూ.10,000/-లకు పెంచి 2019 నుంచి నిరంతరాయంగా ప్రతి సంవత్సరం మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అందజేస్తున్నది. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ పెద్ద మొత్తంలో ఇచ్చేందుకు ముఖ్యమంత్రి గారు చక్కటి ఆలోచన చేశారు. మా ఏరియాలో చేపల చెరువులు, రొయ్యల చెరువులు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేసిన సమయంలో ఒక్కో యూనిట్ కరెంటు రూ.1.50/- ఇస్తామని చెప్పారు. సుమారు మూడు సంవత్సరాల పాటు రూ.2000 కోట్లు సబ్సిడీ కింద ఇచ్చారు. తరవాత జరిగిన పరిణామాల్లో 5 ఎకరాల వరకు ఆక్వాజోన్‌లో చేపల చెరువులకు, రొయ్యల చెరువులకు కరెంటు సబ్సిడీ ప్రకటించిన తరవాత గణపవరంలో గత మే నెలలో సమావేశం జరిగినప్పుడు ముఖ్యమంత్రి గారిని ఆక్వా రైతుల సమస్య గురించి అడిగినప్పుడు 5 ఎకరాల నుంచి 10 ఎకరాల వరకు ఆక్వా చెరువులకు సంబంధించిన వారికి సబ్సిడీ పెంచడం జరిగింది. ఇందాక ప్రసాదరాజు గారు కూడా ప్రస్తావన చేశారు. ఆక్వాజోన్ అనేది ఆ ఏరియాలోని చేపల చెరువుల విస్తీర్ణాన్ని బట్టి, ఆ గ్రామంలో ఉన్న విస్తీర్ణాన్ని బట్టి జరుగుతుంది. మా నియోజకవర్గంలో 90 శాతం ఆక్వాకల్చర్ ఉంది. దయవుంచి మంత్రిగారు దృష్టిలో పెట్టుకుని ఆక్వా సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను. చెరువు కొంత ఆక్వా జోన్‌లో ఉంది, పక్క చెరువు కొంత ఆక్వా జోన్‌లో లేదు. దానివలన ఆ జోన్‌లో ఉన్న వాళ్లకు రూ.1.50/- కే కరెంటు వస్తుంది. ఆ జోన్‌లో లేని వారికి ఒక యూనిట్‌కు కరెంటు రూ.5/- పడుతోంది. ఈ వ్యత్యాసాల వలన రైతులు ఇబ్బందిపడుతున్నారు. మంత్రి గారు దానిమీద దృష్టిపెట్టి పదెకరాల లోపు వరకు రూ.1.50/- కే యూనిట్ కరెంటు అని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన జీవోకు లోబడే రెవెన్యూ, ఫిషరీస్, విద్యుత్ శాఖలు సమన్వయం చేసుకుని 90 శాతం మాకు ఆక్వాకల్చర్

ఉంది కాబట్టి మా ఏరియా మొత్తాన్ని ఆక్వాజోన్‌లోకి తీసుకువచ్చి మిగిలిన రైతులందరికీ సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు మంచి ఉద్దేశంతో ఈ పాలసీని తీసుకువచ్చారు.

**MR.SPEAKER**: Please wind up.

**శ్రీ పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) (SRI PUPPALA SRINIVASARAO)(VASU BABU)ః** అధ్యక్షా, ఈ ఆక్వా సాగులో దేశంలోనే మొదటి స్థానంలో మనం ఉన్నాం. దానిని మనం కాపాడుకోవాలి. ఆక్వా కల్చర్‌ని కాపాడుకుంటే తప్పకుండా రైతుల ఆదాయం పెరుగుతుంది. రాష్ట్రానికి కూడా ఆదాయం వస్తుంది కాబట్టి ఈ మూడు శాఖలను సమన్వయం చేసుకుని పదెకరాలలోపు ఆక్వాకల్చర్ ఉన్న ప్రతి ఏరియాలో రూ.1.50/- కరెంటు సబ్సిడీని వారికి అందజేయాలని కోరుతున్నాను. మాది డెల్టా ప్రాంతం. మా ఏరియాలో ఉన్న కల్చర్‌కి కూడా వంద శాతం సబ్సిడీ ఇచ్చేలా చేయమని మంత్రి గారిని కోరుతూ ఈ డిమాండ్‌కు మద్దతు పలుకుతున్నాను.

**శ్రీ పొన్నాడ వెంకట సతీష్ కుమార్(SRI PONNADA VENKATA SATISH KUMAR)(ముమ్మిడివరం)ః** ధన్యవాదాలు అధ్యక్ష. మత్స్యకారుల పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారు చూపిస్తున్న అభిమానాన్ని, ప్రేమను మీ దృష్టికి, రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో మాట్లాడాలని మిమ్మల్ని కోరగానే అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, మన ప్రభుత్వం వచ్చిన తరవాత జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరవాత మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి సహకారం అందుతుందని తెలియజేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది మన ప్రభుత్వం. గతంలో మన ప్రభుత్వం వచ్చేంత వరకు రూ.4000/- మత్స్యకార భరోసా కింద పరిహారం ఇచ్చేవారు. రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులందరికీ ఆ రెండు నెలలు తినడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి గతంలో ఉండేది. మన ప్రభుత్వం వచ్చిన తరవాత వారికి మత్స్యకార భరోసా కింద రూ.10,000/- ఇస్తున్నాము. గతంలో ఉన్న రూ.6/- డీజిల్ సబ్సిడీని రూ.9/-లకు మన ప్రభుత్వం వచ్చాక పెంచాము. ఈ విధంగా మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి సహకారం అందుతున్నది. ముఖ్యమంత్రి గారు మా నియోజకవర్గానికి సంబంధించి ఓఎన్‌జిసి సంస్థ కావచ్చు, ఆయిల్ సంస్థల నుంచి నష్ట పరిహారం ప్రజలకు ఇప్పించడంలో చాలా పెద్ద మనసు చాటుకున్నారు. ముఖ్యంగా మా నియోజకవర్గంలో 2011 సంవత్సరంలో గుజరాత్ స్టేట్ పెట్రోలియమ్ కార్పొరేషన్ (జీఎస్‌పిసి) అనే సంస్థ కార్యకలాపాలు చేస్తున్నప్పుడు ఆ ప్రాంతంలో పైపులైన్ వేస్తున్న సందర్భంగా సుమారు 60 గ్రామాలకు నష్టం వాటిల్లుతుందని మేము ఒక ఉద్యమం చేశాను. అప్పుడు నేను శాసనసభ్యుడిగా ఉన్నాను. ఆ కంపెనీ వాళ్లు 2014 వరకు నష్ట పరిహారం ఇచ్చి 2014 నుంచి 2019

వరకు 5 సంవత్సరాల కాలంలో అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం, కేంద్రంలో మోదీ గారు అధికారంలో ఉన్నారు. ఆ రోజు రావలసిన నష్ట పరిహారం ఇవ్వకుండా 5 సంవత్సరాలు కాలయాపన చేస్తే గౌరవ ముఖ్యమంత్రి గారు, ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేస్తూ మా ప్రాంతానికి వచ్చినప్పుడు మేము ఆయన దృష్టికి తీసుకువెళ్లినప్పుడు కచ్చితంగా ప్రభుత్వం నుంచి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని మాటిచ్చారు. మన ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే రావలసిన నష్ట పరిహారం కంపెనీ ఇవ్వకపోతే ప్రభుత్వం నుంచి ఇచ్చిన మంచి మనసు మన గౌరవ ముఖ్యమంత్రి గారిది. తరవాత ఓఎన్‌జిసి సంస్థ మా ప్రాంతంలో పైప్‌లైన్ వేస్తుంటే 4 నియోజకవర్గాలకు సంబంధించి సుమారు 24 వేల కుటుంబాలకు రూ.216 కోట్లు ఇప్పటి వరకూ మేము పంపిణీ చేశాం. మరో రూ.216 కోట్లు ముమ్మిడివరం, రామచంద్రాపురం, మండపేట, గన్నవరం నియోజకవర్గాలకు సంబంధించి 24 వేల కుటుంబాలకు ఇప్పించారు. అంటే సుమారు రూ.400 కోట్లు ఓఎన్‌జిసి సంస్థ ద్వారా ఇప్పించారు. గమనించాల్సింది ఏమిటంటే ఓఎన్‌జిసి సంస్థ దేశంలో అనేకచోట్ల కార్యకలాపాలు చేస్తున్నది. ఏ రాష్ట్రంలోనూ వాళ్లు నష్ట పరిహారం ఇవ్వలేదు. ఎక్కడా కూడా స్థానికంగా ఉన్న మత్స్యకారులకు గానీ, స్థానికులకు నష్టపరిహారం ఇచ్చిన సంఘటన జరగలేదు. మన ఆంధ్ర రాష్ట్రంలో మనసున్న ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్న మన జగన్మోహన్ రెడ్డిగారి ద్వారా మాత్రమే మన ప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు మేలు చేసే గొప్ప కార్యక్రమం జరిగింది. ఈ సంఘటన రాష్ట్ర ప్రజలందరికీ తెలియాలనే ఉద్దేశంతో మీ నుంచి అనుమతి తీసుకోవడం జరిగింది.

అధ్యక్షా, ఆక్వాజోన్‌కు సంబంధించి 10 ఎకరాల వరకు పవర్ సబ్సిడీ ఇస్తున్నాం. ఆక్వాజోన్‌లో లేని కారణంగా కొన్ని చెరువులకు మనం అనుమతి ఇవ్వలేకపోతున్నాం. అది దృష్టిలో పెట్టుకుని వాళ్లకు కూడా మేలు చేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కిలారి వెంకట రోశయ్య(SRI KILARI VENKATA ROSAIAH)ः** ధన్యవాదాలు అధ్యక్ష. పాడి పరిశ్రమ మీద గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వ్యవసాయం నష్టాల్లో ఉన్నప్పుడు రాష్ట్రంలోని చాలా మంది పాడి రైతులను పాడి పరిశ్రమ ఆదుకున్నది. జగన్మోహన్ రెడ్డిగారు వచ్చిన తరవాత పాడి రైతులకు లీటర్ పాలకు అదనంగా రూ.4/- ఇస్తామని చెప్పారు. అక్కడి నుంచి అమూల్ సంస్థను తీసుకుని రావడం వలన రాష్ట్రంలో లీటర్ పాలు రూ.45/- నుంచి రూ.70/- ల వరకు పాల సేకరణ ధర పెరిగిందంటే కేవలం మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు తీసుకున్న నిర్ణయాల వలనే జరిగింది. ఈ రాష్ట్రంలో గతంలో ప్రభుత్వం కింద నడిచిన కోఆపరేటివ్ డెయిరీలను ఏ విధంగా తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు నిర్వీర్యం చేశారో చూశాం. ముఖ్యంగా

చిత్తూరు మిల్క్ డెయిరీని ఏ విధంగా మూసి వేశాడో, హెరిటేజ్ సంస్థను ఏ విధంగా స్థాపించారో, ఏ విధంగా లబ్ధి పొందుతున్నారో మనకు తెలుసు. రాష్ట్రంలో అన్ని డెయిరీలను పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ లీడర్స్‌కి అప్పజెప్పడం జరిగింది. మా నియోజకవర్గంలో సంగం డెయిరీలో మొదట్లో 70 శాతం నేషనల్ డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ వాళ్లు పెట్టుబడి పెట్టారు. ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 30 శాతం పెట్టుబడి పెట్టి కో-ఆపరేటివ్ మిల్క్ సొసైటీల కింద ఈ డెయిరీని స్థాపించారు. ఇన్వెజిలేషన్ దానిమీద లేకుండా ఉండటం కోసం, దానిని డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ దొంగ సంతకంతో దిల్లీలో వాళ్లు దానిని సంగం డెయిరీ ప్రొడ్యూసర్ కంపెనీ కింద మార్చుకున్నారు. దీనిమీద హైకోర్టులో కేసులు నడుస్తున్నాయి. ఈ డెయిరీలో మిల్క్ కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. వాటిలో పెద్దఎత్తున అవినీతి జరుగుతున్నది. దొంగ సొసైటీలను ఫార్మ్ చేసుకుని వాళ్లకు అనుకూలంగా ఉన్న గ్రామాల్లో సొసైటీని ఫార్మ్ చేసుకుని వాళ్లే దానికి నిరంతరంగా చైర్మన్‌గా, అధ్యక్షులుగా ఉండటానికి పెద్దఎత్తున అవకతవకలు చేస్తున్నారు.

**మ.12.30**

ఇది గతంలో కూడా జరిగింది. దీని మీద కూడా ఎంక్వైరీ చేశారు. కానీ సరైన విధంగా ఎంక్వైరీ చేయలేదు. కాబట్టి మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరేదొక్కటే. రాష్ట్ర వ్యాప్తంగా మిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీలు ఎన్ని ఉన్నాయి? రెండవ అంశం, వచ్చిన లాభాలను సొసైటీలకు పంచవలసిఉంది. కానీ వచ్చిన లాభాలను సంగం డెయిరీ యాజమాన్యం ఏ విధంగా డైవర్ట్ చేస్తున్నారంటే, లాభాలకు సంబంధించి వచ్చిన సొమ్ము చెల్లింపు నిమిత్తం సొసైటీ పేరుతో చెక్కు రాసి పంపించి, సొసైటీ ప్రెసిడెంట్, సెక్రటరీ సంతకాలు తీసుకుని మళ్లీ వాళ్ల ట్రస్ట్‌కు డైవర్ట్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా, పెద్దయెత్తున వచ్చిన లాభాలను కొట్టేసి వాళ్ల ఆధ్వర్యంలో ఏర్పడిన ఒక ట్రస్ట్‌కు డైవర్ట్ చేసుకుని తద్వారా ఒక ఆసుపత్రిని నిర్మించారు. ఆసుపత్రికి వారి కుటుంబ సభ్యులతో హాస్పిటల్ మేనేజింగ్ కమిటీని ఏర్పాటు చేసుకుని పెద్దయెత్తున అవినీతికి పాల్పడుతున్నారు. అంటే సంగం డెయిరీ పేరుతో వచ్చిన లాభాలను ట్రస్ట్ పేరుతో కొట్టేస్తున్నారు. గౌరవ మంత్రివర్యులను సంగం డెయిరీలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలపై ఒక ఎంక్వైరీ కమీషన్ వేయమని మీద్వారా కోరుతున్నాను. రాష్ట్రానికి అమూల్ డెయిరీ వచ్చిన తరవాత పాల సేకరణ పెరిగింది, పాల వెల్లువ, ప్రొడక్షన్ పెరిగింది, తద్వారా సేల్స్ పెరుగుతున్నాయి. కానీ సంగం డెయిరీ యాజమాన్యం వచ్చిన లాభాలను సొసైటీలకు పంచకుండా పెద్దయెత్తున కొట్టేస్తోంది. కంపెనీ పేరుతో లాభాలను తక్కువగా చూపిస్తే ప్రభుత్వం పట్టించుకోదనే కారణంగా అనేక అవకతవకలకు సంగం డెయిరీ యాజమాన్యం పాల్పడింది. కంపెనీ ఫార్మేషనే తప్పుగా జరిగింది. దాని మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఎక్కువగా

పాడి రైతులు మోసపోతున్నారు. సంగం డెయిరీ ద్వారా పాడి రైతులకు చెందాల్సిన బోనస్ అంతా ట్రస్ట్ పేరుతో మలుచుకుని తద్వారా లబ్ధి పొందుతున్నారు కాబట్టి దీని మీద కఠిన చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

**డా. సీదిరి అప్పల రాజు (DR. SEEDIRI APPALA RAJU) (MINISTER FOR ANIMAL HUSBANDRY, DIARY DEVELOPMENT & FISHERIES):** ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు క్లారిఫికేషన్స్ రూపంలో మాట్లాడదలచుకున్నాను. ముందుగా ప్రసాద రాజు గారు మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ పరిధిలో ఉన్న ఇన్‌స్టిట్యూట్స్ Veterinary Dispensaries, Area Veterinary Hospitals, Veterinary Poly Clinics వంటి different kinds of Veterinary Institutes ఏవైతే ఉన్నాయో, అవన్నీ పాడై శిథిలావస్థకు చేరాయి కాబట్టి వాటిని నాడు-నేడు కార్యక్రమం క్రింద బాగుచేయమని గౌరవ సభ్యులు అడిగారు. చాలా మంచి మాట చెప్పారు.

అధ్యక్షా, ఇప్పటి వరకు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ దేశంలో ఎక్కడా లేని విధంగా Door stepకు Veterinary services ను అందుబాటులోకి తీసుకురావాలని, for every thousand animal unitsకు ఒక పారా వెటర్నరీ ఉండే విధంగా పశు సంవర్ధక శాఖ తరఫున ఒక అసిస్టెంట్ రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉండేట్టుగా చూశాం. ఇది దేశంలోనే ఎక్కడా లేని వ్యవస్థ. 10వేల మంది Animal Husbandry Assistants రిక్రూట్‌మెంట్ కోసం ప్రభుత్వం ప్రయత్నించగా రెండు దశల్లో రిక్రూట్‌మెంట్ జరిపినప్పటికీ కేవలం 4,500మంది వరకే రిక్రూట్‌మెంట్ పరిమితమైంది. అంటే qualified personnel కూడా మన రాష్ట్రంలో అందుబాటులో లేరు. May be in the third notification, rest of the people will be filled up. గౌరవ సభ్యులు ప్రస్తావించినట్లుగా శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాలలకు నూతనంగా భవన నిర్మాణాలు, పాత పశు వైద్యశాలలకు అవసరమైన మరమ్మతులు చేసే విషయంలో ముఖ్యమంత్రి గారు కూడా చాలా focused గా ఉన్నారనే విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇటీవలి కాలంలో ఇదే ఇష్యూపై రెవ్యూ చేసి Veterinary Institutes and Veterinary Staff ను రేషనలైజేషన్ చేయమని మమ్మల్ని ఆదేశించారు. రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తయిన తరవాత నాడు-నేడు కార్యక్రమం అనే కాన్సెప్ట్ ద్వారా విద్య, వైద్యంలో ప్రభుత్వం ఏయే కార్యక్రమాలను నిర్వహిస్తోందో అదే విధమైన కాన్సెప్ట్‌తో పశుసంవర్ధక శాఖలో కూడా కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళికను సిద్ధం చేయడంతో పాటు త్వరితగతిన కార్యక్రమాలు ప్రారంభమవుతాయని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 2023-24కు గాను Veterinary Hospitalsని strengthen చేసే నిమిత్తం రూ.67.64కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా ప్రసాదరాజుగారు మరో రెండు విషయాలు ప్రస్తావించారు. మత్స్యకారులకు సంబంధించిన ఫిషింగ్ హార్బర్‌ను ఆయన నియోజకవర్గ పరిధిలోని బియ్యపుతిప్ప దగ్గర ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించడమే కాకుండా మంజూరు చేయడం కూడా జరిగింది. ఆ ఫిషింగ్ హార్బర్ exclusively State fundingతో కన్‌స్ట్రక్ట్ చేస్తున్న హార్బర్. హార్బర్ గురించి ఒక మాట సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. బియ్యపుతిప్ప దగ్గర హార్బర్ కట్టాలనేది కొన్ని దశాబ్దాల డిమాండ్. అనేక ప్రభుత్వాలు వచ్చాయి, అనేక ముఖ్యమంత్రులు పనిచేశారు. నాకు తెలిసి ఏ ముఖ్యమంత్రి గారికి కూడా ఇది సాధ్యపడలేదు. గత ప్రభుత్వ హయాంలో ఒక ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌ను రూ.13కోట్ల వ్యయంతో నిర్మాణం చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఇదే బియ్యపుతిప్ప దగ్గర హార్బర్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినప్పుడు, కేంద్ర ప్రభుత్వం స్టడీ చేసి బియ్యపుతిప్ప దగ్గర హార్బర్ నిర్మించేందుకు గ్రాంటు ఇవ్వడానికి వీలుపడదు, స్టేట్ గ్రాంట్‌తో చేసుకుంటే ఎటువంటి అభ్యంతరంలేదని చెప్పింది. అక్కడ ఎలాంటి క్లియరెన్స్‌లు కేంద్ర ప్రభుత్వం నుండి ఇచ్చేందుకు వీలుపడదనే మాటను చెప్పింది. కానీ ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. మనం పాదయాత్రలో నరసాపురంలోని మత్స్యకారులకు హామీ ఇచ్చాం, కేంద్ర ప్రభుత్వం ఏమైనా సహాయం చేయగలిగితే well and good, అలా కాని పక్షంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్‌తో బియ్యపుతిప్ప దగ్గర హార్బర్ నిర్మాణం మొదలుపెట్టమని మమ్మల్ని ఆదేశించారు. వారి ఆదేశానుసారం గత సంవత్సరం 2022, నవంబర్ 21వ తేదీన World Fishermen Dayను పురస్కరించుకుని ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా హార్బర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను సైతం ప్రారంభించామని మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా నరసాపురంలో ఒక Fisheries University ఏర్పాటుకాబోతుంది. దేశంలోనే State of the Art Technologyతో నిర్మితం కాబడుతున్న బ్రహ్మాండమైన యూనివర్సిటీ. రాష్ట్రంలోనే మొదటి విశ్వవిద్యాలయం కాగా దేశంలో ఇది నాల్గవ యూనివర్సిటీగా ప్రసిద్ధి చెందబోతుంది. నరసాపురంలో ఫిషరీస్ యూనివర్సిటీ ఏర్పాటు నిమిత్తం నిధులు మంజూరుచేయడంతో పాటు పనులు ప్రారంభించామనే విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆక్వా సబ్సిడీకి, నాన్ ఆక్వా సబ్సిడీకి సంబంధించి ఉన్న confusion గురించి ఇద్దరు సభ్యులు అడిగారు. రాష్ట్రంలో ఉన్న ఆక్వా రైతులందరికీ క్లారిఫై చేయాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంది కాబట్టి మీద్వారా తెలియజేయాలని భావిస్తున్నాను.

అధ్యక్షా, ఆక్వా జోనేషన్ కాన్సెప్ట్ ఏదైతే ఉందో అది చంద్రబాబు నాయుడు గారి హయాంలో 2018లో ఒక గెజిట్ పాస్ చేశారు. దానికి సంబంధించి చాలా గైడ్‌లైన్స్, పారా మీటర్స్ ఉన్నప్పటికీ

somehow Gazette notification ఇచ్చే సమయానికి potential aqua zoneలో ఉండాల్సిన లక్షల ఎకరాల భూమి నాన్ ఆక్వా జోన్‌లో ఉండిపోయింది. Whatever the things may be, జగన్మోహన్‌రెడ్డి గారు పాదయాత్రలో హామీ ఇచ్చి ఆక్వా రైతులందరికీ ప్రభుత్వం తరఫున సబ్సిడీ ఇస్తుందని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.2,687కోట్ల విద్యుత్తు సబ్సిడీని సైతం ఆక్వా రైతుల మీద వెచ్చించింది. జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్ర సందర్భంగా మత్స్యకారులకు హామీ ఇస్తూ విద్యుత్తు యూనిట్ ఒక్కింటికి రూ.1.50పైసల చొప్పున ఇస్తానన్నప్పుడు అప్పటి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు 2018నవంబర్ మాసంలో ప్రభుత్వం ఒక జీవో ఇచ్చింది. ప్రభుత్వం కూడా యూనిట్ విద్యుత్తును రూ.2.00లకే ఆక్వా రైతులకు సబ్సిడీ క్రింద పవర్ సప్లయ్ చేస్తుందనేదే జీవోలోని సారాంశం. ఆనాటి ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ ఒక రూపాయి కూడా సబ్సిడీ క్రింద ఆక్వా రైతుకు రిలీజ్ చేయలేదు. Moreover ఆనాటి ప్రభుత్వం Reimbursement mode basisలో జీవో జారీ చేసింది. జీవోకు సంబంధించి గత ప్రభుత్వం బకాయిపడ్డ రూ.309కోట్లు సైతం మనం అధికారంలోకి వచ్చిన తరవాత చెల్లించాం. అధికారంలోకి వచ్చిన మన ప్రభుత్వం frontend subsidy క్రింద బిల్లు ఇచ్చినప్పుడే సబ్సిడీ అమౌంట్‌తో వాళ్లు బిల్లు ఇచ్చారు. యూనిట్ విద్యుత్తు ధర రూ.1.50పైసలకే ఛార్జ్ చేస్తూ బిల్లు ఇచ్చిన కారణంగా వాళ్లందరి నుంచి మనం డబ్బు కట్టించుకున్నాం. మొత్తం అప్పటి ప్రభుత్వం బకాయిపడ్డ రూ.309కోట్లతో కలిపితే రూ.2,687కోట్లు ఆక్వా రైతులకు విద్యుత్తు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం చెల్లించింది. ఆక్వా ఫార్మర్స్‌కి సంబంధించి సముద్రానికి దగ్గరగా ఉండే కాలువలకే కాకుండా, బ్యాక్ వాటర్ దగ్గరగా ఉండే ఏరియా కాకుండా, across the State ఎక్కడికక్కడ ఆక్వారంగాన్ని ఇంట్రడ్యూస్ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎక్కడికక్కడ పర్మిషన్లు పెడుతున్నది. Rayalaseemaలో కూడా tanks త్రవ్వడానికి సిద్ధపడ్డప్పుడు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఇదే మాదిరిగా మనం ముందుకుపోతే రాష్ట్రం మొత్తం ఆంధ్రప్రదేశ్ అంటే అన్నం పెట్టే అన్నపూర్ణగా పేరు ఉంది, దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆ పేరు పోయే ప్రమాదం ఉంది కాబట్టి ఆక్వా జోన్ అనేది స్ట్రిక్ట్‌గా ఐడెంటిఫై చేసి సబ్సిడీని వాళ్లకు వర్తించే విధంగా చర్యలు తీసుకోమని మమ్మల్ని ఆదేశించారు. వారి ఆదేశం ప్రకారం మొదట్లో ఐదెకరాలు ఉన్న చిన్న ఆక్వా రైతులకు సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. తదుపరి ఉండి నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సమావేశంలో ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. ఐదెకరాల నుంచి పది ఎకరాల వరకు సబ్సిడీని ఎక్స్‌టెండ్ చేయమని మమ్మల్ని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ఆక్వా జోన్‌లో పదెకరాలు ఉన్న ఆక్వా రైతులకు సబ్సిడీని ఎక్స్‌టెండ్ చేయమని చెప్పినప్పుడు డేటా చూశాం. మొత్తంగా రాష్ట్రంలో 4,65,877 ఎకరాలు, once again I am

reiterating my words 4,65,877 ఎకరాల్లో ఆక్వా సాగు అవుతోంది. అందులో ఆక్వా జోన్‌లో ఉన్నది 55శాతం ల్యాండ్ మాత్రమే. సుమారు 2,56,524 ఎకరాలు ఆక్వా జోన్‌లో ఉంది. Rest of the 45 per cent land 2,09,352 ఎకరాలు నాన్ ఆక్వా జోన్‌లో ఉంది. మనం జాగ్రత్తగా అబ్జర్వ్ చేయవలసిన అంశం.

**మ.12.40**

**ఆక్వాజోన్‌లో 2,56,000 ఎకరాలు పైబడి ఉంది. దాంట్లో 10ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు సుమారు 41శాతం మంది ఉన్నారు. అంటే 1,90,638 ఎకరాలు. 10ఎకరాల కంటే ఎక్కువ ఉన్నది 65,886 ఎకరాలు. నాన్ ఆక్వాజోన్‌లో 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 31శాతం ఉన్నారు. అంటే 1,47,102 ఎకరాలు. మిగిలిన 13శాతం భూమి 10 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న రైతుల చేతుల్లో 62,250 ఎకరాలు ఉంది.** This is the data on the day.

అధ్యక్షా, గౌరవ సభ్యులు వాసు బాబు గారు, సతీష్ గారు మాట్లాడుతూ, ఈ పక్కనున్న సర్వే నంబరు ఆక్వాజోన్ క్రింద ఉంది. దానికి ఆనుకొని ఉన్న సర్వే నంబరు నాన్ ఆక్వాజోన్‌లోకి వస్తుందని, లేకపోతే ఒకే సర్వే నంబరులో ఒకరికి ఆక్వాజోన్ కింద సబ్సిడీ వస్తోంది, మరొకరికి నాన్ ఆక్వాజోన్ అని సబ్సిడీ రావడం లేదని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రీవెన్సెస్ అన్నింటినీ తీసుకుని ఇ-ఫిష్‌ని సూపర్ ఇంపోజ్ చేసి మొత్తం ఆక్వా అండ్ నాన్ ఆక్వాజోన్‌ని మా డిపార్టుమెంటు, ఎనర్జీ డిపార్టుమెంటుతో కోఆర్డినేట్ చేసుకుని గత మూడు నెలల నుంచి విస్తృతంగా రివైజ్ చేస్తూ మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి కమిటీల్లో ఆమోదించి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చాము. వాటిని రివైజ్ చేసిన తర్వాత పరిస్థితిని వివరిస్తాను.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి గారు నేడు సభలో చర్చిస్తారు. Make it fast.

**డా. సీదిరి అప్పల రాజు (DR. SEEDIRI APPALA RAJU) (MINISTER FOR ANIMAL HUSBANDRY, DIARY DEVELOPMENT & FISHERIES):** అధ్యక్షా, దీనికోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. వీలైనంత ఎక్కువమంది రైతులు ఆక్వాజోన్‌లోకి వచ్చే విధంగా మేము రివిజన్ చేశాము. నేను చెప్పే గణాంకాలు సహచర సభ్యులు కూడా నోట్ చేసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. మొత్తం 4,65,877 ఎకరాల్లో రివైజ్ చేయడానికి ముందు ఆక్వాజోన్‌లో 2,56,524 ఎకరాలు ఉండగా, రివైజ్ చేసిన తర్వాత 4,20,080 ఎకరాలు ఆక్వాజోన్ క్రిందకు వచ్చాయని,

90శాతం ఆక్వాకల్చర్ పండిస్తున్న మొత్తం ఏరియా ఆక్వాజోన్‌లోకి వచ్చిందని సగర్వంగా మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు గతంలో 40 శాతం, అంటే 1,90,000 ఎకరాలు సాగు చేస్తుంటే, ఇప్పుడు 3,25,346 ఎకరాలు సాగు చేస్తున్నారు. అంటే, సుమారు 70శాతం మంది 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు ఆక్వాజోన్‌లోకి రివైజ్ చేసిన తర్వాత వచ్చారు. ఈ గణాంకాలను చూస్తే, 70శాతం మంది ఆక్వా రైతులకు సబ్సిడీ అందుబాటులోకి వస్తుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో 65వేల కనెక్షన్లు ఆక్వా సబ్సిడీ కోసం పెట్టుకునే పరిస్థితి ఉంటే ఇప్పుడు సుమారుగా మరో 46వేల కనెక్షన్లు ఆక్వా సబ్సిడీని avail చేసుకోవడానికి అర్హత సాధించాయి. రాబోయే ఏప్రిల్ నెల నుంచి వారందరికీ కూడా సబ్సిడీని అమలు చేస్తాము. ఆక్వారంగం సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం అనేక రకాల చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇటీవల కాలంలో అంతర్జాతీయ మార్కెట్‌లో రకరకాల ఒడుదుడుకులు వచ్చాయి. ఉదాహరణకు, కొవిడ్ వల్ల చైనా మరియు గల్ఫ్ మార్కెట్లు shut down అయ్యాయి. ఈక్వెడార్ మార్కెట్ మనకు విపరీతమైన పోటీ ఇచ్చే పరిస్థితులు వచ్చినప్పటికీ అటువంటి పరిస్థితులు సైతం అధిగమించి రైతు మళ్లీ తన కాళ్లపై తాను నిలబడగలిగే పరిస్థితి ఉందంటే అది జగన్మోహన్ రెడ్డి గారి సంకల్పం, ఆయన తీసుకున్న చర్యలు, జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన చట్టాల వల్లనే ఇది సాధ్యపడిందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, డెయిరీ రంగం గురించి సహచర సభ్యులు రోశయ్య గారు అడిగారు. డెయిరీ రంగంలో ఉన్న exploitation, unauthorized procurement మొదలైనవన్నీ curtail చేయడం కోసం అమూల్ సంస్థతో మనం ఎంఒయు చేసుకుని కొత్తగా మహిళా సహకార సంఘాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. సుమారు 10078 రైతు భరోసా కేంద్రాల పరిధిలో మహిళా సహకార సంఘాలను ఎస్టాబ్లిష్ చేసి మొదటి దశలో సుమారు 3,156 రైతు భరోసా కేంద్రాల్లో అవసరమైన automated milk collection units ఎస్టాబ్లిష్ చేసి ఎక్కడా exploitationకి అవకాశం లేకుండా రైతులకు respectable procurement price అందే విధంగా చర్యలు తీసుకున్నాము. అమూల్ సంస్థ 2020లో వచ్చినప్పటికి, ఇప్పటికీ చూసుకుంటే సుమారుగా లీటరుకు రూ.20లు గేదెపాలపై పెంచిన పరిస్థితికి తీసుకువచ్చి ప్రయివేటు డైయిరీలు సైతం మనతో పోటీ పడే విధంగా చేస్తున్నాము. ప్రయివేటు డెయిరీలు కూడా procurement price పెంచి సుమారు రూ.2300కోట్లు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ప్రతి పాడి రైతుకు ప్రయోజనం చేకూరే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు

తీసుకుందని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తూ, ఈ డిమాండ్లను ఆమోదించవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: గౌరవ సభ్యులు ఆ డెయిరీ మీద ఎంక్వైరీ కమిషన్ కోసం డిమాండ్ చేశారు. What is the Government's stand?

**డా. సీదిరి అప్పల రాజు (DR. SEEDIRI APPALA RAJU) (MINISTER FOR ANIMAL HUSBANDRY, DIARY DEVELOPMENT & FISHERIES)**: అధ్యక్షా, సంగం డెయిరీపై ఇప్పటికే ఏసీబీ విచారణ జరుగుతోంది. గతంలో బాధ్యులను అరెస్ట్‌చేయడం జరిగింది. బెయిల్‌పై వారు బయటకు వచ్చారు. ఇంకా దానిపై విచారణ కొనసాగుతోంది. కొన్ని రోజుల్లో దీనిపై చర్యలు తీసుకునే అవకాశముందని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. విచారణలో ఉన్న అంశాలు సభలో చర్చించడం భావ్యం కాదని భావిస్తున్నాను.

## SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2022-2023

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance & Planning, Skill Development & Training and Legislative Affairs to move the motion for grant of Supplementary Estimates.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, SKILL DEVELOPMENT & TRAINING AND LEGISLATIVE AFFAIRS):** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.28721,48,33,000/- for further expenditure from 9th September,2022 to 31st March, 2023 in the financial year 2022-2023 as per the Heads of Demands shown in the Notice dated 20th March, 2023".

**MR. SPEAKER:** Motion moved. Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.28721,48,33,000/- for further expenditure from 9th September,2022 to 31st March, 2023 in the financial year 2022-2023 as per the Heads of Demands shown in the Notice dated 20th March, 2023".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Second Batch of Supplementary Estimates from 9th September, 2022 to 31st March, 2023 in the Financial Year 2022- 2023 are Granted.

**మ.12.50**

**శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (SRI MANUGUNTA MAHIDHAR REDDY)(కందుకూరు):** అధ్యక్షా, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖకు సంబంధించిన డిమాండ్‌ను సమర్థిస్తూ కొన్ని అంశాలను మీ దృష్టికి తీసుకురాదలుచుకున్నాను. అధ్యక్షా, బడుగు, బలహీనవర్గాలు, పేద, అట్టడుగున ఉన్న వర్గాల వారికి మేలు చేయాలన్న ప్రధాన ఆలోచనతోనే రాష్ట్ర పౌర సరఫరాలశాఖ పనిచేస్తున్న సంగతి మనందరికీ తెలిసిన విషయమే. ఇది బయటకు పెద్దగా కనిపించకపోయినా ఈ శాఖ ఆశయాలు, విధి విధానాలు పేదవానికి నోటిలో నాలుగు వేళ్లు పోయేందుకు సకాలంలో సహాయ సహకారాలను అందించే ప్రధాన వ్యవస్థగా పౌర సరఫరాల శాఖ ఉంది. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా 2013 ఆహార భద్రతా చట్టం ప్రకారం ఇప్పుడున్న కొవిడ్ నుండి తేరుకుంటున్న పరిస్థితుల్లో 2023 జనవరి నుండి డిసెంబర్ 2023 వరకు ఉచితంగా ఆహార ధాన్యాలను అందించాలన్న ఆలోచనతో, కేంద్ర ప్రభుత్వం చేసిన ఆలోచనలతో సరి సమానంగా మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే రకమైన ఉచిత ఆహార సరకుల్ని అందించాలని నిర్ణయించడం చాలా సంతోషించదగిన, గర్వించదగిన విషయమని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఒక అడుగు ముందుకు వేసి, కేంద్రం పేదవారికి ఇస్తున్న ఆహారంలో పోషక విలువల్ని పెంపొందించాలన్న ఆలోచనతో sortex rice విధానాన్ని తీసుకు వచ్చింది. పోషక విలువలు (fortified rice) ఎక్కువగా ఉండేటట్లుగా ప్రజలు రక్తహీనత, సూక్ష్మపోషణ లోపాలకు గురి కాకుండా విటమిన్స్‌తో కూడిన ఆహారాన్ని ఈ ధాన్యం రూపంలో అందించాలని మనం నిర్ణయం తీసుకున్నాము. ఈ రోజు అనేక కుటుంబాలకే కాకుండా సంక్షేమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు రక్తహీనతతో ఇబ్బంది పడుతూ పోషక విలువలు లేని ఆహారాన్ని తీసుకుంటున్న బిడ్డలకు పోషక విలువలు సమృద్ధిగా లభించేటట్లు తీసుకున్న నిర్ణయం సంతోషదాయకమైన విషయం, అందరం హర్షించదగిన విషయం.

అధ్యక్షా, ఈ రోజు చాలా మంది రేషన్ కార్డులు తీసేస్తున్నారు అనే పదాన్ని ప్రతిపక్షంలో ఎవరైతే అధికంగా వినియెగిస్తున్నారో, దాని పరిస్థితులకు భిన్నంగా ఈ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సంవత్సరానికి రెండు సార్లు రేషన్ కార్డులను మరింత ఎక్కువగా విడుదల చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఒక పక్కన పెడితే, తమ ద్వారా గౌరవ మంత్రి

గారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకు వస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆశయాలను మరింత మెరుగ్గా, సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లే క్రమంలో మనం కొన్ని విషయాలను పరిగణన లోనికి తీసుకోవాల్సి ఉంది. వాహనాల ద్వారా ఇంటింటికీ సరకుల పంపిణీ విధానంలో సుమారు తొమ్మిదివేల వాహనాలకు పైగా వినియోగిస్తున్నాము. ఒక్కొక్క వాహనం మీద రూ.18,000లకు పైగా ఖర్చు చేస్తున్నాము. వీటన్నింటినీ సెంట్రల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా సీసీ కెమెరాలతో అనుసంధానం చేశామని చెబుతున్నారు కానీ ఇది వాస్తవంగా దిగువ స్థాయిలో అంత సమర్థవంతంగా జరగడం లేదేమో! తగినంత మంది సిబ్బంది లేని కారణంగా జరగడం లేదేమో అన్నది సరి చూసుకోవాల్సి ఉందని తమ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, రెగ్యులర్ డీలర్స్ పౌర సరఫరాలకు సంబంధించిన నిత్యావసర సరకులను ప్రభుత్వ సబ్సిడీ ధరతో పేదవారికి పంపిణీ చేస్తున్నారు. రెగ్యులర్ డీలర్స్ రాష్ట్రంలో చాలా తక్కువ మంది ఉన్నారు. ఖాళీలు ఎక్కువ ఉన్నాయి, బినామీ పేర్లతో చౌక ధరల దుకాణాలను నడుపుతున్నారు. ఇది ఈ రోజు కొత్తగా వచ్చిందేమీ కాదు ఈ విషయం మంత్రి గారికి కూడా బాగా తెలుసు. ఈ వ్యవస్థలో కొన్ని దశాబ్దాలుగా ఖాళీలను భర్తీ చేయలేదు. భర్తీ చేసేందుకు ఇంటర్వ్యూస్ నిర్వహించడం, సహేతుకమైన విధి విధానాలను నిర్ధారించి ఖాళీలను భర్తీ చేయనందున అలాగే ఉండి పోయాయి. వాటిపై దృష్టి సారించాల్సిందిగా తమ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి గారు బియ్యంతోపాటు, గోధుమలు, చక్కెర కూడా పేదవారికి సబ్సిడీ ధరతో సకాలంలో అందించాలన్న ఆలోచన చేశారు. నాలుగైదు మండలాలకు ఒక డి.టి. (డెప్యూటీ తహసీల్దారు) ఎన్‌ఫోర్స్‌మెంట్ పనిచేస్తున్నారు. మండలానికి ఒక డి.టి. ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ఏర్పాటు చేసినట్లైతే మరింత సమర్థవంతంగా పనిచేసినట్లౌతుందని తమ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. సుమారు 1.46 కోట్ల కుటుంబాలకు రేషన్ సరకులు అందజేయాలంటే మండలానికి ఒక డి.టి. ఉండే విధానాన్ని పరిశీలించమని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. బ్లాక్ మార్కెటింగ్ ద్వారా బియ్యాన్ని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఇంత వరకు విధి, విధానాలు రూపొందించబడలేదు.

అధ్యక్షా, ఎన్నిరకాల కట్టడులు చేస్తున్నా, ఎంత సమర్థవంతంగా వ్యవస్థను నడుపుతున్నా, అధికారులు, మంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు దానిపై తీవ్రమైన దృష్టి సారించినా కూడా ఈ వ్యవస్థను అడ్డుకోవడంలో ఎక్కడో వైఫల్యం చెందుతున్నాము. దీనిని నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్ట సవరణ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ విషయాన్ని పరిశీలించమని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. పౌరసరఫరాల

విభాగానికి సంబంధించి మండల, జిల్లా స్థాయిలో సమీక్షా, సమావేశాలు జరిపేవారు. కానీ నాకు తెలిసినంత వరకు అటువంటి సమీక్షా, సమావేశాలు రద్దయ్యాయి. వీటిపై ఎక్కడా నియంత్రణ లేదు, అడిగే వారు లేరనే ధోరణి ఇంకా ప్రబలకముందే వారిని తిరిగి పునరుద్ధరించే ఆలోచన చేయాలని గౌరవ మంత్రి గారికి తమ ద్వారా ఒక సూచన తెలియజేసుకుంటున్నాను.

అలాగే సీసీ కెమెరాలు మీరు పెట్టి ఉంటారేమో నేను కాదనటం లేదు. గురించి నాకు క్షుణ్ణంగా తెలియదు కానీ సెంట్రల్ కమాండ్ సిస్టంలో ఏర్పాటు చేసుకున్నామంటున్నారు. క్షేత్ర స్థాయిలో సాంకేతిక లోపాలతో ఆ కెమేరాలు సరిగా పనిచేయడం లేదేమో అన్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ సమర్థవంతంగా ముందుకు తీసుకుపోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, తూనికలు కొలతల శాఖకు సంబంధించి 15 సంవత్సరాల క్రింద తూనికలు, కొలతల శాఖ అంటేనే అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెట్టేవి. ప్రస్తుతం అక్రమార్కులను చూస్తే ఈ శాఖ గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయన్న భావన ప్రజల్లో ఉంది. గౌరవ మంత్రి గారు ఉత్సాహవంతులు, మంచిగా ఆలోచన చేసే వారు కాబట్టి వారు తప్పకుండా మళ్లీ తిరిగి పాత విధానం ద్వారా అక్రమర్కుల గుండెల్లో రైళ్లు పరిగెట్టే విధానాన్ని తీసుకువస్తారని ఆశిస్తున్నాను.

ప్రభుత్వం మత్స్య కారులకు సంబంధించి డీజిల్‌పై ఇచ్చే సబ్సిడీని గౌరవ ముఖ్యమంత్రి గారు పెంచడం జరిగింది. ఈ సబ్సిడీని అందిస్తున్న ప్రభుత్వంచే నిర్ధేశించబడి గుర్తింపు నిచ్చిన పెట్రోల్ బంక్‌పై , అక్కడ తూనికలు, కొలతల శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయకపోతే ఉచితమే కదా, మీకేంటి అంత బాధ అన్న విధంగా నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా వ్యవహరిస్తున్న కొంత మంది మీద చర్యలు తీసుకునే ఆలోచన కూడా చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతూ ఈరోజు సభలో ప్రవేశపెట్టిన చక్కటి డిమాండ్‌ను సమర్థిస్తూ మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

**మ.1.00**

**శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి (SRI BIYYAPU MADHUSUDHAN REDDY)(శ్రీకాళహస్తి)**: నమస్కారం అధ్యక్షా. ఈ రోజు సివిల్ సప్లైస్ (సివిస్) డిమాండ్ మీద నన్ను మాట్లాడమన్నందుకు చాలా సంతోషంగా ఉంది. దీనిని నేను ఎస్ ఎస్ అంటాను. ఎస్ ఎస్ అంటే సీడ్ నుంచి సేల్ వరకు అని అంటాను. మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు అన్నీ బాగా చేస్తున్నారు. రైతులంతా ఆనందంగా ఉన్నారు.

అదే విధంగా ఈ రోజు సివిల్ సప్లైస్ ద్వారా ఇంటింటికీ బియ్యం మహిళా తల్లులందరూ తీసుకెళ్లడం వలన వారు కూడా చాలా ఆనందంగా ఉన్నారు. గతంలో మహిళలు ఇంట్లో ఉండి భర్తలు తీసుకొచ్చిన సంపాదన మీద ఆధారపడేవారు. 30సంవత్సరాలకొకసారి ట్రెండ్ మారుతుంటుందని అందరూ అంటుంటారు. ఇప్పుడు మహిళల ట్రెండ్ మారి, ఈ రోజు మనం సాధారణ బడ్జెట్‌ను పెట్టుకున్నాం. కానీ, దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో మహిళల కోసం ఈ రోజు జెండర్ బడ్జెట్ పెట్టాము.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మహిళలు ఒకప్పుడు భర్తను చూస్తే భయపడేవారు. ఇప్పుడు అన్నీ మహిళలకు ఇచ్చేయడం వలన వారు భయపడటం లేదు. చివరికి, ఇంట్లో రచ్చ చేసుకుని భార్యను ఇంటి నుంచి తరముదామంటే ఆ ఇల్లు కూడా ఆ మహిళ పేరు మీదే ఇస్తున్నారు. కాబట్టి మహిళలందరూ ఈ రోజు ఎంతో సంతోషంగా ఉన్నారు. దేశంలో ఉన్న మహిళలంతా మన ఆంధ్రప్రదేశ్ వైపే చూస్తున్నారు. చిన్న పిల్లలు కూడా. అంటే, ట్రెండ్ ఏ విధంగా మారిపోయిందంటే, ఇంతకుముందు ఫీజులు కట్టాలంటే నాన్నని వెళ్లి అడుగు, ఫీజు కడతారు అనేవారు. లేదా డ్రెస్ కొనుక్కోవాలంటే, నాన్నను అడుగు అనేవారు. ఇప్పుడు అమ్మ ఒడి వచ్చిన తరవాత అమ్మ అకౌంట్లో డబ్బులు పడుతున్నాయి. పథకాలన్నీ మహిళలకు ఇవ్వడం వలన ఈ రోజు రాష్ట్రంలో ఉన్న మహిళలందరూ చాలా ఆనందంగా ఉన్నారు.

మొన్న నాకు చాలా బాధ అనిపించింది. కాళహస్తిలో లోకేశ్‌గారు పాదయాత్ర చేస్తున్నప్పుడు "జగన్మోహన్ రెడ్డిగారు ఒక్క కంపెనీని అయినా తీసుకొచ్చారా, ఈ రోజు ఫ్యాక్టరీల దగ్గరకు వెళ్లి ఒక్క సెల్ఫీ తీసుకోగలుగుతారా" అన్నారు. ఆ రోజు జగనన్న దగ్గర కూర్చుని వెళ్లిపోతున్న TCL కంపెనీకి ఒక లేఖను ఇచ్చి, దాదాపు 10,000మందికి ఉపాధి కల్పించారు. ఆ TCL కంపెనీ మా ఊళ్లోనే ఉంది. జగన్మోహన్ రెడ్డిగారు ల్యాండ్ అలాట్ చేసి ఆ కంపెనీని ఓపెన్ చేశారు. ఈ రోజు 10,000మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. మాట్లాడేటప్పుడు నాలుక కరెక్టుగా మాట్లాడాలి. లోకేశ్ పాదయాత్రలో ఏదంటే అది మాట్లాడుతున్నారు. ఆయన పాదయాత్ర సీరియల్ లాంటిది, మా జగనన్న పాదయాత్ర బాహుబలి లాంటిది. లోకేశ్ మాట్లాడుతుంటే కొవ్వుతో మాట్లాడినట్టుంది, జగనన్న మాట్లాడితే ప్రేమ, అభిమానంతో మాట్లాడినట్టు ఉంది. నాయకుడు ఎవరైనా సరే, మా నాన్న ఇది అని

గొప్పగా చెప్పుకుంటారు. లోకేశ్ మాత్రం ఖర్జూర నాయుడిని సొంత తాత అని చెప్పరు, ఇంకొక తాత గురించి చెబుతారు. ఎందుకంటే, వాళ్లల్లో సత్తా లేదు కాబట్టి.

ఈ రోజు రాష్ట్రంలో ఉన్న పేదలంతా చాలా ఆనందంగా ఉన్నారు. జగనన్న రైతుల పక్షాన ఉన్నారు. డ్వాక్రా సంఘాలలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ రోజు జగనన్న ద్వారా చాలా సంతోషంగా ఉన్నారు. ఆయన్ని పులకేసి అని కూడా అంటున్నారు. లోకేశ్ గారు జగనన్న గురించి ప్రతి రోజూ తొడ కొట్టి తిడుతున్నారు. ఎక్కడికి పాదయాత్రకు వెళితే అక్కడ రోషం ఉందా, తేల్చుకుందాం రా, దమ్ముందా అని అంటున్నారు. ఇవి మాకు వినాలన్నా బాధగా ఉంది. ఆయనకు దమ్ముంటే ఎమ్మెల్సీగా పోటీ చేసి ఉండాల్సింది. ఓడిపోతారని నిలబడలేదు. తండ్రి పేరు పెట్టుకుని ఈ రోజు పాదయాత్ర చేస్తుంటే అసలు జనాలు కూడా రావడం లేదు. రోషంతో మాట్లాడుతున్నారు. సొంత జిల్లాలో కూడా పోటీ చేయలేదు. కానీ, అందరితో ఛాలెంజ్ చేస్తారు. ఈ రోజు జగనన్న రైతు పక్షాన – బాబు రాబందుల పక్షాన, జగనన్న పేదల పక్షాన – బాబు పెద్దల పక్షాన, జగనన్న స్టేట్ డెవలప్‌మెంట్ పక్షాన – బాబు రియల్ ఎస్టేట్ పక్షాన, జగనన్న అందరి పక్షాన – బాబు అమరావతి పక్షాన. కాబట్టి పోల్చుకునేదానికి కూడా ఎక్కడా లేదు. ఈ రోజు జగనన్న పేరు చెబుతుంటే పక్క రాష్ట్రాలు కూడా వచ్చి స్కూల్స్ ఇలా చేస్తే బాగుణ్ణు అనుకుంటున్నారు. ప్రతి దాంట్లో కొత్త సిస్టం. మీరంతా చూసే ఉంటారు.

మహిళలకు ఏమైనా జరిగితే.... ఒక సంఘటన కాకినాడలో జరిగితే దిశ చట్టం ద్వారా వాళ్లకు 130రోజుల్లో శిక్ష పడింది. దీనికి మహిళా తల్లులంతా ఆనందించాలి. ఎందుకంటే ఇంతకుముందు కోర్టు నుంచి స్టేలు తెచ్చుకునేవారు, శిక్ష పడాలంటే ఎన్నో సంవత్సరాలు పట్టేది. ఈ రోజు ఈయన పెట్టే ప్రతి పథకాన్ని యావత్తు దేశం చూస్తోంది. అప్పులు అయిపోయాయని ప్రతి ఒక్కరూ మాట్లాడతారు. అందర్నీ ఒకటే అడుగుతున్నాను. మన ఇంట్లో అప్పు చేస్తాం, పిల్లలు బాగా చదువుకుంటారని అప్పు చేస్తాం, పిల్లల స్కూల్‌కు అప్పు చేస్తాం, పెళ్లిళ్లకు అప్పు చేస్తాం, ఇల్లు కట్టుకునేందుకు అప్పు చేస్తాం. కానీ, చంద్రబాబునాయుడుగారు అప్పు చేసి పెద్దలకు పంచారు. సేమ్ బడ్జెట్‌లోనే చంద్రబాబునాయుడుగారు చేసిన అప్పు ప్లస్ ఈ రాష్ట్రాభివృద్ధికి చేసిన అప్పు వలన రాష్ట్రంలో ఎంతోమంది సంతోషంగా ఉన్నారు. మీరే ఆలోచించండి.

ఈ రోజు సివిల్ సప్లైస్ కూడా సిఎస్ నుంచి ఎస్ఎస్ వరకు. అంటే, విత్తనం నాటిన నుంచి పంట అమ్మకం వరకూ కూడ. ఈ రోజు జగన్మోహన్‌రెడ్డిగారు ఇంత అభివృద్ధి చేసినందున అందరం సంతోషంగా ఉన్నాం. అదే విధంగా, మామూలుగా వర్షం ఏ విధంగా ఉంటుందంటే, మనకు కుళాయి

ఎక్కడ తిప్పితే అక్కడ నీళ్లు వచ్చేస్తున్నాయి. మహానుభావుడు, రాజు మంచివాడు అయినప్పుడు దేవతలంతా కరుణిస్తారంట. చంద్రబాబునాయుడుగారిని మనం చూస్తున్నాం, ఏదన్నా ఫ్యాషన్ షోలో మైకు పెట్టుకుని ఆ మాటలు, ఆ సీనియారిటీ, అతనికి ఏమైనా మైండ్... ఆయన ఎంత అధ్వాన్నంగా తయారయ్యారంటే చివరికి, ఆయనకు ఒక కుట్ర ఉంది. పథకాలన్నీ మహిళలకే ఇస్తున్నారు, జగనన్నకు పేరు వస్తుందని మొన్న మీ స్థానం వద్దకు వచ్చి వారంతా మిమ్మల్ని రఫ్‌గా పక్కకు తోయడం, దీనిని డైవర్ట్ చేయడం కోసం ఇవన్నీ వారు చేశారు. రాష్ట్రంలో వాళ్లకు ఏదో ఒక ఇస్యూ కావాలి. ఆ ఇస్యూను డైవర్ట్ చేయడానికి రేపు కూడా కచ్చితంగా ఏదో ఒక ప్లాన్‌తో వాళ్లు సభకు వస్తారు. ఈ రోజు దేశంలో, రాష్ట్రంలో అందరికీ న్యాయం చేసేది జగన్మోహన్ రెడ్డిగారే.

మహిళలకు 50శాతం రిజర్వేషన్ ఇస్తున్నారు. దేశంలో ఎక్కడుంది చెప్పండి? ఇంత బాగా చేసిన జగన్మోహన్‌రెడ్డి గారికి ప్రజల అండదండలుంటాయి. కాబట్టి రాష్ట్రం ఇంకా ముందుకు వెళుతుంది. మన అదృష్టం, మనకు 1,000కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది, రాబోయే రోజుల్లో ముంబయి, సింగపూర్ కన్నా నెమ్మదిగా అభివృద్ధి చెందుతుందని తెలియజేస్తున్నాను. రిలయన్స్ వాళ్లు ఒకవైపు, అదానీ వాళ్లు ఒకవైపు ముఖ్యమంత్రిగారి పక్కన కూర్చొని మాట్లాడుతున్నారు. చంద్రబాబునాయుడుగారు ఆ రోజు నిద్రపోలేదట. ఎందుకంటే, రాష్ట్రంలో కంపెనీలు పెట్టాలని రిలయన్స్ వాళ్లు జగన్ సార్‌తో ఆరు గంటలపాటు మాట్లాడుతూనే ఉన్నారు. చంద్రబాబునాయుడుగారు దానిని తట్టుకోలేకపోయారు. ఎంత కుట్ర అంటే, రాష్ట్రం బాగుపడుతుందంటే, అటువంటి మనిషిని మాత్రం ఈ రాష్ట్రంలో మనం ఎక్కడా చూసి ఉండము. (బెల్స్) కాబట్టి రాష్ట్రం బాగుంటుంది. జగనన్న 20సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటారు. ప్రజలందరూ సంతోషంగా ఉంటారు. అతని మాటలు చూస్తే మూడు ఎమ్మెల్సీలు గెలవగానే చంకలు గుద్దుకుంటున్నారు. పాస్ కావాలంటే నూటికి 97మార్కులు మా పార్టీకి ఉన్నాయి. వారు మూడు మార్కులకు పాసయిపోతారా? అదేంటో నాకు అర్థం కావడం లేదు.

(సభలో నవ్వులు)

జగనన్న ఆడ పిల్లల తండ్రిగా సంతోషపడతారు. అన్నీ మహిళలకే చేస్తున్నారు, అటువైపు ఉన్న మహిళలంతా కూర్చొని సంతోషంగా నవ్వుతున్నారు. మొన్న ఇళ్ల స్థలాల్లో కూడా వాళ్లకు ఎక్కువ స్క్వేర్ ఫీట్ల స్థలం కావాలని అడుగుతున్నారు. కాబట్టి ఆడ పిల్లల తండ్రిగా నేను కూడా సంతోషపడుతున్నాను. మహిళలకు బడ్జెట్‌లో కూడా మంచి కేటాయింపులు చేశారు. జగనన్న రాష్ట్రానికి ఒక బ్రాండ్, జగనన్న

ఈ రోజు ఒక గ్యారంటీ, జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటే ప్రపంచం నుంచి అందరూ ఈ రాష్ట్రానికి వస్తుంటారు.

చివరగా ఒకటి చెప్పి ముగిస్తాను. విశాఖపట్టణంలో నాకు ఒక ఫ్రెండ్ ఉన్నాడు. గతంలో వాళ్లు సమ్మిట్లు పెట్టినప్పుడు i3 అని ఉంది. దాంట్లో నాకు కూడా 16ఎకరాల షేర్ ఉంది. నా స్నేహితుణ్ణి కోటు వేసి పంపించాను. ఆయన కూడా సంతకం చేశాడు. ఇంతవరకూ అది అక్కడే విశాఖపట్టణంలో ఉంది. నేను కూడా అందులో ఉన్నాను.

(సభలో నవ్వులు)

అంటే అటువంటి డూప్లికేటుగాళ్లున్నారు. ఇప్పుడు మన మినిస్టరుగారు ఎంతో క్లాస్‌గా, బాగా డెవలప్ చేసి, విశాఖపట్టణం గురించి, కొత్తదనం గురించి నీట్‌గా ఈ రోజు ఒక పాటను కూడా రెడీ చేశారు. కాబట్టి దేశంలో మనకు వైజాగ్ అనే పేరు చెప్పుకునే రోజు వస్తుంది. జగన్మోహన్ రెడ్డిగారు విశాఖపట్టణానికి వెళ్లి కూర్చున్న తరవాత ఆటోమేటిక్‌గా విశాఖపట్టణానికి ఎక్కడ లేని శక్తి వస్తుందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన స్పీకర్ గారికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఓం నమఃశివాయ, జై జగనన్న.

**శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్)**: అధ్యక్షా, ఈ రోజు సివిల్ సప్లైస్ డిమాండ్‌ను ఆమోదించే ముందు మీద్వారా మంత్రిగారిని రెండు అంశాలు పరిష్కరించమని కోరుతున్నాను. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల దగ్గరకు వెళ్తున్నప్పుడు సివిల్ సప్లైస్‌కు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. ఒకటి రేషన్ కార్డుల్లో పిల్లల్ని యాడ్ చేయాలని అడుగుతున్నారు. దీనికి చాలా ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. అలాగే, డిలీషన్‌కు కూడా మన ప్రభుత్వం ఒక ఆప్షన్ ఇచ్చింది. ఆ డిలీషన్‌కు కూడా చాలా సమయం పడుతుంది. దానికి టైం లిమిట్ పెట్టి త్వరితగతిన పరిష్కరించాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే sixth step valuation కు సంబంధించి ఐటి, ఫోర్ వీలర్, రకరకాలవి తీసుకొచ్చి సబ్మిట్ చేసిన తరవాత కూడా చాలామందివి పెండింగ్‌లో ఉంటున్నాయి. వీటన్నిటినీ కొంత టైం బౌండ్‌లో చేస్తే బాగుంటుంది. అలాగే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మేము తిరిగేటప్పుడు సివిల్ సప్లైస్ వాళ్లంతా వచ్చి నోట్ చేసుకున్నారు. ఇవన్నీ వారం లేదా పది రోజుల్లో వాటిమీద దృష్టి పెట్టి

పరిష్కరించాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. వారు మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు, ధన్యవాదాలు అధ్యక్షా.

**మ.01.10**

**శ్రీ అన్నా రాంబాబు (SRI ANNA RAMBABU)(గిద్దలూరు):** ధన్యవాదాలు అధ్యక్షా, తమరి ద్వారా రెండు విషయాలు పరిష్కరించమని గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అందులో ఒకటి Mobile Operators (MB Operators). వీళ్ల చేత మొదట్లో డిపాజిట్ కట్టించుకున్నాం. వారు కొంతకాలం పనిచేసి వివిధ కారణాల చేత మానేశారు. వాళ్ల డబ్బులు తిరిగి చెల్లించలేదు. వాళ్లు ఏదైనా అక్రమాలు చేసి ఉండి వారి మీద కేసులు బుక్ అయి ఉంటే డిపాజిట్ తిరిగి చెల్లించకపోవడం వేరే విషయం. కానీ వాళ్లు సక్రమంగా మానివేస్తే, వారి స్థానంలో వేరే వాళ్లను పెట్టుకుంటే పాత వాళ్ల డిపాజిట్ మాత్రం తిరిగి ఇవ్వలేదు. దయచేసి అటువంటివన్నీ క్లియర్ చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

నేను చెప్పబోతున్న మరొక అంశం ప్రతి ఒక్కరికి తెలిసినదే. మనం వరి ధాన్యం సేకరిస్తున్నాం. వరిధాన్యం ఎన్ని రోజులు ఎక్కువ నిల్వ ఉంటే అంత పాత బియ్యం బయటకు వస్తాయి. ఆ విషయం మనందరికీ తెలుసు. వరి పండించిన తరవాత 6మాసాలో, 9మాసాలో, సంవత్సరమో గ్రామీణ ప్రాంతాల్లో ఉంచుకుని ఆ తరవాత మర పట్టించుకుని పాత బియ్యమని మన ఇంట్లో వండుకుని తింటాం. అదే బియ్యం తయారైన తరవాత ఎన్ని రోజులు ఎక్కువ నిల్వ ఉంటే అంత త్వరితగతిన అవి చెడిపోతాయి. గౌరవ మంత్రి గారికి, ప్రభుత్వానికి నేను పదే, పదే విజ్ఞప్తి చేసేదేమిటంటే మనం వరి ధాన్యాన్ని సేకరించి అప్పటికప్పుడు మర పట్టించి బియ్యం స్టోరేజ్‌లో పెట్టి దానిని 9నెలలకో, సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో పంపిణీ చేస్తున్నందువల్ల ఉపయోగం తగ్గిపోయి బ్లాక్ మార్కెటింగ్‌కు ఎక్కువ అవకాశాలు ఏర్పడుతున్నాయి. అదే వడ్లను మనం నిల్వ చేసి రెండు, మూడు మాసాల ముందర వాటిని మర పట్టించి ప్రజలకు ఇదే బియ్యాన్ని ఇచ్చినట్లైతే నూటికి 90 శాతం ప్రతీ కుటుంబంలోని లబ్ధిదారులందరూ ఉపయోగించుకునేందుకు ఆస్కారం ఉంటుంది. వ్యయం కూడా ఎక్కువేమీ కాదు. రైతు నుంచి ధాన్యం సేకరించి వెంటనే మిల్లుకు పంపించి బియ్యాన్ని స్టోర్ చేస్తున్నాం. అలా కాకుండా వడ్లను మనం స్టోర్ చేసినట్లైతే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, దీనిపై ఆలోచన చేసి ఇంప్లిమెంట్ చేస్తే ఉపయోగపడుతుందని భావిస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ చింతల రామచంద్రారెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: మీ పేరు లేదు ఇక్కడ. ప్రతిరోజు చిన్న పిల్లవాడిలా అల్లరి చేస్తే ఎట్లా? మీ కుతూహలానికి నేను అవకాశం ఇస్తున్నాను. మీరు అందరి సమయాన్ని తీసుకోకూడదు.

**శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు)**: ధన్యవాదాలు అధ్యక్షా, చాలా కాలం నుంచి ఆహార సలహా సంఘాలు పనిచెయ్యడం లేదు. గౌరవ మంత్రి గారు దీనిమీద దృష్టి పెట్టాలి. ముందు కాలంలో ఆహార సలహా సంఘాలు పనిచేసేవి. మండలాల్లో వాటిని పర్యవేక్షించే వాళ్లు. అదేవిధంగా సభ్యులు రాంబాబు గారు చెప్పినట్లు బియ్యం పంపిణీలో వాహనాలు పల్లెలకు వెళ్లినప్పుడు నెట్ సరిగా కనెక్ట్ అవ్వక పోవడం వలన వినియోగదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. దయచేసి ఆ విధానాన్ని ఎలా రెక్టిఫై చెయ్యగలమో ఆలోచించాలనేది ఒక సూచన.

ముఖ్యంగా తూనికలు, కొలతల శాఖకు సంబంధించిన కార్యాలయం ఎక్కడ ఉందో తెలియదు. పెట్రోల్ బంక్స్‌పై వినియోగదారులు ఫిర్యాదు చేస్తున్నారు. చాలామంది వినియోగదారులు డబ్బులు కట్టి పెట్రోల్, డీజిల్‌ని వాహనాలలో పోయించుకుంటున్నారు గానీ, తక్కువ క్వాంటిటీ వస్తోందని ఫిర్యాదు చేశారు. ఎక్కడో జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో తూనికలు, కొలతల శాఖ కార్యాలయం ఉంటుంది. అసలు ఆ శాఖ ఉన్నట్లు చాలామందికి తెలియదు. కచ్చితంగా తూనికలు, కొలతల శాఖ పెట్రోల్ బంక్‌లు తనిఖీ చేసే విధంగా ఒక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్రసార మాధ్యమాలలో తృణధాన్యాల గురించి ముఖ్యంగా ఖాదర్‌వలీ గారు, వీరమాచినేని గారు, వెంకట నారాయణ గారు షుగర్, బీపీ, ఇతర జబ్బులు ఉన్న వాళ్లంతా తృణధాన్యాలు వాడితే మంచిదని ప్రచారం చేస్తున్నారు. తృణధాన్యాలు అంటే రాగులు, సజ్జలు, జొన్నలు, అరికెలు, సామలు ఆరోగ్యానికి మంచివి కాబట్టి చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చెయ్యడానికి ప్రభుత్వం ఆలోచన చెయ్యాలని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

చివరగా ఇంకొక విషయం. మండలాల్లో, గ్రామాల్లోని చౌకధరల దుకాణాల డీలర్లను సస్పెండ్ చేస్తే అతను నేరుగా హైకోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చుకుంటున్నాడు. ఏళ్ల తరబడి ఎవరైతే అక్రమాలకు, అవినీతికి పాల్పడ్డారో ఆ డీలర్ ఒకసారి స్టే ఆర్డర్ తెచ్చుకుని అలాగే కొనసాగుతున్నాడు. హైకోర్టులో ప్రభుత్వ గవర్నమెంట్ ప్లీడర్లు ఉన్నారు. అయినప్పటికీ ఎందుకు ఎడతెగని జాప్యం జరుగుతోందో మాకు తెలియదు. ఆ కేసులు అసలు విచారణకు వస్తాయా, రావా అనేది తెలియదు. ఒకసారి స్టే

ఆర్డర్ తెచ్చుకుంటే అయిదు సంవత్సరాలు, పది సంవత్సరాలు స్టే ఆర్డర్ జరుగుతున్న పరిస్థితి మనం చూస్తున్నాం. దయచేసి మంత్రి గారు గవర్నమెంట్ ప్లీడర్లకు చెప్పి హైకోర్టులో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి? అక్రమాలకు పాల్పడిన వారు ఎన్ని సంవత్సరాలుగా స్టే ఆర్డర్ మీద కొనసాగుతున్నారు, వారిని ఏ విధంగా తొలగించాలనే దానిపై దృష్టి కేంద్రీకరించాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARA RAO) (MINISTER FOR CIVIL SUPPLIES & CONSUMER AFFAIRS)** : అధ్యక్షా, పౌర సరఫరాల శాఖ డిమాండ్ మీద ప్రభుత్వం బియ్యం మరియు ఇతర నిత్యావసర సరకులు లబ్ధిదారుల ఇంటివద్దకు, అంగన్ వాడీ కేంద్రాలకు, జగనన్న గోరుముద్ద పథకం క్రింద పాఠశాలకు 9,268 MDU (Mobile Dispensing Units'(door delivery vehicles) వాహనాల ద్వారా పంపిణీ చేస్తున్నాము. 2023-24 సంవత్సరానికి సంబంధించి రూ.3,600కోట్లు కేటాయించాము. జాతీయ ఆహార భద్రత చట్టం, 2013ని సమమర్థవంతంగా అమలు చెయ్యడానికి కొత్తగా కార్డుల మంజూరు, కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు మరియు చిరునామా మార్పు వంటి ఏడు రకాల సేవలను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ ప్రభుత్వం అందిస్తున్నది. 2023-24 సంవత్సరానికి రూ.2.45కోట్లు కేటాయించాము.

వినియోగదారుల రక్షణ చట్టం, 2019 సమర్థవంతంగా అమలు చెయ్యడానికి పౌర సరఫరాల శాఖ కమీషనర్ కార్యాలయం (PDS) ఫిర్యాదులతోపాటు, అన్ని విభాగాలకు చెందిన వినియోగదారుల ఫిర్యాదుల సేకరించుట, పరిష్కారం కోసం కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేశాం. "మేలు కొలుపు" అనే మాస పత్రికను పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తోంది. గౌరవ సభ్యులు కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి ఎలా పనిచేస్తుందని అడిగారు. భారతదేశంలో మన రాష్ట్రంలో తొలిసారి కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించాం. దానిద్వారా మొత్తం ఎంత ధాన్యం కొంటున్నాం? ఆ ధాన్యం ఏ రైస్ మిల్లుకు వెళ్లింది? ఏ రకంగా బియ్యం చేశారు? అది ఏ రకంగా గోడౌన్‌కు వెళ్తోంది? వాహనానికి జియో ట్యాగింగ్ ఏర్పాటు చేసి, ఆ వాహనం ఎక్కడ ఆగింది? కరెక్ట్ రూట్లో వెళ్తోందా, లేదా, ఏ గోడౌన్స్‌కు చేరింది? ఎండియు వాహనాలు ఈ మధ్య కొత్తగా పెట్టాం. గోడౌన్స్ నుంచి మళ్లీ ఏ ఎండియు వాహనం ఏక్కడికి వెళ్లింది. వంటి విషయాలన్నీ మానిటర్ చేస్తున్నాం. దానికి కాల్ సెంటర్ పెట్టి 907 నంబరు కూడా ఇచ్చాం. దానిని ఎక్కడికక్కడ మానిటర్ చేసేందుకు, ఫిర్యాదు సెంటర్ కూడా ఏర్పాటు చేశాం. ఇది చాలా పకడ్బందీగా మన రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. కేంద్ర పౌర సరఫరాల శాఖ మంత్రి అందరితో మీటింగ్ పెట్టినప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి గురించి, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి గొప్పగా

మాట్లాడడం జరిగింది. '"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో కూడా చెయ్యలేదు, ఆంధ్ర రాష్ట్రాన్ని చూసి చేసుకోండి, వారు బాగా చేస్తున్నారు" అని అన్నారు. ఈ రాష్ట్రంలో ఎక్కడా మోసం జరగకుండా చూసే విధంగా ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. దీనిని ప్రారంభించి రెండు, మూడు నెలలే అయ్యింది. చాలా బాగా పని చేస్తోందని మీకు తెలియజేస్తున్నాను.

అలాగే తూనికలు, కొలతల శాఖ వినియోగదారుల శ్రేయస్సుకై తరచుగా తనిఖీలు చేస్తుంది. వ్యాపారంలో వినియోగించే తూనికలు, కొలతల పైన ముద్రలు వెయ్యడం, ప్రకటనలతో ప్యాక్ చేయబడిన వస్తువుల నిరంతర బరువు, ఎంఆర్‌పి, గరిష్ట చిల్లర, ప్యాకింగ్ డేట్, వస్తువు పేరుతో తయారుదారి చిరునామా మొదలగునవి క్రమబద్ధీకరణకై తూనికలు, కొలతల శాఖ తన విధులను నిర్వర్తిస్తుంది. అందుకోసం 2023-24 సంవత్సరానికి రూ.23కోట్లు కేటాయించాము. అధ్యక్షా, దీని గురించి ఇందాక సభ్యులు అడిగారు.

**మ.01.20**

అధ్యక్షా, 15 సంవత్సరాల క్రితం తూనికలు, కొలతల శాఖ అంటే భయపడేవారు. ఇప్పుడు తూనికలు, కొలతలు ఎక్కడా కనబడటం లేదు దీనిని పట్టించుకోవడం లేదంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చిన తరవాత దీనిమీద ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వలన మా శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ముందుగా పెట్రోల్ బంకులపై దాడులు చేసి దాదాపు 93 పెట్రోల్ బంకులపై కేసులు నమోదు చేసి అందులో కొన్నింటిని సీజ్ చేసి వారిలో కొంత భయాన్ని కలిగించాము. అలాగే లీగల్ మెట్రాలజీ డిపార్ట్‌మెంటు ద్వారా మాల్స్‌ని కూడా తనిఖీ చేసి 350 కేసులు నమోదు చేశాము. ప్యాకింగ్, ఎంఆర్‌పీ విషయాల్లో గట్టిగా చర్యలు తీసుకుని వాటిపై కూడా కేసులు నమోదు చేశాము. ఎరువుల షాపుల మీద ఏకకాలంలో దాడులు నిర్వహించి, 400 గ్రాములు, 500 గ్రాములు తూకంలో తేడా ఉన్నాయని గుర్తించి 360 కేసులు నమోదు చేశాం. బంగారపు షాపుల మీద కూడా దాడులు చేశాం. లలితా జ్యూయలరీస్‌తో సహా 95 కేసులు హాల్‌మార్క్ లేదని, తూకం, కొలతలకు సంబంధించి కేసులు నమోదు చేశాం. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరవాత తూనికలు, కొలతల విషయంలో గుండుసూది నుంచి ప్రతీ వస్తువు విషయంలో వినియోగదారుడు నష్టపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. గతంలో భీమవరం నుంచి విజయవాడ వచ్చి ఒక సరకు కొంటే ఆ సరకు నష్టపోయిన వ్యక్తి కన్జ్యూమర్ కోర్టులో కేసు వేయాలంటే మరలా విజయవాడ వచ్చి కేసు వేయాలి. కానీ మనం రూల్స్ మార్చి భీమవరంలో వాళ్ల ఇంటినుంచి ఆన్‌లైన్‌లోనే కేసు వేస్తే తగు చర్యలు

తీసుకునే విధంగా దానిమీద పెనాల్టీ కూడా పెంచి గట్టి చర్యలు తీసుకుంటున్నాం. దీనిమీద అవగాహన సదస్సులు కూడా పెద్దఎత్తున నిర్వహించాము. ఇంకా చేస్తున్నాం. లీగల్ అండ్ మెట్రాలజీ డిపార్ట్‌మెంటు పెద్దఎత్తున పని చేస్తున్నది. సిబ్బందిని పెంచాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరాం. పెద్దఎత్తున సిబ్బందిని తీసుకుని వినియోగదారులకు నష్టం కలుగకుండా మత్స్యకారులకు సబ్సిడీ వచ్చే పెట్రోల్ బంకులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి దానిమీద కూడా ప్రత్యేకంగా దాడులు చేసే విధంగా అన్నీ చూస్తున్నాం. తప్పు చేయాలంటే భయపడే పరిస్థితికి తీసుకువచ్చామని మీద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో వినియోగదారులకు సంబంధించి రాష్ట్రంలో రాష్ట్ర కమీషన్ మరియు జిల్లా స్థాయిలో జిల్లా కమిషన్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 17 జిల్లా కమీషన్లు ఉన్నాయి. పూర్వం 13 జిల్లాల్లో 1,27,955 ఫిర్యాదులకు గాను 1,23,662 ఫిర్యాదులు పరిష్కారం చేయబడ్డాయి. ఇంతకు ముందు ఒక లక్షా 27 వేల చిల్లర వచ్చిన ఫిర్యాదులకు గాను ఒక లక్షా 13 వేల ఫిర్యాదులను త్వరత్వరగా క్లోజ్ చేసి ప్రజలకు ఫలితాలు అందించడం జరిగింది. 2023-24 సంవత్సరానికి గాను రూ.21.68 కోట్లు కేటాయించడమైందని మీద్వారా తెలియచేస్తున్నాను.

ఆహార భద్రతా చట్టం, 2013 సమర్థంగా అమలుకు సంబంధించి విభాగాధిపతులైన పౌరసరఫరాలు, పిడిఎస్, పాఠశాల ఎం.డి. మరియు స్త్రీ శిశ సంక్షేమ శాఖ ఐసిడిఎస్, వైద్య మరియు ఆరోగ్య విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు, లీగల్ మెట్రాలజీ, సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ శాఖలతో సమీక్షా సమావేశాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో సందర్శనలు మరియు వర్క్‌షాపులు నిర్వహిస్తున్నాం. సుమోటో కేసులు లేదా ఈ చట్టం ఉల్లంఘనల గురించి ఫిర్యాదులు స్వీకరించడం చేస్తున్నాం. 2023-24 సంవత్సరానికి గాను రూ.3.60 కోట్లు దీనికి కేటాయించడమైందని మీద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గత ప్రభుత్వం కన్నా జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక పౌరసరఫరాల శాఖలో ఎన్నో వినూత్నమైన పనులకు శ్రీకారం చుట్టాం. రేషన్ సరకులు గడప గడపకు చేరుస్తున్నాం. నాణ్యమైన సార్‌టెక్స్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం మనది. గతంలో ముక్కిపోయిన వాసన వస్తున్న బియ్యాన్ని అందిస్తే జగన్మోహన్ రెడ్డిగారు ఇచ్చిన హామీ మేరకు నాణ్యమైన సార్‌టెక్స్ బియ్యాన్ని అందిస్తున్నాం. 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా ఈ బియ్యం కార్డుదారులకు ఇంటివద్దకే సార్‌టెక్స్ నాణ్యమైన బియ్యాన్ని మరియు ఇతర నిత్యావసర సరకులను అందిస్తున్నాం. గత 5 సంవత్సరాల్లో 23.48 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేయగా మన ప్రభుత్వం వచ్చిన తరవాత మూడున్నర సంవత్సరాలలో 24.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేశాం. అంటే ఎంత తేడా ఉందో గమనించాలి. గత ప్రభుత్వం 5 సంవత్సరాల్లో రూ.12,316 కోట్లు ఖర్చు పెడితే మన ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల్లో రూ.18,770 కోట్లు బియ్యం కొరకు ఖర్చు పెట్టి పంపిణీ చేశాం.

గత ప్రభుత్వం 2014 నుంచి 2015 వరకు అంటే రెండు సంవత్సరాల్లో ఒక్క గింజ కందిపప్పు కూడా పంపిణీ చేయలేదు. గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు రాష్ట్రంలో ఎక్కడా కందిపప్పు ఇవ్వలేదు. 2016 నుంచి 2018 వరకు గిరిజన ప్రాంతాల్లోనే కందిపప్పు ఇచ్చారు. అంటే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న 5 సంవత్సరాల్లో రెండు సంవత్సరాలు అసలు కందిపప్పు ఇవ్వలేదు. తరవాత 2016 నుంచి 2018 వరకు గిరిజన ప్రాంతాల్లో మాత్రమే ఇచ్చారు. బహిరంగ మార్కెట్‌లో కేజీ కందిపప్పు రూ.63/- ఉంటే రూ.23/- సబ్సిడీతో అంటే కిలో కందిపప్పు రూ.40/-కి ఇచ్చారు.

అధ్యక్షా, మన ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.115/- ఉన్న కందిపప్పుని రూ.48/- సబ్సిడీతో అంటే కిలో రూ.67/- చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేశాం. గత ప్రభుత్వం 5 సంవత్సరాల్లో 93,000 మెట్రిక్ టన్నులు మాత్రమే పంపిణీ చేసి రూ.254 కోట్లు ఖర్చు చేసింది. మన ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా గత మూడున్నర సంవత్సరాల్లో 2,73,000 మెట్రిక్ టన్నులు పంపిణీ చేసి రూ.1350 కోట్లు ఖర్చు చేసింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కందిపప్పు కార్డుదారులందరికీ ఎక్కువ సబ్సిడీతో కందిపప్పు పంపిణీ చేయాలని ఆదేశించిన విధంగానే పంపిణీ చేశాం. ఈ విధంగా వారి 5 సంవత్సరాల కాలానికి, మా మూడున్నర సంవత్సరాల పాలనకు తేడా అర్థమవుతుంది.

అధ్యక్షా, పైలట్ ప్రాజెక్టుగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, అనకాపల్లి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 33 మండలాల్లో, మన్యం జిల్లా పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు కిలో రూ.16/- చొప్పున కార్డుకి రెండు కిలోల చొప్పున గోధుమపిండి ఇవ్వడం మొదలుపెట్టాం. త్వరలో రాష్ట్రం మొత్తం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఇందాక మిల్లెట్స్ గురించి గౌరవ సభ్యులు అడిగారు. జీ.ఓ.ఎం.ఎస్.నెం.5, తేది.17.03.2023 ప్రకారం 2023 వరకు ఉచితంగా పిడిఎస్ కింద బియ్యానికి బదులుగా రాగి, జొన్న పంపిణీకి ఆదేశాలు జారీ చేయబడ్డాయి. రాయలసీమలో నాలుగు జిల్లాల్లో 45.86 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రైతుల నుండి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం ద్వారా ఒక్కొక్క కార్డుకి రెండు కిలోల బియ్యానికి బదులుగా పిడిఎస్ కింద రాగి మరియు జొన్నలను పంపిణీ చేయాలని ప్రతిపాదించాము. ఇతర సంక్షేమ, ఎండిఎమ్, ఐసిడిఎస్ కోసం మిల్లెట్స్ గురించి, పాఠశాల విద్యా శాఖ, WDCW, SW మరియు ఇతర సంక్షేమ శాఖల అవసరాన్ని అందించాలని అభ్యర్థించారు. వరి ధాన్యంతోబాటు 2023 రబీ సీజనులో 10,000 మెట్రిక్ టన్నుల రాగి మరియు 5,000 మెట్రిక్ టన్నుల జొన్నలను కూడా కొనుగోలు చేస్తున్నాం. రాయలసీమలో జొన్నలు, రాగుల సీజన్ అయిపోయింది. కర్ణాటక నుంచి కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి బియ్యం రెండు కేజీలు తగ్గించి

రాగులు, జొన్నలు ఇస్తాం మీకు సమ్మతమేనా అని అడిగితే ప్రతి ఒక్కరూ కావాలన్నారు. కాబట్టి మనం కర్ణాటక నుంచి కొనుగోలు చేసి రాష్ట్రమంతా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని మీద్వారా తెలియచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో పౌరసరఫరాల శాఖలో ఎన్నో వినూత్నమైన మార్పులు తీసుకొని వచ్చాము. ఇంకా మార్పులు తీసుకొచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిమీద ఆదేశాలిస్తున్నారు. ప్రజలకు అన్ని అందుబాటులో ఉంచడానికి సకల ఏర్పాట్లు చేస్తున్నాం.

**మ.1.30**

**శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY)**: మంత్రి గారూ, హైకోర్టులో పెండింగ్ కేసుల గురించి చెప్పండి.

**శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARA RAO) (MINISTER FOR CIVIL SUPPLIES & CONSUMER AFFAIRS)**: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించినట్టుగా కోర్టు కేసుల్లో ఉన్న చౌకధరల దుకాణాలపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది. అనర్హులుగా తేలిన చౌకధరల దుకాణాల స్థానంలో కొత్త రేషన్ షాపులను అర్హులైన కొత్త వాళ్లకు ప్రభుత్వం కేటాయించే విషయంలో కోర్టు తీర్పులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటుంది. గౌరవ సభ్యులు ప్రస్తావించిన అన్ని అంశాలు ఇప్పటికే ప్రభుత్వ పరిధిలో ఉన్నాయి. అన్నింటిపైన పరిశీలన చేసి తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

**శ్రీ అన్నా రాంబాబు (SRI ANNA RAMBABU)(గిద్దలూరు)**: అధ్యక్షా, రైస్‌కు సంబంధించిన జీ.వో. గురించి మంత్రి గారిని అడిగాను.

**శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARA RAO) (MINISTER FOR CIVIL SUPPLIES & CONSUMER AFFAIRS)**: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన జీ.వో. స్థానంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఆలోచించింది. రైస్ ముద్ద అవ్వకుండా పాత బియ్యంగా ఉండే విధంగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తుంది. మిల్లర్స్ ద్వారా రైస్ తీసుకునే విషయమై ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. పూర్తి వివరాలను గౌరవ సభ్యులకు పంపిస్తాను.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: గౌరవ సభ్యులు చింతల రామచంద్రా రెడ్డి గారు అడిగిన అంశంలో pertaining issue ఒకటి ఉంది.

**శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARA RAO) (MINISTER FOR CIVIL SUPPLIES & CONSUMER AFFAIRS)**: ఏదండి?

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: కోర్టు కేసులకు సంబంధించిన అంశం. Abnormal delays. విజిలెన్స్ అధికారులు రైడ్ చేస్తే పట్టుబడిన రేషన్ షాపు డీలర్స్‌కు సంబంధించిన కేసుల్లో కూడా కోర్టులు స్టే ఇస్తున్నాయి. District Administration కూడా అచేతనంగా నిలబడిపోతుంది. అందుకు కారణం కోర్టు స్టే ఇచ్చిన తరవాత వాళ్లు మాత్రం ఏమి చేస్తారు? నా సలహా, సూచన ఏమిటంటే, ఒకసారి Government Pleadersతో సదరు అంశంపై ఒక రెవ్యూ జరపమని కోరుతున్నాను. Commissioner of Civil Supplies, Principal Secretary తదితర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి pendency ఏ మేరకు ఉంది, కేసుల పరిస్థితి ఏమిటి? Why it is happening years together? దాని మీద మీరు ఒక సమీక్ష నిర్వహిస్తే బాగుంటుందనేది నా సలహా.

**శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARA RAO) (MINISTER FOR CIVIL SUPPLIES & CONSUMER AFFAIRS)**: కచ్చితంగా రెవ్యూ చేస్తాం. Already మా శాఖాధికారులు సదరు అంశంపైన చర్చించారు. మీరు సలహా ఇచ్చినట్టుగా జీ.పీ.లందరితో సమావేశమవుదామని భావించాం. అతి త్వరలోనే సమావేశాన్ని ఏర్పాటుచేసుకుని త్వరితగతిన కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఖాళీగా ఉన్న చౌకధరల దుకాణాలను కొత్తవారికి కేటాయించే విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: లీగల్ ఆఫీసర్స్, జీ.పీ.ల ఫర్‌ఫార్మెన్స్ మీద ముఖ్యమంత్రి గారికి నివేదిక పంపించాలి.

**శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARA RAO) (MINISTER FOR CIVIL SUPPLIES & CONSUMER AFFAIRS)**: కచ్చితంగా త్వరితగతిన సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని అన్ని అంశాలపై పూర్తి నివేదికను ముఖ్యమంత్రిగారికి పంపిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER:** Now, voting on Demands for Grants. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.11,355,76,90,000/- under Demand No. XXVII (27) – Agriculture."

“That the Government be granted a sum not exceeding Rs. 233,71,47,000/- under Demand No. XXX (30) – Co-operation.”

"That the Government be granted a sum not exceeding Rs.1,787,63,26,000/- under Demand No. XXVIII (28) – Animal Husbandry and Fisheries."

"That the Government be granted a sum not exceeding Rs.3,725,32,24,000/- under Demand No. XXXVIII (38) – Civil Supplies Administration."

"That the Government be granted a sum not exceeding Rs.108,38,76,000/- under Demand No. I (1) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.35,583,37,47,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

"That the Government be granted a sum not exceeding Rs.29,61,32,000/- under Demand No. II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs. 949,95,02,000/- under Demand No. III (3) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs. 825,68,45,000/- under Demand No. IV (4) – General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs.284,12,43,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

Those who are for the Demands, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Demands for Grants are granted.

**MR.SPEAKER:** Now, let us take up Government Bills.

## GOVERNMENT BILLS

### 1. THE ANDHRA PRADESH GRAMA SACHIVALAYAMS AND WARD SACHIVALAYAMS (GSWS) BILL, 2023.

**MR.SPEAKER:** I shall now request the Minister for Municipal Administration and Urban Development on behalf of Deputy Chief Minister (Panchayat Raj & Rural Development) to move the motion for leave to introduce the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Bill, 2023.

**DR. AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):** Sir, on behalf of Deputy Chief Minister (Panchayat Raj & Rural Development), I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Bill, 2023."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Bill, 2023."

Those who are for the Demands, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

"The motion is carried and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Municipal Administration and Urban Development on behalf of Deputy Chief Minister (Panchayat Raj & Rural Development) to move the motion for taking into consideration the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Bill, 2023.

**DR. AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):** Sir, on behalf of Deputy Chief Minister (Panchayat Raj & Rural Development), I beg to move:

"That the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Bill, 2023 be taken into consideration."

**MR.SPEAKER:** Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

**డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT)**: అధ్యక్షా, ఇది చారిత్రాత్మకమైన బిల్లు. దేశంలోని ఇతర రాష్ట్రాలన్నీ మన రాష్ట్రంలో ఉన్న గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై అధ్యయనం చేస్తున్నాయి. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను మిగతా రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలనే ఆలోచన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. తద్వారా మన రాష్ట్ర ప్రభుత్వం flag bearer గా చట్టాన్ని రూపొందిస్తోంది. దీనిపై మనం గత డిసెంబర్ మాసంలో ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చాం. ఆర్డినెన్స్‌కు బదులుగా ఈరోజు ఒక బిల్లును సభలో ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. అందరికీ తెలుసు. గ్రామ, వార్డు సచివాలయాలు తమరి నియోజకవర్గపరిధిలో కూడా ఏర్పాటై ఉంటాయి. Nearly, 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు రాష్ట్రంలో ఏర్పాటై పనిచేస్తున్నాయి. తద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుతున్నాయి. The main concept of these Institutions is last mile delivery అంటే చిట్ట చివరి వరకు వెల్ఫేర్ స్కీమ్స్ అందించాలి and citizen centric services ఏవైతే ఉన్నాయో మనందరికీ తెలుసు. Every day we come across a

lot of interactions with the Government. పౌరులకు అవసరమయ్యే Caste Certificate, Income Certificate, Payment of Water Tax, Death Certificate వంటి వివిధ రకాలైన 540 services are being delivered. అటువంటి వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ సంవత్సరానికి సుమారు రూ.5,800కోట్లు ఖర్చు చేస్తోంది. Almost Rs.190Crores per annum for operational expenses ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. At the same time it's not out of place to mention also. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా పౌరులకు అవసరమైన సర్టిఫికేట్లు అందించడం ద్వారా ప్రభుత్వానికి రూ.90కోట్లు ఆదాయం సమకూరుతుంది. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ముమ్ముందు చాలా పకడ్బందిగా ముందుకు తీసుకుపోయేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. Indian Constitution Schedule 11 and 12లో ఉన్న సర్వీసులు ఏవైతే మెన్షన్ చేయడం జరిగిందో అవి కూడా కలుపుకుని మొత్తం 540 సర్వీసులను పకడ్బందీగా విస్తృతంగా రాష్ట్రంలో అమలు చేసే దిశగా ప్రభుత్వం చట్టాన్ని సభ ముందుకు ఆమోదం నిమిత్తం తీసుకురావడం జరిగింది. To start with G.Os. issue చేశాం. తరవాత ఆర్డినెన్స్ తీసుకురావడం ద్వారా అమలు చేస్తున్నాం. Now, we are introducing this Bill. That is the reason why to introduce this Bill. I want this Bill to be considered.

**MR.SPEAKER:** Now, the question is:

"That the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Bill, 2023 be taken into consideration."

Those who are for the Demands, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

"The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 16, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 16, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 to 16, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

**MR.SPEAKER:** I shall now request the Minister for Municipal Administration and Urban Development on behalf of Deputy Chief Minister (Panchayat Raj & Rural Development) to move the motion for passing the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Bill, 2023.

**DR. AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):** Sir, on behalf of Deputy Chief Minister (Panchayat Raj & Rural Development), I beg to move:

"That the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Bill, 2023 be passed."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Bill, 2023 be passed."

Those who are for the Demands, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

"The motion is carried and the Bill is Passed.

**మ.1.40**

## 2. THE ANDHRA PRADESH SCHEDULED CASTES SUB-PLAN AND TRIBAL SUB-PLAN (PLANNING, ALLOCATION AND UTILIZATION OF FINANCIAL RESOURCES) (AMENDMENT) BILL, 2023.

**MR.SPEAKER:** I shall now request the Minister for Social Welfare to move the motion for leave to introduce the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Bill, 2023.

**DR. MERUGU NAGARJUNA (MINISTER FOR SOCIAL WELFARE):** Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Bill, 2023."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Bill, 2023."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Social Welfare to move the motion for taking into consideration the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Bill, 2023.

**DR. MERUGU NAGARJUNA (MINISTER FOR SOCIAL WELFARE):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Bill, 2023 be taken into consideration."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Bill, 2023 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

**MR.SPEAKER:** I shall now request the Minister for Social Welfare to move the motion for passing the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Bill, 2023.

**DR. MERUGU NAGARJUNA (MINISTER FOR SOCIAL WELFARE):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Bill, 2023 be passed."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

## 3. THE ANDHRA PRADESH STATE COMMISSION FOR SCHEDULED CASTES (AMENDMENT) BILL, 2023.

**MR.SPEAKER:** I shall now request the Minister Social for Welfare to move the motion for leave to introduce the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023.

**DR. MERUGU NAGARJUNA (MINISTER FOR SOCIAL WELFARE):** Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Social Welfare to move the motion for taking into consideration the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023.

**DR. MERUGU NAGARJUNA (MINISTER FOR SOCIAL WELFARE):** Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023 be taken into consideration."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

**MR.SPEAKER:** I shall now request the Minister for Social Welfare to move the motion for passing the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023.

**DR. MERUGU NAGARJUNA (MINISTER FOR SOCIAL WELFARE):** Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023 be passed."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

**4. <u>THE ANDHRA PRADESH PUBLIC SERVICES DELIVERY GUARANTEE (AMENDMENT) BILL, 2023.</u>**

**MR.SPEAKER:** I shall now request the Minister for Industries, Infrastructure, Investment & Commerce; Information Technology to move the motion for leave to introduce the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Bill, 2023.

**SRI GUDIVADA AMARNATH (MINISTER FOR INDUSTRIES, INFRASTRUCTURE, INVESTMENT & COMMERCE; INFORMATION TECHNOLOGY):** Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Bill, 2023."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Bill, 2023."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Industries, Infrastructure, Investment & Commerce; Information Technology to move the motion for taking into consideration the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Bill, 2023.

**SRI GUDIVADA AMARNATH (MINISTER FOR INDUSTRIES, INFRASTRUCTURE, INVESTMENT & COMMERCE; INFORMATION TECHNOLOGY):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Bill, 2023 be taken into consideration."

**MR.SPEAKER:** Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

**శ్రీ గుడివాడ అమర్‌నాథ్ (SRI AMARNATH GUDIVADA)(MINISTER FOR INDUSTRIES, INFRASTRUCTURE, INVESTMENT & COMMERCE; INFORMATION TECHNOLOGY):** అధ్యక్షా, పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ చట్టానికి సంబంధించి బిజినెస్ రిఫార్మ్స్, యాక్షన్ ప్లాన్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వస్తున్న ర్యాంకులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొన్ని సంస్కరణలను తీసుకువస్తూ బిల్లులో సవరణలు తీసుకురావాలని కోరడం జరిగింది. దానిలో భాగంగా ఈ రెండు సవరణలను తీసుకురావడం జరిగింది. సెక్షన్ -2, క్లాజ్-సిలో లోకల్ అథారిటీ అంటే కొన్ని కార్పొరేషన్లు, మునిసిపల్ కౌన్సిళ్లు, నగర పంచాయితీ, ఇండస్ట్రియల్ టౌన్‌షిప్, జిల్లా పరిషత్, గ్రామ పంచాయితీ అనేవి కొన్ని స్పెసిఫై చేశారు. దీనితో పాటు individualsను ఇన్‌క్లూడ్ చేయడానికి ఈ సవరణ తీసుకువస్తున్నాము. అలాగే, గతంలో రాష్ట్రస్థాయిలో ఒక కమిటీ, జిల్లాస్థాయిలో ఒక కమిటీ ఉండేవి. అవి కాకుండా జిల్లా స్థాయిలోనే ఇప్పుడు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి కార్యాలయాలు పెట్టి కమిటీని ఫార్మ్ చేయాలని చెప్పాము.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER):** ఆ కమిటీలు ఏమిటి?

**శ్రీ గుడివాడ అమర్‌నాథ్ (SRI AMARNATH GUDIVADA)(MINISTER FOR INDUSTRIES, INFRASTRUCTURE, INVESTMENT & COMMERCE; INFORMATION TECHNOLOGY):** అధ్యక్షా, బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్ ఈజ్ ఆఫ్ డూయింగ్‌కు సంబంధించి Department of Industrial Policy and Promotions, Central Government గత 3 సంవత్సరాలుగా మనకు మొదటి ర్యాంకు ఇచ్చింది. ఈ సంస్కరణలు బాగా తీసుకువస్తున్నామనే ఉద్దేశంతో వ్యాపారులు ఏవైనా దరఖాస్తులు పెట్టుకున్నా లేదా పౌరులకు సంబంధించిన సర్వీసెస్ ఎప్పటికప్పుడు టైమ్‌లైన్‌లో చేస్తున్నామనే దానిపై మనం గత 3 సంవత్సరాల నుంచి మొదటి ర్యాంకును సాధిస్తున్నాము. దానికి సంబంధించి క్లియర్ టైమ్‌లైన్స్‌లో చేయడానికి మరింత స్పెసిఫిక్‌గా ఉండే విధంగా in case ఏదైనా time boundలోచేయకపోతే వారికి పెనాల్టీ కూడా విధించే విధంగా ఈ చట్టంలో పొందుపర్చడం జరిగింది. అందువల్ల ఈ రెండు చట్టాలకు సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మనం ఈ బిల్లును తీసుకువచ్చే కార్యక్రమం చేస్తున్నాము.

**MR.SPEAKER:** Now, the question is:

"That the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Bill, 2023 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

**MR.SPEAKER:** I shall now request the Minister for Industries, Infrastructure, Investment & Commerce; Information Technology to move the motion for passing the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Bill, 2023.

**SRI GUDIVADA AMARNATH (MINISTER FOR INDUSTRIES, INFRASTRUCTURE, INVESTMENT & COMMERCE; INFORMATION TECHNOLOGY):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Bill, 2023 be passed."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

**మ.1.50**

**5. THE ANDHRA PRADESH MUNICIPAL LAWS (AMENDMENT) BILL, 2023.**

**MR.SPEAKER:** I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for leave to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2023.

**DR. AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):** Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2023."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2023."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for taking into consideration the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2023.

**DR. AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2023 be taken into consideration."

**MR.SPEAKER:** Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

**డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):** అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి సేలియంట్ ఫీచర్స్ చెప్పాలనుకుంటున్నాను. ఎందుకంటే వంద సంవత్సరాల తరవాత భూ హక్కు-భూరక్ష పథకం క్రింద భూములను రీసర్వే చేయాలనుకుంటున్నాము. పట్టణాల్లో ప్రాపర్టీస్ టైటిల్ డిక్లరేషన్ గురించి తెలుసుకోవాలంటే కేవలం వారికున్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఆధారంగానే తెలుసుకోవాల్సి ఉంటుంది.

పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయడం వలన టైటిల్ గ్యారంటీ ఉంటుంది. సబ్ రిజిస్ట్రార్స్ ఎలా పడితే అలా ఆస్తులను రిజిస్ట్రేషన్ చేస్తూ సేల్ డీడ్స్ మార్చి అక్రమాలకు పాల్పడుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిజమైన హక్కుదారుకు పక్కాగా ఒక డాక్యుమెంట్ రూపొందించి ఇవ్వడానికి భూహక్కు-భూరక్ష పథకం కింద భూములను తిరిగి సర్వే చేపడుతున్నాం. దీనివలన అర్బన్ ఏరియాస్‌లో భూ సర్వేచేసి క్లారిటీగా టైటిల్ డీడ్ ఇవ్వడానికి ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. In this connection మనకు రెండు చట్టాలున్నాయి. AP. Survey and Boundaries Act 1923 and Andhra Pradesh Record of Rights in Land Act 1971. ఈ రెండు చట్టాలను పొందుపరుస్తూ రీసర్వే చేయడం జరుగుతుంది. రీసర్వేను చేయడం ద్వారా భూ హక్కుదారులకు ఈ టైటిల్ డీడ్స్, డిజిటలైజ్‌డ్ రెవెన్యూ రికార్డును అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం కింద 1.50కోట్ల మంది జనాభాకు సుమారు పది లక్షల బహిరంగ ప్లాట్స్‌తో కూడినటువంటి దాదాపు 3,345 కిలోమీటర్లు పట్టణ భూప్రాంతంలో రూ.40లక్షల ఆస్తి మదింపు కోసం సర్వే చేపట్టడం జరుగుతుంది.

**MR.SPEAKER**: Now, the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2023 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

**MR.SPEAKER:** I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for passing the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2023.

రెవెన్యూ శాఖ మంత్రిగారి తరహాలోనే మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో భూములు రీసర్వేచేసి అర్బన్‌లో పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలనుకుంటున్నారా?

**DR. AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):** అధ్యక్షా, చెబుతాను. AP. Survey and Boundaries Act 1923 and Andhra Pradesh Record of Rights in Land Act 1971 ఈ రెండు చట్టాలను బిల్లులో పొందుపరుస్తున్నాం. Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2023 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

## 6. THE ANDHRA PRADESH MUNICIPAL LAWS (SECOND AMENDMENT) BILL, 2023.

**MR.SPEAKER:** I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for leave to introduce the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2023.

**DR. AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):** Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2023."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2023."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for taking into consideration the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2023.

**DR. AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2023 be taken into consideration."

**MR.SPEAKER:** Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

**డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT)** : అధ్యక్షా, Transferable Development Rights(TDRs) అందరికీ తెలిసిన విషయమే. ఏ దైనా Encroachments జరిగి land పోయిన సందర్భాలలో టీడీఆర్స్ ఇవ్వడం జరుగుతుంది. ఇంతకు మునుపు ఇవి చట్ట రూపంలో ఉండేది కాదు. ఏదైతే ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్‌లో పోతుందో... ఆ ల్యాండ్ అర్బన్ లోకల్ బాడీస్‌కి ఇవ్వడంలో అది మున్సిపాలిటీ లేదా మున్సిపల్ కార్పోరేషన్ ఏమైనా కాని through gift deed ఇచ్చేవారు, తరవాత ఆ విషయంపై కోర్టు కేసులు నమోదయ్యేవి. ఏమనంటే ఒక సారి గిఫ్ట్ డీడ్ ద్వారా హక్కు పొందిన తరవాత మళ్లా మీరు.. why are you giving this TDRs అని ఒకటి కాగా, పబ్లిక్ ప్రాపర్టీస్‌ను మీరు తీసుకున్న తరవాత why should you give TDRs for them అంటూ legal complications వచ్చేవి. Generally, nobody was interested to lose their lands. భూమి తీసుకున్నప్పుడు పబ్లిక్‌కు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది కానీ ప్రభుత్వం దగ్గర అప్పటికప్పుడు డబ్బులు ఉండేవి కాదు. So that is the reason, we have introduced to this concept. 2007 నుండి టీడీఆర్స్ ఉన్నాయి కానీ దీనికి ఒక చట్టబద్ధత కల్పించ బడలేదు. ఇప్పుడు టీడీఆర్స్‌ను ఈ రెండు చట్టాలు ఏవైతే ఉన్నాయో మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్ యాక్ట్‌లను అమెండ్ చేస్తూ Government from time to time protecting the orders. ఇంతకు ముందు ఇచ్చిన టీడీఆర్స్, ఇకముందు TDRs అంటే basically community amenities, Development for public purpose in the master plan, Road widening, Traffic and Transport Infrastructure, in any where sites required by the Government for weaker sections or social housing, Urban Infrastructure, Water supply ఇటువంటి చోట్ల ప్రజావసరాల కోసం

ప్రైవేట్ వ్యక్తుల నుండి ప్రభుత్వం తీసుకున్నప్పుడు ఆ వ్యక్తుల ఆస్తుల విలువకు సమానంగా ప్రభుత్వం టి.డి.ఆర్స్ ఇవ్వడం జరుగుతుంది, తరవాత వాళ్లు టి.డి.ఆర్స్‌ను వాడుకోవడం జరుగుతుంది.

**MR.SPEAKER**: Now, the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2023 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

**MR.SPEAKER:** I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for passing the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2023.

**DR. AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2023 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

**7. THE ANDHRA PRADESH STATE COMMISSION FOR SCHEDULED TRIBES (AMENDMENT) BILL, 2023.**

**MR.SPEAKER:** I shall now request the Deputy Chief Minister (Tribal Welfare) to move the motion for leave to introduce the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023.

**SRI PEEDIKA RAJANNA DORA (DEPUTY CHIEF MINISTER (TRIBAL WELFARE):** Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Deputy Chief Minister (Tribal Welfare) to move the motion for taking into consideration the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023.

**SRI PEEDIKA RAJANNA DORA (DEPUTY CHIEF MINISTER (TRIBAL WELFARE):** Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023 be taken into consideration."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

**MR.SPEAKER:** I shall now request the Deputy Chief Minister (Tribal Welfare) to move the motion for passing the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023.

**SRI PEEDIKA RAJANNA DORA (DEPUTY CHIEF MINISTER (TRIBAL WELFARE):** Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023 be passed."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

ము.2.00

MR. SPEAKER: Now, Short Discussion on Polavaram.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

**శ్రీ జక్కంపూడి రాజా (SRI JAKKAMPUDI RAJA)(రాజానగరం):** ధన్యవాదాలు అధ్యక్షా. ముందుగా పేరులోనే మంగళకరమైన శోభను నింపుకున్న శోభకృత నామ సంవత్సరంలో పుష్కలంగా వర్షాలు కురుస్తాయని, పంటలు బాగా పండుతాయని పంచాంగ శ్రవణకర్తలు చెబుతున్నారు. ఈ

శోభకృత నామ సంవత్సరంలో రాష్ట్రం మొత్తం శోభాయమానంగా విలిసిల్లాలని కోరుకుంటూ, ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారికి, కేబినెట్ మంత్రులకు, సహచర శాసనసభ్యులకు, అధికారులకు, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారందరికీ ఈ శోభకృత నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను.

గుక్కెడు నీటి కోసం ప్రపంచంలో అనేక దేశాలు గొంతులు ఎండేలా ఆక్రోశిస్తున్న విషయం మనందరం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. మన దేశానికి అత్యంత చేరువలో ఉన్న పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలను తీసుకున్నా తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొంటున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అలాగే, లెబనాన్, సిరియా, టర్కీ తదితర దేశాలు విపరీతమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న పరిస్థితులున్నాయి. బిందెడు నీటి కోసం పరితపిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అన్నిటికంటే విచిత్రం ఏమంటే, ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ నీటి వనరులున్న మన పొరుగదేశం అయిన నేపాల్ కూడా నీటి సమస్యను ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది. భూమండలం మీద లభ్యమయ్యే మంచినీటి వనరుల్లో 2.7శాతం నేపాల్‌లోనే ఉన్నాయి. ఆ దేశంలో 6,000నదులు కూడా ఉన్నాయి. మరి అటువంటి దేశంలోనే నీటి కొరతను ఎదుర్కొంటున్నారు. ఆ దేశ రాజధాని ఖాట్మండ్ ఏటా నీటి అవసరాల్లో 20శాతం కొరతను ఎదుర్కొంటున్న పరిస్థితి కూడా ఒకసారి గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. వీటన్నింటికీ ప్రధానమైన కారణం ఏమంటే, స్థానికంగా అక్కడుండే విపరీతమైన రాజకీయ కారణాలు కావచ్చు, లేకపోతే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నీటి అవసరాల కోసం చేపట్టాల్సిన నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టకపోవడం కావచ్చు అని అనేకమంది మేధావులు చెబుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మరి మన రాష్ట్రంలో కూడా ఇంచుమించుగా దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారికి మునుపు ఇదే రకమైన పరిస్థితులు ఉండేవి. నీటి వనరులకు కొరత లేనప్పటికీ ఉన్న వాటిని సద్వినియోగం చేసుకోలేనటువంటి పరిస్థితిలో మనం ఆ రోజు ఉన్నామనేది వాస్తవమైన విషయం. మరి అటువంటిది think big, dream big and achieve big అని మన గౌరవ మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాంగారు చెప్పిన సూచనలను తు.చ. తప్పకుండా పాటించాలని భావించారేమో గాని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీటి కొరతను సమూలంగా రూపుమాపడం కోసం మహా నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఆ రోజు నడుం బిగించి, సమాజ హితం కోసం కృషి చేశారు. మన హృదయంలో ఎంతటి కష్టసాధ్యమైన పని అయినా, ఎంత పెద్ద కలనైనా వాస్తవరూపం దాల్చడం కోసం మన కమిట్‌మెంట్ బలంగా ఉంటే కచ్చితంగా నెరవేర్చుకోగలుగుతాము అనేదానికి అద్దం పడుతూ

దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు ప్రారంభించిన జల యజ్ఞం పథకమే దీనికి సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది అనే మాటను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదృష్టమో, దురదృష్టమో గాని, శివారు ప్రాంతంలో ఉన్న మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏటా వర్షాకాలంలో వేల టిఎంసీల జలాలు రెండు ప్రధాన జీవ నదులైన గోదావరి, కృష్ణా నదుల నుంచి సముద్రంలోకి కలిసిపోవడం మనం కళ్లారా చూస్తుంటాం. ఒకవైపు నీటి అవసరం కనిపిస్తుంటుంది, కళ్లెదుటనే వందల, వేల, లక్షల టిఎంసీల నీళ్లు గోదావరి, కృష్ణా నదుల నుంచి వెళ్లి సముద్రంలోకి కలిసిపోతున్న పరిస్థితిని మనం చూస్తుంటాము.

మరి ఆ రోజు దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీసం లక్ష కోట్ల రూపాయలు కూడా లేని బడ్జెట్ నుంచే ధైర్యమైన, సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని దాదాపు రూ.50,000కోట్ల వ్యయంతో జల యజ్ఞంలో భాగంగా ఆ రోజు ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కలగానే నిలిచిపోయిన ఈ పోలవరాన్ని ఈ ప్రాజెక్టుల్లో భాగంగా చేసి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కూడా ప్రారంభించారు. మన రాష్ట్రానికి మంచి జరగాలనే మహదాశయంతో ధైర్యంగా నిర్మాణాన్ని ప్రారంభించారు. మంచి మనసుతో ఆ మహానేత ప్రారంభించిన జలయజ్ఞం తాలూక సత్ఫలితాలు ఈ రోజు స్పష్టంగా మనకు కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తున్నాయి. లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చాయి. వేల గ్రామాలకు తాగునీరు అందిస్తున్న పరిస్థితి ఉంది. ఈ రకంగా ఆయన ప్రారంభించిన జలయజ్ఞం ద్వారా చాలా ఫలితాలు ఇవాళ మనం గమనిస్తున్నాము. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికంటే ముందు 1941 నుంచి అప్పుడున్న మద్రాస్ నుంచే ఈ పోలవరం నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రారంభించాలనే ఆలోచన చాలా ప్రభుత్వాలు చేసినప్పటికీ, అది కేవలం కాగితాల మీదకో, శంకుస్థాపన రాయిల వరకో పరిమితమై అది ఒక కలగానే నిలిచిపోయింది తప్పితే ఎక్కడా నిర్మాణం ముందుకెళ్లిన పరిస్థితి లేదు.

**మ.2.10**

కేవలం రాజశేఖరరెడ్డిగారు ఆలోచనల వల్ల ఈరోజు పోలవరం ముందుకు సాగడం, ప్రజల ఊహాజనిత అందమైన కలగా ఉన్న ఈ ప్రాజెక్టు నిర్మాణం కళ్ల ఎదుట వాస్తవ రూపం దాల్చిందని తెలియజేస్తున్నాను. అభినవ భగీరథుడుగా ఉన్న డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడుతుంది, తద్వారా రైతాంగానికి కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావడమే కాకుండా, తాగునీరు కూడా పుష్కలంగా అందించవచ్చుననే ఆలోచనతో ప్రారంభించారు. ఒక్కసారి ప్రాజెక్ట్ మూలాల్లోకి మనం వెళ్లినట్లైతే 1941లో అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్‌గా ఉన్న ఎల్.వెంకటకృష్ణా అయ్యర్ మొట్టమొదటిసారిగా

గోదావరిపై పోలవరం ప్రాజెక్ట్ ప్రతిపాదన తీసుకువచ్చారు. అప్పట్లోనే 1.4లక్షల హెక్టార్ల భూములకు సాగునీరు అందించడంతోపాటు 40 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి చెయ్యాలని, 208 అడుగులు Full Reservoir Level (FRL) తో 846 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్ట్‌కి ఆ రోజు రామపాద సాగర్ ప్రాజెక్ట్ అనే నామకరణంతో ప్రారంభించాలని ఆలోచన చేశారు. అయితే ఈ ప్రతిపాదనలు అన్నీ కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయి తప్పితే వాస్తవ రూపం దాల్చలేదు. మళ్లీ తరవాత 1951లో సర్ సొంటి వెంకట రామమూర్తి గారి ఆధ్వర్యంలో మరొక్కసారి ఈ ప్రాజెక్ట్ ప్రతిపాదనలు తయారు చేసినప్పటికీ, కారణాలు ఏమైనప్పటికీ మళ్లీ అవి కేవలం అక్కడితోనే ఆగిపోయాయి. మళ్లీ 1981లో ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న టి.అంజయ్య గారి హయాంలో పోలవరం ప్రాజెక్ట్‌కి శంకుస్థాపన చేశారు. ఆ తరవాత ఆ ప్రాజెక్ట్‌కి రూ.2665కోట్లు అవుతుందని అంచనాలు తయారు చేసినప్పటికీ మళ్లీ మరొకసారి పూర్తిగా పక్కన పెట్టారు. కేవలం రాజశేఖరరెడ్డిగారి హయాంలోనే ఒక బలమైన సంకల్పంతో కచ్చితంగా ఈ ప్రాజెక్ట్‌ను చేసి తీరాలి, ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ రాష్ట్రాన్ని అంతా సస్యశ్యామలంగా తీర్చిదిద్దాలనే ఏకైక ఆలోచనతో ఆరోజు రాజశేఖర రెడ్డి గారు ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. 2004 సంవత్సరానికి ముందు రాజశేఖర రెడ్డి గారు ప్రజా పాదయాత్ర చేశారు. ఆ పాదయాత్ర ద్వారా ప్రజల నుంచి వారి సమస్యలను తెలుసుకుని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తేనే మన రాష్ట్రం సస్యశ్యామలంగా తయారవుతుందనే ఒక సంకల్పంతో ఆ రోజు రాజశేఖర రెడ్డి గారు ఆలోచన చెయ్యడం, అన్ని రకాలుగా ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఇబ్బందులను ఒక దాని తర్వాత ఒకటి తొలగించుకుంటూ ముందుకు వెళ్లడం జరిగింది. 2005, 2006 సంవత్సరాలలో అప్పుడు ఉన్న వ్యయం ప్రకారం దాదాపు రూ.10,151కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసిన ఈ ప్రాజెక్ట్ 2010-11కి రూ.16,000కోట్లకు చేరుకుంది.

2017-18 ధరల ప్రకారం అంచనాలు పెరుగుతూ దాదాపుగా రూ.55,548కోట్లు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఖర్చు అవుతుందని అంచనాలు వెయ్యడం జరిగింది. వాస్తవానికి చంద్రబాబునాయుడు గారికి, నీటికి ఏదైనా శత్రుత్వం ఉందో, లేకపోతే చంద్రబాబునాయుడు గారి లాంటి *** పాలన చేసిన సమయంలో నీరు అందుబాటులో ఉండకూడదు అనే ఆలోచన వరుణ దేవుడికి ఉందో తెలియదు గానీ, చంద్రబాబునాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ వర్షాలు పడిన పరిస్థితులు లేవు. భూగర్భ జలాలు కూడా బాగా కిందకు వెళ్లిపోయిన పరిస్థితులు. గతంలో 1995 నుంచి 2004 వరకు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు గారికి పొరపాటున ఏ రోజు

*** Expunged as ordered by the Chair

పోలవరం నిర్మాణం చేపట్టాలనే ఆలోచన పక్కన పెడితే, కనీసం నోట్లో నుంచి ఏ రోజు పోలవరం అనే మాట వచ్చిన పరిస్థితి ఎప్పుడూ లేదు. ఆ సమయంలోనే తుంగభద్ర నదుల మీద కర్ణాటక ప్రభుత్వం అనేక రకాల ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. ఏ రోజు చంద్రబాబునాయుడు గారు కనీసం నోరెత్తి మీరు ఈ ప్రాజెక్టులు నిర్మాణం చేస్తే మా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది, మా రాష్ట్ర ప్రజలు ఇబ్బంది పడతారు, భవిష్యత్తులో తాగు, సాగునీరు ఉండదు అనే మాటను మాట్లాడిన పాపాన పోలేదు.

చంద్రబాబునాయుడు గారు పోలవరం ప్రాజెక్ట్ గురించి ఆలోచన చెయ్యలేదు సరికదా రాజశేఖరరెడ్డి గారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చెయ్యాలనే ఆలోచనకు వస్తే, ఈ ప్రాజెక్ట్ నిర్మాణం అడ్డుకోవడానికి అన్ని రకాలుగా ప్రయత్నం చేశారు. చంద్రబాబునాయుడి గారి విజన్‌ను మనం ఒక్కసారి చూస్తే, వారి పాలనలో కనీసం 50 శాతానికి పైగా మండలాలు ఎప్పుడు కరవులోనే ఉండేవి. భూగర్భ జలాలు లేవు. రిజర్వాయర్‌లో నీరు ఉండేది కాదు. ఇటువంటి పరిస్థితులు ఒకపక్కన అయితే, అసలు భారీ ప్రాజెక్టులు కట్టడానికి వీల్లేదు అని తన 'మనసులో మాట' అనే పుస్తకంలో స్వయంగా చంద్రబాబునాయుడు గారు రాసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు పోలవరం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు శాంక్షన్ చెయ్యడమే కాకుండా, కేంద్రప్రభుత్వంలో ఆ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో అప్పుడు కేంద్రంలో ఉన్న పెద్దలను ఒప్పించి, ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్, సైట్ క్లియరెన్స్, ఆర్ అండ్ ఆర్ క్లియరెన్స్, wild life sanctuary క్లియరెన్స్‌లు, ఫారెస్ట్ క్లియరెన్స్‌లు, టెక్నికల్ అడ్వైజరీ కమిటీ క్లియరెన్స్‌లు అన్నింటినీ తీసుకువచ్చి ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

జలయజ్ఞంలో అతి ముఖ్యమైనది పోలవరం బహుళార్ధ సాధక ప్రాజెక్ట్‌గా భావించి ఆ ప్రాజెక్ట్‌ను పూర్తి స్థాయిలో ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేశారు. ఆ సందర్భంలో చంద్రబాబునాయుడు గారు మన పక్క రాష్ట్రాలు ఒడిశా, ఛత్తీస్‌ఘడ్‌లతో కోర్టులో పిటీషన్‌లు వేయించి ఏదో రకంగా ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు వెళ్లకుండా చెయ్యాలి, ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రాజశేఖరరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హృదయాలలో సజీవంగా ఉంటారు, బహుశా రాజశేఖరరెడ్డిగారు భౌతికంగా దూరం అయినా కచ్చితంగా జీవితకాలం ఈ రాష్ట్ర చరిత్ర ఉన్నంత కాలం ఆయనను గుర్తు పెట్టుకుంటారనే ఒక దుర్బుద్ధితో ఆ రోజు ప్రాజెక్ట్‌ను ముందుకు సాగనివ్వకుండా అడ్డుకోవడం కోసం చేసిన ప్రయత్నాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అంతేకాకుండా సుప్రీంకోర్టులో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలవరం కుడి, ఎడమ కాలువలు తవ్వుతుంటే ఆ కాలవ పనులలో 20 నుంచి 30 శాతం పనులు జరగనివ్వకుండా భూసేకరణకు అడ్డుపడ్డారు. 2004–2009మధ్య చంద్రబాబునాయుడు

గారు పూర్తిగా పోలవరం ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాలనే దురుద్దేశంతోనే ఆలోచన చేశారు తప్పితే ఎప్పుడూ ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చెయ్యాలనే ఆలోచన మాత్రం చెయ్యలేదు. మనందరి దురదృష్టం దివంగత డా.వై.యస్.రాజశేఖరరెడ్డిగారు 2009లో సెప్టెంబర్ 2వ తారీఖున హెలికాప్టర్ యాక్సిడెంట్‌లో చనిపోవడం. ఆ మహానాయకుడు చనిపోయిన తరవాత అనేక రకాల సమస్యలు మనకు ఉత్పన్నం అయ్యాయి.

**మ.2.20**

అధ్యక్షా, మన రాష్ట్రం విడిపోడానికి కారణం రాజశేఖరరెడ్డిగారి మరణమే. రాజశేఖరరెడ్డిగారు చనిపోయిన తరవాత కేంద్ర ప్రభుత్వం ఆ రకమైన ధైర్యం చేసి తెలుగు రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా చీల్చారు. అనేక రకాల సమస్యలు ఎదుర్కొన్న మన రాష్ట్రం చివరికి రాష్ట్రాన్ని రెండుగా చీల్చే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టంలో చాలా స్పష్టంగా స్టేట్ రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో పోలవరం ప్రాజెక్టుని కూడా మేమే నిర్మిస్తాం, పూర్తిగా దానికి అయ్యే ప్రతి పైసాని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది, దానికి అవసరమైన క్లియరెన్స్‌లు తెచ్చుకునే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది అన్న మాటను పునర్విభజన చట్టంలో సెక్షన్ 30లో చాలా స్పష్టంగా చెప్పారు. 2014లో చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలకు వెళుతూ 650 వాగ్దానాలను చేశారు. రాష్ట్రంలో ఉన్న రైతులకి రుణాలు మాఫీ చేస్తామన్నాడు. బేషరతుగా డ్వాక్రా అక్క చెల్లెమ్మల రుణాలను మాఫీ చేస్తామన్నాడు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నాడు. నిరుద్యోగ భృతి రూ.2000 ఇస్తానన్నాడు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు కట్టించి ఇస్తానన్నాడు. ఈ విధంగా అనేక రకాలుగా ప్రజలను మభ్యపెట్టి, ఏమార్చి చంద్రబాబు నాయుడు గారు ఓట్లు వేయించుకున్నారు. అప్పటి వరకూ ఏనాడూ పొరపాటున కూడా పోలవరం ప్రాజెక్టు పేరు ఆయన నోటిలో నుంచి రాలేదు. తరవాత చంద్రబాబునాయుడు గారికి సడెన్‌గా పోలవరం ప్రాజెక్టు మీద ప్రేమ వచ్చింది. 2014 ఎన్నికలకు ముందు నుంచి పోలవరం అని అనడం మొదలుపెట్టారు. ఒకసారి స్టేట్ రీఆర్గనైజేషన్ యాక్టులో చూస్తే “the Polavaram Irrigation Project is hereby declared to be a national project. It is hereby declared that it is expedient in the public interest that the Union should take under its control the regulation and development of the Polavaram Irrigation Project for the purposes of irrigation. The consent for Polavaram Irrigation Project shall be deemed to have been given by the Successor State of Telangana. The Central Government shall execute the project and obtain all requisite clearances including environmental, forests, and rehabilitation and resettlement norms” అని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని రెండుగా విభజించేటప్పుడు చేసిన చట్టంలోని సెక్షన్ 90లో చాలా స్పష్టంగా పొందుపరిచారు.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు "నేను కేంద్ర ప్రభుత్వంతో చాలా స్పష్టంగా చెప్పాను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయాలంటే నాకు మండలాలు అప్పజెప్పాలి లేకపోతే తెలంగాణ నుంచి క్లియరెన్స్ రావాలి అన్నాను" అని చెబుతుంటారు. అసలు చంద్రబాబు నాయుడు గారికి అవసరమేముంది? విభజన చట్టంలోనే ఈ ప్రాజెక్టు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే టేకప్ చేస్తుంది, ఈ ప్రాజెక్టుకి ఎంత ఖర్చవుతుందో ఆ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది, ఆ ప్రాజెక్టుకి ఏయే క్లియరెన్స్‌లు అవసరమో వాటన్నింటినీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది అని స్పష్టంగా చెబితే, చంద్రబాబు నాయుడు గారు ఆ రోజు కేంద్ర ప్రభుత్వం నిర్వహించాల్సిన నిర్మాణాన్ని ఆయన ఎందుకు చేపట్టాడన్నది కచ్చితంగా ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఇవాళ ఆ ప్రాజెక్టు వెనుకబడటానికి డైరెక్ట్‌గా గానీ, ఇన్‌డైరెక్ట్‌గా గానీ అన్ని రకాలుగా కచ్చితంగా చంద్రబాబు నాయుడు గారే కారణమని చెప్పడానికి ఆ ఒక్క ఉదాహరణే చాలు. కేంద్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టు ఎందుకు చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రం నుంచి టేకప్ చేస్తాననే మాట చెప్పాల్సి వచ్చింది? 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు గారు 2014లో ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకువెళ్లలేదు, 2015లో ముందుకు తీసుకు వెళ్లలేదు. చివరికి 2016లో మొదలు పెట్టారు. ఎందుకంటే కేవలం ఏదో ఒక రకంగా ఆ ప్రాజెక్టుని ఆయనే టేకప్ చేస్తే అందులో కిక్‌బ్యాగ్స్ వస్తాయి. ఆ ప్రాజెక్టు తాలూకు కాంట్రాక్టర్ దగ్గరి నుంచి ఆయన జేబులోకి డబ్బులు వేసుకోవచ్చనే ఒక దుర్బుద్ధితో చేసిన ఆలోచన. ఈ నిర్ణయం వలన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చంద్రబాబు నాయుడు గారు చేశారు. తన జీవితంలో ఎప్పుడూ ఒక్క ప్రాజెక్టు కూడా కట్టని చంద్రబాబు నాయుడు గారు కేవలం ఈ ప్రాజెక్టు కడతాననే ఆలోచన చేయడానికి కారణం, ఏదో రకంగా ఆ ప్రాజెక్టు ద్వారా డబ్బులు సంపాదించుకోవాలనే ఏకైక ఆలోచన. చంద్రబాబు నాయుడు గారు ఈ ప్రాజెక్టు నేనే టేకప్ చేస్తాను అని అడగటం కోసం, చివరకి మన రాష్ట్రం విడిపోయేటప్పుడు ఇచ్చిన ప్రధానమైన హామీ ప్రత్యేక హోదా. ప్రత్యేకహోదా కూడా నాకు అవసరం లేదు. ఒక ప్యాకేజీ ఇవ్వండి, పోలవరాన్ని నేను నిర్మాణం చేస్తాను, నాకు అప్పజెప్పండి అని చంద్రబాబునాయుడు గారు అడిగారు. మనకు ప్రత్యేక హోదా వచ్చి ఉంటే కొన్ని వందల వేల ప్రాజెక్టులు, ఇండస్ట్రీస్ వచ్చేవి. తద్వారా చాలా మంది యువతకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండేది. అటువంటి ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టి చంద్రబాబునాయుడు గారు పోలవరం ప్రాజెక్టుని ఏదో ఒకరకంగా తీసుకొచ్చుకోవాలనే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ ప్యాకేజీకి సంబంధించి చంద్రబాబు నాయుడు గారు సంతకం పెట్టిన సమయంలో మార్చి, 15వ తేదీ 2017లో Press Information Bureau ఒక నోట్ కూడా రిలీజ్ చేసింది. 2014 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఇరిగేషన్ కాంపొనెంట్‌గా మిగిలిపోయిన కంపెనీలకు మాత్రమే వంద శాతం కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తుంది

తప్పితే R & R కి ఇచ్చే పరిస్థితి లేదు. తాగునీటికి ఏదైతే కవర్ అవుతుందో వాటికి కూడా ఇస్తామనే స్పష్టత లేదు. ఇంకా చూస్తే ఇవ్వము అని చెప్పిన పరిస్థితి. చంద్రబాబునాయుడు గారు ఆ రోజు కేంద్రంలో బీజేపీతో కలిసి అధికారంలో భాగస్వామిగా ఉన్నారు. కేంద్రంలో చంద్రబాబు నాయుడు తాలూకు ఇద్దరు పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. ఎందుకు ఆ రోజే కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయలేదు. ఒక ప్రాజెక్టుని నిర్మాణం చేసేటప్పుడు ఆ ప్రాజెక్టుని వారు యాక్టులో పెట్టినప్పుడు ఆ ప్రాజెక్టుకి అయ్యే ఖర్చంతా వారే భరిస్తామని అన్నప్పుడు ఆ ప్రాజెక్టు కేవలం సివిల్ స్ట్రక్చర్స్ మాత్రమే కాకుండా R & R కావచ్చు, లేదా అందులో ఏవైతే కాంపొనెంట్స్ మిగిలి ఉంటాయో ఆ మొత్తం ప్రాజెక్టుకి అయ్యే ఖర్చుని వారే భరించాలి కదా? ఇప్పుడు ఎందుకు కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే ఇస్తామని అంటున్నారనే మాటను అడగలేదు. ఎందుకంటే అడిగితే మరలా ప్రాజెక్టుని రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే పరిస్థితి లేకుండా వారే టేకప్ చేస్తారని అంటారేమో అన్న ఆలోచనతో ఆరోజు చంద్రబాబు నాయుడుగారు కనీసం ఆ మాట అడిగే కార్యక్రమం కూడా చేయలేదు. మే నెల 8వ తేదీ, 2017వ సంవత్సరం రాష్ట్ర నీటి వనరుల ముఖ్య కార్యదర్శికి, కేంద్ర జలవనరుల శాఖ నుంచి ఒక లేఖ రాశారు. సెప్టెంబర్, 30, 2016 కేంద్ర ఆర్థిక శాఖ నిర్ణయం ప్రకారం పాత ధరల ప్రకారం మాత్రమే ఇస్తారని లేటెస్ట్ ఎస్ఎస్ఆర్‌లో ఏదైతే ఉంటాయో ఆ మేరకు పెంచిన వ్యయాన్ని తన వనరుల నుంచి రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్న దానిని కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఎందుకు చంద్రబాబు నాయుడు గారు ఆ రోజు వీటన్నింటి మీద ప్రశ్నించ లేదు. కనీసం నోరు కూడా మెదిపి అడిగే పరిస్థితి లేదంటే మన దురదృష్టమో, ఏమో కానీ ఒక్క ఎంఎల్సీ స్థానం కోసం తెలంగాణాలో జరిగిన ఎంఎల్సీ ఎన్నికల్లో ఓటుకి నోటు కేసులో ఆడియో, వీడియో టేపులతో అడ్డంగా చంద్రబాబునాయుడు గారు దొరికిపోయారు. ఏదో రకంగా ఆ కేసుల నుంచి బయటకు రావాలి, దానికోసం రాష్ట్రం ఏమైపోయినా పరవాలేదు, ప్రజలు ఏమైపోయినా పరవాలేదు. ఆయన మటుకు సేఫ్‌గా బయటకు రావాలన్న ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం దగ్గరకి, ప్రధాన మంత్రి గారి కాళ్లు పట్టుకున్నంత పని చేసి ప్రాజెక్టుని పూర్తిగా గాలికి వదిలేసిన పరిస్థితి ఉంది. స్వయంగా మన ప్రధానమంత్రి గారే మన రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో పోలవరం అనేది చంద్రబాబు నాయుడు గారికి ఒక ATM మాదిరిగా తయారైంది అన్నారు.

**మ.2.30**

ఎప్పుడు ఆయనకు డబ్బు కావల్సివస్తే అప్పుడు పోలవరం ప్రాజెక్టు పనులు నిర్వహించే కాంట్రాక్టర్ల దగ్గర్నుంచి డబ్బు తీసుకునే కార్యక్రమం చేస్తున్నాడనే మాటలు స్వయాన ప్రధాన మంత్రి గారే మాట్లాడినప్పటికీ ఏ రోజు చంద్రబాబు నాయుడు గారు కానీ, లేకపోతే ఆయనకు డబ్బా కొట్టే వాళ్లు

దాని మీద కనీసం చర్చ  కూడా పెట్టిన పరిస్థితి లేదు. ప్రాజెక్టు పేరు చెప్పి డబ్బు తీసుకున్న పరిస్థితి లేదని వారెవ్వరూ మాట్లాడిన పరిస్థితి లేదు.  చంద్రబాబు నాయుడుగారికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణమనేది కామధేనువుగా, డబ్బు సంపాదించుకోవాలనేందుకు ఉపయోగపడింది తప్ప పొరపాటున కూడా ఏదో రకంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయాలి, తద్వారా రాష్ట్ర రైతాంగానికి సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన మాత్రం  వారు చేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో లేదు.  కంగారుతో లేదా రికార్డుల కోసం అడ్వర్‌టైజ్‌మెంట్లు, పబ్లిసిటీ ఇచ్చే  చంద్రబాబు నాయుడుగారి వైనాన్ని మనమంతా గత ప్రభుత్వంలో చూశాం. ఉదాహరణకు గోదావరి పుష్కరాల్లో ప్రొడ్యూసర్స్, డైరెక్టర్లు, కెమెరామెన్లు, ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకువచ్చి చంద్రబాబు నాయుడు గారు నదిలో స్నానం చేసేటప్పుడు షూటింగ్ చేయించి ఆయన అందాన్ని ప్రజలకు చూపించాలని చేసిన ప్రయత్నంలో దాదాపు 27మంది సామాన్యులు ప్రాణాలు పోగొట్టుకున్న పరిస్థితిని మనం చూశాం. చంద్రబాబు నాయుడుగారు రికార్డులు సాధించాలనే ఆలోచనతో ముందు  చేయవలసిన పనులు వెనుక, వెనుక చేయవలసిన పనులు ముందు చేస్తూ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా ప్రశ్నార్థకమైన పరిస్థితిలోకి తీసుకువెళ్లారు.

వాస్తవానికి ఎర్త్‌ఫిల్ రాక్‌డ్యామ్ కన్‌స్ట్రక్ట్  చేయాలంటే, ముందుగా అప్పర్ కాఫర్‌డ్యామ్, లోయర్ కాఫర్‌డ్యామ్ రెండింటి నిర్మాణం పూర్తి చేసి అందులో ఉన్న నీటిని పూర్తిగా బయటకు తోడి అక్కడ నిర్మాణానికి అవసరమైన పరిస్థితులను సృష్టించుకుని పనులు చేయవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వం వాటిపై దృష్టి సారించకుండా చివరకు కాఫర్ డ్యామ్‌ల నిర్మాణాన్ని అరకొరగా చేసి పనులు పూర్తి చేయకుండా మధ్యలో గ్యాప్స్ విడిచిపెట్టారు. తద్వారా ఎర్త్‌ఫిల్ రాక్‌డ్యామ్, కాఫర్‌డ్యామ్ కన్‌స్ట్రక్షన్ పనులు మొదలుపెట్టారు. అందువల్ల పూర్తిగా నిర్మాణాలు చేసేందుకు వాతావరణం అనుకూలించక పోవడం వల్ల పూర్వం దాదాపు రూ.400కోట్లు ఖర్చు చేసి  కొన్ని నిర్మాణాలు చేసినప్పటికీ వరదల కారణంగా పూర్తిగా డ్యామేజ్ అయిన పరిస్థితులున్నాయి. కేవలం చంద్రబాబు నాయుడుగారి అనాలోచిత పనుల వల్ల పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అటువంటి ప్రాజెక్టు నిర్మాణాన్ని  ఏదో రకంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఉన్నారు.

తండ్రి రాజశేఖరరెడ్డి గారి హయాంలో జలయజ్ఞం క్రింద ప్రారంభించిన ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు నీరు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు పనిచేస్తున్నారు. ఆ సంకల్ప బలంతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని  కూడా కచ్చితంగా త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. అయితే కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు  కావడంతో ఏ పని చేపట్టాలన్నా కేంద్ర జలశక్తి

మంత్రిత్వ శాఖ, కేంద్ర జల సంఘం, సీ.డబ్ల్యూ.సీ., పోలవరం ప్రాజెక్ట్ అథారిటి, డ్యామ్ డిజైనింగ్ రెవ్యూ కమిటీ వంటివన్నీ అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టు నిర్మాణ పనులు ముందుకు తీసుకువెళ్లాలన్నా తప్పనిసరిగా క్లియరెన్స్‌లు పొందవలసి ఉంటుంది. అనుమతులు పొందే విషయంలో ప్రాజెక్టు నిర్మాణం జాప్యం కావచ్చు. కానీ చంద్రబాబు నాయుడుగారి హయాంలో జరిగిన తప్పిదాల మూలంగానే జాప్యం జరుగుతోంది. తప్పిదాలను రెక్టిఫై చేస్తూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ప్రభుత్వం ముందుకు పోతోంది. కచ్చితంగా మన ప్రభుత్వంలోనే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతుంది. జగన్మోహన్ రెడ్డిగారి చేతుల మీదుగానే పోలవరం ప్రాజెక్టు ప్రారంభోత్సవం కూడా జరుగుతుందనే మాటను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇరిగేషన్ శాఖామాత్యులు అంబటి రాంబాబు గారు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పోలవరం ప్రాజెక్టును frequent visits చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు స్వయాన రాజశేఖరరెడ్డి గారికి వారసులు. కానీ రాజశేఖరరెడ్డి గారి కడుపున పుట్టక పోయినా ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసే వాళ్లు చాలా మంది ఉన్నారు. అంబటి రాంబాబు గారు కూడా రాజశేఖరరెడ్డి గారితో విద్యార్థి దశ నుండి కూడా రాజకీయాల్లో సుదీర్ఘకాలం ఉన్నారు కాబట్టి ఆయన ఆశయాలను పూర్తిగా రాజకీయాల్లో ఇనుమడింప చేసుకుని ముందుకు వెళుతున్నారు. మంత్రి గారు పోలవరం ప్రాజెక్టును చాలా పర్యాయాలు సందర్శిస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో మంత్రి గారు అధికారులతో, ఇంజనీర్లతో సమీక్షలు జరుపుతున్నారు. ప్రాజెక్టుల గురించి ఒక మాట ఈ సందర్భంగా చెప్పుకోవాలి.

ఒక రిటైర్డ్ ఇంజనీర్-ఇన్-చీఫ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సందర్భంలో ఒక మాట చాలా స్పష్టంగా చెప్పారు. మా నియోజకవర్గంలోని రామవరప్పాడు ఆవ అని ఒక ప్రాంతం ఉంది. అక్కడ ఒక చిన్న ప్రాజెక్టు నిర్మాణం స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి హయాంలో గావించబడింది. ప్రాజెక్టు నిర్మాణ వ్యయానికి సంబంధించి బహుశా రూ.10-15కోట్ల కంటే మించి ఉండదు. అటువంటి ప్రాజెక్టు నిర్మాణం కోసమే నందమూరి తారక రామారావు గారు ఆ సమయంలో తూర్పు గోదావరి జిల్లాకు పర్యటన నిమిత్తం వచ్చారు. ఆ సందర్భంగా చాలా మంది రైతులు ట్రాక్టర్లు వేసుకుని ఆయన దగ్గరకు వెళ్లడం, ఆ తరవాత మరో నాలుగైదు సార్లు ఆనాటి ముఖ్యమంత్రి గారు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడల్లా కలవడం జరిగేది. చివరకు 50శాతం రైతుల కంట్రిబ్యూషన్ మరో 50శాతం ప్రభుత్వ కంట్రిబ్యూషన్‌తో ఆ ప్రాజెక్టు నిర్మాణం చేసేట్టుగా నిర్ణయం తీసుకోవడం, ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన ఖర్చులు ఆ తరవాత ఆర్గనైజ్ చేసుకునే ప్రక్రియ అంతా ఆనాటి ప్రభుత్వం రైతుల మీదే పెట్టే విధంగా ఒక నిర్ణయం ఆనాడు జరిగింది.

అయితే దివంగతనేత డా.రాజశేఖరరెడ్డి గారి హయాంలో ఎన్నో వందల, వేల కోట్ల రూపాయల వ్యయానికి సంబంధించిన ప్రాజెక్టు అయినా సత్వరమే నిర్ణయం తీసుకునే విధంగా వారి పాలన ఉండేది. ఎవరైనా రైతు మా పొలానికి సాగునీరు కావాలి, పలానా ప్రాజెక్టు నిర్మాణానికి పలానా మొత్తం ఖర్చు అవుతుంది, చివరకు వందలు, వేల కోట్లు ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చు అవుతుందన్నా కూడా ఉదయం 11గంటలకు ఫైల్ వారి దగ్గరకు వెళ్లినా సాయంకాలం 3-4 గంటలకు ముఖ్యమంత్రి గారి కార్యాలయం నుంచి ఫైల్ క్లియర్ అయి బయటకు వచ్చేదని చాలా మంది చెప్పుకునేవాళ్లు. రాజశేఖరరెడ్డి గారి విజన్, ఆలోచన ఎప్పుడూ రైతాంగానికి మేలు చేయాలనే ఉండేది. దాదాపు 60శాతానికి పైబడి వ్యవసాయం మీద ఆధారపడిన మన రాష్ట్రం కచ్చితంగా వ్యవసాయరంగం బాగుంటేనే రైతు బాగుంటాడు, రాష్ట్రం బాగుంటుంది, మన ప్రాంతం బాగుంటుందనే నమ్మకం కలిగిన వ్యక్తిగా రాజశేఖరరెడ్డి గారు రైతులకు ఏ చిన్న అవసరం వచ్చినా వారికి అనుకూలంగా ఆనాడు వారి హయాంలో సత్వర నిర్ణయం తీసుకునేవారు. మళ్లీ ఇవాళ రాజశేఖరరెడ్డి గారి తనయులుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి వలన మాత్రమే అది సాధ్యపడుతుంది. అగ్రికల్చర్ అనే మాటలోనే కల్చర్ అనేది ఉంది. మన సంస్కృతి, సంప్రదాయం, సర్వం జీవితమంతా కచ్చితంగా అగ్రికల్చర్ అనే పదంలోనే ఉంటుంది. అటువంటి అగ్రికల్చర్ రంగానికి సంబంధించి అనేక రకాల పథకాలు, కార్యక్రమాలు చేపట్టే విషయంలో ఆనాడు రాజశేఖరరెడ్డి గారు వేసిన అడుగులకు మరో నాలుగు అడుగులు ముందుకువేసి ఇవాళ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు వ్యవసాయరంగంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. కేవలం గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడుగారి నిర్లక్ష్యం కారణంగా జాప్యమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కచ్చితంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో పూర్తి అవుతుందని ఆశిస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు దగ్గర 150 అడుగుల ఎత్తులో రాజశేఖరరెడ్డి గారి విగ్రహం ఏర్పాటు కావించాలని ప్రభుత్వం ఏదైతే ఆలోచిస్తుందో, కచ్చితంగా అందు నిమిత్తం పనులు ప్రారంభించేట్టుగా ఆలోచన చేయాలని ఈ సందర్భంగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీమతి నాగులపల్లి ధనలక్ష్మి (SMT. NAGULAPALLI DHANALAKSHMI) (రంపచోడవరం):** ధన్యవాదాలు అధ్యక్షా, ఒక మహానేత ఆశయం, మన జననేత సంకల్పం, రెండూ కలిపితే ఈ రోజు మనం చెప్పుకుంటున్న పోలవరం ప్రాజెక్టు అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే భగవంతుడు కొంత మంది వ్యక్తులను కొన్ని కొన్ని పనుల నిమిత్తం భూమి మీదకు పంపడం జరుగుతుంది. ఆ పనులన్నీ వాళ్ల చేతుల మీదే జరగాలని భగవంతుడు డిసైడ్ చేసుకుంటాడు. అటువంటి వాళ్లను మనం కారణజన్ములు అని చెప్పుకుంటాం. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు

నిర్మాణానికి సంబంధించి భగవంతుడు పంపిన కారణజన్ములు దివంగతనేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి గారు.

**మ.2.40**

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుకు గతంలో పనిచేసిన అప్పటి ముఖ్యమంత్రి ఎప్పుడో శంకుస్థాపన చేసినప్పటికీ, ఆ ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదు. కొన్ని సంవత్సరాల తర్వాత స్వర్గీయ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు తన పాదయాత్ర సందర్భంగా పోలవరం ప్రాంతానికి వెళ్లడం జరిగింది. అధికారంలోకి వస్తే కచ్చితంగా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయాలని ఆనాడే ఆయన నిర్ణయించుకున్నారు. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టుపై దృష్టి సారించడమే కాకుండా ఆ ప్రాజెక్టుకు కావలసిన అనుమతులన్నీ తీసుకుని పోలవరం ప్రాజెక్టు పనులను ప్రారంభించడం జరిగింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాత కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం సస్యశ్యామలమవుతుంది. దీనివల్ల ఇక్కడ పండించే పంట ద్వారా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా మొత్తం భారతదేశానికే భోజనం పెట్టగలిగే గొప్ప ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు అవుతుందని అనేకమంది మేధావులు చెప్పడం జరిగింది.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా విశాఖపట్నానికి త్రాగునీటికి, సాగునీటికి, పారిశ్రామిక అవసరాలకు నీరందించగలం. కృష్ణా నదికి సంబంధించిన కుడి కాలువ ద్వారా వ్యవసాయానికి సాగునీరు అందించడం కోసం పోలవరం ప్రాజెక్టు ద్వారా నీటిని అందించడానికి ప్రయత్నం జరిగింది. అంతేగాక, తక్కువ రేట్లకే 960 మెగావాట్ల జలవిద్యుత్ కూడా అందుబాటులోకి వచ్చే పరిస్థితి ఉంది. ఇటువంటి ప్రాజెక్టుకు 1981లోనే అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ టి.అంజయ్య గారు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత మన వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యేవరకూ ఎవరూ పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడిన దాఖలాలు లేవు. 2004లో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులు తీసుకుని ముంపు గ్రామాల సర్వేను కూడా ఆయన నిర్వహించడం జరిగింది. దురదృష్టవశాత్తూ 2009లో మనం వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారిని కోల్పోవడం జరిగింది. ఆయన మరణించిన తర్వాత పోలవరం ప్రాజెక్టు గురించి ఏ ఒక్కరూ మాట్లాడిన దాఖలాలు లేవు. 2014లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం గతంలో కూడా పోలవరం ప్రాజెక్టు గురించి ఎన్నడూ మాట్లాడలేదు. స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు పోలవరం ప్రాజెక్టు గురించి ప్రయత్నాలు చేసిన సమయంలో ఆయనను ఏ రకంగా అడ్డుకోవాలని చంద్రబాబు నాయుడు గారు ప్రయత్నించేవారని ఇంతకుముందే గౌరవ సభ్యులు జక్కంపూడి రాజా గారు సభలో చెప్పారు.

2014లో పోలవరం ప్రాజెక్టును కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన వెంటనే కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే నిధులు వారికి ఒక కల్పవృక్షం మాదిరి కనిపించింది. ఈ ప్రాజెక్టు పనులకోసం వచ్చే నిధులు దోచుకోవడానికి బాగుంటుందనే ఉద్దేశంతో పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని చంద్రబాబునాయుడు గారు కేంద్రంతో చెప్పడం జరిగింది. చంద్రబాబునాయుడు గారు ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల బాధ్యత తీసుకున్న తర్వాత ఏమి చేశారో, ఎలా చేశారో మనందరికీ తెలుసు.

అధ్యక్షా, మన ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చేనాటికి పోలవరం ప్రాజెక్టు పనులేవీ జరగలేదు. ఏదో రెండు గేట్లు, నాలుగు రేకులు అలా పెట్టేసి ఉండేవి. దానికి మళ్లీ సోమవారం – పోలవరం అనే పేరు పెట్టి అక్కడకు ప్రతివారం వెళ్లిపోవడం, కమిషన్లు ఎంత వచ్చాయి, ఎలా పంచుకోవాలని మీటింగులు పెట్టుకోవడం జరిగేవి. వారు రాష్ట్రాన్ని ఏదో ఉద్ధరించినట్లుగా పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి మహిళలను తీసుకువెళ్లి "జయము జయము చంద్రన్న" అని పాటలు పాడించుకోవడం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు అంటే కేవలం 48 గేట్లు, స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ మాత్రమే కాదు. అక్కడున్న ముంపు ప్రాంతాలైన 8 గిరిజన మండలాలకు చెందిన గిరిజన రైతుల త్యాగఫలం అని చెప్పవచ్చు. మన రాష్ట్ర ప్రయోజనాల కోసం వారు ఎప్పటినుంచో అక్కడ నివసిస్తోన్న వారి గ్రామాలు, తీపి గుర్తులు, జ్ఞాపకాలన్నీ వదిలేసి కట్టుబట్టలతో బయటకు వెళ్లిపోతున్న వారి త్యాగానికి గుర్తు పోలవరం ప్రాజెక్టు అని కూడా చెప్పవచ్చు. ఆ 8 గిరిజన మండలాల్లో 373 గ్రామాలపై పోలవరం ప్రాజెక్టు ప్రభావం పడుతోంది. సుమారు 1,06,006 కుటుంబాలకు పునరావాసం కల్పించవలసి ఉంది. అంతేగాక, పోలవరం ప్రాజెక్టు వల్ల సుమారు 1,67,000 ఎకరాల భూమి ముంపుకు గురవుతోంది. దీనిలో ఎక్కువ శాతం గిరిజన రైతులు, గిరిజన కుటుంబాలు, గిరిజన గ్రామాలు ఉన్నాయి. 2014లో పోలవరం ప్రాజెక్టుకు జాతీయహోదా కల్పించిన తర్వాత చంద్రబాబునాయుడు గారు, వారి బృందం అక్కడ ఏదో ఒక రకంగా దోచుకోవాలని సిద్ధపడిపోయారు. అక్కడ ఎటువంటి పనులు చేస్తే కమిషన్లు పంచుకోవడానికి వీలవుతుందనే దానిపై ఎక్కువగా దృష్టి పెట్టి వారి స్వప్రయోజనాల గురించి పాకులాడారు తప్ప పోలవరం ప్రాజెక్టు వల్ల కనీసం ఇంతమంది గిరిజన రైతులు ఇక్కడ ఉన్నారు, వీరందరికీ పునరావాసం కల్పించి ఒక దారి చూపించి ఆదుకోవాలనే కనీస ఆలోచన ఏమాత్రం లేకుండా అనాలోచితంగా గతంలో వారు ఏవిధంగా పనిచేశారో మనమంతా చూశాము. గత ప్రభుత్వం స్పిల్‌వే పనులు పూర్తిచేయకుండా కాఫర్ డ్యామ్‌ను నిర్మించడం వల్ల ఎన్నికలకు ఒక సంవత్సరం ముందు 2018లో సంభవించిన వరదల్లో కాఫర్ డ్యామ్ నిర్మాణం వల్ల పైనున్న గ్రామాలు ముంపుకు గురై ఆ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులు నరకయాతన అనుభవించారు.

అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు ఒక సమావేశాన్ని నిర్వహించిన సమయంలో ఆ ముంపు ప్రాంతాల్లో నివసిస్తోన్న రైతులంతా కలిసి వారి గోడును చెప్పుకోవడం కోసం చంద్రబాబు నాయుడు గారిని కలవడానికి ప్రయత్నిస్తే ఆ రైతులందరినీ సెక్యూరిటీ సిబ్బందితో బయటకు గెంటించారు. పోలవరం రైతుల పట్ల ఆనాడు ఆయన అంత నిర్లక్ష్యం వహించారు. చంద్రబాబు నాయుడు గారికి అమరావతి రైతులు తప్ప ఆంధ్రప్రదేశ్‌లో వేరెవరూ రైతుల్లా కనిపించడం లేదా అని నాకు అనిపించింది. సుమారు 1,67,000 ఎకరాల్లో ఉన్న పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతం భూములు నష్టపోయిన ఎస్టీ రైతులకు land to land పునరావాసం కల్పించకుండా ఆనాడు పోలవరం రైతులను గాలికి వదిలేసిన చంద్రబాబునాయుడు గారు అమరావతి రైతుల గురించి ఇంత బాధపడుతున్నారేంటని నేనైతే అనుకున్నాను. రాష్ట్రంలో ఉన్న రైతులందరిపై ప్రేమలేని చంద్రబాబు నాయుడు గారికి అమరావతి రైతులపై ఎందుకంత ప్రేమ అనేది వారికి, వారి బృందానికే తెలియాలి.

అధ్యక్షా, 2019లో ముంపు ప్రాంతాల ప్రజలంతా కేవలం ఆయన చేసిన ఈ ఒక్క పని వల్లనే టీడీపీని, చంద్రబాబు నాయుడు గారిని ఛీకొట్టి, వైఎస్సార్ పార్టీకి, జగనన్నకు జైకొట్టడం జరిగింది. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత గత నాలుగేళ్లలో సుమారు ఒకటిన్నర సంవత్సరం కరోనాలోనే గడిచిపోయింది. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత గత రెండున్నర సంవత్సరాల నుంచి పోలవరం ప్రాజెక్టు పనులు ఎంతో వేగవంతంగా పూర్తవుతున్నాయి. అంతేగాక, ముంపు ప్రాంతాల ప్రజలకు పునరావాసం కల్పించడం కూడా జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు, పునరావాసం రెండింటినీ సమానంగా బ్యాలెన్స్ చేసుకుంటూ మన ప్రభుత్వం ఏరకంగా ముందడుగు వేస్తుందో మనమంతా నేడు చూస్తున్నాము.

అధ్యక్షా, ఒక విషయాన్ని గతంలో కూడా మనం చాలాసార్లు మాట్లాడుకున్నాము. చాలామంది ఈ విషయాన్ని మన రాష్ట్రంలో చెబుతూ ఉంటారు. ఒకసారి వైఎస్సార్ అని ఆ మహానుభావుడి పేరు చెబితే వర్షం వస్తుంది. వైఎస్సార్ అంటే వాటర్, వైఎస్సార్ అంటే డ్యామ్‌లు, వైఎస్సార్ అంటే పోలవరం, పోలవరమంటే వైఎస్సార్. ఎప్పటికైనా పోలవరం ప్రజలకు న్యాయం చేయాలన్నా, పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలన్నా కేవలం మన జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే చేయగలరు. ఎందుకంటే, గత ప్రభుత్వం ముంపు ప్రాంతాల బాధితులకు కనీసం పునరావాసం కూడా కల్పించలేకపోయింది. గౌరవ జగన్మోహన్‌రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత చాలామంది పోలవరం బాధితులకు పునరావాస కాలనీలు నిర్మించి వారిని తరలించడం జరిగింది. వారికి కనీసం ఇళ్లస్థలాలు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదు. మన జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత వారందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చి వాటిలో గృహాలు ఏవిధంగా నిర్మించాలి అనే విషయంపై ఆ ప్రాంత ప్రజలతో గ్రామ సభలను నిర్వహించి వారందరికీ

పునరావాసం కల్పించడం జరిగింది. పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంత బాధితులకు land to land, పునరావాసం, పోలవరం ప్రాజెక్టు పనులన్నీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాతనే వేగవంతంగా జరుగుతున్నాయి. అయితే, కరోనా మహమ్మారి కారణంగా మనం అనుకున్న సమయానికి ముంపు ప్రాంత బాధితులను బయటకు తీసుకురాలేకపోయాము. మన ప్రభుత్వం రానున్న రోజుల్లో కచ్చితంగా మిగిలిన పనులన్నీ కూడా పూర్తిచేయడం జరుగుతుంది.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపుకు గురయ్యే 8 మండలాల్లో 5 మండలాలు మా నియోజకవర్గంలోనే ఉన్నాయి. జగనన్నతో చెప్పి మమ్మల్ని ఈ ముంపు ప్రాంతం నుంచి బయటకు తీసుకెళ్లండని ఆ గ్రామాలకు వెళ్లినపుడు ఆ ప్రాంత ప్రజలు మమ్మల్ని కేవలం పునరావాసం కోసం మాత్రమే అడుగుతారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. 2022లో కురిసిన భారీవర్షాల వల్ల పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి భారీగా వరదనీరు వచ్చి చేరింది.

**మ.2.50**

వీలైనంత త్వరలో పునరావాసం కల్పించాల్సిందిగా కోరుతున్నాను. కేవలం కాసుల కోసమే కక్కుర్తిపడిన తెలుగుదేశం ప్రభ్వుతం ఏ రోజూ ప్రజలకు న్యాయం చేయలేదు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు కచ్చితంగా న్యాయం చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైఎస్ఆర్ ప్రభుత్వమే. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు న్యాయంచేసే నాయకుడు ఎవరన్నా ఉన్నారంటే వారు కేవలం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు మాత్రమేనని మీద్వారా తెలియజేసుకుంటున్నాను. అన్న మాట ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి వేలాది ఎకరాలు సాగులోకి తీసుకువచ్చి దేశానికి రైతు వెన్నెముక అన్న మాటను నిజం చేస్తూ జగన్మోహన్‌రెడ్డి గారు కచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తారు. అది చూసి కొంత మంది కళ్లు కుట్టి ఏడ్చే రోజు రావాలి. ఆ రోజు వరకు వాళ్లంతా సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మేమంతా ప్రతిరోజూ దేవునికి దండం పెట్టుకుంటున్నాము. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు పోలవరం ప్రాజెక్ట్‌ను కచ్చితంగా పూర్తి చేస్తారు. కొన్ని వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. రైతే రాజు అనే నినాదాన్ని మన రాష్ట్రంలో వినపడేలా చేస్తారని మేమంతా నమ్ముతున్నాము. ఆ రోజు దగ్గరలోనే ఉందని తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

**శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU) MINISTER FOR IRRIGATION (WATER RESOURCES)** : అధ్యక్షా, పోలవరం ప్రాజెక్ట్‌పై స్వల్ప వ్యవధి చర్చకు అవకాశం కల్పించిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పోలవరం అనే మాట తెలుగు రాష్ట్రాల్లో,

భారతదేశంలో అనేక సందర్భాల్లో వినిపిస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే రాష్ట్రంలో సాగుబడికి సంబంధించి వ్యవసాయంలో అనేక లాభాలు సమకూరుతాయనే ఉద్దేశంతోనే ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఇవి చెప్పే ముందు కొంత వెనుకకువెళ్లి రెండు మాటలు చెప్పవలసి ఉంది. భారతదేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం మన ఆంధ్రప్రదేశ్ మద్రాసు రాష్ట్రంలో కలిసి ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్ట్ గురించి తొలి ఆలోచన చేశారు. అప్పటి చీఫ్ ఇంజనీర్ వెంకటకృష్ణ అయ్యర్ గారు శ్రీరామ పాద సాగర్ ప్రాజెక్ట్ అనే పేరుతో తొలి ఆలోచన చేశారు. అంటే ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా నిలిచిన నీరు వెనుకకు వెళ్లి భద్రాచలంలోని శ్రీరాముని పాదాలను తాకుతుందనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్ట్ పేరు శ్రీరామ పాద సాగర్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టారు. ఆ తరవాత అనేక అభ్యంతరాలు, ఆలోచనలు చేసిన తరవాత ఈ ప్రాజెక్ట్‌ను కొద్దిగా మార్పులుచేసి పోలవరం ప్రాజెక్ట్‌గా నామకరణ చేశారు. 194.06 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌గా ఏర్పాటు చేసి కుడి, ఎడమ కాలువల నుండి సాగునీరు అందించాలనే తలంపుతో 1980 సంవత్సరంలో ఈ ప్రాజెక్ట్ ప్లాన్ చేశారు.

అనంతరం దీనిపై ఇన్వెస్టిగేషన్ జరగలేదు, ఆలోచనలకే పరిమితం చేశారు. అంజయ్య గారు ముఖ్యమంత్రి అయిన తరవాత ఈ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అయితే చేశారు కానీ ఎటువంటి నిధులు కేటాయించలేదు, పనులు చేపట్టలేదు. కేవలం శిలాఫలకానికే పరిమితమయ్యారు. ఎందుకీ విషయాన్ని చెబుతున్నానంటే ఈ పోలవరం ప్రాజెక్ట్‌పై అనేక మంది ఆలోచన చేశారు. ఈ ప్రాజెక్ట్ చాలా ప్రయోజనకరమైనదని భావించారు. ప్రాజెక్ట్ పనులు చెయ్యాలనే భావనకు వచ్చారు కాని ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. పోలవరం కావాలి, పోలవరం నిర్మాణం జరగాలి మనకున్న సాగు నీటి అవసరాలు తీరాలన్న ఆలోచన చేయలేదు.

అధ్యక్షా, ఇక్కడొక విషయాన్ని చెప్పాలి, గోదావరికి గత సంవత్సరం విపరీతంగా వరదలు వచ్చినప్పుడు సుమారు 6,000 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిపోయాయి. గత మూడు సంవత్సరాల సరాసరి 3,000 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిపోయాయి. అంటే ఎంత మంచి నీరు సముద్రం పాలవుతోంది, ఈ నీటినంతటినీ ఒడిసి పట్టి మన భూభాగంమీద ప్రవహింప చేస్తే ఎంత ప్రయోజనం కలుగుతుందనే ఆలోచన చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి ఆనందం కలుగుతుంది. చాలా సందర్భాల్లో రాయలసీమ ప్రాంతం కరవు, కాటకాలతో ఇబ్బందులు పడుతోంది. ఈ పోలవరం ప్రాజెక్ట్ నిర్మించుకుని ప్రాజెక్ట్‌లో నీరు నింపుకున్న తరవాత, శ్రీశైలం నుండి రాయలసీమకు నీరు ఇవ్వగలం, రాయలసీమ ప్రాంతానికి కూడా పోలవరం జలాలను అందించగలమనే ఆలోచన చేసిన మహానుభావులు చాలా మంది ఉన్నారు. కానీ ఎవరూ ముందుకు తీసుకుపోలేక పోయారు. దివంగత

నేత డా. వైఎస్.రాజశేఖరరెడ్డి గారు ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్రకు వెళ్లిన తరవాత, 2004లో అధికారంలోకి వచ్చిన తరవాత రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్ట్‌ల మీద ఆయన దృష్టి సారించారు. సముద్రంలో కలిసిపోతున్న ప్రతి నీటి బిందువును ఒడిసి పట్టి రైతుకు సాగునీరందించి, రైతుకు మేలు చేయాలి, నీరు లేకుండా పంటలు ఎండి పోకూడదని భావించి రాజశేఖరరెడ్డి గారు జలయజ్ఞాన్ని ప్రారంభించారు. నాకు బాగా గుర్తుంది పులిచింతల ప్రాజెక్ట్ విషయంలో కూడా అనేక మంది పలు సందర్భాల్లో భూమి పూజలకే పరిమితం అయ్యారు కానీ ఎవరూ పూర్తి చేయలేదు. డా. వైఎస్. రాజశేఖరరెడ్డిగారు వచ్చారు, పులిచింతల ప్రాజెక్ట్ శంకుస్థాపన చేశారు. శరవేగంగా పనులు సాగాయి, దురదృష్టవశాత్తు ఆ ప్రాజెక్ట్ ప్రారంభించే సమయానికి వారు లేరు. అదొక గాథ, బాధపడే అంశం. అలా నేనెందుకు చెబుతున్నానంటే రాజశేఖరరెడ్డి గారి తలంపు, సంకల్పం, ఆ సంకల్పంతోనే రాజశేఖరరెడ్డి గారు 2004లో అధికారంలోకి వచ్చిన తరవాత శంకుస్థాపన చేయడమే కాదు, శంకుస్థాపన చేయడంతోపాటు అనేక అనుమతులు తీసుకువచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని రకాల అనుమతులు తీసుకువచ్చింది అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారే. నిజంగా చెప్పాలంటే అధ్యక్షా, ఈ ప్రాజెక్ట్ నిర్మాణం అనేక చిక్కు సమస్యలతో ముడిపడి ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి అనేక రకాల అనుమతులు పొందాల్సి ఉంది. పొరుగు రాష్ట్రాలకు ఇష్టం లేని పరిస్థితి, వివాదాలున్నాయి. మన పక్కనే ఉన్న తెలుగు రాష్ట్రమైన తెలంగాణకు కూడా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి కావాలన్న కోరిక లేదు. కానీ రాజశేఖరరెడ్డి గారు వీటన్నింటినీ పక్కన పెట్టి ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి త్వరితగతిన అనుమతులు తీసుకువచ్చారు. ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే ఇదొక సాహసం. అది ఒక్క రాజశేఖరరెడ్డి గారు కాబట్టే ఆ సాహసాన్ని చేసి అనుమతులు తీసుకువచ్చి కాగితాలకే పరిమితమై, బూజు పట్టిన ప్రాజెక్ట్‌ను భూమార్గం పట్టించిన వ్యక్తి డా.వైఎస్. రాజశేఖరరెడ్డి గారు అని ఈ సందర్భంగా సగర్వంగా చెబుతున్నాను. ఈ మాట ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే పోలవరం ప్రాజెక్ట్‌కు, రాజశేఖరరెడ్డి గారికి ఉన్న సంబంధం. అంతకు ముందు పనిచేసిన అనేక మంది ముఖ్యమంత్రులు పట్టించుకోలేదు. అందుకనే రాజశేఖరరెడ్డి గారిపై ఒక మాట చెప్పాలని ఉంది. నీటి బొట్టులో అనేక అణువులు ఉంటాయి, అణువుల్లో పరమాణువుల్లో హైడ్రోజన్ ఆక్సిజన్ (హెచ్-టుఒ) ఉంటుంది. పోలవరం ప్రాజెక్ట్ పూర్తయితే, ప్రాజెక్ట్ నుంచి రైతుల భూముల్లోకి ప్రవహించే ప్రతి నీటిబొట్టు పరమాణువు లోనూ వైఎస్ఆర్ అని ఉంటుందని సగర్వంగా చెప్పగలను. అలాంటి గొప్ప ఆలోచన చేసిన ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖరరెడ్డి గారు. ఒక విషయాన్ని కూడా చెప్పాలి.

**మ.3.00**

ప్రస్తుతం ప్రతిపక్ష సభ్యులు సభలో లేరు. అనేక సందర్భాల్లో మాట్లాడుతున్నారు. చంద్రబాబునాయుడుగారు అయితే మొన్న ఎప్పుడో ధర్నాకు వెళ్లి గోదావరి గట్టు దగ్గరున్న ఒక గ్రామంలో సమావేశం పెట్టి సాయంత్రం బహుశా ఆరు నుంచి ఏడు గంటల మధ్యలో సమావేశమంతా అయిపోయిన తరవాత, " వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరవాత పోలవరాన్ని సర్వనాశనం చేసేసింది, నేను అద్భుతంగా చేశాను, నేను పోలవరాన్ని చూడాలి, అనుమతి ఇవ్వండీ" అన్నారు. అధ్యక్షా, మీద్వారా సభను, సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని అడుగుతున్నాను. సాయంత్రం ఏడు, ఏడున్నరకు వెళ్లి పోలవరం ప్రాజెక్టును ఏమి చూస్తారు, నాకు అర్థం కాలేదు. అంటే ఒక ఎత్తుగడ, ఒక ప్రచారం. ఒక ప్రచారం కోసం పోలవరాన్ని ఉపయోగించుకున్న వ్యక్తి నారా చంద్రబాబునాయుడుగారని ఈ సభకు తెలియజేస్తున్నాను.

చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చే సమయానికి అనేక మార్పులు జరిగాయి. పోలవరానికి రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు పెట్టాలనే ఉద్దేశంతో, అవసరమైతే లోన్స్ తీసుకొని అయినా పూర్తిచేయాలనే ఉద్దేశంతో రాజశేఖరరెడ్డిగారు ప్రారంభిస్తే, మనందరికీ తెలుసు. రాష్ట్రం కొన్ని పరిస్థితుల్లో విడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విడిపోయినప్పుడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలను మనం ఏమీ అడగలేదు. ఆ రోజున అందరం కూడా మనకు సమైక్య రాష్ట్రమే కావాలన్నాం తప్ప మాకు పలానాది ఇవ్వండి, ప్రత్యేక హోదా ఇవ్వండీ లేదా మరొకటి ఇవ్వండీ అని అడిగే అవకాశమే మనం వారికి ఇవ్వలేదు. మనది ఒక సమైక్య రాష్ట్రంగా పెట్టండీ అనంటే అప్పుడు కేంద్రప్రభుత్వం ఆలోచన చేసి మనకు రెండు, మూడు వరాలు ఇచ్చినట్టుగా విభజన చట్టంలో పెట్టారు. దానిలో ప్రత్యేక హోదా అన్నారు, హైదరాబాదు పోతుంది కాబట్టి మనకు ఆదాయ లోటును భర్తీ చేస్తామన్నారు, హైదరాబాదు పోతుంది కాబట్టి పోలవరం ప్రాజెక్టును వారే పూర్తిచేస్తామన్నారు. అవన్నీ అడక్కుండానే చెప్పారు. అంటే, రాష్ట్ర విభజనకు ముందు వరకూ పోలవరం రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రాజెక్టు అయితే, విభజన చట్టంలోని 90వ సెక్షన్ ప్రకారం మిమ్మల్ని విభజిస్తున్నాము కాబట్టి పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తున్నాం అన్నారు. పోలవరానికి కావలసిన ప్రతి పైసాను కేంద్రప్రభుత్వమే భరిస్తుంది, పోలవరానికి ఇంకేమైనా అనుమతులు అరకొరగా మిగిలి ఉంటే అవి కూడా తీసుకొచ్చే బాధ్యత మాదే అని కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చెప్పింది. అప్పటిదాకా తెలంగాణ కూడా అభ్యంతరం పెట్టేది. ఇక నుంచి తెలంగాణకు ఆ హక్కు లేదనే మాటలు మాట్లాడారు. మనం అవేమీ కోరలేదు. అంటే మనల్ని నెట్టేస్తూ నెట్టేస్తూ ఇదిగో ఈ మంచి పనులు మీకు చేశాము అని చెప్పడం కోసం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. రాష్ట్రం విడిపోయిన

తరవాత అదేదో సామెత చెబుతారు కదా! పెళ్లికి వచ్చిందే చాలు అన్నట్టుగా. సరే, విడిపోయాం, సరే పోలవరం అన్నారు, పోలవరం జాతీయ ప్రాజెక్టు అన్నారు, ప్రతి పైసా వాళ్లే ఖర్చు పెడతారు, రాష్ట్రం నుంచి మనం పైసా కూడా ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. శుభ్రంగా వాళ్లే పూర్తి చేస్తారులే అని అనుకున్నాము. కానీ, ఆనాడు తెలుగుదేశం పార్టీ, అదే విధంగా భారతీయ జనతా పార్టీ రెండూ కలిసి పోటీ చేశాయి. వారు అధికారంలోకి వచ్చారు. ఇక్కడ నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యారు. అక్కడ భారతీయ జనతా పార్టీ నుంచి ప్రధానమంత్రి అయ్యారు. ఏమి జరిగింది? జాతీయ ప్రాజెక్టు అనుకున్న దానిని జాతీయ ప్రాజెక్టుగా ఉంచారా? చంద్రబాబునాయుడుగారు బేరసారాలు ఆడి వెళ్లి ఇరిగేషన్ మంత్రిగారిని కలుసుకున్నారు. అనేక సందర్భాల్లో అనేక మాటలు మాట్లాడి, పోలవరం జాతీయ ప్రాజెక్టు, డబ్బులు మీరు ఇవ్వండి మేం కడతాం అన్నారు. డబ్బులు మేము ఇవ్వడమేంటి, మీరు కట్టడమేంటి అని వాళ్లు కొన్ని కండిషన్లు పెట్టారు. చాలా విచిత్రమైన కండిషన్లకు ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు అంగీకరించారు. అది చాలా దురదృష్టకరమైన అంగీకారం అని మనవి చేస్తున్నాను. దానివల్ల తీరని నష్టం ఆంధ్రప్రదేశ్‌కు, పోలవరానికి జరిగిందని గంటాపథంగా ఈ సభ సాక్షిగా చెప్పదలుచుకున్నాను. అదేమిటో తెలుసా? ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే ఇస్తాము, పవర్ కాంపొనెంట్ ఇవ్వము అని చెప్పారు. మీరు ఇండస్ట్రీకి నీళ్లు అంటున్నారు, తాగునీరు అంటున్నారు దానికి మేము ఇవ్వము, దీని వరకు మాత్రమే ఇస్తామని చెప్పారు. సరే, ఇవ్వండీ అంతవరకు చాలు అన్నారు.

అధ్యక్షా, ఇంకొక విచిత్రమైన విషయం ఏమంటే, 2016లో ఇది జరిగితే 2013, 2014 ధరల ప్రకారం మాత్రమే ఇస్తామని చెప్పారు. 2013, 2014కు ఏ ధరలు అయితే ఉన్నాయో వాటి ప్రకారం మాత్రమే డబ్బులిస్తాము తప్ప వ్యయం పెరిగితే ఇవ్వము అని వారు చెప్పారు. దానికి కూడా చంద్రబాబునాయుడుగారు అంగీకరించారు. మీ అందరికీ తెలుసు. ఒక ఇల్లు కట్టుకోవాలన్నా ముందు ఎస్టిమేషన్ వేసుకుంటాము. ముందు లక్ష రూపాయలు అవుతుంది అనుకుంటే ఈ లోపు ఐరన్, సిమెంట్, ఇటుక రేట్లు పెరుగుతాయి. తరవాత అనుకున్నదానికంటే అంచనా మించుతుంది. కేంద్రప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి పైసా 2013, 2014ప్రకారం ఉన్న రేట్లకే ఇస్తామని అంటే అందుకు చంద్రబాబునాయుడుగారు అంగీకరించి మొత్తం ప్రాజెక్టును పూర్తిచేస్తానని మాట చెప్పారు. దీనిని వారు ఎందుకు అంగీకరించారో ఇంతవరకు నాకైతే అర్థం కావడం లేదు. అంటే, అలాంటి సందర్భంలో నాకు గుర్తొచ్చేదేమంటే, ఇందాక మిత్రులు కూడా చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారు ఒకానొక సందర్భంలో చంద్రబాబునాయుడుగారి గురించి, పోలవరం గురించి

ఏమన్నారంటే, ఈ పోలవరం అనేది చంద్రబాబునాయుడుగారికి ATM అయిపోయిందని చెప్పారంట. దానర్థం ఏమిటి? ATM అంటే ఎప్పుడు డబ్బులు కావాలంటే అప్పుడు నొక్కుకుంటే డబ్బులు వచ్చేస్తాయని. అంటే, పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు ఉపయోగపడటం కన్నా కూడా ఈ నిర్మాణాన్ని చంద్రబాబునాయుడుగారు తీసుకోవడం ద్వారా ఎప్పుడు కావాలంటే అప్పుడు కాంట్రాక్టరు దగ్గరనుంచి డబ్బులు తీసుకోవచ్చు అనే భావనతో చేశారు. ఇక్కడ ఇంకొక విషయం కూడా చెప్పాలి. ఎందుకు ఇంత లోతుగా చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నానంటే "పోలవరాన్ని సర్వ నాశనం చేసేశారు, జగన్మోహన్‌రెడ్డిగారికి, అంబటి రాంబాబుగారికి పోలవరం అంటే తెలియదు, డయాఫ్రం వాల్ అంటే తెలియదు, రాంబాబుగారికి కాఫర్‌డ్యాం అంటే తెలియదనే" వాదనలు తెలుగుదేశం వాళ్లు వినిపిస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమంటే, మొత్తం ప్రాజెక్టును గందరగోళమైన పరిస్థితిలోకి తీసుకెళ్లిన ఒప్పందాలు ఆ రోజున చంద్రబాబునాయుడుగారు చేసుకున్నారు.

ఇక్కడ మూడు ప్రశ్నలు. ఒకటి, కేంద్రప్రభుత్వమే నిర్వహించాల్సిన ప్రాజెక్టు నిర్మాణాన్ని తెలుగుదేశం హయాంలో రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోడానికి ఎందుకు అంగీకరించింది? దీనికి సమాధానం రాలేదు. ఇంకొక చాలా పెద్ద విచిత్రమైన తప్పిదం. కామన్‌సెన్స్‌తో ఆలోచించినా కూడా జరగని తప్పిదం. చంద్రబాబునాయుడుగారి హయాంలో పోలవరాన్ని 72శాతం ఆయనే పూర్తిచేశారని చాలా సందర్భాల్లో చెప్పారు. మిగతా 28శాతం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పూర్తిచేయలేకపోతున్నారనే మాట అనేక సందర్భాల్లో చంద్రబాబునాయుడుగారు చెబుతున్నారు, ఎక్కడ దొరికితే అక్కడ ఊదరగొడుతున్నారు. ఆయన 72శాతం పూర్తిచేశారని చెబుతున్నారు. ఎస్, ఎవరెంత శాతం పూర్తిచేశారనేది ఆయన చెబితే, నేను చెబితే కాదు కదా! లెక్కలుంటాయి కదా! ఆ లెక్కలు మీద్వారా, అఫ్‌కోర్స్ చంద్రబాబునాయుడుగారు రాకపోవచ్చు, వారి పార్టీ పెద్దలెవరైనా రాకపోవచ్చు. మానిప్యులేషన్ చేసి అంకెలు చెప్పడంలో చంద్రబాబునాయుడుగారిని మించిన మనిషి ఎవరూ లేరని చెప్పడానికి మరో ఉదాహరణగా మీద్వారా సభకు, సభ ద్వారా ప్రజలకు ఈ సందర్భంగా చెప్పదలుచుకున్నాను. అదేమిటంటే, On record I am saying. ఆయన కాలంలో పూర్తిచేసింది 72శాతం కాదు. వారి లెక్కల ప్రకారమే 60.4శాతం పూర్తి చేశారు. ఇది కూడా స్టాండర్డ్ కాదని మనవి చేస్తున్నాను. 2014-19వరకు హెడ్‌వర్క్స్ ఎస్టిమేషన్ రూ.5,943.91కోట్లు.

**మ.3.10**

దాని ప్రకారం వారి హయాంలో రూ.3,591.86కోట్లు ఖర్చు పెట్టారు. ఆ ఖర్చు ప్రకారం 60.4 శాతం వారు పూర్తి చేసినట్లవుతుంది. ఇక్కడ ఖర్చు రూ.5,943.91కోట్లు పెరుగుతుంది. ఎందుకు పెరుగుతుందనేది మనం ఆలోచించాలి. ముందు ఒక ఎస్టిమేషన్ వేస్తారు. తరవాత Dam Designs Review Panel (DDRP) వాళ్లు కొన్ని డిజైన్లు మారుస్తారు. కొన్నిచోట్ల అదనపు కట్టడాలు కట్టవలసిన అవసరం ఉంటుందని ఇన్వెస్టిగేషన్‌లో తేలుస్తారు. తరవాత ఎస్టిమేషన్లు మార్చి ఎక్కువ ఖర్చు పెట్టవలసి వస్తోంది. ఈ రోజు ఉన్న అంచనాల ప్రకారం దీనిని కొన్ని మార్పులు చెయ్యడం వల్ల రూ.7,422.68కోట్లకు పెరిగింది. ప్రస్తుతానికి మొత్తం హెడ్‌వర్క్స్‌లో ఖర్చుపెట్టవలసిన అవసరం ఉంది. ఇది ఇంకా పెరిగినా ఆశ్చర్యపడక్కర్లేదు. అలా పెరిగింది కూడా. డయాఫ్రమ్ వాల్ రిపోర్ట్ వచ్చిన తరవాత మళ్లీ రూ.2000కోట్లు అదనంగా హెడ్‌వర్క్స్‌లో ఖర్చు పెట్టవలసిన అవసరం వచ్చింది. ఈ లెక్కన చూసుకుంటే అప్పుడు ఖర్చు పెట్టిన రూ.3,591.86కోట్లు ప్రకారం చూస్తే 48.03శాతం మాత్రమే చంద్రబాబునాయుడి గారి సమయంలో ప్రాజెక్ట్ హెడ్‌వర్క్స్‌లో పూర్తయ్యింది అన్నది ఈ రోజు ఉన్న అంచనా. అంచనాలు మారిన తరవాత ఈ శాతం ఇంకా తగ్గే అవకాశం ఉంది. దీనిని పట్టుకుని ఆయన 72శాతం నేను పూర్తి చేశాను. వైఎస్సార్ పార్టీ మిగతాది చెయ్యలేకపోతోంది. వారికి తెలియదు అనే మాటలు మాట్లాడుతూ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇంకా అనేక రకాల పుకార్లు సృష్టిస్తూ, అపోహలు కల్పిస్తున్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం పూర్తి చెయ్యరు. ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం చేస్తారు. 45.17 మీటర్ల లెవల్ వరకు చెయ్యరు అని చెబుతున్నారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి గారు గత సమావేశాలలో, అంతకుముందు సమావేశాలలో చాలా వివరంగా చెప్పారు. అయినా మరొక్కసారి చెప్పవలసిన అవసరం ఉంది. చాలా మంది నన్ను కూడా మంత్రిగారు మీరు మొత్తం ప్రాజెక్టును పూర్తి చెయ్యరట కదా. 41.15మీటర్లకే పరిమితం చేస్తారట. కేంద్రప్రభుత్వం అంతవరకే నిధులు ఇస్తుందట, మిగతాది ఇవ్వదట కదా అని అడిగారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపై చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వం. పోలవరాన్ని పూర్తి చెయ్యాలనే పట్టుదలతో ఉన్న ప్రభుత్వం. భగవంతుడు కూడా మమ్మల్నే ఆశీర్వదిస్తాడు. ఎందుకంటే ఇది డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి సంకల్పం. డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి కుమారుడు అయిన జగన్మోహన్ రెడ్డి గారే దీనిని సాకారం చేస్తారు. ఇది దైవాజ్ఞ అని ప్రగాఢంగా విశ్వసిస్తున్న వ్యక్తిని.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మాకున్న ఆసక్తి వాళ్లకు ఎందుకుంటుంది? మా నాయకుడు ప్రారంభించారు. ఆయన కుమారుడు వచ్చి పూర్తి చేస్తే మాకున్న సంతోషం వాళ్లకు ఎందుకుంటుంది? మోదీ గారు చెప్పినట్టుగా ఏటిఎం లాగా ఉపయోగించుకోవడానికి, డబ్బులు కాజెయ్యడానికి మాత్రమే వారికి సంతోషం ఉంటుంది. నేను ఇక్కడ డబ్బులు ఎలా కాజేస్తారనే విషయం చెప్పాలి. మా ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో చెబుతూ వచ్చారు. డిపిటి(దోచుకో, పంచుకో, తినుకో) అనే పద్ధతి. వారు అధికారంలోకి వచ్చిన తరవాత నవయుగ అనే కనస్ట్రక్షన్ కంపెనీని తీసుకువచ్చారు. ఆ నవయుగ అనే కాంట్రాక్ట్ సంస్థ, పెద్ద సంస్థే. అది ఎక్కడ నుంచి వచ్చింది? సాక్షాత్తు రామోజీరావు గారు ఈనాడు పత్రికాధిపతి, అనేక వ్యాపారాలు ఉన్న వ్యక్తి. ఆ రామోజీరావు గారి అత్యంత సమీప బంధువులది నవయుగ కనస్ట్రక్షన్స్. వాళ్లకు ఇచ్చారు. అది ఎలా ఇచ్చారు? అంతకుముందు ట్రాన్స్‌ట్రాయ్ కనస్ట్రక్షన్ కంపెనీ ఉంటే వాళ్లు పనులు చెయ్యడం లేదని తీసేసి నామినేషన్ పద్ధతిలో సుమారు రూ.3000కోట్లు ఇచ్చిన ఘనుడు చంద్రబాబునాయుడు గారు. దానికి పారదర్శకత లేదు, కాంట్రాక్ట్ పిలిచింది లేదు. అంతకు ముందు ఉన్న ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ రాయపాటి సాంబశివరావుగారికి చెందినది. ఆయన తెలుగుదేశం పార్టీ ఎంపీగా ఉన్నారు. ఆయన సరిగ్గా ఇవ్వలేదో ఏమో తెలియదు గానీ ఆయనను పక్కన పెట్టి, నవయుగను పెట్టారు. నవయుగ వాళ్లకు ఇచ్చి బిల్లులు కొట్టడం, క్యాష్ తీసేసుకోవడం రామోజీరావుగారు, నవయుగ, చంద్రబాబునాయుడు గారు, వీళ్లు కాకుండా పుట్టా సుధాకర్‌గారు ఉన్నారు. ఆయన యనమల రామకృష్ణుడి గారి వియ్యంకుడు. ఆయనకు ఒక ప్యాకేజ్ ఇచ్చారు. వీళ్లిద్దరికీ డబ్బులు కొట్టడం, వాళ్ల నుంచి డబ్బులు తీసుకోవడం, దాని నుంచి ఫీడ్‌బ్యాక్‌లు తీసుకోవడం ఇదంతా మనకు తెలియకపోయినా ప్రధానమంత్రి గారికి తెలిసి ఉంటుంది. అందువల్ల ఇది చంద్రబాబునాయుడు గారికి ఏటిఎం అన్నారు. ఆయనకు డబ్బులు కావలసినప్పుడల్లా టక్‌మని బిల్లులు కొట్టడం. దానిలో నుంచి డబ్బులు తీసుకోవడం ఖర్చు పెట్టుకోవడం అనే పద్ధతిలో జరిగింది.

మన చంద్రబాబునాయుడి గారి స్కిల్ స్కామ్ గురించి నిన్న శాసనసభలో చర్చించారు. అలాంటిది ఇది ఒక స్కిల్. ఆయన బిల్లులు కొట్టడం, ఈయన డబ్బులు తీసుకోవడం. ఈ విధంగా దోచుకో, పంచుకో, తినుకో అనే పద్ధతుల్లో వాళ్లు తినే కార్యక్రమం చేశారు. దీనిని లోతుగా పరిశీలిస్తే మనందరికీ అర్థం అయ్యే అంశాలు. ఇందాక నేను చెప్పినట్టుగా 2013-14 ప్రకారం ఖర్చు పెట్టిన ప్రైస్ లెవల్ ప్రకారం ఈ ప్రాజెక్ట్‌కు రూ.20,398కోట్లు ఖర్చవుతుంది. ఇప్పుడు పోలవరం ఆగిపోయింది, పోలవరం ప్రాజెక్ట్ పని జరగడం లేదు అనే మాట మాట్లాడుతున్నారు. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. ఇప్పటికీ ఈ ప్రాజెక్ట్‌కు రూ.20,398 కోట్ల కన్నా ఎక్కువ ఖర్చు పెట్టడం జరిగింది. ఇంక వాళ్ల దగ్గర

నుంచి డబ్బులు తీసుకోవాలంటే వాళ్ల ఒప్పందం ప్రకారం డబ్బులు ఇచ్చే అవకాశం లేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత దీనిని దృష్టిలో పెట్టుకుని 2017-18రేట్ల ప్రకారం రీఎస్టిమేట్ చేస్తే రూ.55,656కోట్లు అయ్యింది. ఇంతకు ముందు అగ్రిమెంట్ ప్రకారం రూ.30,000కోట్లు నష్టం జరిగినట్లు అవుతుంది. ప్రైజ్ లెవల్‌లో రివైజ్డ్ కాస్ట్ కమిటీకి పోలవరం ప్రాజెక్టు అంచనాను పంపిస్తే వారు దానిని రూ.47,725.74కోట్లకు కుదించారు. ఆ ఎస్టిమేషన్‌ను కేబినెట్‌లో పెట్టాలి. అప్పుడు కూడా కేబినెట్‌లో పెట్టారు కాబట్టి మళ్లీ కేబినెట్‌లో పెట్టి, కేబినెట్‌లో ఆమోదం పొందిన తరవాత అప్పుడు శాంక్షన్ చేస్తారు. అప్పటి వరకు పనులు చెయ్యడం ఎలా అనే ఆలోచన చేసి చివరికి రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా ఈ రోజు రూ.2,600కోట్లు ఖర్చు పెట్టి కాంట్రాక్ట్‌లకు ఇచ్చారు. ఆ మొత్తం కూడా ఇంకా కేంద్ర ప్రభుత్వం నుండి రాలేదు. ముఖ్యమంత్రి గారు దిల్లీ ఎందుకు వెళ్లారు? ప్రధానమంత్రిగారిని కలుసుకోవడానికి ఎందుకు వెళ్లారు? స్వప్రయోజనానికి వెళ్లారా, లేకపోతే మరొకదానికి వెళ్లారా అని అంటున్నారు. కేంద్రప్రభుత్వం నుంచి రూ.2,600కోట్లు రాష్ట్ర ఖజానాకు రావలసి ఉంది, కేబినెట్‌లో ఆమోదం పొందిన డబ్బులు తరవాత ఇస్తారు. అప్పటివరకు adhocగా రూ.10,000కోట్లు ఇవ్వండి. మేం పనులు శరవేగంతో ముందుకు తీసుకువెళ్తున్నాం అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారితో మాట్లాడడానికి వెళితే దానిపై గందరగోళ పరిస్థితులు క్రియేట్ చేసి ఏదో ఒక విధంగా బురద జల్లాలి అనే ప్రయత్నం చంద్రబాబునాయుడు గారు, చంద్రబాబునాయుడు గారి పార్టీ చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా చెబుతున్నాను.

ఇక్కడ ఇంకొక కీలక విషయాన్ని కూడా మీకు చెప్పాలి. బహుశా ప్రపంచ చరిత్రలో ప్రాజెక్టులు ఎక్కడ కట్టినా కూడా ఇలాంటి తప్పిదం ఎవరూ చేసి ఉండరు అని అనుకుంటున్నాను. అదేమిటంటే ఈ పోలవరం ప్రాజెక్ట్ అనేది చాలా వైవిధ్యభరితమైన ప్రాజెక్ట్. పోలవరంలో నదీ ప్రవాహానికి ఎదురుగా స్పిల్‌వే కట్టే అవకాశం లేదు అనేది నిపుణుల అభిప్రాయం. స్పిల్‌వే నదీ ప్రవాహానికి ఎదురుగా కట్టకుండా ఎక్కడ కడతారు అంటే నదీ ప్రవాహానికి పక్కగా ఇంకొక డైవర్షన్ తీసుకుని నదీ ప్రవాహాన్ని మరలించి, ఆ మరలించే ప్రదేశంలో ఈ స్పిల్‌వేను కట్టి ఈ నదీ ప్రవాహం పోతున్న దారిలో ఎర్త్ కమ్ రాక్ ఫిల్లింగ్ డ్యామ్‌ను కట్టాలి అనేది ఇంజనీర్లు, నిపుణుల అభిప్రాయం దాని ప్రకారమే సాగుతోంది.

**మ.3.20**

అధ్యక్షా, ఇది ఎక్కడా జరగదు. ఇది అరుదైన సంఘటన. నాగార్జున సాగర్ ప్రాజెక్టు గానీ, శ్రీశైలం ప్రాజెక్ట్ గానీ, మరొక ప్రాజెక్టు గానీ నదికి అడ్డంగా స్పిల్‌వే కట్టేస్తారు. కానీ నదికి అడ్డంగా ఇక్కడ స్పిల్‌వే

కట్టకుండా ఎర్త్ కమ్ రాక్ ఫిల్లింగ్ డ్యామ్ కట్టి దానిని డైవర్షన్ చేసి స్పిల్‌వే కట్టి అక్కడి నుంచి నదిని తీసుకువచ్చి దానిలో కలుపుతారు. This is the plan of polavaram. ఇది చాలా పెక్యూలియర్ ప్లాన్. దీనిని నిపుణులు నిర్ణయించారు. దానిప్రకారమే వెళ్లవలసిన పరిస్థితి. విచిత్రమైన విషయం ఏమిటంటే ఎప్పుడైతే నదీ ప్రవాహాన్ని డైవర్ట్ చేస్తామో, ఆ క్రమంలో స్పిల్‌వే నిర్మాణం జరగాలి. స్పిల్ ఛానల్ కావాలి. అప్రోచ్ ఛానల్ కావాలి. పైలట్ ఛానల్ కావాలి. ఎప్పుడైతే నదికి అడ్డంగా ఎర్త్ కమ్ రాక్ ఫిల్లింగ్ డ్యామ్ కడతామో వెంటనే వాటర్ అంతా స్పిల్‌వే మీదుగా వెళ్లి మళ్లా సముద్రంలో కలవాలి. ఎక్కడా ప్రవాహానికి అడ్డం రాకూడదు. అలాంటి పరిస్థితి తీసుకుని వచ్చిన తరవాత మనం ఎర్త్ కమ్ రాక్ ఫిల్లింగ్ డ్యామ్ కట్టాలి. అది కట్టేటప్పుడు ముందు ఎగువ కాఫర్ డ్యామ్ కట్టాలి. తరవాత దిగువ కాఫర్ డ్యామ్ కట్టాలి. రెండు కాఫర్ డ్యామ్‌ల మధ్య ఉన్న స్పేస్‌ని వాటర్ వెళ్లకుండా వర్క్ చేసుకోవడానికి అనువుగా తయారైన తరవాత ఎర్త్ కమ్ రాక్ ఫిల్లింగ్ డ్యామ్ పనులు ప్రారంభించాలి. This is the plan. This is the protocol. ఇది సామాన్యులని అడిగినా చెబుతారు.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి కాలంలో స్పిల్‌వే సగం ఒక లెవల్‌కు చేశారు. అప్రోచ్ ఛానల్ పూర్తి కాలేదు. స్పిల్ ఛానల్ పూర్తి కాలేదు. నీటికి అడ్డంగా మనం కాఫర్ డ్యామ్ కడితే నీరంతా డైవర్ట్ అయ్యే పరిస్థితి లేదు. కొండలు అలాగే ఉన్నాయి. కాబట్టి అది పూర్తి కాకుండానే వీళ్లు దిగువ, ఎగువ కాఫర్ డ్యామ్‌ల నిర్మాణం మొదలు పెట్టారు. కొంత దూరం వెళ్లిన తరవాత ఎప్పుడైతే క్లోజ్ అవుతుందో నది పొంగి రిజర్వాయర్‌లాగా ఏర్పడి వెనుక భాగంలో ఉన్న 54 గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉందని భావించి ఆ 54 గ్రామాల ప్రతినిధులు వెళ్లి సి.డబ్ల్యూ.సికి. చెప్పారు. అయ్యా మీరు ఈ కాఫర్ డ్యామ్ క్లోజ్ చేస్తున్నారు. స్పిల్‌వే పూర్తి కాలేదు. స్పిల్ ఛానల్ పూర్తి కాలేదు. అప్రోచ్ ఛానల్ పూర్తి కాలేదు. ఈ ప్రవాహం అంతా మా మీద పడుతుంది అని చెబితే సి.డబ్ల్యూ.సీ వాళ్లు అవి మీరు చేయడానికి వీలు లేదని చెబితే ఆపేశారు. అసలు మొత్తం పెట్టకపోయినా ఫరవాలేదు. ఇంకొక విషయాన్ని ఇక్కడ చెప్పాలి. ఈ కాఫర్ డ్యామ్ పూర్తి కాకుండానే ఎర్త్ కమ్ ర్యాక్ ఫిల్లింగ్ డ్యామ్‌కి సంబంధించిన పునాదిని డయాఫ్రమ్ వాల్‌ని బావో కంపెనీ వాళ్ల చేత రూ.400 కోట్లు వెచ్చించి గ్యాప్ ఫిల్ చేశారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు పూర్తి కాలేదు. కానీ మధ్యలో కొంత గ్యాప్ వదిలి పెట్టారు. నదీ ప్రవాహం వచ్చి అటు స్పిల్‌వే గుండా వెళ్లలేక ఈ మొత్తం అడ్డంగా ఉండటం వలన ఈ గ్యాప్‌ల్లో తీవ్రంగా ప్రవహించినందున అంతకు ముందు వేసిన డయాఫ్రమ్ వాల్‌కి తీవ్రమైన నష్టాన్ని కలిగించింది. కొన్నిచోట్ల పైకి లేచిపోయింది. ఇవి కాక పెద్ద పెద్ద అగాధాలు ఏర్పడ్డాయి. -12, -20 దాకా అగాధాలు ఏర్పడ్డాయి. ఇది 2020, 2021 సంవత్సరాల్లో జరిగింది. ఈ రెండు వరదలకు తీవ్రమైన నష్టం జరిగింది. నిపుణులు నష్టాన్ని గుర్తించి పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పిపిఎ)లో చర్చించి, సెంట్రల్ వాటర్

కమిషన్ (సిడబ్ల్యూసీ)కి చెప్పి దీనికి మార్గమేమిటని అడిగితే నిపుణులను పంపించి ఎక్కడైతే scours ఏర్పడ్డాయో వాటన్నింటినీ పూడ్చాలి అన్నారు. రెండో అంశం ఏమిటంటే అసలు డయాఫ్రమ్ వాల్ భూమిలో ఉంది కదా, రూ.400 కోట్లు పెట్టి డయాఫ్రమ్ వాల్ వేశారు కదా, ఆ డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నదా లేదా దాని పరిస్థితి ఎలా ఉంది, అది పనికొస్తుందా, పనికి రాదా అనేది చర్చ జరిగి ఇలాంటి దానిని కనుక్కోవడానికి ఎవరున్నారని ప్రపంచమంతా వెతికారు. ఎక్కడ వెతికినా డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిన్న సందర్భం లేదు. దానిని పరిశీలించి సర్టిఫై చేసే అవసరం ఎప్పుడూ రాలేదు. ఇది ప్రపంచ వ్యాప్తంగా మొదటిసారి జరిగింది. కాబట్టి నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ వాళ్లకు కొంత అనుభవం ఉంది కాబట్టి వారికి ఈ పని పురమాయిస్తే వారు సక్రమంగా చేసి మనకు రిపోర్టు ఇస్తారని చెప్పారు. వారికి దీనిని అప్పజెప్పడం జరిగింది. వాళ్లు వచ్చారు. గత సంవత్సరం మొదలు పెట్టారు. కానీ గత సంవత్సరం వరదలు తొందరగా రావడం వలన మధ్యలో ఆగిపోయింది. ఈ సంవత్సరం వచ్చారు. మొత్తం పరిశీలన చేసి ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టులో ఉన్న అంశాలేమిటంటే మొత్తం డయాఫ్రమ్ వాల్ దెబ్బతినలేదు. కానీ 30 శాతం డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిన్నది. ఆ 30 శాతం దెబ్బతిన్న భాగాలకు మరలా ప్యార్లల్‌గా డయాఫ్రమ్‌వాల్ వేయాలి. వెళ్లి బాక్సింగ్ చేయాలి. కట్టడాన్ని పూర్తి చేయాలి. దీనితోబాటు ఎక్కడైతే పెద్ద పెద్ద స్కవర్స్ పడ్డాయో వాటన్నింటినీ ఒక ప్రత్యేక పద్ధతిలో వైబ్రో కంపాషన్ ద్వారా పూడ్చాలి. దానిని పూడ్చాలంటే 48 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక కావాలి. నదీ గర్భం నుంచి ఇసుక తీసుకువచ్చి ఇక్కడ వేసి వైబ్రో కంపాషన్ చేయాలి. ఇవన్నీ చాలా కాలం పడుతుంది. వాళ్ల డిజైన్స్ కూడా అప్రూవల్ దశలో ఉన్నాయి. కొంత పని కూడా ప్రారంభించడం జరిగింది.

అధ్యక్షా, నేను ప్రత్యేకంగా చెప్పదలచుకున్నది ఏమిటంటే ఈ డయాఫ్రమ్‌వాల్ రిపేర్ చేయడానికి, స్కవర్స్ పూడ్చడానికి వేసిన అంచనా రూ.2022 కోట్లు. ఇది చాలా ఆశ్చర్యకరం. దీనికి బాధ్యులెవరు? ఇది తప్పిదం వలన జరిగిందా, నాచురల్‌గా జరిగిందా? ఇది పూర్తిగా తప్పిదం వలన మాత్రమే జరిగింది. కాఫర్ డ్యామ్ పూర్తి కాకుండానే డయాఫ్రమ్‌వాల్ వేయడం వలన జరిగింది. స్పిల్‌వే పూర్తి చేయకుండా, స్పిల్ ఛానల్ పూర్తి చేయకుండా నదిని డైవర్ట్ చేయడంలో విఫలమై, వాళ్లు చేసిన తొందరపాటు చర్యల వలన రూ.2022 కోట్లు ప్రస్తుత అంచనాల ప్రకారం నష్టం జరిగింది. ఈ నష్టానికి బాధ్యత వహించవలసింది ఎవరు అనేది ప్రశ్న. ఇంత పెద్ద మొత్తంలో నష్టం జరిగిన తరవాత దీనిమీద ఆలోచన చేయవలసిన అవసరం ఈ సభకుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా దీనిని ఆలోచించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రూ.2022 కోట్లు ఇవాళ అదనంగా ఖర్చు పెట్టవలసిన పరిస్థితి. టోటల్‌గా రూ.55 వేల కోట్లుగా అంచనా వేస్తే ఇప్పుడు అది రూ.57 వేల కోట్లు అయింది. ఈ డబ్బు ఎవరికి ఇచ్చినట్లు? అంటే ఇక్కడ జరిగింది ఏమిటంటే ప్రొటోకాల్ ప్రకారం చేయకుండా తొందరగా

డయాఫ్రమ్ వాల్ వేసేసి, దానిలో కమీషన్ తీసేసుకున్నారు. కాఫర్ డ్యామ్ మొదలెట్టారు. దానిలో నవయుగ వాళ్లకు బిల్ కట్టారు. లోయర్ కాఫర్ డ్యామ్ మొదలు పెట్టారు. దానిలో నవయుగ వాళ్లకు బిల్ కట్టారు. ఈ విధంగా బిల్ కట్టాలనే ఆలోచనే తప్ప మోదీ గారు చెప్పినట్లుగా ఏటిఎమ్‌లాగా ఉపయోగించుకున్నారే తప్ప ప్రొటోకాల్ ప్రకారం, పద్ధతి ప్రకారం దీనిని పూర్తి చేశామనే భావన లేకుండా సర్వ నాశనం చేసింది చంద్రబాబు నాయుడు గారు. అదేమంటే ఇది మామీద నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరమైన పరిస్థితి. ఇది ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 40 సంవత్సరాల అనుభవం కలిగిన వ్యక్తి, ఆయనకు అన్నీ తెలుసని చెప్పే వ్యక్తి ఇంత చిన్న తప్పిదాన్ని డబ్బులకు, బిల్లులకు ఆశపడి నవయుగ వాళ్లకు లేదా పుట్టా సుధాకర్ యాదవ్ గారికి డబ్బులు ఇవ్వడం కోసం, వాళ్ల నుంచి తీసుకోవడం కోసం ఇంత ఘాతుకానికి పాల్పడిన చంద్రబాబు నాయుడుగారిని ప్రజలు, జాతి క్షమించాలా ఆలోచించవలసిందిగా మీద్వారా ప్రజలను అడుగుతున్నాను. కాఫర్ డ్యామ్ నిర్మాణం లేకుండా డయాఫ్రమ్ వాల్ వేశారు. అనేక సందర్భాల్లో చెప్పాం. గేట్లు పూర్తికాకుండా వెళ్లి భజన చేశారు. భజన చేయవలసిన అవసరం ఖర్మ మాకు లేదు. మాకు పూర్తి చేయాలనే తపన ఉంది. రాజశేఖరరెడ్డిగారు ప్రారంభించిన ఈ జలయజ్ఞంలో దీనిని పూర్తి చేయాలనే తాపత్రయంతో మేము నడుస్తున్నాం. మేము అక్కడకు వెళితే మాకు రాజశేఖరరెడ్డిగారే కనిపిస్తారు. 150 అడుగుల విగ్రహాన్ని పెట్టినా, పెట్టకపోయినా ఆ స్పిల్‌వే చూసినా, నదీ ప్రవాహాన్ని చూసినా డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారే మాకు స్మృతికి వస్తారని మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఇంత నష్టాన్ని తెలుగుదేశం ప్రభుత్వం చేసింది దీనికి బాధ్యులెవరని అడుగుతున్నాను? చంద్రబాబు నాయుడు గారు అనేక సందర్భాల్లో మాట్లాడుతున్నారు. ఎక్కడకు వెళ్లినా పోలవరం, పోలవరం అంటాడు.

**మ.3.30**

ఇలాంటి దుర్మార్గమైన ఆలోచన చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడుగారు. దాని గురించి మరల మీకు చెబుతాను. అంతేకాదు, దీనితోపాటుగా చంద్రబాబు నాయుడు గారు మరో మాయ చేశారు.

అధ్యక్షా, పట్టిసీమ ప్రాజెక్టు. చంద్రబాబు నాయుడుగారి హయాంలో పట్టిసీమ ప్రాజెక్టును రూ.1,615కోట్లు ఖర్చు చేసి పూర్తిచేశారు. రూ.1,578కోట్లతో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతుంది. కృష్ణా డెల్టాకు నీరందించాలి, పట్టిసీమ చాలా అవసరం అని పట్టిసీమ ప్రాజెక్టును నిర్మించారు. అందునిమిత్తం రూ.1,615కోట్లు ఖర్చు చేసి

పట్టిసీమ, రూ.1,578కోట్లు ఖర్చుచేసి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ఆనాటి ప్రభుత్వం ఖర్చుచేసి నిర్మించింది. కానీ ఎందుకు వాటిని నిర్మించారు? నిజంగానే రైతులకు నీరు అందించాలనే ఉద్దేశంతో వాటి నిర్మాణాన్ని కావించారా? కాదు. వాటిల్లో కూడా కమీషన్లు. వాటిని కూడా ATM మాదిరిగానే చంద్రబాబు నాయుడుగారు పరిగణించారు. ఎందుకు చెబుతున్నానంటే పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ఇంతవరకు ఉపయోగంలోకి రాలేదు, రాదు. కారణమేమిటంటే ఆ పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి పర్యావరణ అనుమతులు తీసుకోలేదు. వారికి సంబంధించిన రైతులే గ్రీన్ ట్రైబ్యునల్‌కు వెళ్లారు. వారికి సంబంధించిన రైతుల చేతే కేసులు వేయిస్తే కోర్టులో స్టే వచ్చింది. స్టే వచ్చిన తరవాత మళ్లీ పనులు ముందుకు కదలలేదు.

అధ్యక్షా, ఇంకో విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. పట్టిసీమ విషయంలో చాలా సందర్భాల్లో రాష్ట్రంలో అనేక మంది అనేక ఉపన్యాసాల్లో మా పార్టీ వాళ్లు కాకున్నాకూడా ఒకటే చెబుతుంటారు. రాజశేఖరరెడ్డి గారంటే వరుణ దేవుడికి ప్రేమ అని చెబుతారు. అందుకే వర్షంలో వారిని తీసుకుపోయారేమో. రాజశేఖరరెడ్డి గారి పాలన అంటే వర్షాలు దండిగా కురుస్తాయి. రాజశేఖరరెడ్డి గారు ఉంటే నదులు ప్రవహిస్తాయి. రాజశేఖరరెడ్డి గారు ఉంటే నదులు ప్రవహించడమే కాదు రిజర్వాయర్లన్నీ ఉప్పొంగి పొర్లుతాయి. అలాగే జగన్మోహన్ రెడ్డిగారు కూడా అధికారంలో ఉంటే వర్షాలు అద్భుతంగా కురుస్తాయని గత నాలుగు సంవత్సరాల కాలంలో నిరూపణ అయిందని మనవి చేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు.)

అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో రెండు, మూడు నెలలు పట్టిసీమ ద్వారా నీళ్లు అందించారేమో గానీ పట్టిసీమ ద్వారా నీళ్లు పంపింగ్ చేయవలసిన అవసరమే రాలేదు. గోదావరి నది నుంచి కృష్ణా నదికి నీరు తోడవలసిన పరిస్థితే మాకు ఏర్పడలేదు. కురిసిన వర్షాలకు నాగార్జున సాగర్ డ్యామ్, పులిచింతల ప్రాజెక్టు పొంగిపొర్లాయి. కృష్ణా, ప్రకాశం బ్యారేజీ దగ్గరకు నీళ్లు వచ్చి సముద్రంలో కలిసిపోయాయి తప్ప పట్టిసీమ నుంచి నీటిని తోడవలసిన పరిస్థితే ఏర్పడలేదు. ఉదాహరణ చెబుతాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పట్టిసీమకు వచ్చిన కరెంటు బిల్లు రూ.683కోట్లు. అదే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరవాత మొదట్లో కొంత కాలం పట్టిసీమ ద్వారా నీటిని తోడాం కానీ తరవాత అవసరమే రాలేదు. అందువల్ల కేవలం రూ.182కోట్లు మాత్రమే కరెంటుకు ఖర్చు అయింది. ఇది భగవంతుడు ఇచ్చిన వరంగా భావిస్తాను. పట్టిసీమ ప్రాజెక్టును నిర్మించింది కేవలం కమీషన్ల కోసమే. పురుషోత్తపట్నం ఎత్తిపోతల నిర్మాణం కూడా చంద్రబాబు నాయుడుగారి కమీషన్ల కోసమే అనేది మరొకసారి ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. ఈ రకంగా దోచుకోవడానికే ఆయా ప్రాజెక్టులను

చంద్రబాబు నాయుడు గారు ఉపయోగించుకున్నారు. అదొక దుర్మార్గమైన అంశంగా అనేక సందర్భాల్లో చెప్పాను.

అసలు ఈ మూడు ప్రశ్నలకు వారు ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారు? కేంద్ర ప్రభుత్వం చేయవలసిన ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్మాణం నిమిత్తం తీసుకోవాలి? కాఫర్‌డ్యామ్ నిర్మాణం కాకుండా డయాఫ్రమ్‌వాల్‌ను నిర్మించడమేమిటి? అదే కాకుండా ఇంకొకటి కూడా వారిని మీ ద్వారా అడుగుతున్నాను. చంద్రబాబునాయుడుగారి హయాంలో ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న సభ్యులు ఒకే మాట చెప్పేవారు. 2018 నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాం, జాతికి అంకితం చేస్తాం అని బల్లగుద్ది చెప్పిన ఆనాటి మంత్రి గారు ఏమైపోయారు? బలగుద్ది చెప్పిన చంద్రబాబు నాయుడుగారేమో సభకు రాకుండా వెళ్లిపోయారు. 2018నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేస్తామని చెప్పిన వాళ్లు ఎందుకు వారి హయాంలో పూర్తి చేయలేకపోయారు? ఇవాళ ఎప్పుడు పూర్తిచేస్తారని మమ్మల్ని వాళ్లు అడుగుతున్నారు. ఆనాడు వారు సర్వనాశనం చేసి ఇప్పుడు మమ్మల్ని పూర్తి చేయమంటే ఎట్లా? వాళ్లు చేసిన నిర్వాకం వల్ల డయాఫ్రమ్ వాల్ నిర్మాణం మళ్లీ చేయవలసి వచ్చింది. కాఫర్‌డ్యామ్ నిర్మించాల్సి వచ్చింది.

అధ్యక్షా, ఇంకొకటి చెబుతున్నాను. వాళ్లు చేయలేని పనులు, వాళ్లు అర్ధాంతరంగా వదిలివెళ్లిన పనులు, స్పిల్ ఛానల్‌కు సంబంధించిన మొత్తం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరవాత నా మిత్రుడు అనిల్ కుమార్ గారు మంత్రిగా ఉన్న సమయంలో పూర్తిచేశారు. స్పిల్‌వే పనులు పూర్తి చేశాం, గేట్లు ఏర్పాటు చేశాం, స్పిల్ ఛానల్స్, అప్రోచ్ ఛానల్‌ను కంప్లీట్ చేశాం. అన్ని పనులు పూర్తిచేసి నదిని డైవర్ట్ చేసిన ఘనత మన ప్రభుత్వానికే దక్కుతుంది తప్ప గత ప్రభుత్వానికి దక్కదు.

(సభ్యులు బల్లలు చరిచారు)

గత ప్రభుత్వ హయాంలో వదిలివెళ్లిపోయిన కాఫర్‌డ్యామ్‌ల నిర్మాణం పూర్తిగా మన ప్రభుత్వమే చేసింది. రెండు నెలల క్రితమే లోయర్ కాఫర్‌డ్యామ్ నిర్మాణాన్ని కూడా మన ప్రభుత్వం పూర్తి చేసింది. ఇవాళ మనవి చేస్తున్నాను. రెండు కాఫర్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని మన ప్రభుత్వం పూర్తి చేసింది. వాటి మధ్యన ఉన్న ప్రదేశం ఎంత వరద వచ్చినా కూడా నీళ్లు వెళ్లకుండా నివారించే చర్యలన్నీ మనమే నిర్వహించాం. తదుపరి అవసరమైన మరమ్మతు పనులను కూడా మన ప్రభుత్వం చేస్తోంది. రివేర్ల నిమిత్తం రూ.2,022కోట్లు ఖర్చు అవుతుందని ఇందాకే చెప్పాను. మళ్లీ డయాఫ్రమ్‌వాల్‌కు మరమ్మతులు చేయాల్సి ఉంది. అందు నిమిత్తం బావర్ కంపెనీ లేదా ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన మరో కంపెనీతో పనులు మొదలుపెట్టించాలి. చాలా వ్యయప్రయాసలకు ఓర్చాలి. అంతేకాదు గత రెండు

సీజన్లలలో పనులు జరగలేదు. అందుకు కారణం కాఫర్‌డ్యామ్‌ల నిర్మాణం జరగలేదు, డయాఫ్రమ్‌వాల్ ఉందో, వరదలకు పోయిందో తెలియదు. ఇన్వెస్టిగేషన్ చేయడానికే సమయం పట్టింది. గత రెండు సీజన్లు పనులు జరగకపోవడం వల్ల పూర్తిగా వదిలివేయవలసిన దౌర్భాగ్యకర పరిస్థితులు ఏర్పడ్డాయి. దానితో పాటు కొవిడ్ వచ్చింది.

అధ్యక్షా, ఒకటే చెబుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం వాళ్లు ఖర్చు పెట్టిన మొత్తం రూ.11,060కోట్లు. కానీ వారే ఖర్చు పెట్టారు, మనమేమి ఖర్చు పెట్టలేదనే మాటలు ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు. వాళ్లు ఎలాంటి పనులకు ఖర్చు చేశారు? సులభంగా జరిగే పనులకు ఖర్చు చేశారు. ప్రాజెక్టు క్రింద పెద్ద పెద్ద కాంక్రీట్‌లు వేసే కార్యక్రమాలను వారి హయాంలో చేశారు. కాఫర్‌డ్యామ్‌లు కూడా సగం వరకు వేసే కార్యక్రమాన్ని చేశారు. స్పిల్‌వే గేట్లు, స్పిల్‌వే ఫిల్లర్స్ వంటివాటిని నిర్మించకుండా వదిలేశారు. కానీ ఆ పనులే కష్ట సాధ్యమైన పనులు. బిల్లులు ఎక్కువ అయ్యే పనులనే వారి హయాంలో నిర్వహించారు. తద్వారా కమీషన్లు ఎక్కువ వస్తాయనే కారణంతో పనులను పూర్తి చేశారు. అటువంటి ఆలోచనలే చేశారు తప్ప ప్రోటోకాల్ ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను వారి హయాంలో చేపట్టలేదు.

అధ్యక్షా, మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొవిడ్-19 కారణంగా సుమారు 18మాసాలు పనులు చేయలేని పరిస్థితులు ప్రాజెక్టు సైట్‌లో ఏర్పడినప్పటికి కూడా, కొవిడ్ ఉన్నప్పటికీ ప్రాజెక్టుకు సంబంధించిన అనేక పనులను ప్రభుత్వం చేపట్టింది. అందు నిమిత్తం రూ.5,600కోట్లు ఖర్చుచేసి పనులను నిర్వహించాం. మరో రూ.1,184కోట్ల పనులు ఇప్పటికే జరిగిన నేపథ్యంలో ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఇంత పెద్ద యెత్తున కొవిడ్ ఉన్నా కూడా పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుంది. ఆ విషయాన్ని దాచవలసిన అవసరం ఉందని నేను అనుకోవడంలేదు. కాబట్టి చిత్తశుద్ధితో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి అనేకం ఉన్నాయి. వీలున్నప్పుడల్లా ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రి గారిని కలిసినప్పుడు పోలవరం అనే మాట లేకుండా నాకు తెలిసి ఏ దిల్లీ టూర్ ఉండదు. ప్రధాన మంత్రి గారిని వారు కలిసారంటే అజండాలో తప్పనిసరిగా పోలవరం ఉంటుంది, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల విషయం ఉంటుంది, రూ.10వేల కోట్లు adhocగా నిధులు రిలీజ్ చేయమని మొన్న దిల్లీ వెళ్లినప్పుడు ప్రధాన మంత్రి గారిని ముఖ్యమంత్రి గారు కలిసినప్పుడు అడిగినట్టుగా కొంత మేరకు సమాచారం ఉంది. ప్రధాన మంత్రి గారు కూడా ఆ మొత్తం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు, త్వరలోనే నిధులు ఇస్తారనే ఉద్దేశం కూడా ఉన్నదని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. ఇంకా చాలా

విషయాలన్నీ పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఉన్నాయి. మనం ఒకసారి వాటిని పరిశీలించినట్లైతే వాస్తవ పరిస్థితిని ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది. (తమ చేతిలో ఉన్న పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన డయాఫ్రమ్‌వాల్ ఫోటోను సభా స్థానం వైపు చూపిస్తూ) డయాఫ్రమ్‌వాల్ అంటే ఏమిటనేది చాలా మందికి తెలియదు. దాన్ని ప్రాజెక్టు నిర్మాణంలో ఎందుకు వేస్తారో కూడా తెలియదు. నేను అందరికీ చూపిస్తున్నాను. అందరు కూడా డయాఫ్రమ్‌వాల్ ఫోటో నమూనా చూడాలి.

ఇదంతా కూడా డయఫ్రమ్‌వాల్. దీన్ని నదీ గర్భంలో నిర్మిస్తారు.

(సభ్యులకు, ప్రజలకు తెలిసేట్టుగా, అర్థమయ్యేట్టుగా స్క్రీన్ పైన వేయించండి అని మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారు అన్నారు)

అధ్యక్షా, సభ్యులందరికీ అర్థమయ్యేరీతిలో డయాఫ్రమ్‌వాల్‌ను ఎక్స్‌ప్లైన్ చేసే ప్రయత్నం చేస్తాను. ఇక్కడ ఇంకొక విషయాన్ని కూడా చెప్పాలి. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన Left and Right canalsను మనం పరిశీలించాలి. ముఖ్యంగా కుడి కాలువను పరిశీలిస్తే, డా.రాజశేఖరరెడ్డిగారు అధికారంలో ఉండగానే 90 శాతం కుడి కాలువ పనులు పూర్తి చేశారు. కొన్ని చోట్ల పనులు కంప్లీట్ కాలేదు. ఆ విషయంలో గత ప్రభుత్వంలో కోర్టులను ఆశ్రయించి స్టేలు తీసుకువచ్చారు. వాళ్లందరికీ నాయకత్వం ఎవరంటే, చంద్రబాబు నాయుడుగారే అని చెప్పక తప్పదు. రాజశేఖర రెడ్డి గారి హయాంలో Right Canal పనులు చేపట్టనీయకుండా అనేక సందర్భాల్లో అడ్డంపడి, క్షేత్రస్థాయిలో ఉన్న చంద్రబాబు నాయుడు గారి మనుషులను రెచ్చగొట్టి, కోర్టులకు పంపించి స్టేలు తీసుకువచ్చి రైట్ కెనాల్ పనులు జరగకుండా చూశారు. 10-15 శాతం పనులు రైట్ కెనాల్‌కు సంబంధించి మిగిలిపోయాయి. చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి రాగానే ముడుపులిచ్చి, కాంట్రాక్ట్ పనులు అప్పగించి ఎంత కావాలనుకుంటే ఆ మేరకు సొమ్ము కొట్టేసి మిగిలిపోయిన పనులన్నింటినీ ముగించారు. ఈ విధంగా వారు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని డబ్బు మయంగానే చూశారు తప్ప, త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలనే సదుద్దేశంతో చూసిన సందర్భం లేదనే విషయాన్ని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. ఈ విధంగా ప్రణాళిక వైఫల్యాలు, అప్రోచ్ వంటివన్నీ చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**మ.3.40**

అధ్యక్షా, ఈ విధంగా గత ప్రభుత్వంలో అనేక ప్రణాళికా వైఫల్యాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. గౌరవ సభాపతి అనుమతితో డయాఫ్రమ్ వాల్‌కు సంబంధించిన భాగాన్ని సభలో ఇప్పుడు పవర్ పాయింట్

ప్రజెంటేషన్ ద్వారా చూపిస్తాము. ఈ డయాఫ్రమ్ వాల్ విషయంలో National Hydro Power Corporation (NHPC) నివేదిక ప్రకారం chainage 175 మీటర్ల నుంచి 363 మీటర్ల వరకూ ఒక భాగం దెబ్బతిని పోయింది. అలాగే, chainage 477 మీటర్ల నుంచి 513 మీటర్ల వరకూ మరో భాగం దెబ్బతిని పోయింది. అలాగే, 948 మీటర్ల నుంచి 1035 మీటర్ల వరకూ ఉన్న భాగం దెబ్బతిని పోయింది. అలాగే, chainage 1170 మీటర్ల నుంచి 1370 మీటర్ల వరకూ ఇంకొక భాగం దెబ్బతిని పోయింది.

(గౌరవ సభాపతి అనుమతితో డయాఫ్రమ్ వాల్‌కు సంబంధించిన దెబ్బతిన్న భాగాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శిస్తూ గౌరవ సాగునీటి, జల వనరుల శాఖ మంత్రి సభకు వివరించారు.)

అధ్యక్షా, సుమారు నాలుగు ప్రాంతాల్లో అక్కడ రెడ్ మార్కులు వేసిన నాలుగు చోట్ల డయాఫ్రమ్ వాల్ దెబ్బ తిన్నది. అక్కడ రౌండ్‌గా ఉన్నది ఒక కొండ. గత ప్రభుత్వం ఆ కొండ దగ్గర నుంచి డయాఫ్రమ్ వాల్ భూగర్భంలో నిర్మించింది. కొన్నిచోట్ల బాగా లోతుగా నిర్మించలేదు. అక్కడ ఒక చోట లోతుగా ఉంది. లోతుగా అక్కడ ఎందుకు నిర్మించలేదంటే అక్కడ ఒక రాక్ తగిలింది. రాక్ తగిలింది కాబట్టి అక్కడ నిర్మించవలసిన అవసరం లేదు. భూమి అంతర్భాగంలో ఎక్కడ రాక్ తగులుతుందో అంతవరకూ డయాఫ్రమ్ వాల్‌ను నిర్మిస్తారు. ఆ డయాఫ్రమ్ వాల్‌ను నిర్మించడం వల్ల ఉపయోగం ఏమిటంటే, నదీ ప్రవాహం డయాఫ్రమ్ వాల్ ఉన్న ప్రాంతం ఇవతల నుంచి నెట్టుకుని నీటి ఊట అవతల వైపుకు వెళ్లకుండా ఉండేందుకు నిర్మిస్తారు. ఒకవేళ డయాఫ్రమ్ వాల్ లేకపోతే అక్కడ క్రింద నుంచి నీరు లీకై అవతల భాగానికి వెళ్లి ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ దెబ్బతినే ప్రమాదముంది. కాబట్టి ఇలాంటి చోట్ల దిగువ వరకూ ఎక్కడ రాయి తగులుతుందో అక్కడ వరకూ డయాఫ్రమ్ వాల్‌ను నిర్మిస్తారు. ఈ డయాఫ్రమ్ వాల్‌ను వారు నిర్మించిన తర్వాత ఈ నాలుగు భాగాల్లో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిని పోయింది. దెబ్బతిన్న ఈ నాలుగు భాగాల వద్ద సమాంతరంగా మరో డయాఫ్రమ్ వాల్‌ను నిర్మించాలి. ఆ డయాఫ్రమ్ వాల్‌కు దిగువ భాగంలో చాలా పెద్దఎత్తున అగాధాలు ఏర్పడ్డాయి. ఈ అగాధాలను పూడ్చాలంటే, ఈ డయాఫ్రమ్ వాల్‌ను బాగుచేయాలంటే సుమారు రూ.2,022కోట్లు వెచ్చించాల్సిన అనివార్యమైన పరిస్థితి ఏర్పడింది. ఈ అనివార్యమైన పరిస్థితి ఏర్పడడానికి ప్రధాన కారణం సక్రమమైన పద్ధతుల్లో వారు డయాఫ్రమ్ వాల్‌ను నిర్మించలేకపోయారు. డబ్బుల కోసమే కక్కుర్తి పడుతూ ముందుకు వెళ్లే కార్యక్రమం చేయడం వల్లనే ఈ తీవ్రమైన నష్టం వాటిల్లిందని నాకు ఇచ్చిన సమాచారం మేరకు నేను చెబుతున్నాను. ఇది నూటికి నూరు పాళ్లు వాస్తవం. దీనికి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం బాధ్యత వహించాలి తప్ప మరొకరు కాదు.

అధ్యక్షా, ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను ప్రార్థించేది, కోరేది ఏమిటంటే, పోలవరం ప్రాజెక్టు చాలా ప్రాముఖ్యత సంతరించుకున్న ప్రాజెక్టు కాబట్టి ఈ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తిచేయాలనే సంకల్పం ప్రభుత్వాలకు ఉండాలి తప్ప, తప్పులు చేసుకుంటూ ముందుకు వెళ్లాలనే తాపత్రయం ఉండకూడదు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో బాధ్యతగా వ్యవహరించలేదు. త్వరితంగా, సక్రమంగా పూర్తిచేయాలనే ఆకాంక్ష లేకుండా, తప్పులు చేస్తూ వారు ముందుకు వెళ్లారు. గతంలో వారు చేసిన తప్పిదాల వలన అనేక నష్టాలు సంభవించాయి. రూ.2,022కోట్లు దీనికి అదనపు భారం పడింది. కాబట్టి మనవి చేసేదేమంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిపై ఆలోచించి రూ.2,022కోట్లు నష్టం జరిగిన దానిపై తగిన చర్యలు చేపట్టవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఒకవైపు సెంట్రల్ వాటర్ కమిషన్, మరోవైపు పిపిఎ వంటి సంస్థలున్నా ఇంత నష్టం ఎందుకు జరిగింది? ఈ నష్టానికి కారణం ఎవరు? రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత ఏమిటి? దీనిపై ఒక సమగ్ర విచారణ జరిపించవలసిన బాధ్యత చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వానికి ఉన్నదని నమ్ముతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిపై విచారణ జరిపి రూ.2,022కోట్ల నష్టానికి బాధ్యులెవరో కనిపెట్టి తగిన శిక్ష వేయవలసిన అవసరమున్నది. ఇటువంటివి భవిష్యత్తులో రిపీట్ కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందని మీద్వారా అందరికీ మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY)**: అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి అంబటి రాంబాబన్న చాలా సుదీర్ఘంగా వివరించారు. పోలవరం ప్రాజెక్టుపై ఆయన చెప్పిన విషయాలే నేను మళ్లీ చెప్పినట్లుగా మీకు అనిపిస్తుంది. చాలా క్లుప్తంగా కొన్ని విషయాలు మాత్రమే చెబుతాను. ఇటీవల ఎల్లో మీడియాలో ప్రసారమైన ఒక కథనాన్ని చూశాను. పోలవరంలో అసలు పనులు చేసింది చంద్రబాబు మాత్రమే అంటూ ఒక అభూత కల్పనగా కలరింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని వారు చేశారు. మాకున్న ఇబ్బంది, వారికున్న అనుకూలత ఏమిటంటే చంద్రబాబునాయుడు ప్రజలకు మంచి చేసి, తాను పలానా మంచి చేశానని చెప్పి రాజకీయాలు చేయడు. ఒక ఈనాడు, ఆంధ్రజ్యోతి, TV5, వీరందరికీ తోడు ఒక దత్తపుత్రుడు, వీరందరిపై ఆధారపడి మాత్రమే ఆయన రాజకీయాలు చేస్తాడు. ఒక అబద్ధాన్ని గొప్పగా 100 సార్లు చెప్పిందే చెప్పి, మళ్లీ మళ్లీ చెబుతూ ఉండడం వల్ల అది వాస్తవమేనేమో అని భ్రమ కల్పించేంత గొప్ప స్థాయిలో గోబెల్స్ ప్రచారం చేయగలిగిన గొప్ప వ్యక్తి చంద్రబాబు నాయుడుగారు.

అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారికి గానీ, తెలుగుదేశం పార్టీకి గానీ లేదా వాళ్లను మోస్తూ ఉన్న ఈనాడు దినపత్రిక రామోజీరావు గారికి గానీ పోలవరం అనే పదం పలికే అర్హత వారికి ఉందా అని అడుగుతున్నాను. వారంతా పోలవరం అనే పదం పలికే అర్హత లేని వ్యక్తులు. 2004లో ముఖ్యమంత్రి అయిన తర్వాత నాన్నగారు దివంగత నేత వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు తన డ్రీమ్ ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు అని చెప్పి ఆ ప్రాజెక్టును చేపట్టేవరకూ వారంతా ఏనాడైనా పోలవరం ప్రాజెక్టు అనేది ఉందనే సంగతి కనీసం ఆలోచించారా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, 2004కు ముందు 9 సంవత్సరాలు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసి ఏమి వెలగబెట్టాడని అడుగుతున్నాను. కనీసం పోలవరం అనే పదం ఆయన నోటిలో నుంచి ఒక్క రోజైనా వచ్చిందా అని ప్రశ్నిస్తున్నాను.

**మ.3.50**

ఒక అడుగన్నా పోలవరం ప్రాజెక్ట్ ముందుకు కదిలిందా అని అడుగుతున్నాను. 2004కు ముందు 9సంవత్సరాలు ఆయన ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన పరిస్థితిని జ్ఞాపకం తెచ్చుకోమని అడుగుతున్నాను. 2014 వరకు చంద్రబాబు నాయుడు గారికి కనీసం పోలవరం అనే పదం పలకడం కూడా చేతకాలేదు. చంద్రబాబునాయుడు మొట్టమొదటగా ముఖ్యమంత్రి అయినది 1995వ సంవత్సరంలో 2014 వరకు తాను ముఖ్యమంత్రి అయిన 19 సంవత్సరాల పాటు అంటే 1995 నుండి 2014 వరకు ఈ పోలవరం ప్రాజెక్ట్ గురించి కనీసం మాట్లాడ లేదు. అప్పుడేమి గాడిదలు కాస్తున్నారు ఈ రామోజీరావుగారు, రాధాకృష్ణ , ఈ టీ.వీ-5, ఈ చంద్రబాబు గారు ఏమి చేస్తున్నారు అధ్యక్షా? 1995 నుండి 2014 వరకు కనీసం ఈ పెద్దమనిషి పోలవరం గురించి మాట్లాడని పరిస్థితుల్లో ఉంటే కూడా మాట్లాడని ఈ వ్యక్తులంతా ఈ రోజు కలరింగ్ ఇస్తున్నారు. పోలవరం ప్రాజెక్ట్ అట, చంద్రబాబు నాయుడు గారే కట్టారట. బ్రహ్మాండంగా ఉరుకులు పరుగులు తీయించారట. కనీసం ఏదైనా చెప్పడానికి కొద్దో, గొప్పో న్యాయం, ధర్మం అనేది కళ్లకు కనిపించాలి కదా! అధ్యక్షా, పోలవరం అంటే వై.ఎస్.ఆర్, వై.ఎస్.ఆర్ అంటే పోలవరం.

(సభలో చప్పట్లు)

పోలవరం ప్రాజెక్ట్ ప్రారంభించింది నాన్నే పూర్తి చేసేది ఆయన కొడుకే.. అధ్యక్షా (సభలో చప్పట్లు) పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి మరికొన్ని వాస్తవాలను సభ ద్వారా ప్రజలకు వివరించదలిచాను. పోలవరం అంటే చంద్రబాబు నాయుడు గారికి ఏ.టి.ఎం. అధ్యక్షా, ఈ విషయాన్ని నేను అనడం లేదు, సాక్షాత్తు భారతదేశ ప్రధానమంత్రి మోదీ గారు పోలవరం ప్రాజెక్ట్ అంటే చంద్రబాబునాయుడు గారికి

ఏ.టి.ఎం అన్నారు. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారికి ఒక్కరికే కాదు చంద్రబాబు నాయుడు గారి గజదొంగల ముఠా ఉంది. వారందరికీ పోలవరం ప్రాజెక్ట్ అంటే ఏ.టి.ఎం. దోచుకో, పంచుకో, తినుకో అనే అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారికి ఒక్కరికే కాదు ఈ బ్యాచ్‌లో ఉన్న ఈనాడు దినపత్రిక రామోజీరావుగారి కొడుకు వియ్యంకుడుకి కూడా ఇది ఏ.టి.ఎం. నవయుగ అనే సంస్థ రామోజీరావు గారి కొడుకు వియ్యంకుడిది. నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగించారు. ఈ దోచుకో, పంచుకో, తినుకోలో ఆయనొక్కరే కాదు, ఇంకా కొంత మంది ఉన్నారు. సుధాకర్ యాదవ్, సాక్షాత్తు ఆయన యనమల రామకృష్ణుడు గారికి వియ్యంకుడు. యనమల రామకృష్ణుడు గారు అప్పట్లో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు. దోచుకో, పంచుకో, తినుకో అని ఇష్టం వచ్చినట్లుగా నామినేషన్ పద్ధతిలో పనులు తీసుకున్నారు. యథేచ్ఛగా దోచేశారు. ఏ స్థాయిలో దోచుకున్నారంటే చివరకు ప్రధానమంత్రిగారే ఏ.టి.ఎంగా పోలవరం ప్రాజెక్ట్‌కు డెఫినిషన్ ఇచ్చే స్థాయిలో దోచేసిన పరిస్థితి. ఈ ఇద్దరు ఏ.టి.ఎంను ఏ స్థాయిలో దోచేశారు అనేది చెప్పడానికి ఒక చిన్న ఉదాహరణ ఏమంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత అప్పుడిచ్చిన పనులు రద్దు చేసి, ఆ పనులను రివర్స్ టెండరింగ్ చేయడం జరిగింది. రివర్స్ టెండరింగ్ చేయడం వలన అక్షరాలా పోలవరం ప్రాజెక్ట్ లోనే (కేవలం రివర్స్ టెండరింగ్ వలన) రూ.800 కోట్లు ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూరింది. ఏస్థాయిలో వీరు దోచుకున్నారని చెప్పడానికి ఇదొక నిదర్శనం. ఇంతకు మునుపున్న ప్రభుత్వంలో పోలవరం పేరు చెబితే వారి జేబుల్లోకి నిధులు పారేవి.

అధ్యక్షా, ఆ నిధుల లెక్క వివరాలు చూసుకునేందుకు ఈ పెద్దమనిషి చంద్రబాబు గారు సోమవారం, సోమవారం పోలవరంకు వెళ్లేవారు. అధ్యక్షా, ఈ రోజు నేను గర్వంగా చెబుతున్నాను ఇప్పటికి స్పిల్‌వే, అప్పర్ కాఫర్ డ్యామ్ పూర్తి అయింది. ఈ రోజుకి డెడ్ స్టోరేజ్ ద్వారా, రివర్ స్లూయిజ్ ద్వారా పోలవరం నుండి డెడ్ స్టోరేజ్‌లో నీళ్లు నిల్వ చేసి గోదావరి ఆయకట్టుకు నీరందించే స్థితిలో పనులు పూర్తయ్యాయి. ఎందుకంటే స్పిల్‌వే పూర్తయింది, అప్పర్ కాఫర్ డామ్ పూర్తి అయింది. అప్పట్లో వారి దృష్టి అంతా నిధుల పారుదలమీదనే కాబట్టి ముందుగా జరగాల్సిన పనులు వెనుకకు, వెనుక జరపవలసిన పనులు ముందుగా చేశారు. అప్పట్లో వారి ధ్యాసంతా పోలవరం ప్రాజెక్ట్‌ను పీల్చి పిప్పిచేసి డబ్బులెలా తీసుకోవాలన్నదే. ప్రాజెక్ట్ కట్టేందుకు ఒక పద్ధతి ఉంటుంది. ఏపని ఎప్పుడు చెయ్యాలనే ప్రొటోకాల్ ప్రకారం పనులన్నీ చేసుకుంటూ పోతే, పూర్తవ్వాల్సిన ఐటమ్స్ అన్నీ సరైన సమాయానికి పూర్తయ్యి, తరవాత మొదలు పెట్టాల్సిన పనులను మొదలు పెట్టి ఒక పద్ధతి ప్రకారం పనులు జరిగితే ప్రాజెక్ట్ ఎప్పటికైనా ఇటువంటి పరిస్థితి ఎదుర్కోకుండా ఫలితాలు కనిపిస్తాయి. కాని అధ్యక్షా, వారి దృష్టి అంతా నిధుల పారుదల మీదనే ఉంది తప్ప నీటి పారుదల మీద కాదు. కేవలం

నిధుల పారుదలమీదనే వారి దృష్టి నిలిపారు కనుకనే ముందు జరగాల్సిన పనులు వెనుక, వెనుక జరగాల్సిన పనులు ముందు చేపట్టారు. రకరకాల పద్ధతులు చేపట్టారు. ఎక్కువ డబ్బులు వచ్చేపనులు ముందు చేపట్టారు, తక్కువ డబ్బులు వచ్చే అవకాశం ఉన్న పనులు వెనుక చేపట్టారు. ఇది టీడీపీ వారి పోలవరం డిజైన్. మామూలుగా ఒక ఇంజనీరింగ్ డిజైన్ ప్రకారం జరిగితే ఒక పద్ధతి ప్రకారం జరగాలి. అంటే డబ్బులు వచ్చే పనులు ముందు, డబ్బులు తక్కువ వచ్చే అవకాశం ఉన్న పనులు తరవాత చేయడం మొదలుపెడితే అది తెలుగుదేశం ప్రభుత్వం వారి పోలవరం ఇంజనీరింగ్ డిజైన్ అవుతుంది. అధ్యక్షా, ఇంతకు ముందే చెప్పాను, పోలవరానికి సంబంధించి ఏ రకంగా వారు చేశారో చెప్పాను. గతంలోనూ ఇదే చర్చ జరిగినప్పుడు ఈ విషయాలే చెప్పాను. అధ్యక్షా, తమరు అనుమతిస్తే పోలవరం మ్యాప్‌ను సభలో ప్రదర్శించగలం.

( సభలో పోలవరం ప్రాజెక్ట్ వీడియో ప్రదర్శించ బడింది)

అధ్యక్షా, గోదావరి నది దాదాపు 2,400 మీటర్ల వెడల్పు (సుమారు 2.50 కి.మీ.) కలిగి ఉంటుంది. ఈ నది నీటిని మళ్లింపు చేస్తే డ్యామ్ నిర్మించవచ్చు. ఈ నీటిని మళ్లించాలంటే ముందుగా స్పిల్‌వే కట్టాలి. స్పిల్‌వేను పూర్తి చేసి స్పిల్‌వే మీదగా గోదావరి నదిని డైవర్ట్ చేసి 2,400 మీటర్ల వెడల్పు కలిగిన గోదావరి నదీ ప్రవాహంలో మొదటి కాఫర్ డ్యామ్ కట్టాలి. తరవాత కింద నుండి నీరు రాకుండా రెండవ కాఫర్ డ్యామ్ కట్టాలి. తరవాత మధ్యలోకి నీళ్లు రాని వాతావరణం క్రియేట్ చేసిన తరవాత Earth cum Rock Fill Dam అంటే మెయిన్ డ్యామ్ స్ట్రక్చర్ కట్టాలి.

**సా.4.00**

ఇది సీక్వెన్స్ ఆఫ్ ఈవెంట్స్. ఈ సీక్వెన్స్ ఆఫ్ ఈవెంట్స్‌లో వాళ్లు ఏమి చేశారంటే, స్పిల్‌వే పనులను అసంపూర్తిగా వదిలేశారు. ఒకవైపున స్పిల్‌వే పనులకు సంబంధించి పునాదుల స్థాయిలోనే వదిలేశారు. పునాదుల తరవాత piers రావడం, గేట్లు పెట్టడం ఇవన్నీ అసంపూర్తిగా వదిలేశారు. దీనిని ఒకవైపున అసంపూర్తిగా వదిలేసి మరోవైపున 2,400మీటర్లు ఉన్న గోదావరి నదీ ప్రవాహంలో ఏకంగా మొదటి కాఫర్‌డ్యాం పనులను మొదలుపెట్టారు. ఒకవైపున మొదటి కాఫర్‌డ్యాం పనులు మొదలుపెట్టారు. రెండవవైపు కాఫర్‌డ్యాం పనులను కూడా మొదలుపెట్టారు. (సభలో ఉన్న స్క్రీన్లలో ప్రదర్శించి వివరిస్తూ) కాఫర్‌డ్యాం గనుక పూర్తి అయిపోతే ఇక నీళ్లు ఇటువైపు నుంచి రాలేవు. మరి నీళ్లు ఇటువైపు నుంచి రాలేకపోతే నీళ్లను అటువైపుకు డైవర్ట్ చేసే స్పిల్‌వే పని కాకుండా కాఫర్‌డ్యాంను ఎలా పూర్తిచేస్తారు? అది స్పిల్ వే. అక్కడ గమనించినట్లయితే మధ్యలో మెయిన్ డ్యామ్ కనిపిస్తుంది. ఈ స్పిల్‌వే పూర్తికాకుండా, అటువైపు కనిపించే 2,400మీటర్ల వెడల్పు గల గోదావరి ప్రవాహం. ఆ గోదావరి

ప్రవాహంలో ఈ స్పిల్‌వేను పూర్తిచేసి నీళ్లను ఇటువైపు డైవర్ట్ చేసి ఆ తరవాత అప్పర్ కాఫర్‌డ్యామ్ అంటే మొదటి కాఫర్‌డ్యామ్‌ను కట్టాలి. ఈ రెండవ కాఫర్ డ్యామ్ అనేది ఇటువైపు నుంచి నీళ్లు మళ్లీ వెనక్కి రాకుండా రెండవ కాఫర్‌డ్యామ్‌ను కట్టి నీళ్లు రాని ప్రదేశాన్ని మధ్యలో క్రియేట్ చేసి ఆ మధ్య ప్రాంతంలో మెయిన్ డ్యామ్‌ను కట్టాల్సిన పరిస్థితి. ఈ స్పిల్‌వే పనులన్నీ పూర్తికాకుండా, అప్పర్ కాఫర్‌డ్యామ్ పనులు పూర్తయి 2,400మీటర్లలో పోవాల్సిన గోదావరి నది నీళ్లు ఏవిధంగా వెళతాయి? స్పిల్‌వే మీదుగా రావాలి కదా! స్పిల్‌వే పూర్తి కాలేదు. స్పిల్‌వే పూర్తికాకపోతే నీళ్లు స్పిల్‌వే మీదుగా ఎలా తీసుకొస్తారు? అప్రోచ్ ఛానల్ పనులు, స్పిల్‌వే పనులు జరగలేదు. ఏ పనులూ జరగకపోతే నీళ్లు డైవర్ట్ చేయలేరు. కాబట్టి మధ్యలో వేసిన కాఫర్‌డ్యామ్ పనులు అవి కూడా మధ్యలోనే ఆగిపోయాయి. ఎందుకంటే సీజన్ వచ్చేసరికి గోదావరి నదిని వదిలేయాలి. వదిలేయాలంటే వేరే ఆప్షన్ లేదు. అదే గోదావరి, అదే మెయిన్ లైన్ లోంచి వెళ్లిపోవాలి. కాఫర్ డ్యామ్ పరిస్థితి చూస్తే అప్పటికి 2,400మీటర్ల వెడల్పు ఉన్న గోదావరి నదిని ఏకంగా 1600మీటర్ల కాఫర్‌డ్యామ్‌ను కట్టి రెండు గ్యాప్స్ వదిలారు. మిగిలిన 800మీటర్లలో 400మీటర్లు ఒకచోట, మరో 400మీటర్లు మరొక చోట. 2,400మీటర్ల వెడల్పు ఉన్న గోదావరి నీళ్లు ఉధృతంగా వచ్చే చోట కేవలం రెండు గ్యాప్స్‌లో నుంచి నీళ్లు ప్రవహించాల్సిన పరిస్థితి. ఎప్పుడైతే సైజు తగ్గిపోతుందో అప్పుడు వెలాసిటీ పెరుగుతుంది. వెలాసిటీ పెరిగినందువల్ల స్పీడుగా నీళ్లు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి అది ఏకంగా క్రింద వేసిన డయాఫ్రమ్ వాల్‌ను కూడా తన్నేసి కాఫర్‌డ్యామ్‌లో పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. ఇదీ జరిగిన వాస్తవం. ఎవడైనా బుద్ధి ఉన్నవాడు స్పిల్‌వే పూర్తి కాకుండా, కాఫర్‌డ్యామ్ పనులు ఎలా ముట్టుకున్నారయ్యా అని తిట్టాల్సింది, గడ్డి పెట్టాల్సింది, కానీ జరగలేదు. పోనీ, కనీసం కాఫర్‌డ్యామ్ అన్నా పూర్తికాకుండా, నీళ్లు రాకుండా ఉండే ప్రదేశం క్రియేట్ చేయకుండా ఆయన మెయిన్ డ్యామ్‌కు డయాఫ్రమ్‌వాల్ వేసేశారు. డయాఫ్రమ్ వాల్ అంటే, మెయిన్ డ్యామ్‌కు పునాది గోడ. అది ఇంకొక పారపాటు. కాఫర్‌డ్యామ్ పూర్తికాకుండా డయాఫ్రమ్ వాల్ ఎలా కట్టారని బుద్ధి, జ్ఞానం ఉందా అని ఆయన్ని అడగాల్సిన రెండవ ప్రశ్న. ఈ రకంగా చేయకపోవడం వలన మనం అధికారంలోకి వచ్చిన తరవాత 2020లో ఎప్పుడూ ఊహకందని విధంగా గోదావరిలో ఒక వరద వచ్చింది. ఆ వరదను మనం గమనించినట్లయితే గోదావరి వందేళ్ల చరిత్రలో రెండో అతి పెద్ద వరద వచ్చిన సందర్భాన్ని మనం చూశాం. ఒకవైపున స్పిల్‌వే మీదుగా నీళ్లు డైవర్షన్ కాని పరిస్థితి, ఎందుకంటే అప్పుడు స్పిల్‌వే పనులు జరుగుతున్నాయి. స్పిల్‌వేలో piers foundation గేట్లు పెట్టే కార్యక్రమాలు ఇవన్నీ జరుగుతున్నాయి. నీళ్లు అటువైపున డైవర్ట్ కావడం లేదు, రెండోది ఈ చిన్న చిన్న గ్యాప్స్‌లోంచి ఇటువైపున నీళ్లు రావాలి. కాబట్టి స్కౌరింగ్ జరిగింది. ఇవన్నీ

రిపేరు చేయకుండా ఏ రకంగా పనులు జరుగుతాయన్నది కనీస ఆలోచన. మనం అధికారంలోకి వచ్చిన తరవాత ఇవన్నీ రిపేర్లు చేస్తూ అడుగులు ముందుకు వేశాము.

అధ్యక్షా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత అప్రోచ్ ఛానల్ మీదుగా స్పిల్‌వే ఛానల్‌ను, స్పిల్‌వే ఛానల్ దిగువన పైలట్ ఛానల్‌ను పూర్తి చేశాము. ఈ రోజు స్పిల్‌వే నిలబడి ఉంది. అన్ని రకాలుగా పూర్తయి ఉంది. నీళ్లు కూడా స్పిల్‌వే మీదుగా ఈ రోజు వస్తున్నాయి. అది నేడు పూర్తయిపోయింది. దానికి సంబంధించి చంద్రబాబునాయుడుగారిలా కాకుండా మొత్తం స్పిల్‌వే స్ట్రక్చర్ పూర్తిచేసి piers కూడా పూర్తిచేసి 48గేట్లు పెట్టాము. గోదావరి వందేళ్ల చరిత్రలో రెండవ అతి పెద్ద వరద వచ్చినా సరే సమర్థవంతంగా స్పిల్‌వే ద్వారా వరదను నియంత్రించగలిగాం.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

గత ప్రభుత్వం ఎగువ కాఫర్‌డ్యామ్‌ను అసంపూర్తిగా వదిలేస్తే ఆ రెండు ఖాళీలను పూడ్చేసి, జరిగిన నష్టాన్ని మళ్లీ ఇసుక వేసి vibro compaction చేసి ఆ ఎగువ కాఫర్‌డ్యామ్‌ను అన్ని రకాలుగా ఇప్పుడు పూర్తిచేశాం. అంతేగాకుండా, మెయిన్ డ్యామ్‌లో భాగమైన గ్యాప్ త్రీ వద్ద కాంక్రీట్ డ్యామ్ పనులను కూడా పూర్తిచేశాం.

అధ్యక్షా, 2021 జూన్‌లో గోదావరి వరద ప్రవాహాన్ని స్పిల్‌వే మీదుగా మళ్లించాము. అనూహ్య వరదల కారణంగా కాఫర్‌డ్యామ్ కూడా ఎగిరిపోతుందేమోనని అందరం భయపడిన పరిస్థితులు. అప్పటికప్పుడు మళ్లీ ఒక మీటరు ఎత్తును కాఫర్‌డ్యామ్‌ను పెంచగలిగాము. అదే రకంగా, దిగువ కాఫర్ డ్యామ్‌లో కోతకు గురయిన ప్రదేశాన్ని కూడా పూడ్చాము. పనుల సీజన్ మొదలుకాగానే ఎంత వేగంగా పనిచేయాలో అంత వేగంగా పనిచేశాము. ఈ రోజు అన్ని రకాలుగా ఎగువ కాఫర్‌డ్యామ్, దిగువ కాఫర్‌డ్యామ్, స్పిల్‌వే పనులు పూర్తయిపోయాయి. స్పిల్‌వే మీదుగా గోదావరి నది నీళ్లు డైవర్షన్ జరుగుతోంది. National Hydro Power Corporation (NHPC) వాళ్లు డిజైన్స్ క్లియరెన్స్ ఈ మధ్య కాలంలోనే ఇచ్చారు. ఆ డిజైన్స్ క్లియరెన్స్ అయిపోయింది కాబట్టి ఈ సీజన్‌లో వేగవంతంగా పనులు కూడా మొదలయ్యాయి. ఒక సీక్వెన్స్‌గా, ఒక పద్ధతి ప్రకారం పనులు జరుగుతున్నాయి. ఇప్పుడు వర్షాకాలం వచ్చినా కూడా రెండు కాఫర్‌డ్యామ్‌లు పూర్తయిపోయాయి కాబట్టి మధ్యలో ఉన్న ప్రదేశంలో మెయిన్ డ్యామ్ నిర్మాణం జరుగుతోంది. వర్షాకాలంలో ఏ వరద వచ్చినా ఎటువంటి ఇబ్బంది పడకుండా ఈ మెయిన్ డ్యామ్ పనులన్నీ జరుగుతాయి. వాళ్లు ఇచ్చిన డిజైన్స్ ప్రకారం డయాఫ్రమ్ వాల్ ఏదైతే ఉందో, 30శాతం డయాఫ్రమ్ వాల్ ఏదైతే కొట్టుకుపోయిందో ఆ డయాఫ్రమ్ వాల్‌లో చేయాల్సిన

రిపేర్లకు సంబంధించి వాళ్లు కొన్ని సలహాలు ఇచ్చారు. వాళ్లు ఇచ్చిన సలహాల మేరకు అవన్నీ పూర్తి చేసుకుని, మళ్లీ అక్కడి నుంచి పనులు ప్రారంభించి మరో 18నెలల కాలంలో అవన్నీ పూర్తి చేస్తాము.

**సా.4.10**

దీనిని ఇంకా వేగంగా 18 నెలల కంటే ముందుగా పూర్తి చెయ్యడం కోసం శాయసక్తులా మానిటరింగ్ చేస్తూ ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను అమలు చేస్తున్నాం. ఇంతకుముందు నేను చెప్పినట్టుగా దిగువ కాఫర్ డ్యాం పనులు తిరిగి నవంబర్, 2022లో మొదలు పెట్టి ఫిబ్రవరి 14, 2023కు విజయవంతంగా పూర్తి చేశాము. ఇంతకుముందు నేను చెప్పినట్టుగా NHPC (National Hydro Power Corporation's) వారు ఇచ్చిన ఆ డయాఫ్రమ్‌వాల్ రిపోర్ట్‌లను CWC(Central Water Commission)కు, Dam Design Review Panel (DDRP)కు పంపించి వాళ్లు కూడా ఈ మార్చి 3, 4వ తారీఖుల్లో ప్రాజెక్ట్‌ను సందర్శించి మీటింగ్ కూడా నిర్వహించారు. డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న ప్రదేశాలలో సమాంతరంగా డయాఫ్రమ్‌వాల్ కట్టాలని వారు సలహా ఇచ్చారు. వారి సలహా ప్రకారం ఆ పనులు చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సిద్ధంగా ఉంది. అందుకనుగుణంగా అడుగులు వేగంగా ముందుకు పడుతున్నాయి.

సాంకేతికంగా ఇప్పుడు అన్ని రకాల అనుమతులు లభించాయి. ఇప్పుడు ప్రాజెక్ట్‌లో అన్ని రకాల పనులు పూర్తి చెయ్యడానికి రెడీగా ఉన్నాం. ఇక మాకు కావల్సిందల్లా కేంద్ర ప్రభుత్వం నుంచి సపోర్ట్ అవసరమని చెప్పడానికి, అడగడానికి, అర్థించడానికి ప్రధానమంత్రిగారిని కలవడం జరిగింది. ఈ పాయింట్ కూడా అజెండాలో చేర్చాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈ పనులు వేగంగా చెయ్యడం కోసమే దిల్లీ వెళ్లాం. ఎందుకంటే దీనికి రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఇవ్వాలంటే కేంద్ర కేబినెట్‌లో పెట్టాలి. ఆ కేబినెట్ రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు అప్రూవల్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆ రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఇవ్వడానికి టైం పడుతుందని, రూ.15,000కోట్లు ad-hoc grant కింద మాకు funds allocate చెయ్యండి, ఈలోపు ఈ పనులు వేగవంతంగా జరుగుతాయి, మీరు ఎప్పుడైతే రివైజ్డ్ ఎస్టిమేట్స్ కేబినెట్‌లో అప్రూవ్ చేస్తారో అప్పుడు it can always be readjusted అని చెప్పాము.

అధ్యక్షా, ఇక్కడ ఇంకొక విషయం కూడా చెప్పాలి. మాటిమాటికి ప్రజలలో ఒక అపోహ క్రియేట్ చేసేందుకు వీళ్లు డ్యామ్ ఎత్తును తగ్గిస్తున్నారు, 41.15మీటర్ల వరకే కడుతున్నారు అని ఇటువంటి

రకరకాల ఊహాగానాలకు తావు ఇచ్చే విధంగా చంద్రబాబునాయుడు గారు, ఈనాడు రామోజీరావు గారు, ఆంధ్రజ్యోతి, టీవీ-5 వీళ్లంతా ఒక పద్ధతి ప్రకారం దుష్ప్రచారం చేసే కార్యక్రమం చేస్తున్నారు. ఈ సభ ద్వారా ప్రజలందరికీ ఒక విషయం తెలియజెయ్యాలనుకుంటున్నాను. ఏదైతే 45.7 మీటర్ల డ్యాం కట్టాల్సిన ఎత్తు ఉందో దానిని పూర్తిగా కట్టేస్తాం. Water impound చేసేది మాత్రం ఫస్ట్ ఫేజ్‌లో 41.15మీటర్లు ఉంది. ఎందుకంటే డ్యాం సెక్యూరిటీ ప్రకారం, as per CWC guidelines, డ్యాం సెక్యూరిటీ అండ్ సేఫ్టీ కోసం ఒకేసారి డ్యాం అంతా నింపకూడదు. మూడు సంవత్సరాలలో నీళ్లు impound చేస్తూ పోవాలన్నది డ్యాం సేఫ్టీ అండ్ సెక్యూరిటీ నార్మ్స్ ప్రకారం CWC guidelines. దాని ప్రకారం అప్పుడు R&R ఇవ్వడం కోసం వాళ్లకు టైం వెసులుబాటు ఉంటుంది. ఇప్పుడు రూ.15,000కోట్లు ఏదైతే మనం అడుగుతున్నామో, డ్యాం ఎత్తు 45.7 మీటర్లు కట్టడానికి అన్ని రకాలుగా సరిపోతుంది. ప్లస్ (+) 41.15 మీటర్ల వరకు పూర్తిగా LA & RR ను కవర్ చేసేస్తుంది. దాని తరవాత కనీసం మూడు సంవత్సరాలు డ్యామ్‌లో water ను impound చేసుకుంటూ full reservoir water store చేసే పరిస్థితి వస్తుంది కాబట్టి వాళ్లకు మూడు సంవత్సరాలు వెసులుబాటు ఉంటుంది. ఆ డబ్బులు వాళ్లు తరవాత ఇవ్వడం కోసం ఒక పద్ధతి ప్రకారం జరుగుతోంది. దీంట్లో ఎటువంటి తప్పు లేదు. నిజం చెప్పాలంటే ఎవరైనా కూడా ఇదే పద్ధతిలో చెయ్యాలి. ఇటువంటి అపోహలు, కావాలని క్రియేట్ చేస్తున్న ఈ మాటలు దయచేసి నమ్మవద్దని అందరికీ చెబుతున్నాం. This is the procedure. ప్రొసీజర్ ప్రకారం జరగుతుంది. అందులో కేంద్ర ప్రభుత్వానికి మేం చెబుతున్నాం. అయ్యా ఈ R&R లో, LA లో ఎవరెవరు ఉన్నారో వారి వివరాలను మేము ఇస్తాము, మీరే బటన్ నొక్కి నేరుగా వాళ్లందరికీ ఇచ్చేయ్యండి అని చెబుతున్నాం. దాని పద్ధతి ప్రకారం అది జరుగుతుంది. దీంట్లో లేనివి ఉన్నట్టుగా, ఉన్నవి లేనట్టుగా ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడడం కరెక్ట్ కాదు.

అదే విధంగా నిర్వాసితుల బాగు కోసం వారికి మరింత మేలు చేసేలా ప్రతి ముంపు కుటుంబానికి రూ.10 లక్షలు ఇస్తామని గతంలో మేం హామీ ఇచ్చాం. దానికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా మరొక్కసారి చెబుతున్నాను. ఆ హామీ ప్రకారం ఇప్పటికే కేబినెట్‌లో తీర్మానం జరిగింది. తీర్మానం మేరకు దీనికి సంబంధించి ఉత్తర్వులు కూడా ఇచ్చాము. దీనికి 41.15మీటర్ల లోపు కరెక్ట్‌గా అది చేసే లోపల అదనంగా మరో రూ.500కోట్లు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు అవ్వాల్సిన పరిస్థితి ఉంటుంది. ఈ అదనపు మొత్తం కూడా ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

అధ్యక్షా, ఈ పోలవరం ప్రాజెక్ట్ ఎంత ప్రాధాన్యత కింద రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందంటే, మామూలుగా ఈ ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వం చెయ్యాల్సిన ప్రాజెక్ట్, అంటే వాళ్లు డబ్బులు ఇస్తారు. మనది executing authority. కానీ ఈ ప్రాజెక్ట్ కోసం రివర్స్ అయింది. ఈ ప్రాజెక్ట్ కోసం రూ.2600కోట్లు ఇప్పటికే మనం ఖర్చు పెట్టాం. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు రూ.2600కోట్లు రావాలి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ పనులు ఆగిపోకూడదు, వేగవంతంగా జరగాలని LA కోసం, RR కోసం, కాంట్రాక్టర్లతో పనులు చేయించడం కోసం రూ.2600కోట్లు మన డబ్బు ఇవ్వడం జరిగింది. ఆ డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా తెచ్చుకునే కార్యక్రమంలో వాళ్ల చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. వాళ్లు ఇవ్వాల్సిన డబ్బులు అయినప్పటికీ కూడా వాళ్లు డబ్బులు ఇవ్వడంలో డిలే అవుతోందని, ఆ డిలే ఉండకూడదన్న తపన, తాపత్రయంతో మన ప్రభుత్వం నుంచి మనమే ఎదురు రూ.2600కోట్లు ఇచ్చి ఈ ప్రాజెక్ట్‌ను వేగవంతం చెయ్యాలని, సిన్సియారిటీ లేకపోతే ఎందుకు చేయాలనుకుంటాం? ఒకసారి ప్రజలందరూ దీనిని గమనించాలి. ఇంత కమిటెడ్‌గా చేస్తోంది. ఈ కమిట్‌మెంట్‌కు వ్యతిరేకంగా ఎల్లో మీడియా వైపు నుంచి ఏ రకంగా దుష్ప్రచారం జరుగుతోందో ఆలోచన చెయ్యాలని ప్రజలందరినీ ఈ సభ ద్వారా కోరుకుంటున్నాను. అధ్యక్షా, ఇంకా మిగిలిన విషయాలన్నీ రాంబాబు గారు చాలా సుదీర్ఘంగా చెప్పారు. ఎవరి హయాంలో ఈ ప్రాజెక్ట్ రూపకల్పన జరిగింది? ఎవరెవరి హయాంలో ఎంతెంత జరిగింది, ఎవరెవరి హయాంలో ప్రాజెక్ట్ పురోగతి ఏమిటి? ఎవరు ఈ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు? 19 సంవత్సరాలు అధికారంలో ఉన్నా కూడా కనీసం పోలవరం ఊసు ఎత్తడానికి కూడా వెనుకడుగు వేసిన వ్యక్తులు ఎవరు? ఈ రోజు పోలవరం తమ వల్లే వచ్చిందని చెప్పి క్రెడిట్ తీసుకునే ఒక దుర్మార్గమైన ఆలోచనలు చెయ్యడానికి వెనకడుగు వెయ్యకుండా చేస్తున్నవారు ఎవరు? ఈ సభ ద్వారా ప్రజలందరికీ మరొక్కసారి అశ్వాసమిస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లోను ఈ ప్రాజెక్ట్ పూర్తి చేసేది కూడా జగనే అని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ జై జగన్, జై జగన్ అని అన్నారు)

Desired output, result ఇచ్చే కార్యక్రమం కూడా జరుగుతుందని మరొక్కసారి మీ ద్వారా ఈ సభకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9.AM tomorrow.

(The House then adjourned at 04.19 P.M. to meet again at 09.00 am on Friday, the 24th March, 2023)

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”**